UNIVERSAL LIBRARY
OU_206260
UNIVERSAL LIBRARY

Osmania University Library

Call No T81 N21H Accession No. PG 7717

Author నారాయణామాత్యులు, అయ్యలరాజు

Title హంసవింశతి ([illegible]) 1920

This book should be returned on or before the date last marked below

Scholars' Edition.

శ్రీ ర స్తు

హంసవింశతి, పద్యకావ్యము

అయ్యలరాజు నారాయణామాత్య విరచితము.

Post Graduate Library
College of Arts & Commerce, O. U.

(For private Circulation only)

చెన్నపురి
వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ
ప్రకటితము.

1920

All Rights Reserved.

Printed at the
"VAVILLA" PRESS Tondiarpet,
Madras—1920

పీఠిక.

అయ్యలరాజు నారాయణామాత్యకవి.

"నిందతునందతు వా సన్నసూయు రనసూయు ర్యత్ర కింతేన,
య త్సన్మానసగమసా మైవేదం మమ తు పాథేయమ్" 5

ప్రాచీనకవి. 56

హంసవింశతి యనునీపద్యకావ్యమును రచించిన యీమహాకవి యారువేల నియోగిబ్రాహ్మణుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. సూరనార్యునకుం బుత్త్రుఁడు. ఈయన తల్లి కొండమాంబ. ఇంటిపే రయ్యలరాజువారు. ఇక్కవి స్వవిషయము నిట్లు చెప్పుకొన్నాఁడు.

"వ. వెండియు నఖండతేజఃకాండమార్తాండమండల ప్రచండుండును, నిజవితరణా ఓ.
కర్ణనకృశీభూతపారావారపునరభ్యుదయకారణాయూసదానధారాప్రవాహసంజాతవ
వాహినీవ్యూహుండును, నిస్తులప్రశస్తసద్గుణరత్నాకరుండును,. . . నారాయ 158
ణామాత్య దేవేంద్రుండు కొండొక శుభవాసరంబున నత్యంతసంతోషితాంతః
కరణుండై" అని

దీనింబట్టి చూడఁ గవులకు సైజమగుదరిద్రము తన్ను బాధింపఁ జాలకుండఁగా ధనసంపన్నుండై గొప్పదాతయై యున్నట్టు పొడకట్టుచున్నది. తన్నొకరు పురికొల్పఁగాఁ గవిత్వమునఁ బ్రారంభించినట్లుగూడ నీతఁడు చెప్పుకొనక పోవుటంబట్టి దేశవ యము స్థిరపడుచున్నది. ఇష్టదైవమగు శ్రీరామమూర్తి స్వప్నమున సాక్షాత్కరించి నట్లు, గ్రంథమొనర్పం బురికొల్పినట్లు గూడఁ జెప్పుకొనలేదు కారణమేమో. 159
ఆశ్వాసాంత్యగద్యమునందు

"నిస్సహాయకవితానిర్మాణచాతుర్యనిస్తంద్ర,
శ్రీరామనామపారాయణ నారాయణామాత్య ప్రణీతము" 160

అని చెప్పుకొనుటంబట్టి పరికింపఁగా గ్రంథమునుజెప్పి యితరులకుం జూపి వారిసంస్కరణముల నంగీకరించుకవి కాఁడనియుఁ, బండితకవియనియు, శ్రీరామ భక్తుఁడనియు స్పష్టము గాక మానదు. మఱియు భగవద్భక్తాగ్రగణ్యులనం బ్రఖ్యాతివహించిన ప్రహ్లాదాదిపరమభాగవతుల నిష్టదేవతాస్తుతిలోఁ జేర్చుటం జూడ నీమహాకవి భక్తుఁ డను మాట దృఢపడకపోదు ఈమహాకవి యాగ్రంథమున నింతకుముందు దాను గ్రంథముల నొనరించినట్లు చెప్పుకొన కుండుటం జూడ నిదియే ప్రథమగ్రంథమని తేటపడుచున్నది.

ఆంజనేయశతకము తొలుత రచించి తరువాత హంసవింశతి నొనరించి యా పిదప దశావతారకథాసంగ్రహమును రచించినట్లు కొందఱు వ్రాసియున్నారు కాని ఆంజనేయ శతకవిషయమిందు వ్రాసియుండక పోవుటచే నిర్ధారణముచేయ వీలులేదు ఒకప్పు డది శతకమైనందున నీస్వల్పవిషయము నేల చెప్పుకొనవలయు నని యూరక విడిచియున్న నుండవచ్చును. దశావతారకథాసంగ్రహము నాచేతఁ బడలేదు కాన దానివిషయమును నేను జర్చింపఁజాలకున్నాఁడను

ఇఁక నీతఁ డేగ్రామమునఁ గాపురముండెనో యనువిషయము చర్చింపఁదగినదైయున్నది. అయ్యలరాజురామభద్రమహాకవి ఒంటిమెట్ట యనంబడు నేకశిలానగరవాసియనుట సర్వజనాంగీకృత మగువిషయము. రామాభ్యుదయము రామభద్రవిరచితముగదా అయ్యలరాజు, భాస్కరకవి యీయిరువురును రెట్టమతమును రచించినమహాకవులు వీరు కర్నూలు మండలములోని యెల్లపాలెమునకు బాలకుఁ డయి, యహోబలక్షేత్రమునకు ధర్మకర్త యయినవేంకటరాజునకు రెట్టమతగ్రంథము నంకితముచేసియున్నారు. కనుక వీరిరువురును గర్నూలుమండలములో నివసించువారే యనుట స్పష్టము రాజాశ్రయమునకై యితరమండలములలోనున్నవారు రాఁగూడదా యన్నఁ బైవేంకటరాజు పాళెగాఁడే కాని గొప్పరాజ్యము కలవాఁడు కాఁడు. అట్టివాని నాశ్రయించుట కెంతయో దూరమునుండి కవులు చనుదెంచి రన్నమాట విశ్వాసపాత్రము గాదు ఆప్రాంతముల నివసించువారికి వారియందు విశ్వాసము గల్గియుండును గాన వారాశ్రయించియుండుట స్వభావము కాఁబట్టి పైయిద్దరును గర్నూలుమండలవాసులో లేక యాచెంతనున్న కడపమండలవాసులో యై యుందురు కడపమండలమున కహోబిలము మిగుల సమీపము.

ఈనారాయణకవి హంసవింశతిలోఁ బూర్వకవిస్తుతిం జేయుచు

“ఉ. అయ్యలరాజు తిప్పసచివాగ్రణిఁ బర్వతరాజు రామభ
ద్రయ్యను భాస్కరాగ్రణిఁ బ్రధానవరుం దగుకొండధీరునిం

జయ్యన దిమ్మయప్రభుని సత్కవితారచనాఢ్యు లైనమా
యయ్యలరాజువంశజుల నాదికవీంద్రుల సన్నుతించెదన్

అని చెప్పుకొన్నాఁడు. దీనిం బరికించిచూడఁ గాఁ దనపూర్వులు మహాకవులైనట్లును తానావంశసంభూతుఁడనియు, నయ్యలరాజు వారికుటుంబము విద్వత్కవికుటుంబ మనియుఁ జెప్పుకొన్నట్లు స్పష్టము. ఇందతిశయోక్తి యెంతమాత్రములేదు. పయిపద్యమునఁ జేర్కొనఁబడినరామభద్రాదికవులు కడప, కర్నూలు మండలములోని వారయినట్లు స్పష్టమైనందున నీతఁడుగూడ నీప్రాంతముల నివసించినవాఁడే యని తోఁపక మానదు. ఇతని దేగ్రామ మని నిశ్చయింపఁ దగినయాధారము లీగ్రంథమున లేవు. ఊహ లెవరి కెట్లుతోఁచునో యట్లు నిర్ధారణము చేయునవకాశ మిందువలనఁ గలుగుచున్నది. ఇటీవల నాకుఁ దెలియవచ్చిన విషయ మేమనఁగా, ఈనారాయణకవి కడప మండలములోని పుల్లంపేట తాలూకాలోనున్న పొత్తపియనుగ్రామములోనివాఁడని, దానికిం దగినన్ని సాధనములు దొరకినంగాని 'ఇదమిత్థ' మ్మని సిద్ధాంతము సేయఁజాల కున్నాను.

కొందఱు నారాయణకవి నెల్లూరుమండలములోని గోరుగుంతలపాడనుగ్రామమున నుండినవాఁడనియుఁ గావున తనయొక్కయు తనమేనమామయొక్కయు గ్రామములకుఁ జేరువనున్న కంభము, మార్కాపురము మొదలగు గ్రామముల పేరులు చెప్పెననియు వ్రాసిరి. ఆమాట విశ్వాసపాత్రముమాత్రము గాదు.

హంసవింశతి పంచమాశ్వాసములో గ్రామములపట్టికలో "రాయదుర్గము, గుత్తి, రాయవేలూరు, రానుగొంది, మాహూరు, కాశి, గోలకొండ, ." అని ప్రారంభించి కలగూరగంపగా నామములు చెప్పఁబడియున్నందున దత్తమండలవాసియే యని స్పష్టమగునేకాని యితరవిధముగాదు. మఱియుఁ దక్కిన కొన్ని మండలములోని పెద్దపెద్ద గ్రామముల పేరులు చెప్పి దత్తమండలములోనున్న చిన్నపల్లెలపేరులు కూడఁ జెప్పియున్నందునఁ బైయూహకుఁ బ్రబల మగుసాధనము కనఁబడక పోదు. అందును గడపమండలములోనున్న పోరుమామిళ్ల, సిద్ధవటము, కసూరు, (కసునూరు) గండికోట, సింహాద్రిపల్లి, పుట్లూరు, చింతగుంట మొదలగు గ్రామముల పేరులు చెప్పఁబడియుండుటంబట్టి పరికించినను దత్తమండలములలోఁ గడపమండలవాసియే యని నిర్ధారణము చేయ నవకాశముగల్గునే కాని వేఱొకయూహ కవకాశము కల్గదు. ఇంతమాత్రముచేతనే యీనాయూహయు నిశ్చయముకానేరదు. దత్తమండలకవిచరిత్రమును వ్రాయుచున్నాఁడను గాన నప్పుడు చర్చించి వ్రాసెద. పుష్పగిరితిరు

సాళ్వుడుఁగూడఁ జేరొక్కనుటయుఁ గూడ నాపైయుద్దేశ్యమును బలపఱచుచు న న్నాచరిత్రమున మిగుల శ్రమించి చర్చింపఁ బురికొలుపు చున్నది

పంచమాశ్వాసములో "ముంగిస, నీపంగి, జోణంగి, యింగిలీషు, ఫుక్కగుంపు లఁ గోఁతుల. గొన్ని గొనియె" అని చెప్పియుండుటంబట్టి చూడ నూఱు నూటయేఁబది సంవత్సరముల క్రిందట నున్నవాఁ డని చెప్పవచ్చు నేమో. ఇఁక నివిషయమును వదలి ప్రకృతవిషయమునకుం గడంగెదను

ఇక్కవికవితాశక్తి యెట్టిదనియు యిపుడు విచారింపవలయు. దేశకాలాదుల నిర్ణయించు గ్రంథములు వేఱుగానున్నవి ఆవిషయ మిట నంతగాఁ జర్చింపఁ దగినది కాకపోయినను సందర్భమును బట్టి మూఁడుమాటలు వ్రాయవలసివచ్చినది. ఈహంస వింశతి యైదాశ్వాసముల గ్రంథము. హంస హేమావతికి నిరువదిదినములు కథలు చెప్పి యామె పరునింటికిఁ బోకుండఁ జేసినది కావున హంసవింశతి యని గ్రంథము నకు నామముగల్గినది. గ్రంథి మంత పెద్దదిగాకపోయినను నవరత్నములను దిరస్కరించు పద్యము లిందుఁగూర్పఁబడియుండుటచే నిది వరమణిహారమని చెప్పకతప్పదు ఒక్క దానినిమించి వేఱొక్కపద్య మలరారుచుండును. శైలియో రసికజనహృదయానంద జనకము. కథలో నొకదానిని మించి వేఱొకటి బుద్ధిచమత్కారమును జూపుచు న్నవి. ఇట్టి యుత్కృష్టగ్రంథరాజమువ్రాసి యిమ్మహాకవి సమానులలో నుత్తమ శ్లోకుఁ డయ్యెను వేయిమాటలేలగాని యిక్కవిమహిమ నిపలెఁ గవిత్వము చెప్పుట కడుదుర్లభము కందిమునకు గవిబ్రహ్మ యగుతిక్కయజ్వ యని విని యుంటి మి తరువాత నే నని యాధునికులలోని కవిచౌడప్ప చెప్పకొనిగెను ఇమ్మహాకవి కందపద్యముల నల్లుటలో దిక్కయజ్వను మించె నని చెప్పి మహాపాతకము నారిం చుకొన నభిలషింపనుగాని యింతవాఁ డని చెప్ప జంకుపడి వెనుకంజ వేయను. ఒక్క కందములేగా దేపద్యము చదివినను సెబాసని శిరఃకంపము చేయవలసియే వచ్చును నారాయణకవిని నోటికసి దీరఁ దిట్టవలయు నని ప్రూనుకొన్న కరినాత్ముఁడుగూడ సాంతముగాఁ జదివినచో నమస్కరించి శతధాసహస్రధా పొగడునే గాని వేఱొక మాట నోటఁజెప్పఁజాలఁ డని నానిశ్చయ మని త్రికరణశుద్ధిగాఁ జెప్ప సాహసింపు చున్నాను.

ఈగ్రంథము నీతిబోధకము గా దనియు, జెడుతలంపులను వృద్ధిచేయు ననియుఁ గాన నష్టగ్రంథమనియు నిట్టి గ్రంథమునఁ దనశక్తిని వినియోగించి కవి తనజీవితమును వ్యర్థము చేసికొనియె ననియును గొందఱతాత్పర్యము. నే నిట్లనఁ జాల కున్నాను. అల్ప

మతినగుటచే నే నొక్కఁడనే కాదు నిష్పక్షపాతమతు లగు పెక్కుమంది యట్లనక తప్పదనియు నాభావము.

ఇందు హేమావతి యిరువదిదినములు భర్త దేశాంతరము పోయిన కారణముచేతను, హేల యను నొకదూతిక ప్రోత్సాహముచేయుట చేతను, చిత్రభోగుఁడను నాపురపాలకుఁ డైనరాజు నొద్దకుఁ బోవఁ బ్రయత్నింపఁగా నామె యింట నున్న హంస యాహేమావతి కేమోకథలు చెప్పి యాబుద్ధి మాన్పె నని చెప్పఁబడి యున్నది.

పరసంగమమునకై యువ్విళ్ళూరుచు నింటఁ గాపాడించు పెద్దలు లేక తానే యధికారముగలదిగా నున్ననవయువతికి నాబుద్ధిమాన్పుటకు వేదాంతవాక్యములు పనికివచ్చునో, ఆమెకు విన రుచించునట్లు ఆలాటి కథలనే చెప్పి, యట్టికృత్యములలోఁ రాఁ గల కష్టములం దెల్పి, చిక్కులు సంభవించినపుడు తప్పించుకొనునంత శక్తి నీకుఁ గలదా యని ప్రశ్నించి, యామె చెప్పఁజాలక యూరకుండఁగాఁ దా నాయుక్తిని దెల్పి, నీకట్టి శక్తికూడ లేదే యెట్లిప్పుడు బూనెద వని చీవాట్లుపెట్టి, యామె బుద్ధిని మరలించి సన్మార్గమున నెలకొల్పిన నామాటలు పనికివచ్చునో, బుద్ధిమంతులే నిశ్చయింతురుగాక

దుర్జనుని సజ్జనునిగాఁ జేయుటకు దండనము పనికిరాదు. సామోపాయ మావశ్యకము. శ్రోతకు హితముగా ముందు మాటలాడి, సమయోచితముగా నీతులు చెప్పి, యతనిమార్గము తప్పుగా నున్నదని యతనికే తోఁచునట్లు చేసి క్రమముగా సజ్జనుల మార్గమునకు నతని దేవచ్చునే గాని గుబాలున నొక్కపెట్టున నీతివాక్యములు తాను చిన్నతనమున వల్లించినవి చదివి వెంటనే వానిని సజ్జనశిఖామణి జనకునిజనకునిగాఁ జేయ శక్యముగా దని నానమ్మకము.

మొత్తముమీఁద నట్టివిషయములు గలగ్రంథము తొలుదొల్త నీతిబాహ్య మనియే తోఁపకపోదు. అంతమాత్రముననే దానిని దూషింపఁగూడదు అట్టి గ్రంథమునఁ జివరకుఁ దేలునీతి యేమని విచారింపవలయు.

ఆనీతి చెడుత్రోవలఁ బోవఁ జూచునొక యన్నులమిన్నను సన్మార్గమునఁ బోవునట్లు చేయుట యని తేలినపుడు దానిని మెచ్చవలయునే కాని యందున్నకథాంతర్భూతములగు పద్యముల నాల్గింటిని వ్రాసిచూపి యిట్టియవినీతి బోధకపద్యములున్నవి గాన నీగ్రంథము దుర్నయము బోధించునన రాదు. ఈవిషయమై యీగ్రంథమున నైదవ యాశ్వాసమునందు

క. పరపురుషసంగమం బిహ, పరసుఖదూరంబుగానఁ బాతివ్రత్య
స్ఫురణగలసతులు మదిఁ గోరరటంచును నిశ్చయించి ప్రమదం బెసఁగన్

అనియు,

ఉ. మున్నలరావణాదులు సముద్ధతి సాధ్వులఁ గోరి యేమిసౌ
ఖ్యోన్నతిఁ జెంది రిట్లగుట నుర్విజనావళు లన్యకాంతలం
బన్నుగఁ గోరరాదు కనఁ బాతకమంచుఁ దలంచి యింతిపై
నున్నమనంబు ద్రిప్పకొని యన్యోచితపద్ధతినుండె భూవరా

అనియు జెప్పఁబడి యున్నయవి ఈనీతులను మనంబునం దుంచుకొనియే యీమహా
కవి యింతగ్రంథమును బెంచి వ్రాసియున్నాఁడు.

కథాచమత్కారములు.

ఇంక నిందగు కథాచమత్కారములం గూర్చి యించుక తెలుపవలసియున్నది కొంతరేయి హేమావతి హేలయను సాతిశ పుణికొల్ప శృంగారించుకొని చిత్రభోగు నింటికిఁ బయనమై ప్రాణపక్షి మనఁదగియున్నహంసయొద్దకు వచ్చి తన యుద్యమమును దెల్పఁగా హంస యామెకు భర్తలేనితఱి నిల్లువెడలి పోఁగూడదనియుఁ బరపురుష సాంగత్యము మహాపాపహేతు వనియుఁ జెప్పెను. అప్పట్టునందు

ఉ అక్కట! భర్తఁ గాపురము నారడిపుచ్చి నృపాలమౌళితోఁ
జొక్క గమించు నందులకుఁ జొచ్చినఁ దారకబంధువర్గముల్
దక్కఁ బనేతు రమ్మ చరిత్రవ్రతముల్ చెడునమ్మ జాతికిం
బక్కన నిందఁ జెంది తలవంపులు దెత్తు రఁటమ్మ మానినీ. 124

సీ ఆత్తమామలు గన్న నారడిపుత్తురు బావ పరీక్షింప నేవగించు
మఱఁదులు గాంచిన గఱకఱి నెంతురు నదినె లెఱింగిన వాసిచెడును
బంధుపుల్ గనినచోఁ బఁగనింపింతురు తోడికోడలు చూడ నాడికొనును
బతి గనుఁగొన్నచోఁ బ్రాణహాని యొనర్చు నాడవా రెఱిగిన వన్నెదఱుగు
తే నరయ నిది గాక యన్నిట నాఁడుపుట్టు
పుట్టఁ బాపంబు పుట్టినఁ బుట్టినింటి
కేని మఱి వొచ్చినింటికిఁ గీర్తిఘనత
దేక యపకీర్తి దెత్తురే తెలివ లెచట. 125

సీ. సంక్తికంఠుని మోహపరితాప మెంచెనే భువనమాత జగత్పవిత్ర సీత
యలపులిందునిబొంద నాసక్తిఁ జెందెనే ప్రియహితామితనయభీమతనయ
నహుషునివిరహాంపుఁ దహతహ ల్పొచెనే సాంద్రసద్గుణచర్య యింద్రుభార్య
మఱి సింహబలునిపై స్మాయలఁ జిక్కెనే యారడి పనిఁబూని యాజ్ఞసేని
తే. మునుపటి పతివ్రతలు మహామూర్ఖచిత్తు
లైనదుర్జను లతిఘోరసూనసాయ
కాస్త్రజర్ఝరితాత్మలై యాసపడిన
మాన ముడిపుచ్చుకొని రటే మచ్చకంటి. 127

చ. పతిహితభక్తిచే వెలయు పద్మదళప్రతిమాననేత్రలున్
వ్రతములసోద లేటికి ధ్రువంబుగఁ బుణ్యము లబ్బునెప్పుడుం
బతిని దిరస్కరించి పరభర్తలఁ జెందినభామపుణ్యముల్
గతజలసేతుబంధములు గావె పచింపఁగ నెంతనోచినన్. 123

అను నీమొదలగుపద్యరత్నములను గ్రంథకర్త కూర్చి యాగ్రంథము నలరారఁజేసి యున్నాఁడు. ఆమెచిత్తస్థితి నెఱింగి తగినయుపాయము నాలోచించి యెట్టులేని కాలము పుచ్చవలెనని యూహించియే

మ. అధిపుల్ క్రూరఫణిస్వరూపుల ....లీడేర్చుకో 135

అను మొదలగు మాటలు చెప్పి నాఁటిరేయి పుచ్చెను. మఱునాఁడు రాత్రి ఆమె యథాపూర్వకముగ సింగారించుకొని రాఁగా నిఁక నీతులవలన లాభములేదని యుపాయము తెలిసినఁగాని యిప్పనిలో మెలఁగరా దని చెప్పి య దెటని యామె ప్రశ్నించునట్లు చేసి యొకకథచెప్పి కథాంతమున నిట్టి యిక్కట్టున నెట్లు బొంక వలెనో తెల్పుమని యడిగి యతఁడు చెప్పలేకపోఁగా తానే యావ్యర్థతిని తెల్పుచు నాఁటికోయిని బుచ్చెను అట్లే యిరువదిదినములు గడిపెను ఇందలి కథలన్నియు నొక దానికన్న నింకొకటి యుక్తిలో మించునట్లుండును. ఒకకథకన్న నింకొకకథలో నడి గినప్రశ్నమునకు సమాధానము చెప్పుటకు బుద్ధిచమత్కార మెక్కువ కావలసి యుండును. పోనుపోను కథలు మిగులఁ జమత్కృతి చెన్నారుచుండును ఇట్టు లిరువదిదినములు గడిపి హంస హేమావతిని దుర్వృత్తికి బోనుగాకుండఁ జేసెనని కవి గ్రంథరూపమునఁ దెలియఁజేసెను.

ఒక్కొక్కకథయు వ్యభిచారమునే బోధించుచున్నదే యెట్లిది నీతిబోధకమగు ననరాదు. హేమావతిదుర్వృత్తిని రూపుమాపుటకు నితరోపాయము సాధ్యముకాదు

గాన నీయుపాయమే తగినదని భావించి యీ మార్గముననే పుట్టువుడ కామెను సచ్ఛీలాలంకారభూషితనుగా నొనరించెను. కావున మొత్తముమీఁద గ్రంథము దుర్నీతిబోధక మనరాదు గ్రంథకర్త యాశయముగూడ నట్టిది కాదు.

‘వేడినీరు పోసిన నిండ్లు మాడిపోవునేమో’ యని శంకనొందినట్లు ఒక్కొక్క కథను బఠించి కొంపమునిఁగిపోయెనే యని విభ్రాంతినొందుధీరస్వాంతుల కొక్కనమస్కార మనుటకన్న నెక్కువవ్రాయ నా కవసర మిటఁ గనఁబడ లేదు.

ఇంతట నీవిషయ ముజ్జగించి యిమ్మహాగ్రంథమునం గల పద్యములయందలి చమత్కృతింగూర్చి యించుక తెలిపెదను.

ఇమ్మహానుభావునకుం గలలోకజ్ఞాన మసమానమనుట యతిశయోక్తియని యెవ్వరన రని నానమ్మకము. ఒక్కొక్కకథలోఁ బ్రస్తావమునకుం దగిలినకులముల వారివిషయములు చర్చించునపు డీయనకుంగలలోకజ్ఞానము తేటపడఁగలదు. ఒక్కొక్కతెగవారికిం గావలసిన వస్తువులపేరులు, వారియాఁడువారికింగల యాభరణముల నామములిట్లు తెలిసికొని కూర్చెనో యని యోజించునపుడు మనస్సు ఆశ్చర్యమును బొందకపోదు. పెక్కుప్రదేశములుతిరిగి యందున్నవారియాచారములు పరిశీలించుటలో నీతని శక్తి యనుపమానము. ఇంతమాత్రమే కాదు. ఒక్కయర్థముగలపదము లెన్నిగలవో యన్నియుం నీతఁడు కూర్చి కవులకు మహోపకార మొనర్చెను ఈక్రిందిపద్యములం బఠింపుఁడు.

సీ. వెలయ హరిశ్చంద్రు విధమున నలుని వీఁకను బురుకుత్సుచాడ్పునఁ బురూర
వునిలీల సగరు లాగునఁ గార్తవీర్యుమర్యాదను గయుక్రియ నంబరీషు
మతమున శశిబిందుమహిమ నంగుని తేఱఁ బృథునిమాడ్కి మరుత్తువృత్తి భరతు
నీతి సుహోత్రునిభాతి భార్గవుబలె రామువోలిక భగీరథునిపోలుపు
తే. న శిబిసంగతి మాంధాత నయమునను య, యాతిసరణి దిలీపునియట్ల రంతి
రీతి నాచక్రవాళపరీతభూత, ధాత్రి పాలించుసవిభుండుదద్విభుండు. ౧. ఆ ౪౫.

ఇట్టిపద్యము లింకనుం గలవు. ౨ ఆ. ౧౪ ప. ౫ ఆ. ౮౬ పద్యములను జూచునది.

ఇంతియకాక శ్రుతిస్మృతి శాస్త్రపురాణేతిహాసాదులనామములను, ధాన్యవిశేషములపేర్లను, గూర్చినపద్యముల నొక్కసారి చదివినయెడలఁ బరమానందమును బాఠకు లనుభవింపకపోరు. సంస్కృతసమాసములు గలపద్యములను, దేశ్యపదములు గలపద్యములను జూచితిమా శిరఃకంప మొనర్చి బళీ యనకుండ వీలుండదు.

ఈయుదాహరణములు పైవిషయమును సిద్ధాంతీకరింపఁగలవు.

సీ. క్రీడావహిత్థప్రవేగోన్మదోగ్రరోషప్రదోష వితర్కచపలధైర్య
.... జడిసి తెలిసి. ౪ ఆ. ౮౩ ప.

ఉ. అంత వసంతవేళఁ జెలు వంతట నెంతయుఁ సంతసిల్లె న
త్యంతలతాంతకుంతదళపత్త్ర నిశాంతదురంతతాంతతా
శాంతికరంబు.......... .. .. ౫ ఆ. ౨౨౨ ప.

దేశ్యపదములకూర్పు.

చ. సకినెలకీలుకంఠమునఁ జాయ మెఱుంగులసొంపు కెంపు ము
క్కుకొనల పచ్చరాచిలుక కోళ్లఁ దనర్చినపట్టు పట్టెయ
ల్లికపయి జాఫరాజినుఁ గులేవునఁ జెందుపలంగుపోషుత
క్కికగలజాళువాగొలుసు గీల్కొను మంచముపైమహోన్నతిన్. ౧ ఆ. ౨౩౯ ప.

ఇట్టిపద్యముల నింకనుం జాపుటకంటె పుస్తకమునే పఠించి చూడుఁ డని చెప్పుట మేలని తోఁచుచున్నది.

అర్థచమత్కృతి యాతనికి సుగ్గుతోఁబెట్టిన ట్లున్నదని యీ క్రిందపద్యము తేట పఱుపకపోదు.

సీ. కువలయానందంబుఁ గూర్చి యేలు ఘనుండు విబుధులఁబోషించుస ద్వితరణుండు
సర్వజ్ఞమౌళిభూషణ మైనధన్యుండు లలితవిభ్రమరూపలక్షణుండు
పరవిగళల్నించు శ్యామాభిరాముండు వఱలెడుసన్మార్గవర్తనుండు
విష్ణుపదార్చితవిహితశుభ్రకరుండు శమితతమోహారి యమితశీలుఁ
తే దమ్మహారాజచంద్రుఁ డాయననిజాంత, రంగమంతయుఁ నిసుఁజేర్చి రమణతోడ
నేలఁగలఁడమ్మ నీపుణ్యమెసఁగునమ్మ, తమిని నీడేర్చవమ్మ కుందనపుబొమ్మ.
౧ ఆ. ౯౭ ప.

ముక్తపదగ్రస్తము.

సీ. శ్రీపార్వతీకుచశిఖరస్థలవిహార హారాయమాణమహాభుజంగ
జంగమస్థావరసంచారసమభావ భావజరూపప్రభావహరణ
రణరంగనిర్జితకాద్రవమహాసుర సురయక్షసేవితచరణయుగళ
గళదరస్థాపితకాలకూటక్షీర, క్షీరాబ్ధిపుత్రీశఘోరబాణ
తే. బాణనామకరాక్షస త్రాణదక్ష, దక్షకల్పితయాగవిదారణోగ్ర
యుగ్రభీమాదినామధేయప్రసిద్ధ, సిద్ధభయభంగ కాళివిశ్వేశలింగ.
౧ ఆ. ౧౪౮ ప.

శృంగారము.

సీ. జల్లిమాటలుగాక జరిచేయవచ్చునే పవరంబు లీశిరోజాతములకుఁ
బూఁతసుద్దులుగాక పోల్పంగవచ్చునే చందనం బీమేనిగంధమునకు
... . నొక్కకవేళనదియు. ౧ ఆ. ౨౧౧ ప.

కందము.

నమ్మత్తు చిమ్మ నొకకథఁ, గ్రమ్మఁ జెల్వెదను వేణిఁ గ్రమ్మువిరులపైఁ
దుమ్మెదలు జుమ్మజుమ్మనఁ, గొమ్మాతలయూచి మెచ్చు కొమ్మా నన్నున్.
౨. ఆ. ౬ ప.

స్వభావోక్తి.

ఉ. మోమువహించెఁ దెల్వ బిగిమోవి రుచుల్దగ సందడించె వృ
త్తాస్య మతి మించెఁ జన్మొనలు శ్యామలకాంతి వహించె యానముల్
వేముఖు మందగించెఁ గడువృద్ధి భజించెను గౌను చిట్టుముల్
రాఘుడు సంభవించె నభిరామతరంబుగఁ జేరచిక్కినన్. ౨ ఆ. ౯౩ప

కల్పనలు.

తే. కొమరు పొక్కిలి బంగారుకుండెయందు, రతియుశ్శృంగార మనుధాన్యరాశినించి
పంచ విడినట్టిరోకఁ బంచుమీఱి, రోమ రాజిదనర్చు నారూఢిగాఁగ.
౨. ఆ. ౧౦౦ ప.

తే. వ్రయానంబు లోనాగచక్రకుచలు, నిలువఁ గన్నులతో దేవనీలకచలం
బాలిమృదుగతిచపలేక్షణములగలి, క్రిందుమీదయ్యెఁ గాద పూర్ణేందువదన
౨ ఆ. ౧౮౧ ప

ఇ ట్లిట్టి యన్నివిషయముల నెత్తిచూపినను దృప్తికాఁజాలదు. ఇంకను జెంచి వ్రాయఁబట గ్రంథమంతయు నిందు వ్రాసినట్లగును కాన వదలితిని.

ఎట్టిమహాత్ములకైనను బ్రమాదము లుండకపోవు. "ప్రమాదో ధీమతామపి" అనుట స్పష్టమేకదా. ఇమ్మహాకవి యన్నివిషయములలోఁ బండితుఁడై, లోకానుభవము గలిగి సొంపుగఁ గవిత్వముఁ జెప్పనేర్చియు వ్యాకరణమును బెక్కుతావుల మఱచి పోయి స్వేచ్ఛగాఁ బ్రవర్తించి "నిరంకుశాః కవయః" అనుమాటను సార్థకము చేయఁ జాచెనని చెప్పవలసి వచ్చెఁగదా యని చింతించెదను. కొన్నికొన్నితావులఁ బద్యములలోఁ గూర్చినపదములు క్రొత్తగాఁ గనఁబడుచున్నవి. అందుఁ గొన్నింటి నిం దుదాహరించెదను.

తత్సమసంధులు.

అసాధువు.	సాధువు.
కెలంతదిగాక ౨ ఆ. ౧౨౮ ప.	కెలంతయదిగాక
కుటిలకుంతలయ్యోడక్ ౫ ఆ. ౭౭ ప.	కుటిలకుంతలయయ్యోడక్
ఆరతిసేనపుడు ౫ ఆ. ౧౩౭ ప	ఆరతిసేనయపుడు

ద్రుతముపైనున్న యచ్చునకు సంశ్లేషము.

జలాభిపూర్ణమగుచున్నాబావి ౧ ఆ. ౧౮౫ ప.
అటుకన్నెలమిక్ ౩ ఆ. ౯౧ ప.

ఈక్రిందిసంధికి దేవుఁడే శరణము.

ఖరకరుఁ డస్తమించుదనుకా నొకరీతి. ౫ ఆ. ౮౩ ప.

విభక్తి ప్రత్యయపుఁ జమత్కారము.

ఉపనాయకులతో రతి ౫ ఆ. ౩౧౨ ప.

క్త్వార్థకసంధులు.

అసాధువు.	సాధువు.
అనిదీవించక్షత ౧ ఆ. ౪౮ ప.	అని దీవించియక్షత
చూచిది తెలియదు ౩ ఆ. ౬౩ ప	చూచియిది తెలియదు
చూచిటురమ్ము ౩ ఆ ౧౫౭ ప.	చూచియిటురమ్ము
చూచదయత ౪ ఆ. ౩౦ ప.	చూచియదయత
తాల్చ్యొగిక్ ౫ ఆ. ౮౪ ప.	తాల్చియొగిక్
తలఁచటు ౫ ఆ. ౧౯౫ ప.	తలఁచియటు
వచ్చిట ౫ ఆ. ౧౭౧ ప.	వచ్చియిట

వచ్చిట యనునది యడిదము సూరకవిమతమునుబట్టి సాధువే. "ఇదఁగవచ్చు నుల్యళ్ళుపై నిత్యసంధి" అని. అయినను శ్రుతి కటువుగా నున్నది.

ఉవర్ణమునకు ముందు నగాగము లేమి.

అరుదైనపిఱుఁదుకు ౧ ఆ. ౬౨ ప.
వాడు తెదిరి ౧ ఆ. ౨౩౩ ప.

ద్రుతసంధులు.

ఏఁటిమీఁదాఱుకెలు	౩ ఆ, ౧౫౧ ప.	ఏఁటిమీఁదవాఱు కెలలు	అనవలయు.
తోడి తెచ్చితింటిమి	౫ ఆ. ౧౬౧ ప.	తోడి తెచ్చితినింటిమి.	

నుగాగమము రాకుండుటకు.

నోరవెడలగ్ని దీప్తులు. ౫ ఆ. ౫౮ ప వెడలునగ్నిదీప్తు లనియుండవలయు.

ఈక్రిందివి వింతరూపములు.

తప్పులు		ఒప్పులు
పొందుపఱచుక	౧ఆ. ౧౮౨ప	పొందుపఱచుకొని
పూత్తుక	౧ఆ ౧౯౯ప	పూత్తుకొని
తెలుసుక	౧ఆ. ౨౩౧ప	తెలిసికొని
కట్టుక	౧ఆ. ౨౫౯ప	కట్టుకొని
అలవఱచుక	౨ఆ. ౧౧౧ప	అలవఱచుకొని
అక్కునఁజేర్చుక	౨ఆ ౧౬౪ప	అక్కునఁజేర్చుకొని
అలవరించుక	౨ఆ ౨౦౫ప	అలవరించుకొని
త్రొక్కుక	౨ఆ. ౨౩౬ప	త్రొక్కుకొని
పెట్టుక	౪ఆ ౧౧౩ప	పెట్టుకొని
తెఱచుక	౪ఆ ౧౬౮ప	తెఱచుకొని

ఇట్టి వింక నెన్నియో కలవు. గ్రంథవిస్తృతి భీతి మానితి.

ధాతువులు.

చేరురమ్ము ౧ ఆ ౧౨౪ ప. ఈరూపము పెక్కుతావుల నీగ్రంథమునఁ గానఁబడుచున్నది "చువర్ణకంబులతోడ దుగ్ధకారంబు తకారంబగు" బాలవ్యాకరణము క్రియాపరిచ్ఛేదము ౧౦౮ సూ. "చేతురు కోతురిత్యాదు లసాధువులని యెఱుంగునది కొందఱివి సాధువులే యని యుపయోగించుచున్నారు ప్రయోగములు గలవను చున్నారు.

తప్పుసమాసములు.

అష్టోత్తరశతతిరుపతులు ౪ ఆ. ౨౧౫ వచనము.

అఖండయతి.

త్రుక్కిఁడులు ప్రింగుకొనుచు నొక్కొక్కరొకరె. ౪ ఆ. ౩౫ పద్యము ఈ యఖండయతిని సాధింపఁబూని కొందఱు భారత ద్రోణపర్వమున నాల్గవయాశ్వాసమున సాత్యకితో భూరిశ్రవుఁడు చెప్పుమాటలలో నున్న "లేఁడు లేక వృత్తించిన యప్పాండవజ్యేష్ఠునకుఁ దలవంపుగాఁగ" అనుపద్యమును లేఁడువలేక వృత్తించిన యప్పాండవాగ్రజునకుఁ దలవంపుగాఁగ" అను తప్పుపాఠముగా గ్రహించి సాధువే యనుచున్నారు.

మఱికొన్ని తప్పురూపములు.

కంఠ్లు ౫ అ. ౧౫౩ ప ఎలవిక్, కాయి, ప్రౌఢతనము ఇత్యాదికములు పెక్కులు గానంబడుచున్నవి. వీనిని బ్రమాణములుగాఁ గైకొనినచో భాషాలలనామణి శృంగారము చెడుననుటకు సందియముండదు.

ఇట్టి వెన్నియో యిందున్నవి. కొన్నియతులుకూడఁ జెడినవి. వానినెల్ల వ్రాయుట యనవసరమని మానితి. చూపిన వానిలోఁ గొన్ని సాధువులని తమకుఁ దోఁచిన నన్ను మన్నింతురుగాక నాకుఁ దోఁచినవానిని మీకుఁ దెలియఁజేసితిని

ఇట్టి వెన్ని తప్పు లుండినను ఈమహామహుని కవిత్వము నిరుపమానమై శృంగారసాగరమని చెప్పఁదగిన సుజనసులికిం దగియున్నదని మాటిమాటికి నిరాఘాటముగాఁ జెప్పఁగలను. ఈగ్రంథమునఁ బ్రమాదపతితములగు తప్పులను ద్రోసివైచి సాధురూపములం గైకొని యీసుకవిశైలి నవలంబించి కవిత్వము చెప్పినఁ గర్ణరసాయనమై యుండుననుట కావంతయుసంశయములేదు. ఇంకను బెంచివ్రాసిన గ్రంథవిస్తర మగు నన్న భీతిచే మానితిని

కడప.
10-10-1919.

ఇట్లు విన్నవించు విధేయుఁడు,
జనమంచి శేషాద్రిశర్మ.

శ్రీ ర స్తు

హం స విం శ తి.

పీ ఠి క.

రామాంశజ యైనజానకి యురస్సీమాంతరాత్యంతవి
స్తారప్రోజ్జ్వలహారనాయకమణీ సందర్శితంబౌనిజా
కారం బారసి యన్యకాంత యను శంకం బొందు సం చెంచి త
న్నారీ రత్నము సంకపేఁ నిడు సీతాభర్త నన్ బ్రోవుతన్. 1

చ. తన కిది కేళిసన్మమయి తద్దయుఁ బద్దు వహించి తొల్లి లో
చనముఖహస్తపాదయుఁగ సామ్యముఁ జెంది సుగంధసంపదన్
దనరఁ దొడంగె నిప్పు డని తా దయ మీఱఁగఁ జేతఁ బట్టెనో
యన వనజాతపాణి యగునట్టిమహీసుత మమ్ముఁ బ్రోవుతన్. 2

క. యమునాగంగాఝురసం, గమవిభ్రమ మాశ్మ సేవకప్రీతతికిన్
దమరుచు విడ నెడయక లో,కము లేలు భవానిశివుఁడు గడు మముఁ బ్రోచున్ 3

ఉ. మేరునగప్రపాతమున మించి రహించుకనన్మణిప్రభాం
కూరకదంబకం బనగ కుంకుమగంధరసంబు భారతీ
క్రూరకుచద్వయీనిహతి గొప్పయురంబున డంబు జూపఁ బొ
ల్పారు సరోజపీఠిఁ గొలు వయ్యెడు దేవుఁడు మమ్ముఁ బ్రోవుతన్. 4

తే. వాణి నజురాణి ఘననీలవేణి మధుర,వాణిఁ బల్లవసంకాశపాణిఁ బృథుల
సైకతశ్రోణి నాత్మలో సన్నుతింతు,సుమధుమధురసుధావచస్స్ఫూర్తికొఱకు. 5

శా. లీలాకేళికృతస్వకందుకము లై లెక్కింపఁ గారాని యు
ద్వేలాత్మశ్రవణద్వయప్రచలనావిర్భూతవాతోత్థగో
త్రాళు ల్భ్రామి నభోంతరాళమున నృత్యం బాడ నర్తించు గా
రీలీలావతిపట్టి మత్కృతికి నిర్విఘ్నత్వ మిచ్చుం గృపన్. 6

ఉ. తావక పాదపద్మములతాడన మొక్కటిదక్క చేయుల్
గావు మదీయపాణులకుఁ గావునఁ జూడుము వీని నంచు నీ
తావిభు మ్రోల నిల్చి ప్రమదంబునఁ జూపెడురీతి మోడ్చు కే
ల్పావనభక్తిఁ బూనెడుకృపావని పావని నెంతు నామదిన్. 7

చ తనతనుకాంతి కాంచనకృతంబులరీతి రహించ మారుతా
శనవరభూషణౌఘములసొంపు గనుంగొని చేయి సాఁచి కై
కొనఁ బటుపూత్కృతుల్ ఖగుడ ఘోరఫణావళు లెత్త భీతిచా
లనము వహించునైజగుణలం గని నవ్వు సుపర్ణు వేఁడెదన్ 8

తే. ఆత్మఁ బ్రహ్లాదరుక్మాంగదాంబరీష, శౌనకవ్యాసశుకపరాశరవిభీష
ణార్జునవసిష్ఠపుండరీకాఖ్యభీష్మ, దాల్భ్యనారదముఖ్యులఁ దలఁతు భక్తి 9

సీ. వాక్యనిర్జితశేష వాల్మీకి వాల్మీకి హరిభక్తియుక్తిధీవ్యాసు వ్యాసు
ఘనభావకాళిదాసును గాళిదాసును జారుమాధుర్యవాచోరుఁ జోరు
దివిజేంద్రధనదవైభవభూతి భవభూతి ధర్మబుద్ధి నవీనదండి దండిఁ
గవితాశ్రహృష్టమాధవమయూరు మయూరు భాసురాకృతిఁ బుష్పబాణుబాణు
తే. మానితాచారమహితాసమాఘు మాఘు, ధ్యానబద్ధమురారి మురారి గాత్ర
పటువిభారవి భారవిఁ బ్రస్తుతింతు, సర్వశబ్దార్థవిజ్ఞానసరణికొఱకు. 10

ఉ. నన్నయభట్టు భీమకవినాథుని దిక్కనసోమయాజిఁ బె
ద్దన్నను ముక్కుతిమ్మసచివాగ్రణి బమ్మెరపోతరాజు గా
రన్నను రంగనాథుని మహామహులఁ బిల్లలమఱ్ఱివీరభ
ద్రు న్నుతియింతు నాంధ్రకవిరుద్రుల సత్కరుణాసముద్రులన్. 11

ఉ. అయ్యలరాజుఁ దిప్పసచివాగ్రణిఁ బర్వతరాజురామభ
ద్రయ్యను భాస్కరాగ్రణిఁ బ్రధానవరుం దగుకొండధీరునిం
జయ్యనఁ దిమ్మయప్రభుని సత్కవితారచనాఢ్యులైన మా
యయ్యలరాజవంశజుల నాదికవీంద్రుల సన్నుతించెదన్ 12

చ. సరసులు గద్యపద్యములచాతురిఁ గిం దల లూఁచి మెచ్చఁగా
విరసు లసూయచేఁత మఱివేడ్క వహింపరు తేఁటిమొత్తముల్
శరదరవిందబృందఘనసారమరందసుగంధసంగ్రహ
స్ఫురణవహించుఁ గాని పురసూకరపంక్తులు చెంద చేర్చునే 13

వ. అని యిష్టదేవతాప్రార్థనంబును సుకవిస్మరణంబును గుకవితిరస్కారణంబును
గావించి తదనంతరంబ. 14

సీ. ఎవని కీర్తి కుభృద్ధనకుభృద్ధరబుధ కరిసైంధవసమిద్ధహారిణరుచిర
మెవనిమేధంబు రుద్భవక భుగ్ధవవిధూ ద్భవమరుద్ధవగురు ప్రతివిఘాతి
యెవనియావహిమ రుగ్భవసరిద్ధవలసద్భువనభత్త్రిపురభిద్భూరిమహిమ
యెవనిరూపమ్మృతభుగ్ధవసుతోడ్వీడ్రతీ డుడ్వీడ్భృదాప్తపుత్త్రోల్లసనము
తే. మంత్రిమాత్రుండెయతఁడుదుర్మంత్రిమంత్ర, తంత్రసంభ్రాసకరణస్వతంత్రుఁడయల
రాజవంశసుధావార్ధి రాజసూర, యార్యనారాయణామాత్యవర్యుఁ డలరు. 15

వ. వెండియు నఖండతేజఃకాండమార్తాండమండలప్రచండుండును నిజవితరణాకర్ణ నకృశీభూతపారావారపునరభ్యుదయకాంక్షానూనదానధారాప్రవాహ సంజాత మహావాహినీవ్యూహుండును నిస్తులప్రశస్తసమస్తసద్గుణసత్పురత్నాకరుండును గౌండిన్యసగోత్రపవిత్రుండును గొండమాంబాగర్భవారాశిచంద్రుండును నగునయ్యలరాజు నారాయణామాత్యదేవేంద్రుండు గొంతొక శుభవాసరంబున నత్యంత సంతోషితాంతఃకరణుండై. 16

షష్ఠ్యంతంబులు.

క. వారణభయ వారణజయ, కారణ చక్రాహతాంకరివారునకున్
నీరాకర ధారాధర, భారాజీ భాసురప్రభాపూరునకున్. 17

క. ధీవరణ ఖరదూషణ పం, క్తీశ సురవిభీషణోగ్రశోభనమతికిన్
శేషాహిప భాషాధిప, యోషాంపరాన్యకీర్తి యోగోన్నతికిన్. 18

క. సింధుసుపుత్రీకుచధర, కంధరశుభవిగ్రహునకుఁ గమలజసురరా
ట్సింధురముఖ సింధురముఖ, బంధురజాతస్తవార్హపదనివహునకున్. 19

క. తతశుక కులశిఖక చల, పక్షకళాత్యరుణహేమపటసంభృతికిన్
దక్షాధ్వర శిక్షాకర, రక్షాచరణప్రవీణరాజద్గతికిన్ 20

క. వక్త్రత్రయచక్రకుచా, వక్త్రతనూరూఢవైభవదచారునకున్
జక్రాహిత చక్రాహిత, చక్రమహాపక్రమోపసంహారునకున్. 21

క. భామాయుత కామాయిత, కోమలసుందరశరీరగురుధామునకున్
ధీమరిపుస్తోమవపు, స్థేమతమస్సోమునకును శ్రీరామునకున్. 22

హంసవింశతి

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము.

వ. అంకితంబుగా రచియింపం బూనిన హంసవింశతి యను మహాప్రబంధంబునకుం
గథాక్రమం బెట్టి దనిన 23

సీ. నానాగమస్ఫూర్తిఁ బూనిహంసాశ్వసన్మహిమంబుఁ గను ధరామరులు హరులు
తేజోమదంబుల దిక్కుంభిసీతుల నురుమాడ నోపుభూవరులుఁ గరులు
మణిచక్రములు భూరిగుణకోటకేతువు లలరఁగా నొప్పు వైశ్యులురథములు
బరజీవజీవనోద్ధరణధర్మఖ్యాతి విలసిల్లు శూద్రులు వీరభటులు

తే. విమలసుమనఃప్రమోదరాగములఁ దనరి, పల్లవప్రాప్తిచే మించు ప్రౌఢవార
వనిత లారామములుఁ గల్గి వినుతికెక్క, భూమిరత్నంబు నైషధపురవరంబు. 24

క. కలితమహాబలసఖ్యో, జ్జ్వలవిక్రమనిహతవిమతసాలోరుయశో
నలరాజధరిత మప్పుర, తిలకము సమ మనఁగ వచ్చుఁ దేజోవతికిన్ 25

క. ఆపురము ధరాలలనా, నూపురమై రత్నసౌధనూతనరుచికిన్
దాపురమై యభ్రంకష, గోపురమై పొగడ నెగడుఁ గుంభినిలోనన్. 26

వ. మఱియు నప్పట్టణంబు దివ్యసాలచ్ఛాయకలితంబు గావున నాకలోకంబును
మహాశుద్ధాంతరంగంబు గావున యోగిజనంబును నీలగవాక్షప్రబలంబు గావునఁ
గిష్కింధానగరంబును గుంభీనసవిభవంబు గావున రసాతలంబును గంధర్వప్రచు
రంబు గావున దేవలోకంబును గురుకవిబుధద్విజరాజభాసమానంబు గావున గ్రహ
మండలంబును ననుకరించి మత్స్యకూర్మాదిమహిమంబులు వహించి కమలాలంకృ
తంబునై శ్రీమహావిష్ణువుం బురుడించుసరోవరంబులు గలిగి యొప్పు నెప్పుడు. 27

ఉ. ఆపుర మేలు మేలు ధరణి యంచు నుతింప జను ల్నవద్వయ
ద్వీపవసుంధరాస్థలి నుదీర్ణజయాంకకేపుల్లభించి బా
హాటకశక్తి నిర్మితమహోచితద్యుతులు లోల్కకంబముల్
ప్రాపితకార్యరేఖ లయి భాసిలఁ గా నలరారుఁ జెన్నలిన్. 28

తే. ప్రబలరాజాధిరాజవీరప్రతాప, రాజపరమేశ్వరాష్ట దిగ్రాజకులమ
నోభయంకరబిరుదైకవైభవాయ,టంచు మాగధు లెంచంగ మించు నతఁడు. 29

వ. ఇట్లు మహీశాసనంబు సేయుచు నొక్కనాఁడు. 30

ఉ. ఆతరణిప్రభుండు గొలువై చెలువై బలవైరి భోగసం
ప్రతి దర్పగా నృపవరేణ్యులు మాన్యు లగణ్యపుణ్యసం
ఘాతు లమాత్యు లార్యు లధికారులు వీరులు చారు లష్టది
గ్జాతవిచిత్ర వస్తువులు కానుక దెచ్చినవారు కొల్వఁగన్. 31

క. ఉన్నయెడ నాల్గువేదము, లెన్నఁగఁ దగుశాస్త్రచయము లితిహాసాదుల్
పన్నుగఁ దెలిసిన ప్రత్యు, త్పన్నమతి యనెడుపురోహితద్విజుఁ డెలమిన్. 32

ఉ. వచ్చి ఫలోపవీతములు స్వస్తిచతే స్వస్తిసూక్తి మున్నుగా
నిచ్చిన నాదరించి వసియింపఁగఁ జేసి నృపాలుఁ డెంతయున్
ముచ్చటలుం బ్రసంగములు మున్నటిరాజులచర్యలుం గథల్
చెచ్చెర నానతి మ్మనినఁ జిత్తము రంజిల నాతఁ డత్తఱిన్. 33

ఉ. చెప్పఁ దొడంగెఁ దేనియలు చిల్కఁగ ద్రాక్షలు రాలఁగ బ్రఫుం
దిప్పలు చిమ్మ రేఁగఁ గడుఁ దీయనియిక్షురసప్రపూరముల్
చిప్పిలిపర్వఁగా నమృతశీకరము ల్వడిఁ గ్రమ్మరింప న
ప్పప్పయి దొర యంచు జను లందరు సొంపిల లూఁచి మెచ్చఁగన్. 34

తే. చెప్పుచుండంగ భామల చిత్తవృత్తి, తెఱయ బ్రహ్మకు నైనను గొలఁది గాదు
ధాత్రిఁ జిత్రవిచిత్రంబు దలఁచిచూడఁ, దాని నెఱిఁగింపు బ్రాహ్మణోత్తమమ్ముంగాక.

వ అని యడిగిన నతనికిఁ బురోహితుం డి ట్లనియె. 36

క. మంకులు మాయోపాయలు, బొంకులపుట్ట లతిపాపపుం జగజంత్రల్
జంకెనలు సేయు యువతులు, శంకరుఁడుం దగఁడు వారి చర్యలు దెలియన్ 37

తే అయిన నొకకథ గలదు రాజాగ్రగణ్య, తొల్లి పరమేశ్వరుండు సంతోషమొదవఁ
బార్వతీదేవి కెఱిఁగించె బాగుమీఱ, నది యెఱింగింతు వినుము నీ వవధరించి. 38

వ అని యి ట్లనియె. 39

సీ మంజులమాణిక్యపుంజరంజితఘన ప్రాకారచుంబితాభ్రస్థలంబు
చంద్రకాంతోపలసౌధపాండురకళా మేడితప్రాలేయఘృణికరంబు
రత్నకుడ్యావళీరమ్యాంశుసందోహ బహుళీకృతార్కప్రభాచయంబు
గంభీరపరిఘాసితాంభశ్ఛటాతమో లోకీకృతాధరలోకవితతి

తే యామికాహతిజాతదిశాధినాథ, పురభయంకర భేరికాభూరిదంధ
ణంధణధణధ్వనిప్రతినాదదాయి, గోపురం బొప్పు నుజ్జయనీపురంబు. 40

క. అపుటభేదనమునకు ది, శాపుటభేదనకతోరసంగరజయభే
రీపటలఘణంఘణుఁ డొక, భూపాలుఁడు గలఁడు చిత్రభోగుం డనఁగన్. 41

సీ. వెలయహరిశ్చంద్రు విధమున నలుసివీఁ కను బురుకుత్సుచాడ్పునఁ బురూర
వునిలీల సగరులాగునఁ గార్తవీర్యుమర్యాదను గయుక్రియ నంబరీషు
మతమున శశిబిందు మహిమ నంగునిరేఁ బృథునిమాడ్కి మరుత్తువృత్తిభరతు
నీతి సుహోత్రునిభాతి భార్గవుబలె రాముపోలిక భగీరథునిపోలుపు

తే. న శిబిసంగతి మాంధాతనయమునను యయాతికరణి దిలీపునియట్లు రంతి
రీతి నాచక్రవాళపరీతభూత, ధాత్రిఁ బాలించుసద్విభుండు దర్పభుండు 42

తే. ఆతఁ డంతిపురంబులో భావభావవిభ్రమ విలాసనైఖరు ల్వస్త్రలెల్లు
మరునిసామ్రాజ్యలక్ష్మిహారుపుఁ జెంద, చెలులుగొలుసంగఁ గొలువుండె కొలువుమీఁద

వ. ఉన్నసమయంబున. 44

సీ. పాద నైనజలుగుఁగొం జపిలల్గంటుపు నిండారెడువిభూతి పెండెకట్లు
పిసులపటికంపు ంతకామాత్ములు గనుబొమ ల్సందునఁ గావిబొట్టు
కుచముల పైఁ గావి కుబుసంబు గళమున నలరారు రుద్రాక్షహారతతులు
చే నాగ బెత్తంబు చిన్నికృష్ణాజిన మక్షిగోళంబుల నంజనంబు

తే. కావివస్త్రంబు పావాలు కక్షపాల, తామ్రకటకంబు సింగినాదంబు త్రోవి
పొందుసిద్ధక్రియలు చిదానందభూతి, యొనరఁ బూనుక నొకమహాయోగురాలు.

తే. చెట్టుడిగి వచ్చినట్టులఁ జెంత నిలువఁ, జూచి లేచి నృపుండు సంస్తుతుల మ్రొక్కి
పీఁట వేయించి కూర్చుండఁ బెట్టి తాను, ఖాసనాసీనుఁడై యున్న యవసరమున. 46

సీ. శ్రీరస్తు శుభమస్తు ధీరస్తు విజయోస్తు పుత్రరంజన మస్తు పుణ్యమస్తు
ఘన మస్తు ధాన్య మస్త్వనవద్య సుఖ మస్తు చిరతరసంకల్ప సిద్ధి రస్తు
సత్య మస్తు మహోస్తు శౌర్యమస్తు యశోస్తు స్వాస్త్యస్తు సుగుణోస్తు శక్తిరస్తు
సామ్రాజ్య మస్తు శాశ్వతధర్మఫల మస్తు వృద్ధి రస్తు మహా ప్రసిద్ధి రస్తు

తే. జ్ఞానమస్తు శ్రియఃపతి ధ్యానమస్తు, గురుచరణభక్తి రస్తు సత్కుశలమస్తు
శాంతి రస్తు నిరంతరైశ్వర్య మస్తు, భాగ్యమస్తు మహాసార్వభౌమ నీకు 47

క. అని దీవించ చక్షతపు, ష్పరిచయము విభూతిపంసు ల్ములు దివ్యాం
జనములు సిద్ధక్రియలును, దనరంగ శిరస్త భూమిపున కొసఁగెన్. 48

వ. ఇట్లొసంగిన వినయంబునలేచి కైకొని స్వాగతంబడిగిన సంతోషించి మనోరంజనా
ర్థంబు ధర్మార్థకామమోక్షంబులు రాజ్యలక్షణంబులుఁ బురాణేతిహాసంబులుఁ గొన్ని
లోకాభిరామంబులు ననాగతవర్తనంబులు నుచితానుచితకథాస్వారస్యంబులుఁ దె

లిపిన విని మహోత్సురాలా మీరు వినని కనని కార్యంబులు ముల్లోకంబుల నెవ్వియు
లే వైన నొక్కటి యడిగెద నానతిమ్మని యి ట్లనియె 49

క. ఏయేభూములఁ జూచితి, వేయేరాజ్యములఁ గలరు శృంగారకళా
ప్రాయ లగురూపరేఖా, శ్రీయుతి గలకన్నె లనిన శివసక్తి యనెన్. 50

మ. మది రంజిల్లగఁ జెప్పెద న్వినుము ప్రేమన్ సచ్చిదానందసం
పదచేతం గరజం బలంబుగతిఁ గన్పట్టున్ ధరాధీశ యీ
యుదయాస్తాచలసేతుశీతనగమధ్యోర్వీధరాచక్ర మిం
పొదవన్ దేశములందు నుండుదురు విద్యుద్వర్ణ కాభాంగనల్. 51

ఉ. నెబ్బదిరెండుపాళెముల రీవిఁ దలిర్చు సమస్తదుర్గముల్
బొబ్బిలు కన్నెఁ బట్నములఁ జొక్కపుఁ బేటలఁ బాతకంబు పో
దొబ్బెడుశీలఁ జూపురుపతు ల్గనుగొంటిని నుందు రందులన్
సిబ్బెపునిబ్బరంపుబిగిఁ జిక్కని చక్కనిగుబ్బ గుబ్బెతల్ 52

క. వెలనాడు వేగినాడును, బులుగులనా డ్పాకనాడు పొత్తపునాడున్
గలమురికినాడు రేనా, డలయక గనుఁగొంటి నచటియబలలఁ గంటిన్. 53

సీ. లాట కర్ణాట మరాట పథూటులఁ బాండ్య పౌండ్ర విదర్భ పద్మముఖుల
బంగాళ వంగ కళింగ లతాంగులఁ గుకురు కేరళ కురు కోక కుచల
మళయాళ నేపాళ మాళవ యువతుల మత్స్యవత్స కరూశ మానవతులఁ
గోస లాంధ్ర వరాట కుంతలస్త్రీలను బాంచాల బర్బర భామినులను
తే. ద్రవిళ గాంధార కాశ్మీర తరుణిసతుల, మగధ కొంకణ కెంకణ మానినులను
మఱియుఁ దక్కినధారుణీమండలములఁ, దనరు చెలువలఁ జూచితి ధరణినాథ

తే. రాజవక్త్ర్యోషధాకృతుల్ రమ్యతర ర, తిస్వరూపలు మోహనదివ్యమూర్తు
లతులతర కామమంత్రదేవతలు వీర, లనఁగ నుందురు సుందరు లచట నచట. 55

ఉ. ఈనవఖండమండలమహీస్థలినెల్లఁ గనంగ దేవ నే
నీనగరీలలామమున నెంతయు రేఖఁ జెలంగు మన్మథా
ధీనసుమోహనాకృతి రతి న్నగుమి న్నగుసౌరుగల్గుసా
తానిబిసప్రసూనదళధాళధళీతరళాక్షిఁ జూచితిన్. 56

తే. దాని ప్రియనాయకుఁడు విష్ణుదాసుఁడనెడు, పేరుగలవాఁడు కలవాఁడు పెద్దవాఁడు
హేమవతి యనఁ దనరు నయ్యింతిఁ బొగడఁ, దరమె బ్రహ్మకు నైనశంకరున కైన.

ఉ. ఆమధురాధరాధరకచాళి కనద్ఘనసైగనిగ్యమా
యామృదులోరుసారరుచిరాంబురుహోత్పలధాళధళ్యమా
యామెఱుఁగారు బోఁడిజిగి యబ్బెడుగుబ్బల చాకచక్యమా
యేమని చెప్పవచ్చు జగతీశ్వర శాశ్వతరూపసంపదల్. 58

క. దానిజిగి దానికులుకును, దానితళుద్యుతులసొంపు దానివిధంబుల్
దానివగ దానియందము, మానవవర మరుఁడు గన్న మగ్నుఁడు గాడే 59

క. వగ లొలుకు భాగధగ్యపు, జిగి గుల్కెడు నుబ్బుగబ్బి సిబ్బెపుగుబ్బల్
నిగనిగలు గులుకు కొప్పును, సొగసుం డెలికనులు దాని సొమ్మై పరఁగున్. 60

ఉ. విండ్లకు మేల్తరంబు ఘనవేణి కదుం బొమదోయి బంగరుం
గిండ్లకు మేటి సాటి తులకించుచనుంగవ లేఁతతమ్మిపూఁ
దూండ్లకు మిన్న యన్న జిగిఁ దొల్కెడుచేతులు లోకమందుఁ బూ
బోండ్లను గానమో వినమొ పోలరు తత్సతికాఁ గోరునన్. 61

సీ. కబరీభరమునకుఁ గందంబు సెల్లు నుత్పలమాలికలు నేత్రములకుఁ జెల్లుఁ
గర్ణంబులకును మంగళమహాశ్రీ సెల్లు గాత్రంబునకుఁ జంపకంబు జెల్లు
మధురవాగ్వృత్తికి మత్తకోకిల సెల్లుఁ జనుగుబ్బగవకు మంజరియుఁ జెల్లు
బిరుదైనపిఱుఁదుకుఁ బృథివివృత్తము చెల్లు మధ్యంబునకుఁ దనుమధ్య చెల్లు
తే. పాదముల కంబుజము చెల్లుఁ బరఁగు నడకుఁ, దనరు మత్తేభవిక్రీడితంబుసెల్లుఁ
గృతులవర్ణింపఁదగుతదాకృతులెకృతులు,వాంఛచేదానిఁబొందినవాఁడె సుకృతి

తే. చండదోర్దండమండితమండలాగ్ర, ఖండితోద్దండరిపుకాండభండనమునఁ
బండితుం డగురాజవేదండమునకుఁ, గాక యొకపాటివాని కాకన్నెతగునె. 63

ఉ. సౌరభ మొందుకాంచనపు జంత్రపుఁబుత్రికవాగ్విలాసము
ల్వారక నేర్చు రత్నపుసలాక తిరం బగురూపుఁ జెందు తో
ల్కారుమెఱుంగు జీవకళఁ గాంచిన చిత్తరుబొమ్మ యూన శృం
గారిణి యో సుధాసరసిఁగా నుతిసేయఁగ వచ్చు నచ్చెలిన్. 64

క. అని సిద్ధురాలు సెప్పినఁ, బొనపొనఁగా భ్రమలు చెందఁ బులకలు వొడమెన్
మనసిజశిఖ యొనసినచోఁ, గనఁబడు ధూమాంకురముల గతి నృపుమేనన్ 65

క. అంతట సిద్ధాంగన యా, ద్యంతంబును జెప్పి తన మహాశ్రమమహికిన్
సంతోషంబునఁ జనె భూ,కాంతుఁడు హేమవతిమీఁది కాంక్ష జనింపన్ 66

మ. కరుణాదృష్టులు నాగవాసముల సోఁకం జూచి వేడ్కన్ మనో
హరము ల్కోకలు రూకలు న్మణులు హారాలంకృతస్తోమము
ల్సరసత్వంబున నిచ్చి పంచి కొలువున్ జాలించి తాఁబోయె భూ
పరతీశుండు మనంబు హేమవతిపై వాలిన్ దువాళింపఁగన్. 67

క. మిన్నందు సౌధవీథి స, మున్నత మగు మేలు మచ్చు లొప్పెడుచోట
న్మిన్నగుచిత్తరువులచేఁ, బన్నుగఁ దగు నొకరహస్య భవనము పజ్జన్. 68

చ. అకలుషదివ్యరత్నమయ మౌ నొకకేళిగృహంబులోపలం
జికిలికిరీటిపచ్చల రచించినచిల్కలకోళ్లనంద మౌ
సకినెలపట్టెమంచమున చాయనఖాసుతివాసిపైఁ దురం
గిక మొకమాలులేపున నొరగెన్ శయనించి మనోభవవ్యథన్. 69

క. ప్రీతిని హేమావతియయి, నాతీరున మనసు నిలిపి యతివిరహార్తిం
జేతోజాతధనుర్భవ, శాతశరవ్రాతసార చకితాత్మకుఁ డై 70

క. ఉలుకు న్వెన్నెలవేఁడిమి, కలుకు న్మకపికమిళింద హంసార్భటికిన్
బెళుకు న్మలయానిలునకు, జెళుకుం బూపాన్పునందుఁ జిరవిరహార్తిన్. 71

ఉ. చెక్కిటఁ జేయి చేర్చుకొని చింతిలు నుస్సు రటంచుఁ జాపుల్
వెక్కస మంది లేమ యొలవిం బొడగట్టినయట్లు నుండఁగా
నక్కునఁ జేర్పఁ బోవు భ్రమ మంది వెసం దలయూఁచు నంతలోఁ
బక్కున నవ్వు నింతియయి బాళి నృపాలకమౌళి ఖిన్నతన్. 72

వ. మఱియు నారాజు విరహంబు తాపాతిశయకరంబు గావున నిదాఘంబును విరళీకృతాశ్వాసంబు గావున సత్ప్రబంధంబును విచ్ఛిన్నాలంకారంబు గావున యవనవివాహంబును నిమీలితతారకంబు గావున సహర్ముఖంబును విప్రలాపముఖరంబుగావున సాయంకాలంబును ననుకరించె నప్పుడు. 73

క. అటుపలె నృపతిలకుఁడు, పటుతరవిరహంబుఁ జెంది బాధ పడంగా
నటనమున హేల యనియెడు, కుటిలాలకపచ్చెఁ దెలివిఁ గొనఁ జేయుటకున్ 74

శా. కన్నీట న్నయనంబు లొత్తెఁ దనువుం బాటీరపంకంబులోఁ
జెన్నారం బద నిచ్చి గీరి సిగ లేసెన్ దాయెతు ల్పట్టె జే
న్నొస న్నాపట్టెరుమాలుగట్టె జరతా చుట్టంచు డాల్మించుమే
ల్మిన్నా సన్నపుదుప్పటంబు దగ వాళిం గప్పె సొంపారఁగన్. 75

వ. ఇట్లుపచారంబులఁ గొంతదాపంబు శాంతం బొనరించి నృపాలునకు హేల యిట్లనియె. 76

ఉ. స్వామి పరాకు నీమదికి సమ్మతి యౌనని యేమి చెప్పవౌ
ప్రేమ దలిర్ప నేర్పు దలపింప నదెంతటికార్యమైన నే
నే మఱి తీర్చి నీకుఁ గల నెమ్మదిఁ బాపెదఁ జూడు మన్న నా
శ్రీమహనీయవైభవుఁడు శీతకరాస్యకు హేల కిట్లనున్. 77

తే. సిద్ధురాలు హేమావతీ సితకరాస్య, వలపురేఖాతిశయవైభవమును దెల్ప
వినఁగ నగు మోహమున నైన వెతను మాన్పు, కరుణ నను జేర్చి యమ్మచ్చకంటిఁ గూర్చి.

క. అని చీనిచీనాంబర, ఘనమణిహారములు మేలు కాల్కడియంబు

ల్గొనఖచిత మెఱుఁగుంగరములు, చను వమరంగ నిచ్చి పనుప సముదితరీతిన్. 79

ఉ. పూని ముదంబు లుప్పతిల భూవరముఖ్యుని చేత వీడుకో
లై నవరత్నకీలితమహారజతోన్నతదివ్యదీధితి
శ్రీనిధులెల్ల దిక్కుల దిశించుచు మించినవిష్ణుదాసు న
స్థానితగేహసీమకు సుమాళముతోఁ జనె హేలహేలలన్. 80

సీ. కస్తూరివీణలుఁ గపురంపు లప్పలు నిండినగృహములు సెరయదాఁటి
కుంకుమాగరుఖండసంకుమదంబులు గలుగుబిడారులు గడచిపోయి
గౌళము ల్పచ్చాకు కర్పూరములు చాల నించిన కొట్టడీ ల్మించియేగి
ఘనుఁగుచట్టంబులు బుక్కారజంబులు పొంకమౌ మళిగల పొంతఁ దరలి
తే. చూచె నొకదివ్యరత్ననిస్తులగృహంబు, నందు హేమావతీకన్య నలరు ధన్య
వరలసొంపుల కొంకి జవాదివంకి, జాతిరతిలీల నా రాజదూతి హేల 81

వ. ఇట్లు తన్నుఁ జేరవచ్చినరాజదూతిం గనుంగొని మహారాజు మన్ననలమనియెడు పడంతుక యని రత్నంపుగద్దియపై వసియింపం జేసి స్వాగతం బడిగిన నబ్బాలకు హేల యిట్లనియె 82

క. నీచాతుర్యము నీవా, చాచిత్రపటుత్వ రూప సంపద లెపుడు
న్నీచుట్టంబులు సెప్పగఁ, జూచెద నని వచ్చినాను సుదతీ నిన్నున్. 83

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనిదాన వటంచు వేడ్కతోఁ
జొక్కుచుఁ జెప్పి రందులకు జూచినయందుకు నామనోరథం
బక్కడ సిద్ధ మయ్యె ఫల మబ్బెను హా యిటులుండ నెన్నరో
చక్కెరబొమ్మయందు నను ప్రతిభాషల నిచ్ఛగింపుచున్. 84

సీ. దీనచకోరాళి తృష్ణదీర్చఁగదమ్మ భామ నీవదనచంద్రామృతంబు
నీదబర్హిణముల నాదరించఁగదమ్మ మెలఁత నీవేణికామేఘపంక్తి
ఘనదరిద్రపికాళిఁ దనియఁ జేయుఁగదమ్మ చెలియ నీవాతెఱచివురుడంబు
బడుగుజక్కవలనింపఁ బొదలింపఁగదమ్మ ముగుద నీచనుదమ్మిమొగ్గదోయి
తే. పేదహిందోళసందోహ మిందునమ్మ, నీదగోబృందమకరంద నిర్ఝరంబు
నొట్టిపస మిసీ జిగిబిగి యీఁగిసంబు, ప్రణుతి సేయంగఁ దరమె యాబ్రహ్మకైన. 85

క. ఇదిగాక యత్తమామల, ముద మొదవంగ బంధుసంఘముల దాసీదా
సదళంబుల బహువిధ్యా, నపయల నీరీతి మనుచు సతులం గానన్ 86

వ. అని యుత్తెఱంగున. 87

ఆ. దానియత్తతోడఁ దగు మామతో బంధు, దాసజనముతోడఁ దగినమైత్రిఁ
గూడి యానుండి కొన్నిదినంబులు, చన్నపిదప నొంటి నున్నవేళ. 88

ఉ. ఒక్కసుధాంశురత్నరుచిరోన్నతవేదికమీఁద నిద్దఱున్
మక్కువమీఱ నుండి యనుమానములో నొకకొంతఁ గొంకితో
చక్కట నీకొకందులకు నచ్చికలేక మెలంగ విష్ణుదా
సెక్కడిభర్తఁ గాఁగ సృజియించె నజుం డని హేల నవ్వుచున్. 89

క. ఈరూప మీపటుత్వం, బీరేఖావైభవంబు లీనెఱప్రాయం
బీరసికత నీకును మఱి, మారాజున కగును నితరమనుజుల కగునే 90

సీ. కలికి నీసిబ్బెంపు గబ్బిగుబ్బలు వాని గడుసుచేతులఁ బట్టి కలఁచఁ దగునె
కాంతరో నీతావి కావిమోవిటు వాని కొక్కిదంతంబుల నొక్కఁదగునె
చెలువ నీజిగిగోముగలమోము మఱివాని తొట్టినోరున ముద్దు వెట్టఁ దగునె
సదతి నీకనకంపు సొంపుదేహము వాని కఱుకుమేనునఁ జేర్చి కలయఁ దగునె

తే. కులుకుశృంగారరసములు చిలుకఁ గీలు, బొమ్మవలె నీటు గలదాన నమ్మ నీవు
మర్కటమువంటివాఁడు నీమగఁడు చూడ, వానితోఁగూడి రతికేళిఁ బూనుటెట్లు.

క. నీవంటిరూపవతికిని, నీవంటిప్రియుండు గలుగ నిర్మింప కహో
యీవిధిని దగులుచేసిన, యావిధి నిటు దూర నింక నగుఫల మేమీ. 92

తే. అయిన మగఁ డెంతనీటుకాఁ డైననేమి, ప్రాణపద మైనచౌశీతిబంధగతుల
నింపు సొంపునుబాచి చొక్కింపఁదగునె, ఎలికెఁ జొచ్చినతఱి మానవతుల కెపుడు.

ఉ. కేరఁగరాదు నవ్వి గిలిగింతలు వెట్టఁగరాదు చెక్కులం
జేరఁగరాదు గుబ్బలు ఖచిక్కునఁ గ్రుమ్మఁగరాదు కేళిలో
మీరఁగరాదు పైకొని రమింపఁగరాదు గళారవంబు లిం
పారఁగ నల్పరాదు మదిరాక్షులు భర్తలఁ గూడువేళలన్ 94

వ. అదియునుంగాక. 95

క. పదివేలమదను లొక్కట, నుదయించినలీల మెఱయు నురుగుణుఁడు సుమీ
మదిరాక్షి చిత్రభోగుఁడు, మదిఁ గోరెను నీదుభాగ్యమహి మెట్టిదియో. 96

సీ. కువలయానందంబు గూర్చ రేలు ఘనుండు విబుధులఁ బ్రోచు సద్వితరణుండు
సర్వజ్ఞమౌళిభూషణ మైనధన్యుండు లలితవిభ్రమరూప లక్షణుండు
సరవికళల్మించు శ్యామాభిరాముండు వఱలెడు సన్మార్గవర్తనుండు
విష్ణుపదార్చితవిహితశుభ్రకరుండు శమితతమోహారి యమితశీలుఁ

తే. డమ్మహారాజచంద్రుఁ డాయననిజాంత
రంగ మంతయు నినుఁ జేర్చి రమణతోడ
నేలఁగలఁ డమ్మ నీపుణ్య మెసఁగె నమ్మ
సమిని నీడేర్చ వమ్మ కుందనపుబొమ్మ. 97

వ. అనిన విని సంభ్రమభయవిస్మయలజ్జాహాసకాంక్షలు మనంబునం బెనంగొన నమ్రముఖయై హేమావతి రాజదూతి కిట్లనియె. 98

ఉ. అమ్మకచెల్ల యిట్టిపలు కాడుదురే మఱియత్తమామలుం
బ్రమ్మి తలారులై మెలఁగఁగా మగఁడుం బులిరీతిఁ దెంపుగా
బమ్మెర రొప్పుచుండఁగను బాంధవు లెల్లను గాచి యుండఁగాఁ
గొమ్మరొ యిట్టికార్య మొనఁగూడునె కూడిన హాని చెందదే. 99

తే. అనిన హేమావతికి నిట్టు లనియె హేల, యేపటికి నేఁటిప్రాయంపు టేపు గలదె
మోహ మెక్కునఁ జక్కని ముద్దుజాణ, యొకనిబిగికౌఁగిటను జేర్చియుండవలయు.

క. ఎక్కడిమగఁ డెక్కడిసఖు, లెక్కడి నీయత్తమామ లెక్కడిచుట్టా
లొక్కలఁది దొడ్డ కొంచెము, లెక్కింపకు మరునిహావళిం బడువేళన్ 101

సీ. కోటగోడలపైన మీటుగా నెగఁబ్రాఁకి దాఁట నేర నిదేటి యెమ్మెలాఁడి
ఘుమఘుమార్భటితోడ ఘోషించునదులైన నీఁదిపోవ నిదేటి తలిరుఁబోఁడి
తనమీఁదితప్పు నొక్కనిమీఁద నిజముగాఁ బెట్టనేర నిదేటి బిసరుహాక్షి
ధవుఁ డైనఁ దనజాడ తగ దనిపట్టిన నిర్వహింప నిదేటి నీటుకత్తె

తే. తలవరులు గన్నచో లేని తాల్మిఁ బూని
బొంకు తథ్యంబు తథ్యంబు బొంకుఁ గాఁగ
నెంచి యుపనాథుతోడఁ గ్రీడించి మించి
చక్కటికిఁ దేని దదియేటిసరసురాలు 102

వ. అని మఱియు బోధింప నంగంబు పులకాంకురానుషంగంబును నిజాంతరంగంబునం బోదము వ్రీడాభరం బుడిపికొని దరస్మితానతముఖాంబుజయై యెట్టకేలకుఁ జెవి యొగ్గిన నగ్గజరాజగామినిం బాసి తనరాక కెదురుచూచుచున్న రాజసన్నిధికిం జని తాఁ బోయివచ్చినకార్యం బెఱింగించె నంతట దైవయోగంబున విష్ణుదాసునకు దూరప్రయాణంబు సంభవించె నంత. 103

తే. పయనమునకైనయవి యమర్పంగ నపుడు, పరిచరుల కానతిచ్చినఁ బటకుటీర
పాత్రసామగ్రిమొదలైన బరువులెల్ల, శకటవామ్యశ్వవృషభమహోష్ట్రముల కెత్తి.

వ. మఱియుం గలమాన్నంబులుం గలపంటకంబులుఁ బొంగలి పులిహోగిరంబు దధ్యోదనంబు నానవాలు జున్నులు మీఁగడపెరుగులు నవనీతంపుఘుటికలునోలుపుఁబప్పు నప్పడంబులు వడుగులు వడియంబులుఁ బేరుఁగువడియంబులు మిరియంపుఁబొడి మెంతికూటువ సంబారంబుఁ జింతపండులు బజ్జులుసీరికలుఁ బచ్చళ్లూరుబిండ్లూరుఁగాయలు మామిడితొక్కులునివిమొదలుగాఁ గలపరికరంబులును మఱియు వడపప్పు గడలు చేపుళ్ల పనసగుగ్గిళ్లబొరుగులు బోదులుఁ బాకపుఁజలిమిడికి యమ్మలుం జిమ్మి

లుంటలు నటుకులు మూగలు లాజలుఁ జేలాలుఁ జటికాఖుకులు నువ్వులు నానబి య్యంబులుఁ జేలపిండిఁ బ్రేలసత్తు దోసగింజలు వెల్లగిసెలు గోఁగులు గరింగరుము లుప్పిళ్లసెనగపప్పు కొఱుగుపప్పు సారపప్పు జీడిపప్పు బాదంగిపలుకులు గొబ్బెర గస గసాలు ఖర్జూరములు ద్రాక్షలాదియైనఫలహారంబులును మఱియు నుండ్రంబులు మండెఁగలుఁ గుడుములు దోసెలు వీసెలు రొట్టెలు నిప్పట్లప్పంబు లతిరసంబులు సుకియ లమృతకలశమ్ములు సోగులుఁ జక్కెరబుగడలుఁ గరిజులుఁ బొరివిళంగాయ లుఁ దేమనంబును బాలకాయలుఁ జిక్కిలమ్ములు మినుపచక్కిలమ్ములు మినుపపోకలు మనోహరంబులు గారెలుబూరెలు మోరుండలంగరొట్టెలు మణుఁగుబువ్వలుం బేణీలు నీరువత్తిగెలు మడతలుఁ బప్పుబూరెలు సజ్జబూరెలు పడ లామవడ లొబ్బట్లు సార సత్తులు సేవలుఁ జిరిమిళు సరడాలుఁ బరిడగవ్వలుఁ జాపట్లు నిడ్డెన తేనెతోలలు బొరుగులు నేలఁకికాయలు వెన్నమెఱుంగులు నిడికుడకలు సడకుడకలు ముత్తెపుఁజి ప్పలుఁ జంద్రకాంతలుఁ గరిజకాయలు బెడదలు లడ్వాలుఁ గోడబళ్లు గూడుపరి గెలుఁ దెలుపరిగెలుఁ బూరీలు గూళ్ళాపెడ లాదిగాఁ గలభక్ష్యంబులు గూడలనించి జాతిసాతానులు గాళ్లంబూని వెంట నంటిరా నప్పుడు. 105

తే. తనకు సిలువేల్పు లౌ తల్లిదండ్రులకును, భక్తితో మ్రొక్కి తనప్రాణపదమునైన
భార్యతోఁ జెల్ప నక్కునఁ బట్టిచేర్చి, సావధూటియు నధికదీనాస్య యగుచు.

ఉ. ఓమగరాజ నీవు చన నొంటిగ నేనిట నుండనేర్తునే
సామది చూడఁగోరి యిటు నన్నలయించెద వంచు బాష్పధా
రామిళితాక్షియై ఘనతరం బగుశోకముఁ జెంద విష్ణుదా
సామధురోక్తి నూరడిలు మంచు ముదంబునఁ గుస్తరింపఁగన్ 107

సీ. నీతావికెమ్మోవి నిలుచుఁ బో కంచివాల్గంటులమొనపంటి గంటి గుఱుతు
నీవాలుఁగన్నుల సెఱియుఁ బో నెల్లూరికొమ్మలకపురంపుఁ దమ్మరసము
నీచెక్కుల రహించుఁ బో చెన్నపట్నంపు వాల్గజేక్షణల క్రొవ్వాడినోరు
నీయురస్థలిఁ మించుఁ బో యఖిలక్ష్మా కోమలాంగులకుచకుంకుమంబు

తే. ఠంటనె మెలంగువారల కీసుఖంబు, లెటులఁ జేకూరు నని పల్కి హితముఁ జిల్కి
పోయి రమ్మని మోము మోమున ఘటించి, చుంబన మొనర్చిపనిచె నయ్యంబుజాక్షి.

వ. అంత 109

తే. మణిఖచితహేమపంజరమధ్యమమునఁ
బ్రేమ నాబాల్యముగఁ దాను బెంచినట్టి
హంసరాజంబుఁ గదియంగ నరిగి తనదు
శయన మెఱిఁగించి యింటిలో భద్ర మనుచు. 110

క. చెప్పంగఁ దగినమాటలు, సెప్పి మరాళంబు వసువుఁ జిత్తంబున సొం
పుప్పతిల నిల్లు వెలువడి, యప్పగిదిన్ విష్ణుదాసుఁ డరిగెడువేళన్. 111

తే. ఈడమువళందబందర యింగిలీషు, కళము మొదలయిన పేటల గారశెల్ల
సౌరభద్రవ్యములు చేరసార మాడఁ, బిలువ నంపిరి తమతమ పేటలకును. 112

చ. అటువలె విష్ణుదాసుఁడు హితావళి గొల్వఁగఁ దోడఁజేర నం
దుటకుఁ జనంగ హేమవతి తోడనె శంబరవైరి శాతవి
స్ఫుటచటులోగ్రపంకరుహసూనశవీనశరప్రజంబు హృ
త్పుటమున గాఁడనేయ నృపపుంగవుఁ జేరఁగఁ గోరి యున్నెడన్ 113

చ. విలసితమోహదాహపరివేదన పొమ్మనియొత్తిపెట్టఁగా
వలపులవింటివాఁడు నెఱవాదితనంబునఁ ద్రోవఁ జూపఁగా
నలమినభీతి లజ్జ వలదం చరికట్టఁగ నింతి నంతలో
జలజహితుండు గ్రుంకె నల చానవెత ల్గనలేనికైవడిన్ 114

వ. అయ్యవసరంబున. 115

తే. తరణితురగఖురోద్ధూతచరమశైల
గైరికస్థలపాంసువుల్ గప్పె ననఁగ
బశ్చిమంబునఁ గుంకుమపంకమటుల
సాంధ్యరాగంబు మించె నిస్తంద్ర మగుచు. 116

ఉ. కాలకళాపమాళి దినకాంతిహసంతికలోన యామినీ
బాలకు సొమ్ము సేయుటకు భాస్కరుఁడన్ కనకంబు గ్రాఁచి క
ల్లోలవిగీపరాంతరములో నిడఁ దోఁచినధూమ మన్ దమో
జాలము చర్వె నా రవలగాడ్పునఁ దారలు వొల్చె నెంతయున్ 117

క. అప్పుడు హేమావతి తమి, ముప్పిరిగొని చిత్రభోగ భూపాలునితో
నప్పుష్పబాణకదనము, చొప్పడ నొనరించువాంఛ సొరఁదమకమునన్. 118

చ. తరఁగెడువస్తుకొట్టడులు భద్రముగా నొగి బీగముద్రలన్
గరిమ నొనర్చి తొత్తులకు గ్రాస మొసంగి నికాయ్యకృత్యముల్
దరలిచి యుత్తమామలపదంబుల నొత్తుచు నిద్రపుచ్చి మై
మెఱుపుగ శీతలాంబువుల మిన్నగ మజ్జన మాడి వేడుకన్ 119

సీ. మెఱుఁగుఁగుచ్చెలమీఁద జరతాపు పనిమీఱు చెంగావిరంగారుచీరఁ గట్టి
గుజరాతి జిగిసిస్తుగొల్లు దాఁపినడాలు రహిమించు పైరిణీరవికఁ దొడిగి
ఘుమ్మఘుమ్మనితాఁ గ్రమ్ము చొకాటంపుఁ గలపంపు సొగసుగాఁ గలయ నలఁది
తళుకుతళుక్కనఁ గాంతిచిలుకఁ గుల్కెదజాతి మణిభూషణంబులు మరుకఁ దాల్చి

తే. తిలక మొగిఁ దీర్చి మితభుక్తి సలిపి వెంట
బూమె లెఱుఁగని యొకపాటిబుడుత యాకు
మడుపు లందీయ మోహంబు మరులు గొల్ప
వెడలె నలభామ నిజకేళివేశ్మసీమ. 120

వ. అటుల వెలువడి. 121

మొదటిరాత్రిచర్య.

తే. తనదుప్రాణంబు దైవంబు తల్లితండ్రి, యనుచు చెలి యైననలరాజహంస మున్న
దివ్యనవరత్నఖచితదేదీప్యమాన, కనకపంజర మొక్కింత గదిసి నిలిచె. 122

చ. నిలిచి దరస్మితం బయిన నెమ్మొగ మించుక వంచి యాత్మఁ దాఁ
దలఁచినకార్యమెల్లఁ బ్రమదంబునఁ దిన్ననికల్కిపల్కులం
దెలిపిన రాజహంస సుదతీమణిఁ గన్గొని పక్షయుగ్మముం
దలఁ గదిలించి యందుకు మనంబునఁ జింతిలి యప్పుడిట్లనున్. 123

ఉ. అక్కట భర్తఁ గాపురము నాఱడి పుచ్చి నృపాలమాళితోఁ
జొక్కి రమించు నందులకుఁ జొచ్చినఁ దావకబంధువర్గముల్
దక్కవ చేతురమ్మ చరిత్రవ్రతముల్ చెడునమ్మ జాతికిం
బక్కన నిందఁ జెంది తలవంపులు దెత్తురఁటమ్మ మానినీ 124

సీ. అత్తమామలు గన్న నారడిపుత్తురు బావ పరీక్షింప సేవగించు
మఱదులు గాంచిన గఱకఱిసెంకురు వదినె లెఱింగిన వాసి చెడును
బంధువుల్ గనినచోఁ బరఁగ నిందింతురు తోడికోడలు చూడ నాడికొనును
బతిఁ గనుఁగొన్నచోఁ బ్రాణహాని యొనర్పు వాదవా రెఱిఁగిన వన్నె దఱుగు

తే. నరయ నిదిగాక యన్నిట నాడుపుట్టు
పుట్టఁ బాపంబు పుట్టినఁ బుట్టినింటి
కేని మఱి చొచ్చినింటికిఁ గీర్తి ఘనత
దేక యపకీర్తి దెత్తురే తెఱవ లెచట. 125

క. అగుఁ బ్రాణహాని యపసిరి, యగణిత మగుమానభంగ మహహా తెలిసెన్
దగువయొ యింద్రపదవి యనఁ, దగు బుద్ధి జనింపఁబోలు దరుణీ నీకున్ 126

సీ పంక్తికంఠుని మోహపరితాప మెంచెనే భువనమాత జగత్పవిత్ర సీత
యలపులిందుని బొంద నాసక్తిఁ జెందెనే ప్రియహితామితనయ భీమతనయ

నహుషునివిరహంపుఁ దహనతహ ల్పొచెనే సాంద్రసద్గుణచర్యయుం ద్రుభార్య
మతిసింహబలునిపెన్మాయలఁ దిక్కెనే యారడిపడిఁ బూని యాజ్ఞసేని

తే. మునుపటిపతివ్రతలు మహామూర్ఖచిత్తు
లైనదుర్జను లతిఘోరసూనసాయ
కాస్త్రజర్ఝరితాత్మలై యాసపడిన
మాన ముడిపుచ్చుకొనిరె ఓ మచ్చకంటి 127

చ. పతిహితభక్తిచే వెలయు పద్మదళప్రతిమాననేత్రలున్
వ్రతములనోదు లేటికి ధ్రువంబుగఁ బుణ్యము లబ్బు నెప్పుడుం
బతిని దిరస్కరించి పరభర్తలఁ జెందినభామపుణ్యము
లగణితలసేతుబంధములు గావె వచింపఁగ నెంతనోచినన్. 128

క. పతిసేవయె భూషణములు, పతిసేవయె జీవనంబు భామామణికిం
బతిసేవయె సువ్రతములు, పతిసేవయె యిహముఁ బరము భాగ్యములనుచున్ 129

క. కలిజాగ్రత్స్వప్నసుషుప్తులను మనోవాక్శరీరములచే సేవే
కలనైన సతులు పరపురుషులఁ గోరిన పన్నె లేదు చూవె ధరిత్రిన్ 130

క. ఈరీతి హంసపలికిన, నారీమణిచెవుల నదియు నారాచములై
దూఱి చుఱుక్కన నాఁటినఁ, గ్రొఱకటాక్షములఁ గ్రేటుకొని తనుఁజూడన్ 131

వ. ఆతెఱవచిత్తం బెఱింగి మరాళం బక్కటా యిత్తరుణి దుష్కర్మాయత్తం బరాయత్తచిత్తవృత్తి యయ్యె నిట్లగుట మదీరితసునీతివాక్యంబులు దీనికిం బరుషంబులై తోఁచుచున్నవి సమదమదనప్రదరవేగనాదోద్ధూయమానం బైన దీనిమానసంబు సామంబునంగాని చక్కంబడ దని కొంతదడ యంతరంగంబునఁ జింతించి వెండియుం సారాజహంసంబు హంసగమన కిట్లనియె. 132

తే. మానవతి నీవు పరసంగమమున కాస
పడఁ దలంచితి వేనిఁ జేపట్టుకొంచె
మైనచక్కనియొకయందగానితోడ
బాడి యాడక రాజులఁ గోఁదగునె 133

మ. అధిపుల్ క్రూరఫణిస్వరూపు లదరం బాసించు టేరీతి భూ
లధవుల్ ...లకరాళకీలిసదృశుల్ లక్ష్మైనఁ బొందించు నె
...పరాధీశులు మత్తదంతిసము లేల నీకుఁ జెల్లాటమా
...ధరాధ్యక్షులచె యిత్తెఱం గెఱిఁగి వేడ్కం గోర్కు లీడేర్చుకో. 134

క. ఇలఁ బతుల చిత్తవృత్తులు, గలయికలం దెలిసి మెలఁగు కాంతల కెలమిం
జెలు వొనరు జయము చేకుఱు, నలఘుశ్రీసౌఖ్య మబ్బు నంబుజగంధీ 135

వ. అట్లు గావున నిత్తెఱంగునఁ దత్తరంబులేక నృపవరోత్తముల చిత్తవృత్తి దెలిసి పొత్తు
కొన వత్తిల్లు మని హంసంబు ప్రత్యుత్తరం బిచ్చు నవసరంబున 136

సీ. పిసవెట్టి కసరెత్తి యసరేఁగు నసగూఁటి పూఁబోండ్లు తమయిండ్లపొంత కరుగఁ
బరుసొమ్ములకు నిమ్ము వడఁ గ్రమ్ము నెఱవమ్ము దక్కరుల్ దిగులొంది తావుఁ జేరఁ
దనరారు సిరిసొరు తనివారఁ గలవారు కనుగూర్కు మదిఁ గోరి కన్ను మూయ
రతిరూపు పసమాపు గతిచూపు గలకాఁపు గుబ్బెత లెసటికై కుంద లరయ

తే. దూరదేశసమాగతధూర్తపాంథ, జనసమూహంబు పయనంబు సాఁగలేవ
చెక్కు లలగించి కుత్తుక న్నిక్క మించి, కొక్కరోకోయటంచును గోల్లుగూసె.

క. తెలతెల నయ్యెను దిక్కులు, కలకల నుడుగణము మాయఁ బాఱెను బక్షుల్
కలకలనఁ గూయఁ జొచ్చెను, దులదులఁ దుమ్మెదలు దమ్మితుటుముల వెడలెన్ 138

తే. అపుడు హేమావతీకన్య హంసనుడువు, నీతిచాతురి విసురీతి నేర్పు మాని
పడకయిలు సేగి కళవళపడుచు నిమిష, మొక్కయేడుగఁ బవలెల్ల నోసర గడపె

క. ఉదయోపరి రవిసింహము, మది మీఱఁగ నస్తశైలమత్తద్విపముం
బొదువ గమకించి దుమికిన, యదనున దినకరుఁడు పశ్చిమాశకుఁ జేరెన్. 410

తే. రసికుఁ డైనట్టికాలంపురక్తవాను, తనరు బ్రహ్మాండ మను పెద్ద దవతిలోన
శాయి నిండారఁ బోసినచందమునను, గారుతిమిరంపుగుంపు సొంపారఁ బర్వె. 141

చ. అనువుగ మిన్ననుం గడితపాశితమంబునఁ గట్టిపెట్టు కో
భనతరచంద్రదీధితులపంక్తిజమాఖరుచుల్ గణించి యిం
తనుకొని కాలమర్ గణకుఁ డప్పుడు తీర్చి లిఖించి నట్టియా
దినవహిలేఖవ్రాలనఁగఁ దెవ్వగఁ జుక్కలు పర్వెనత్తఱిన్. 142

చ. జలకము లాడి జీనిబురుసాపనివస్త్రము గట్టి మోమునన్
దిలకముఁ దీర్చి క్రొవ్విరులు నించి కచాళిని గబ్బిగుబ్బలం
గలప మలంది గందపడి గమ్మునఁ బూసి నృపాలు నింటికిం
జెలియ చనం దలంచె రతికేళికు రెండవనాఁటిమాపునన్. 143

తే. పోవుచో నమ్మరాళంబు పొంత నిల్వఁ
జెలియ పూనిన జిగినీటు కులుకుఁ జూచి
రాజహంసంబు పలికె నోరాజవదన
పోయెదవుగాని యుపమతోఁ బోసఁగి మనుము. 144

క. ఉపమ యెఱుంగనివారల, కపరిమితావస్థ లొందు నది యెఱుఁగన
య్యుపమ యెఱుంగక కాదే, చపలత మున్నొక్కనక్క సమసెం జెలువన్. 145

వ. అనిన విని హేమావతి యిట్లనియె. 146

రెండవరాత్రికథ.

క. ఆకథ వినియెద నడుపు సుధాకరకలు రాలఁ దేనెధారలు చిలుకన్
లోకేశతురంగమ యన, నాకలికికి రాజహంస మపు డిట్లనియెన్ 147

క. వినవమ్మా హేమావతి, కనవమ్మా స్థూలసూక్ష్మకార్యములు దగన్
మనవమ్మా నన్నెంచక, కనుసిగ్గొమ్మా మెచ్చుకొమ్మ కథ విని పొమ్మా. 148

క. విభ్రమమణిమండన మన, నభ్రంకషసౌధకేతనాంశుకజనితా
దభ్రానిలహతగతిజా, తాభ్రమశిహయ గ్రమోద మప్పుర మమరున్. 149

క. ఆపురవరమణిలో గుణ, దీపకనామమున భూమిదేవుం డలరుం
జూపట్టి వేదశాస్త్ర, వ్యాపారముచేత రెండవవిధాత యనన్. 150

సీ. అఱుఁగులసున్న పెట్టెలమట్టిపట్టెలు దీర్చినగోడలు తేజరిల్ల
నిండుసున్నపుఁబూఁత నెఱిచాలు బోదెలు దిద్దినదేవళమిద్దె దనర
నారికేళపుమట్టి తీరుగా నలికిన ముంగిటిమలెసాల ముద్దుగులుకఁ
బంచవన్నియముగ్గు పద్మము ల్నించిన బృందావనములోఁగి లందె వెలయ
తే నుదికిన మడుంగుదోవతు లుంచినట్టి, దండె మాపాసనము సేయు కుండ మమరఁ
బడగిక లడంచు పసపాతుపంది గలఁ, నుండు నాబ్రాహ్మణునిగృహం బుత్పలాక్షి.

చ. అతనికిఁ జారుశీల యను నంబు గంగసుగంది యొప్పుఁ ద
త్సతి తనయుండు లేమిఁ బరితాపముతోఁ గడుపుణ్యభూమి లా
యతమతిఁ ద్రొక్కఁ బూర్వసుకృతాంశముచే నొకఁ డుద్భవించె సం
తతశుభధాముఁ డప్రతిమధాముఁడు కామగుణాభిరాముఁ డై. 152

వ. అంత గర్భాధాన పుంసవన సీమంత జాతకర్మ నామకరణాన్నప్రాశనచౌలోపనయన
వివాహ ప్రాజాపత్య సౌమ్యాగ్నేయ వైశ్వదేవ గోదాన స్నాతక పితృమేగంబు లను
షోడశకర్మంబు లెఱుంగం జేసి. 153

తే. వానితలిదండ్రు లత్యంతవత్సలతను, బూఁటపూఁటకు గోముచేఁ బోసఁగఁ బెంచి
ప్రాభవం బొప్ప నసమానవైభవమున, ఘనతషోడశకర్మాధికారిఁ జేయ. 154

వ అంత నత్యంతకుశలస్వాంతంబునవ్వటుశిఖామణి వేదవేదాంగాది బ్రహ్మవిద్యాభ్యా
సానంతరంబున గానంబును గవిత్వంబును గౌతుకంబును జూదంబును దేశభాష
యును విజ్ఞానంబులు లిపిలేఖనంబును జరాచరాన్యథాకరణంబును విలువిద్యయును
సర్వశాస్త్రపరిజ్ఞానంబును శాకునంబును సాముద్రికంబును రత్నపరీక్షయుం నరదంబుఁ
బఱపుటయుఁ దురగారోహణంబును మల్లశాస్త్రంబును బాకచమత్కారంబును
దోహదప్రకారంబును ధాతుగంధరసవాదంబును గుట్టుపసులవినోదంబును మహేంద్ర
జాలంబును జలాగ్ని స్తంభనంబును మొనకట్టును వాకట్టును రయ స్తంభనంబును వ

శ్యాకర్షణమోహనంబులును విద్వేషణోచ్చాటనసంహరణంబులును గాలవంచనంబులును బక్షిగతిభేదంబులును యోగవాదంబులును వచనసిద్ధులును ఘుటికాసిద్ధులును నింద్రజాలంబును నంజనభేదంబులును ధృతివిశేషజ్ఞానంబులును వంచనంబులును స్వరవంచనంబును మణిమంత్రక్రియలును జోరత్వంబును జిత్తరువువ్రాయుటయు లోహకారకత్వంబును శిలాభేదకర్మంబును గులాలకర్మంబుచే రథకారకర్మంబును కూర్పకారకర్మంబును జోళ్ళునిర్మించుటయుఁ బటకారకర్మంబును నదృశ్యకరణియుఁ దౌత్యకర్మంబును వేఁటసన్నాహంబును బేరంబును బాశుపల్యంబును గృషియు మైరేయంబుఁ గూర్చుటయు లావుక కూర్మ కుక్కుట మేషాదులపోరు హత్తించుటయు ననియెడు చౌషష్టి విద్యల మర్మంబు లెఱింగి యొప్పుచుండు 155

క ఈరీతి సకలవిద్యల, నారూఢగ నాశిలేఁ యవ్వటుఁడు సదా
చాలస్థితి గంగాయా, త్రారంభవిజృంభమాణహర్షోదయుఁ డై. 156

సీ. సకళాలితుళ్ళాయి యొకయింతఁ గాన్పింపఁ జుట్టియుండినపంచె సొంపు దనరఁ
బడెడుబియ్యము వండఁ బాల్పైనతపెల్ల యుంచినచిన్నియసిమిదోస్సీమ వెలయ
ముంజిపైఁ గనుపట్ట ముద్ధగాఁ గట్టిన యంగవస్త్రపుగుడ్డచెంగు లలర
మాంజిష్ఠిగిలిపినమంత్రాక్షతంబులు పోసినమాచేదుబుట్టి యమర
తే. ధౌతశాటియుఁ బరిపాటిభావరియుచు, వఱలవేదాంతశాస్త్రంబు వ్రాసినట్టి
తాళదళపుస్తకము చంకఁ దనరఁ బూని, చనియె గడిదేరి యాబ్రహ్మచారి మీఱి.

క. ఈలీల సకలపురములు, శైలంబులు నదులు నిధులు శాఖిచయంబుల్
గాలువలుఁ బల్లెపట్నము, లాలోకింపుచును బోయి యవ్వటు వెనుటన్. 158

సీ. ప్రాలేయశైలాధిపాలక సంజాత కర్పూరగౌతలోకప్రపూత
జలధినాయకుఁ డేలు సంసంపుటిల్లాలుఁ బటుభగీరథతపఃఫలము మేలు
తారాధ్వఘట్టనోద్ధతవేగకల్లోల యఘమహారణ్యదావాగ్నికల
చంద్రశేఖరశిరస్థలశుభ్రసుమదామ చంపకకుందేందుసదృశధామ
తే. రంగదుత్తుంగదీర్ఘతరంగసంఘ
ఘుమఘుమధ్వానమేఘనిర్ఘోషనృత్య
దహిభుగుద్వేలవాలాంశుయామునోర్మి
సంగమభ్రాంతిదాభంగ గంగఁ గనియె. 159

మ. కని యత్యంచితదివ్యతీర్థములలోఁ గౌతూహలం బొప్పఁగా
ఘనవిస్తారతి మీర భైరవున కర్ఘ్యం బిచ్చి సంకల్పముల్
వినతుల్ స్నాన మొనర్చి తత్తటమహోర్వీవాసవిద్యాలివ
ద్ధనికాయం బొగిఁ దెల్ప జాహ్నవిమహత్త్వంబుల్ వినెన్ భక్తితోన్. 160

వ. అంత నాబ్రాహ్మణకుమారుండును దత్తీరవాసులకు నిజార్జితద్రవ్యంబులు వ్యయంబు
చేసి గోభూతిలహిరణ్యాజ్యవాసోధాన్యగుడరౌప్యలవణంబు లనుదశదానంబులను దు
లాపురుష హిరణ్యగర్భ బ్రహ్మాండకల్పవృక్ష సహస్రధేను హిరణ్యకామధేను హిర
ణ్యాశ్వ హిరణ్యరథ హేమహస్తి హేమలాంగూల పంచలాంగూల విశ్వచక్రకల్ప
లతాసప్తసాగర రత్నధేనుభూత సంఘట్టనంబులు షోడశమహాదానంబులు చేసి
కాశికాపురంబున కరిగె నప్పుడు. 161

సీ. చిత్రకూటసమానచిత్రకూటవిమానభాసురంబు విశిష్టభూసురంబు
వైజయంతవితానవైజయంతవితానభూషణంబు నృపాలపోషణంబు
భాసమానశశిప్రభాసమానక్షౌమసుందరంబు కిరాటమందిరంబు
సుమనస్తుతోద్దామ సుమనస్తుతారామబంధురం బురుహూతసింధురంబు
తే. సతతబహువైభవాసదృశప్రభావ, కీర్తిరాజితకుండలీకృతసుధీర
వజ్రమణిదీపవప్రాంశువలయలలిత, గోపురంబై రహించుఁ గాశీపురంబు 162

ఉ. ఆపుటభేదనేంద్ర ధృషదావళికల్పితగోపురాళిపై
నేపున మాపు రేపుఁ జను నిందుదినేంద్రులపర్వతద్యుతు
ల్వాపురి వీనికిన్ గ్రహణబాధయ పర్వములందు నేక్రియన్
బ్రాపిత మయ్యె నంచు మది భ్రాంతి వహింతురు తాంత్రికోత్తముల్. 163

తే. అట్టిపుణ్యస్థలంబున కరిగి వేడ్క, గడలుకొన మణికర్ణికాఘట్టమునను
నిలిచి జలకచ్ఛమున స్నాననిష్ఠఁ బూని, వెడఁ మాధ్యాహ్నికక్రియ ల్వేగ దీర్చె.

క. మణికర్ణిక మణికర్ణిక, మణికర్ణిక యనుచు నుడువు మనుజుల కెల్లన్
గణనాతీతపుదోషము, లణఁగి శతక్రతుఫలంబు లగునని తలఁచెన్ 165

వ. అంతట నవ్వటుశిఖామణి నమకచమకంబుల రుద్రన్యాసయుక్తంబుగా విశ్వేశ్వరు నభి
షిక్తుం జేసి పూజించి ప్రదక్షిణనమస్కారంబులు గావించి యిట్లని స్తుతియించె. 166

సీ. జయభక్తమందార జయదుష్టజనదూర జయజగదాధార శరణుశరణు
జయనిత్యకల్యాణ జయభృత్యసంత్రాణ జయరమాధిపబాణ శరణుశరణు
జయగోత్రపుత్రీశ జయరక్షితసురేశ జయపంచశరనాశ శరణుశరణు
జయశరద్ఘనగాత్ర జయపావనచరిత్ర జయార్కేందుశిఖినేత్ర శరణుశరణు
తే. జయనిశితశూలసాధన శరణుశరణు, జయమఖామోఘనాశన శరణుశరణు
జయహయీకృతనందీశ శరణుశరణు, జయమహాదేవవిశ్వేశ శరణుశరణు 167

సీ. శ్రీపార్వతీకుచశిఖరిస్థలవిహార హారాయమాణమహాభుజంగ
జంగమస్థావరసంచారసమభావ భావజరూపప్రభావహరణ

రణరంగనిర్జిత రౌద్రమహాసుర సురయక్షసేవితచరణయుగళ
గళదరస్థాపిత కాలకూటక్షీర క్షీరాబ్ధిపుత్రీశ ఘోరబాణ
తే. బాణనామకరాక్షస త్రాణదక్ష, దక్షకల్పిత యాగవిదారణోగ్ర
యుగ్రభీమాదినామధేయప్రసిద్ధ, సిద్ధభయభంగ కాశికాపురేశలింగ. 16

క. అని సన్నుతించి వేడ్కలు, గొనలొత్తఁగ బ్రహ్మచారికుంజరుఁడు క్రమం
బున దేవతాధివాసము, లనువొందఁగఁ గాంచి భక్తి నలమినమతితోన్ 169

క. ఢుంఢిగణాధ్యక్షుని శిలి, కంయుని భైరవునిఁ దాండికం బటుకిద్వ
త్క్రాంశీరవ మపుడు మహా, కుంతితాత్పర్యములను గొలిచి భజించెన్ 170

వ. తదనంతరంబునఁ బంచక్రోశంబునం గల మహాదివ్యలింగంబుల సేవించి యచ్చోటు వాసి త్రైర్థికజనహితసమ్యాగయ యగుగయకుఁ జని గదాధరుం గొనియాడి ప్రయాగ కరిగి త్రివేణీసంగమంబునం గృతస్నానదానాద్యనుష్ఠానుం డై మాధవునారాధించి సప్తపర్ణవటంబుం గనుంగొని త్రివేణితీర్థంబులు నించినకావడి గైకొని పంచక్రోశంబున నొక్కమరకతలింగంబు సంగ్రహించి నిజస్థానగమనోన్ముఖుం డై 171

సీ. కావడిపై నంటఁగట్టిన యొకకావి కాటికంబళి యాత్ర సంచి యలర
నేలఁడ్డిగనీళ్లు నించినసొరకాయ బుఱ్ఱ లిర్వంకలఁ బొసఁగియుండ
నెగనెత్తి కుఱుచగా బిగియఁ గట్టినపంచె పైబిగించిన ప్రాఁత బట్ట యొప్ప
ముఖఘర్మములటోపి ముణుఁగఁ జుట్టినవల్లె కొనలు మారుతలౌల్యమున హరింప
తే. గమనజవమున న్నుట్టాడు కాళ్ళ డడఁగ, కిఱ్ఱుకిఱ్ఱని భుజమునఁ గేళిసల్ప
గౌడరుద్రాక్షమాలిక ల్కంఠసీమఁ, దనరవచ్చెను వేడ్కన త్రైర్థికుండు 172

క. ఈరీతిఁ దనగృహంబున, కారయఁ జనుదెంచి కావ డటుదించి మహా
ధీరుఁడు జననీజనకుల, కారూఢిగ సంఘటించె సాష్టాంగంబుల్. 173

క. తత్సమయంబున వారలు, వత్సా మఱి యాత్ర సల్పి వచ్చితె యని యు
ద్యత్సంతోషంబునఁ దమ, వక్షస్థలిఁ జేర్చి ప్రేమ వర్ధిలి చెలఁగన్ 174

తే. శిరము మూర్కొని వదనంబు చెమట దుడిచి
యాయురారోగ్యపుత్రపౌత్రాభివృద్ధి
గాను దీవించి యత్యంతకరుణ మెఱయఁ
గొడుకుతోడను నిట్లని నుడివి రపుడు. 175

క. ఏయేపుణ్యస్థానము, లేయేతీర్థస్థలంబు లేయేద్వీపా
లేయేభూములు సూచితి, వాయామహిమలు వచింపు మర్భక చూడన్. 176

క. అని యడిగిన తలిదండ్రుల, కనునయమునఁ గాశి గయ ప్రయాగము మొదలౌ
ఘనపుణ్యక్షేత్రంబులు, గని వచ్చితి వింగ మిదిగొ కౌతుక మమరన్. 177

క. ఈపురిఁబరమణి చెంగట, నీపరమేశ్వరుఁ బ్రతిష్ఠ నెంతయుఁ జేతుర్
దాఁపురము మోక్షలక్ష్మికిఁ గాపుర మభివృద్ధిఁ బొందు గద మన కనియెన్. 178
తే. పుత్త్రకునివాక్యవిస్ఫురద్ఘోషమునకుఁ, దల్లిదండ్రులు సంతోష ముల్లసిల్ల
నపుడు పాషాణభేదుల కర్థమిచ్చి, రీవి నొక దేవళంబు గట్టించి రపుడు. 179
సీ. డంబైన గర్భగృహం బంతరాళకంబును ముఖమంటపంబును జెలంగ
గాలిమంటపము ప్రాకారంబు లోటిలు బోదెలు చుట్టలు పొందుపడఁగ
గప్పటచట్టము ల్ఘనగోపురమ్ములు జగతియుఁ జప్పట ల్సొగసు గులుక
గచ్చుగోడలు రాతికంబము ల్వాలసున్నము సువర్ణము ద్వారసమితి వెలయ
తే. దృష్టిపాత్రపుబొమ్మలు దేజరిల్ల, సుఱుకుసింగంపుఁ బడిగూళ్లు మెఱుఁగుఁదోర
ణములు చిత్తరువ్రాఁతంబనుల్ రమణకెక్క, దేవళము మించె నత్యంతదివ్య మగుచు
క. ఆ దేవళంబులోన మహాదేవుని నొక్కదివ్య మగుశుభవేళం
బాదుగఁ బ్రతిష్ఠ చేసిరి, వేదాగమశాస్త్రరీతి వేడ్కదలిర్పన్. 181
సీ. చెఱఁగుదోవతిపైనిఁ జీరాడఁగా బోడి తలఁజుట్టు ధౌతవస్త్రంబు మెఱయ
జెక్కులకును డిగి చిక్కటిల్లు విభూతి పెండెకట్లు లటాటభిత్తి నమర
గళమున నులిగొన్న కావిదారముతోడి రుద్రాక్షమాలికల్ రూఢిఁ దనర
మారేడుబిల్పలో మక్కళించినసంచిఁ గట్టినచంద్రశేఖరుఁడు వెలయఁ
తే. బెట్టె మూఁకుకులో మొగవిరపత్రి
మట్టిధూపార్తి దీపముఁ బెట్టు చమురుఁ
బొందుపఱచుక మునిమాపు పూజసేయఁ
గ్రొత్తశాణాచిరంబుల హత్తుకొనియె. 182
క. ఈతీరున నలతంబుల, భూతేశునిపూజసేయ బుష్పంబుల సం
ఘాతముగాని తేలే మని, యాతట్టున నొక్కతోట నమరఁగఁ జేసెన్ 183
సీ. సంపెగల్ మొల్లలు జాజులు గన్నేర్లు విరజాజులును మంచి కురువకములు
ప్రొద్దు దిరుగుడుపూలు పొన్నలు మల్లెలు పారిజాతములు సేవంతి విరులు
తామరలు సూర్యకాంతమ్ములు కల్వలు బొండుమల్లెలపొద ల్పొగడతరువు
లల్లిపువ్వులును నంద్యావర్తములు వాడ గన్నేరులు తురాయి గట్టిపూలు
తే. మాచిపత్తిరి గగ్గెర మరువము కురు, వేరు దవనమ్ములును ఎట్టివేళ్ల గుములు
బిల్వవృక్షము లాదిగాఁ బేరుగలవి, ప్రబల నొకతోఁట వేయించి బావి త్రవ్వె. 184
మ. అమితానర్ఘ్యనిబద్ధశుద్ధశశికాంతాయామసోపానసం
గమ మంబుగ్రహణాగతోరుపథికాక్రాంతస్ఫురత్కుట్టిమం

బమలాంభోరుహషండపాండుకుముదాచ్ఛామోదసంవాసితం
బమృతప్రాయజలాభిపూర్ణ మగుచు న్నాబావి యొప్పుంగడున్ 185

క. అబ్బావికిఁ జేయేతం, బుబ్బుచుఁ దంబళి యొనర్చి యుత్సాహంబున్
గుబ్బతిలఁ గొన్నిచెట్లకు, నిబ్బరమున బలములెత్తి నిస్త్రాణుం డై. 186

తే ఎలమి మఱికొన్ని చెట్టుల కెత్తియెత్తి, యలసి మ్రుంగిసమాప్తినితో నానియుండ
గుండ నిండారఁగా ముంచి కూడు దినఁగ, నింటి కేగెను బడలిక లంటి పెనఁగ.

వ. అంత నొక్కబక్కనక్క గుక్క నెక్కుచు నొక్కం బిక్కటిల్లిన క్షుధానలం
బున దందహ్యమానం బై డస్సి. 188

తే పుట్టలను దిట్టలను జెట్లఁ బొట్లఁ గట్ల, వంకలను డొంకలను బీళ్లఁ బాళ్ల దాళ్ల
గుప్పలను దిప్పలను మళ్ల గుళ్ల నూళ్ల, దిరిగి యాహార మందక సొరిగి యగ్గి 189

సీ. వాణికై పోరాడ వచ్చి యొందఱు బ్రహ్మదేవుల మనువారు దీరి చనిరి
పార్వతీరతులకై బహుపోరి యొం ఱు రుద్రుల మనువారు రోసి చనిరి
సిరినిఁ జేపట్టఁగాఁ జేరి యెన్ని దశావతారము ల్గలహించి తీరిపోయె
శచిమాఱుమనువు రచ్చలఁ బెట్టి యొందఱో నింద్రులమనువార లేగి రహహ

తే చూడ నని యెల్ల యుగచర్య సుద్దులయ్యె
బోయెఁ గాలంబు పూర్వవిస్ఫురణదప్పె
దార్ఢ్య మాలోచనము తెల్వి దగ్గుపడియె
నారవిధి నేటి కి ్రాయె ననుచు నడ. 190

తే. ప్రాముజకరాగ్నిచేఁ గింకరోమి యనుచు, నడరు వేదనచేఁ గ్వయాస్యామి యనుచు
విస్మయపుమూర్ఛచే నాహతోస్మి యనుచు, బలువగింపంగ సాగె నబ్బక్కనక్క

వ. ఇట్లు క్షుధాతురత్వంబునఁ గంఠగతప్రాణం బై నోరం దడిలేక మాటిమాటికిఁ బొడ
ము మూర్ఛల నలసి సొగయుచు మెత్తమెత్తగావచ్చి తత్కూపతటస్థిత ద్రోణికా
గ్రంబున నున్నయల్పజలంబులం దనకంఠంబు దడిపికొని యయ్యేతంబుముంగిసమా
నికి నెదురునకు నంటఁ గట్టినవారు పరిమళం బాఘ్రాణించి దోనిం బడి చని నేఁడీ
పశుకృత్తిరజ్జువున క్షుధాభారంబు హరించెద ననితలంచి యుబ్బుచు నెక్కనుతమ
కంబున ముంగిసమానిపైకిఁ జివుక్కన నెక్కి యబ్బక్కనక్క దారువేణుబంధనం
బగుచర్మరజ్జువుఁ దెగం గొఱికిన. 192

తే మ్రాను మీటుగ నెగయ గోమాయు వప్పు, డేకతాళప్రమాణమ్మై గసి కూన
గుంతలోఁ బడ గ్రుడ్లువెల్కుఱక నాల్క, నడుముగఱచుకనఱచుచు బెడిసిమడిసె.

వ ఇట్లు క్షుధాతురత్వంబున నాహారంబె చూచెఁగాని తనచేటు దెలియదయ్యె నీవా
నక్కతెఱంగున రాజసంయోగంబె చూచెదవుగాని యితరోపద్రవంబులువిచారింప

వయిన నిత్తెఱంగునఁ జిత్తంబునఁ దత్తరంబు లేక తెలిసి మెలంగు మని హంసంబు
వినయోక్తులు వలుకుసమయంబున. 194

చ. అలమినవేడ్క ఘోషకనకాంగులు మజ్జగఁ జిల్కఁగాఁపుఁగూఁ
తులు తెలియావనాళములు ద్రొక్కఁగ జారగభీరనాయిక
ల్నిలయముఁ జేరఁ దస్కరులు జెక్కొనుభీతిని దావు లెక్కఁగాఁ
జెలఁగుచు వేగుఁజుక్క పొడిచెన్ బలసూదనదిక్తటంబునన్. 195

క. అంతట హేమావతి గే, హాంతరమున కేగి ప్రార్థివాయత్తమతిం
గంతుసుమకుంతదళిత, స్వాంతంబున నా దినాంతసంతమసమునన్ 196

చ. కలపము గబ్బిగుబ్బలను గమ్మనుపూలసరాలు గొప్పునం
గులికెడిచంద్రకావి సెఱఁ గుచ్చెలఁ దీరిచకోకశోభితనిం
దిలకము మోమునన్ మణులఁ దీరినసొమ్ములు మేన వేడుకన్
వెలయ నమర్చి మేల్ముసుగు వేసి నృపాలునికేళిఁ దేలఁగన్. 197

మూఁడవరాత్రికథ.

క. కలహంసోజ్జ్వలరత్నక,కలహంసక యుగము ఘల్లుఘల్లని మ్రోయన్
గలహంసగమన చనఁగాఁ, గలహంసము హేమవతిని గని యిట్లనియెన్. 198

ఉ. ఇక్కొకగాథగద్దు విను మింతటిలోఁబడి పాఱిపోవఁ డో
పంకరుహాయతాక్షి యుపభర్తల హత్తుక తత్తరాన మీ
నాంకునికేళిఁ దేఁగఁ జనంగ నొకానొకమాట వచ్చినన్
బొంకఁగలేవు బంతి యని బొంకవలెం గులటావధూటికిన్. 199

క. అని రాజహంసమణి పల్కిన హేమావతి వినోదకేళిగతి గిరు
కుక్కిన మరలివచ్చి యాకథ, వినియెద ననువొందఁ జెల్పు విహగోత్తంసా 200

వ. అని యడిగిన హేమావతికి హంసం బిట్లనియె. 201

క. విను మున్నఁగా నన్నఁగా నొక, కనకోజ్జ్వలకూటఝాట ఘనగోపురశో
భనకృతకధరీకృతనా, కనగరిమణిభద్రపురము గల దొకభూమిన్. 202

క అనగ ౹ు భోగప్రతి, భానగరిపుఁ డైనమాణిభద్రుఁడు భద్రా
నూనచరిత్రుఁడు కాంతిసు,ధానిధి నృపు లెంచ శాశ్వతమ్ముగ నేల్మన్. 203

తే. అతనిచెంగట నసహాయుఁ డనెడువాఁడు, చండదోర్దండమండిత మండలాగ్ర
దండితారాతిపుత్రల గుండుగండఁ, డనెడిబిరు దొందె తిరుగు నాయకులలోన. 204

సీ. భిండివాలాసికోదండభల్లాతక నారాచరోహణనఖరవజ్ర
ముష్టిముద్గరశూలముసలభుసుండిక ప్రాసప్రకూర్మ కర్పటకటారి
కాగరాయోదండకణయకుంతాంతళ పరశుతోమరచక్రపరిఘపట్ట
సములువంకిణికాదిసబళంబు చిప్పిఁటె సెలకట్టె యాదిగా నిల నుతింపఁ

తే. దనరు ముప్పదిరెండాయుధములు మఱియుఁ
జిఱుత చెయ్యమ్ము గండగత్తెర తుపాకి
గొరకను సుగాలమును గ్రద్దగోళ్లు బుట్టె
చూరిబాణాధరించు నవ్వీరుఁ డెపుడు. 205

వ. వెండియు నవ్వీరుండు సమదండ గజదండ భృంగిదండ యెడమవరభృంగి కుడివర భృంగి భృంగిపటలముపయి సరపుదండసింగంపుదండపొదలికదండ యడుగడుగుపొదలికదండ మర్దెలసంచుదండ కుక్కుటపుదండ మొదలుగాఁగల పదిరెండుదండల యఖండపాండిత్యంబు దెలిసి యెడమడుగుపరువడి కుడియడుగుపరువడి కదలుపరువడి దాఁటడుగుపరువడి కోపుపరువడి ఆంత్రటీకనాట్యము ధారు దాణుధోడ ఉరుధోడ ఝూటుధాణు కపాలు ధారుకధారుక ధాకు ధాణు ధాకు ఝూటు సివి మొదలైన పదునాలుగువిసరులమర్మంబులుం జూచి కక్కి కొక్కిస డొక్కర ముత్తెర డొక్కెరము కుమ్మరింపు బోడింపు సందుసీసంబును గొంతుమారును సమసంబును సురాటంబును జేవయుఁ గందనంబును గల్లంబును దొట్టును గిర్లయుంబరిబొందుటయు రొండివేటునుఘణంబును గిన్నాతుసుభారంబును చొంగిణియుఁ బెట్లాగును రూణింపును సరిబిత్తరంబును లాగును విట్టాలయంబును దిణింగిణియుఁ బాదనివారణంబును బాదగళాస్త్రియు గళకత్తెరయుఁ గాశనిల్కడయు నృసింహంబును నాదియగు ముప్పదిరెండువిన్నాణంబులనాణెంబు పరీక్షించి వంటియడుగుకత్తెరసర్వబంధకత్తెర పొదలికకత్తెర చిట్టడుగుకత్తెర పావుపావ్రలు జాగినపావు మొదలుగాఁగల పదిరెండుపరువళ్లయగణ్యప్రావీణ్యం బెఱింగి హరిగతి గజగతి వ్యాఘ్రగతి మహిషగతి జంబుకగతి మర్కటగతి మార్జాలగతి హరిణగతి చకటగతి పక్షిగతి తాండవగతి నరగతి మొదలైనపదిరెండుగతుల యవార్యచాతుర్యంబు నేర్చి విష్ణుచక్రంబును రామబాణంబును నాగబంధనంబును దొలకరిమెఱుపును అల్లిమత్తును విస్సందును హస్తాభరణంబును బదఖండనంబును బరిత్రాడును లోబిత్తరివెలిబిత్తరిసర్పాంకుశంబు మొదలుగాఁగల పదిరెండుకాయమానంబులభేదంబులువిచారించి లోమొనవెలిమొనయుసిమొన ముమ్మొన చతురమొన పుణ్యమొన పాపుమొన చాటడుగుమొన కదలుమొన ఆరమీటుమొన నెఱమీటుమొన సరితాళంపుమొన యాదిగాఁగలపది రెండుమొనల నారితేరి లోవెఁగజ్జిదుముకు చూరణనఱకు మొదలగునఱుకులదగులుంగసుం

గొని దండనిల్కడకదలు కుటుము కలయిక మెలకువకింగళింపుదిశాపదిశలు పాదపు
పారువ హస్తపుపారువ దేహపుపారువ నయపారువ వివరాకడ ఎకసరపైసర భృంగి
పటలము ఝుంపుటెక్కుకరలాఘవంబు లాదియౌ షోడశోపవీతంబులరీతులు నేర్చి
భ్రాంతంబును ద్రాంతంబును ఆగ్లితంబును ఆవిష్కృతంబును అష్టికంబును ఆకరం
బును అవికరంబును మిశ్రితంబును మానుషంబును నిర్మర్యాదయు విచిత్రంబును
భిన్నంబును సవ్యజానువు అపసవ్యజానువు క్షిప్తంబును ధృతంబును గుడంబును లంబ
నంబును సవ్యబాహువు వినీతబాహువు త్రిబాహువు సవ్యోత్తరంబును ఉత్తరంబును
తుంగబాహువు సవ్యకరంబును బద్ధితంబును యోధికంబును అపృష్టతప్రహారంబును
వల్గితంబును స్వస్తికంబు లనెడి ద్వాత్రింశత్ప్రచారంబులు విచారించి యవక్రపరా
క్రమంబున సాటిలేక మెలంగు మఱియును. 206

ఉ. సాదన మేలు చెంపకయి జగ్గగ వ్రేలు రుమాలు మీసము
మీఁదను జీరుకేలు జిగిమించగఁ గప్పినశాలువైరులన్
వాదులగెల్చు వాలుచెలువంబుగ దాల్చినపూలు నొప్పఁగా
నాదొరయొద్దసంబళికి లంచుచు నుండు నతండు ధీరతన్. 207

తే. అతనికులభామ గుణధామ యలఘుకామ, యతులితారామ యసమరూపాభిరామ
వదనజితసోమ యధికలావణ్యసీమ, హేమరేఖాసనామ యై యింతి వెలయు 208

ఉ. కన్నులచందము న్నగుమొగంబు విధంబును గల్కి పల్కులుం
జన్నులపొంకము న్నడుముచక్కఁదనంబును బాహులందముం
బెన్నెఱిగుంపుసోయగము బిత్తరి యీచెలియందకాక యే
కన్నియలందుఁ గన్గొన మొగాదిగఁ జూడమె మూఁడులోకముల్. 209

సీ. జల్లిమాటలుగాక సరిసేయవచ్చునే సవరంబు లీశిరోజాతములకు
బూఁతసుద్దులుగాక పోల్పంగ వచ్చునే చందనం బీమేనిగంధమునకు
మాటమాత్రముగాక దీటుగావచ్చునే గగన మీనడుము సోయగమునకును
వదరుపల్కులుగాక తుదిసాటివచ్చునే కిన్నరకాయ లీచన్నుఁగవకుఁ

తే. చక్కఁదనమెల్ల ముల్లెగా సంతరించి, బ్రహ్మదేవుండు తన నేర్పు ప్రౌఢి చేతఁ
దీర్చి సృజియించెఁ గాబోలు దీనిననఁగ, వీటఁ జరియించునొక్కొకవేళ నదియు.

తే. దానిఁ దనివారఁ జూడనిమానవుండు
చూచి తలయూఁచి మెచ్చనిసుజనవరుఁడు
మెచ్చి విరహార్తి నొందనిమేటిఘనుఁడు
కలుగఁ డెందైన మూఁడులోకములయందు 211

క. మద మొదవు కోడెనిటులకు, హృదయపుటాంతరములోన హేమాహేమిన్

పదివేల మన్మథులు పుట్టుదు రాసీమాటికుచపటుత్వము గన్నన్. 212

వ. అది మఱియును 213

తే. బిడ్డపాపలఁ గని పెంచు జిడ్డులేక, తిండిచే గండమెండైన దండికతన
నెనఁగు నసగూటిపిసవెఱ్ఱి కసరురేఁగి, జారవాంఛావిహారంబు సలుపసాఁగె. 214

చ. విటులకుఁ గొంగుబంగరము వేసుకకాంత్రకుఁ బట్టుగొమ్మ యు
త్కటతరమన్మథార్తులకుఁ గల్పగుజంబు భుజంగకోటికిన్
ఘటితనిధానసీమ యుపకాంతులచేరుపపంట జారస
త్పటలికిఁ బంచదార యను దానివిలాసమయూరె యూరియన్ 215

సీ. కురిమాపుమై సమ్మకరలచిరటువిప్పి చెలువైనసరిగంచుచీరఁ గట్టు
మెరుఁగంచుకమ్ములు దొరయ ఎంచటుడించి మణులరంగెల్లుకమ్మలు ధరించు
జిటిపొటిసొమ్ము దీసి మెఱుంగుకట్టాణి పూసలహారము ల్వూనఁగఁ దాల్చు
గుత్తంపురవికెదా హత్తకుండఁగఁ జేసి కలపంబు కుఁలుకుగుబ్బఁ ను బూయు

తే. నడర బెడగైననిడువాలుజడ సడల్చి
కుప్పె గన్పడ నవరంపుఁ గొప్పుఁ బెట్టు
మఱియుఁ ముంగిట నిలుచుండి మొలకనగవు
లెసఁగ విటభాగ్యరేఖయా హేమరేఖ 216

చ. కిలకిలనవ్వు మోవి పలుకెంటుల దీఁటుఁగొఁచంబు లారగా
వెలుపడఁ బైఁటవేయు నెఱి వింతగఁ గేరు మరుల్కొనంగ బె
ళ్కులు గొనఁజూచు లేనివగలుంగొని మాటికిఁ గుల్కుఁ గోటిచి
ష్ములు నొనరించు నవ్వేలఁది మోహపుఁ బ్రాయమునాని జూచినన్. 217

సీ. ఏటిసీఁటికటంచుఁ బాటిపంటెత్తుక పలుమాఱు దిరుగు నిబ్బరముతోడ
రోలు రోఁకలి కంచు రూఢిగా నిగ్గల్లుఁ దిరుగు నేప్రొద్దుఁ దత్తరముతోడఁ
గూరగాయల కంచుఁ గోరి తా బాజారుకును మఱిమఱినేగుఁ గొమరుతోడఁ
బనిలేనిపనిజోలి గొని వాడవాడలఁ జరియించు సారె కచ్చెరువుతోడఁ

తే. బోలికలఁబెంచు ఎలరాచపొగరు నిగుడఁ
గులుకుఁబ్రాయంపు నెఱనీటు కోడెకాండ్ర
గమికిఁ దనజగ్గుజిగిసంచకార మొసఁగి
వలపు రెట్టింప మెలఁగు నవ్వనజగంధి. 218

క. తనకంటికిఁ బ్రియమయ్యెడు, ఘనునొక్కనివెంట నంటి కౌతుక మొప్పన్
మనసంటి కౌఁగిలింపక, చన దింటికి దానిబల్వ్యసన మే మందున్. 219

సీ. అసువోసెడుదాని హస్తంబురీతిని గుంచె దీసెడుదాని కొమరుమిగుల

జడచిక్కు దయ్యంబు చందంబునను జెట్టు విడిచినభూతంబు కడఁకతోడ
మద్దెలలో వెల్కు మర్యాద నెఱగొత్తి గనబిల్కు సన్యాసి యనువుమీఱ
వల్లంబుపోనాడు వైశ్యునిరేవను గాలుగాలినపిల్లి క్రమముదోఁప

తే. గంతుమాయలనుమ్మెత్తకాయఁ దినిన, వెఱ్ఱితెఱఁగున వ్యసనంపు వెఱపువొడమి
చికిలివెఱవన్నె కాండ్రకు సివములెత్త, నెనసి చరియించు వీఁట నా హేమరేఖ. 220

క. ఈలీలఁ బురములోపల, మేలౌ ప్రాయింపురూపు మీఁ టగువారిం
జాలి భయ లజ్జ లన్నియుఁ. దూలి చనన్ వెన్నుఁ జఱచి తొలఁగక కలయున్.

వ. ఇత్తెఱంగున. 222

చ. చవిగొని జార వీరరతిసౌఖ్యము దెప్పలఁ దేల నెప్పుడున్
దివురుచు మోహవార్ధిని మునింగి యొకానొకకాలమందునన్
శివశివకాఁపురంబుపయిఁ జింత యొకింతయు లేక చిత్తసం
భవునిజమాయఁ గప్పి కలఁపం దలవాకిట నుండు నెప్పుడున్. 223

శా. ఈమర్యాదను గొన్నినాళ్లు పసఁగా హేమైచ్చనకార్యానకై
భూమీశుం డొకనాఁడు పొమ్మనినచోఁ బూత్కారుఁడై యాగలిన్
స్వామీ కట్టడఁ జేసితే యనుచు చీ జన్మం బిదే లంచుఁ జిం
తామగ్నత్వముఁ జెంది మందిరములోనం జేరి పెండ్లాముతోన్. 224

వ. ఆసహాయుం డిట్లనియె. 225

తే. భూవరుం డొక్కపయనంబు పొమ్మటన్న
మంచి దని యిచ్చితిని సమ్మతించి నేను
సంబళము కంబళము కత్తి చద్ది చల్ల
దంబు కేడంబు ధట్టి తెమ్మంబుజాక్షి 226

క. అని పల్కరించినప్పుడె, ఘనకుంతల తొడుసు వాసెఁ గదరా యని యిం
పొనర నవి యిచ్చి పనిచినఁ, జనె నాతఁడు పయిన మయి విచారముతోడన్. 227

వ అట్లుసహాయుం డరిగినపిమ్మట 228

క. ఆహేమరేఖ మదిఁ గల, మోహావేశమునఁ దోడిముద్దియతోడన్
బాహాబాహిఁ బెనంగెను, సాహో యని కంతుపాద శహరహిఁ గేరన్. 229

చ పొలుపగు మావిలేఁజిగురుపొందిక పోఁతపిరంగిలోన నె
క్కొల్పిన పుప్పగుచ్ఛ మనుగుండు పరాగపుమందు నించి వె
గ్గలపుఁబరాక్రమాగ్నిఁ గొని కంతుఁ డనేటిపరంగిభామ గు
బ్బలచెడుదుర్గము ల్పగిలిపోఁగ గుభల్లున నేసి యార్చినన్. 230

క. అలుకుచు మూర్ఛిలి తెలుసుక, కళవళపడి లేచి మనసు గాసిల్లంగా

భళిరా యని వెలువడి తన, నెళవరులను జూచికొనుచు నిలుచున్నంతన్. 231

చ. మెలివడులేఁగచుట్ల జిగి మించినపాగ జినుంగుపచ్చడం
బలవడు చల్వదోవతి యొయారపు గందపుఁబూఁతడొల్లపో
గులు మణిముద్రిక ల్వలపు గుల్కెడువీడ్యము చంకవంట్ర మం
ఘ్రులతువ ముచ్చెలుల్ వెలయ గుప్తగుణుం డనువైద్యుఁ డొప్పఁగన్. 232

తే. వైద్యమాత్రంబునన కాదు వఱలునట్టి, నిరుపమాకార సౌష్ఠవస్ఫురణచేత
నాశ్వినేయులతోనైన నతఁడు వాదు, కెదిరి యోజింపకయె జబాబీయ గలఁడు.

వ. మఱియు నశ్వగంధాదిఘృతంబును శైలేయకఘృతంబును షట్పలఘృతంబును దూర్వాదిఘృతంబును బంచగవ్యఘృతంబును నార్ద్రికఘృతంబును గదళికందఘృతంబునుగల్యాణఘృతంబును దండులీయకఘృతంబును గూశ్మాండఘృతంబును మొదలయిన ఘృతంబులుసేయు నేర్పును బంచాగ్నిచూర్ణంబును శిత్రకాదిచూర్ణంబును బడబానలచూర్ణంబును మాణిమండచూర్ణంబును మరీచ్యాదిచూర్ణంబును తాళిసచూర్ణంబును నేలాదిచూర్ణంబును దుంబురుచూర్ణంబును గర్పూరాదిచూర్ణంబును బంచబాణచూర్ణంబును భుగ్వాదిచూర్ణంబును నాదియైనచూర్ణంబు లొనరించుచు నుపమయు జించిల్యాదిలేహ్యంబును క్షుద్రాభయాదిలేహ్యంబును జతుష్షష్టిమరీచ్యాదిలేహ్యంబును గుసుమార్ద్రాదిలేహ్యంబును బిప్పల్యాదిలేహ్యంబును బిల్వాదిలేహ్యంబును గుండల్యాదిలేహ్యంబును మొదలుగాఁగలలేహ్యంబు లొనరించునైపుణ్యంబును నారికేళాదిరసాయనంబును గుడనాగరాదిరసాయనంబును శిగ్రుపుష్పరసాయనంబును జాతఫలరసాయనంబును సుకుమారరసాయనంబును భల్లాతకీరసాయనంబును సుదర్శనరసాయనంబును వారాహీరసాయనంబును విళంగాదిరసాయనంబును నమృతరసాయనంబును నాదిగాఁగలరసాయనంబులు సేయబొందికతెఱంగువిధంబును శరపుంఖాదితైలంబును లక్ష్మీనారాయణతైలంబును లాక్షాదితైలంబును ధన్వంతరితైలంబును బంచార్కతైలంబును బాహ్యాత్యనింబతైలంబును విషముష్టితైలంబును కేతకీతైలంబును స్నేహార్కతైలంబును వాతాంతకతైలంబును బాలికాతైలంబును భూనాగతైలంబును భృంగామలకతైలంబును మొదలగుతైలంబుల పరిజ్ఞానంబును నారికేళాంజనంబును సౌవీరాంజనంబును వీరభద్రాంజనంబును నీలాంజనంబును గరుడాంజనంబును గపోతాంజనంబును గర్పూరాంజనంబును మొదలుగాఁగలయంజనభేదంబులఁ గూర్చు చనుత్కారంబును నగ్నికుమారకము రాజమృగాంకము బూర్ణచంద్రోదయము వసంతకుసుమాకరము వాతరాక్షసము చంద్రహాసము చంద్రప్రభావతిరసము కందర్పాంకురరసము షణ్ముఖరసము కాలాగ్నిరుద్రరసము తాళకేశ్వరరసము ప్రతాపలంకేశ్వరము చాతుర్థికరాము

బాణము విష్ణుచక్రరసము విశ్వంభరరసము జడబానలరసము నారాయణరసము మదన భైరవరసము భార్గవరసము జ్వరాంకుశముస్వచ్ఛందభైరవము సంజీవనరసము రసభూపతి చింతామణి మొదలైనదివ్యరసౌషధంబులు గంధకరసనాభులలక్షణంబు లెఱింగి విఱుచుప్రావీణ్యంబులును లోహభస్మ తామ్రభస్మ వంగభస్మ సీసభస్మ నాగభస్మశంఖభస్మసువర్ణభస్మంబులు సేయుసుర్యాదయు శీతభంజి అరళ్యాదిమాణిభద్ర తాళీసమాత్రలుగట్టునవధానంబును క్షారద్రావకగుగ్గులు పిష్టకషాయంబులు మూలికలు కైకర్ణికలుసేయు నౌచిత్యంబును సూత్రస్థాన శారీర నిదాన శాస్త్రంబుల పరిచితియును డెబ్బదిరెండు నాడిభేదంబులును వాతపైత్యశ్లేష్మంబుల నుల్బణంబులైనత్రిశతషష్టి రోగంబులకు దత్తచ్చికిత్సలు చేయుచాతుర్యంబును గలిగి కౌండపధన్వంతరి యనం బరగు నతఁడు 234

తే. వీథివెంటను రాఁ జూచి వెలఁదియనియె, నౌర యిట్లుండవలదె యొయారిమహిమ
వీనిఁ జిక్కించుకొని మారవిగ్రహమున, భంగపడఁజేయ నిది యేటి ప్రౌఢతనము

క. అని తనమనమున ననుకొను, చును నిలుచున్నంత దాని సొగసు నొయారం
బును గని మనసిఁ సమ్మోహనవిద్యను జొక్కి యాతఁ డంచుకు రాగన్. 236

ఉ. ఎక్కడనుండి యెక్కడికి నేమిప్రయోజన ముండి వోయె దీ
వక్కట నాకు మే మనిన నన్నియుఁ జెప్పి పరోపకారి రా
యిక్కలకంఠకంఠి యని యెంతయు దగ్గరఁ జేర మారుఁడుం
బ్రక్కలు నెక్కనం బొడువఁ బైకొను మోహముచేత లేవయున్. 237

తే. అమలశశికాంతకాంత శుద్ధాంతకేళి, కానిశాంతాంతరంబున ఘుమ్మరనెడు
పచ్చబచ్చెన చిత్తరువులమించు, ప్రతిమసంఘట్టనల మంటపంబులోన. 238

చ. సకినెలకీలుకంతమున జాయ మెఱుంగులసొంపు కెంపు ము
క్కుకొనల పచ్చరాచిలుక కోళ్లఁ దనర్చిన పట్టుపట్టెయ
ల్లికపయి జాఫరాజినుఁగు లేపునఁ జెందుపలంగుపోషుత
క్కిక గలజాళువాగొలుసు గీల్కొనుమంచముపై మహోన్నతిన్ 239

తే. అపుడు గుప్తగుణాన్వయుం డనెడివైద్యు
కులమిఁ గూర్చుండఁ బెట్టి యా హేమరేఖ
పంచుటాకులు కప్రంపు భాగములను
పేడ్కతోడుత నిద్దఱు వేసికొనుచు. 240

మ. సరసాలుం గిలుకవ్వులు న్మురిపెము ల్సయ్యాటము ల్వింతలుం
గరిగింత ల్వాలపించుట ల్చతురత ల్కాంక్ష ల్వినోదంబులుం
దరితీపు ల్వలపు ల్మిటారితనము ల్దాటింపులుం దచ్చన
ల్నెఱచిన్నె ల్మరపించుట ల్సొగసులు న్నీటు ల్పచారింపుచున్. 241

సీ. ఆసక్తి దీఱనియాలింగనంబులు నురువాంఛ దరగనిఘురితవితతు
లనురక్తివాయనియట్టిచుంబనములు తమి వెళ్లగానిదంతక్షతంబు
లభిలాష లుడుగనియతిచపేటంబులు తాత్పర్య మెడలనితాడనమ్ము
లాశలు మాననిచౌశీతిబంధము ల్భావ మూననికళాస్పర్శనములు
తే. కలితకలకంఠకలహంసకలరవములు, పలుకు కివకివ కవకవ ప్రకట టకుట
కకుట కహంకహ హసనము ల్గళరవములు, చెలఁగ నిగ్గు రతికేళి సలుపునపుడు.
చ. తెమలను నిన్నుఁ బాసి సుదతీ యని తీయనినీదు మోవి కా
యమృతరసోన్నతయేని సమమాయని మాయని మోహదాహసం
భ్రమ మెదలోన సెంతదలపా యని పాయనికూర్మితోడి నా
తమిఁ దరభామలందు గలదా యని దాయనికొంగిలింపుచున్. 243
వ. ఇట్లన్యోన్యసరససల్లాపంబుల గుప్తగుణుండు సురతకేళికాలోలుఁడై హేమరేఖతోఁ
బెనంగుసమయంబున. 244
సీ. కొప్పెరపెట్టుగాఁ గోమరొప్పనొనరించి పైరుమాలు బిగించి పచ్చడంబు
నాగవల్లీదళపూగపూరితమైన ఏడిలోన నిడికొన్నయడప మొకటి
చాయలఁ దనరారుసకలాతియొరతోడి పృథుభుజస్థలినొప్పు పెద్దకత్తి
చీర్ణంపుఁబనిచేత జిగిమించుకరమున సొంపైన సత్తుసున్నంపుఁగాయ
తే. పాదముల మెట్లు మొలఁదాల్పఁ బడిన బాఁకు
చద్ది గట్టినవస్త్రంబు చంకదుడ్డు
నమర గమనజవోత్థవశ్రమముఁ జెంది
యప్పు డసహాయుఁ డింటికి నరుగుదెంచె. 246
క. అరుదెంచి పురుషుఁ డుండెడి, యరువెంచి నిజప్రసిద్ధి కందఱు నళికే
బిరుదెంచి రోషవశుఁడై, సరిదంచితఘోషభాషఁ జానను బిలిచెన్. 210
క. ఇడియక యిపు డాసతి యే, పడువున బొంకంగవలయు వనరుహగంధీ
యడుగుం దప్పినయప్పుడె, పిడుగుం దప్పననుమాట పేర్కొన వినవే. 247
వ. అని. 248
ఉ. ఈవిధి హంసలోకవిబుధేంద్రుఁడు ప్రశ్న మొనర్చి పల్కె హే
మావతి కొంతకొంత యనుమానముతో బొటవ్రేల నేలరే
ఖావిధ మొప్ప వ్రాయఁ గుతుకంబున నీ కిది తోఁచెనేని ను
ర్వీవరుఁ జేర నేగుమని వేఁడిన నవ్వుఁబోడి యి ట్లనున్. 249
క. నినువంటికతలకారిని, గనివినియెడువారి నడుగఁ గావలెఁ గా నీ
ననువంటిదాని నడిగిన, వినుపింతు యెట్లు బొంక వివరింపఁగ దే. 250

క. అని యడిగిన హేమావతి, కనురాగం బొప్ప రాజహంసకలాపం
బనియె సనహాయుం డటువలె, ఘనరోషం బుట్టిపడఁగ ఘూర్ణించుటయున్ 251

తే. వైద్యుఁ డప్పుడు గడగడవడఁకి నాథ, బుద్ధి యేమనిపల్క నప్పువ్వుబోడి
వెఱవకు మటంచు దిట్టయై వెన్నుఁ జరచి, సంచివిడిపించి యపుడు స్వస్వామికనియె.

చ. కడుపున శూలయెత్తి పడిగాసిలి ప్రాణము లేగునట్లయై
తొడిఁబడ నీవు లేమి ఘనదుఃఖముచే వెతఁ బొంది యీమహా
త్ముఁడు పురినేగఁ గావు మని తోడ్కొనివచ్చితి నీతఁ డౌషధం
బిడుటను నేను జీవము వహించితిఁ గ్రమ్మఱ నేమి చెప్పుదున్. 253

క. అని యిట్లు నన్ను రనుచో, నన్పతోవరి రోగమునఁ బ్రియాంగనపొరలన్
గని సుస్తరించి వైద్యుని, మనమున రంజిల్లఁ జేసి మమత దలిర్పన్. 254

తే. నీఋణము దీర్పఁ గలవాఁడ నేయటంచుఁ
బచ్చడం బిచ్చి బహుమాన మెచ్చ వైద్యుఁ
బంపి సందేహమందక భార్యతోడ
నిందువేడుకనుండె నో నీరజాక్షి. 255

వ. అని మరాళశేఖరంబు చెప్పిన నరాళకచ యగుహేమవతి తనమనంబున 256

క సురుచిరమణితాటంక, స్ఫురతప్రభ చెక్కులందుఁ బొలయ శిరంబున్
మఱి త్రిప్పి పొగడె నహహా, గరితలమున్నదియె కాక కలదే పుడమిన్. 257

వ. ఆసమయంబున 258

తే మైవియల్లక్ష్మి కస్తూరిమళ్లచీర, రేయిఁ గట్టుక సడలించి రేపటికడ
నుదయరాగంబు దాల్చినయొ యపుడొఁపఁ,డమముజాఱంగ సాంధ్యరాగము జనించె

చ. పలపల నయ్యెఁ దారకలు పక్షులు కూయఁ దొడంగె దీపముల్
దెలతెలఁ బాఱె దిక్కులనుఁ దెవ్వజనించె బిసప్రసూనముల్
దులదుల విచ్చెఁ దావులకు దొందడిఁ జేరి జారచోరు లా
మలయసమీరణంబు కడుమందగతిన్ విహరించె నత్తఱిన్. 260

తే. తఱి యనుకళాదుఁ డుదయభూధరహసంతి
నరుణహేమంబునకు వన్నియలను నింద
గ్రాచి నీరార్చనెత్తినకరడు నాఁగ
సూర్యబింబంబు పొడిచె నవార్యగతిని. 261

క మణిఘంటలమొలనూలున్, ఝుణఝుణయని మ్రోయఁ గేళిశాలకు జని య
య్యణుమధ్యనృపాల్పితగుణ, గణ యై వసియించె దినము కల్పముగాఁగన్. 262

వ. అని ప్రత్యుత్పన్నమతి చెప్పినవిని సంతోషించి నలుండు తరువాతివృత్తాంతం బాన తిమ్మని పలికిన. 263

మ. వారకోదండ విఖండనప్రచురబాహాదండదండాయుధా
ద్యురుదిక్పాలసురాసిహార్యతరబాహోద్దండదండాంకభి
ద్ధరిణాక్షీమణిజీవనాకృతినిజాభ్యాఖండఖండాబ్జభృ
ద్ధురసాభృద్రిపువాహసన్నిభయశోభాకాండకాండోదరా 264

క. ధారాధరఘృణివారా, వారణరాజన్యవైరి వారణధీరా
ధీరాజిత శుభకారా, కారణపురుభాగతార కరుణోదారా. 265

కలహంసోత్సాహవృత్తము.

కలుషదూర భవవిదూర కమలసారలోచనా
కలితహార పరవిచార ఖరవిహార మోచకా
లలితనీర నిధిగభీర లసదుదారకీర్తిని
ర్దళితహార శరపటీర ధరసుధారసోత్కరా 266

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యసగోత్రపవిత్రాయ్యలరాజాన్వయ సుధావార్ధిపూర్ణిమా చంద్రనిస్సహాయకవిత్వనిర్మాణచాతుర్యనిస్తంద్రశ్రీరామనామపారాయణనారాయణామాత్యప్రణీతంబయినహంసవింశతి యనుమహాప్రబంధమునందుఁ బ్రథమాశ్వాసము

శ్రీరస్తు.

హంసవింశతి

ద్వితీయాశ్వాసము.

శ్రీశాంకరీశచాపవి
నాశ ధరాధీశ వంశనళినదినేశా
క్లేశ హరాకాశ దరా
కాశ రఘురాబ్జాభిరామ కాంతియశోమా 1

వ. అవధరింపుము నలరాజన్యునకుఁ బ్రత్యుత్పన్నమతి యిట్లనియె నట్లు హేమావతి కేళిని శాంతంబుఁ జేరి రాజవిరహంబున నొంకొకరీతిఁ బ్రొద్దు గడపుచున్నంత దినాంతంబు గావచ్చిన. 2

శా. ఆహేమావతి మానసాటవిని ముద్యద్దీప్తిమైఁ దేర్చుమా
రాహంకారపరాక్రమానలము బాహ్యస్థానకేళ్యర్థమై
యోహో వెల్వడి పెక్కురూపములచే నొప్పారి కన్పట్టునా
గేహాంతంబుల దీపపంక్తులు చెలంగెన్ రంగు పొంగారఁగన్. 3

సీ. నునుపెక్కు జిగిచెక్కులను మిక్కుటపుఁ డెక్కు గ్రమ్మెడుపంజాలక్రమ్మ లలర
నిడువాలు గలకీలు జడమేలు పగఁగ్రాలు గొప్పైనసపరంపుఁ గుప్పెదనరఁ
దెలిపువ్వు కళక్రొవ్వు వెలిరువ్వు చిఱునవ్వు గలుగు నెమ్మోమునఁ దిలక మమర
రహిగుబ్బలుల నిబ్బరము ద్రొబ్బఁ గలగుబ్బ కవమీఁదిపైరిణీ అవిక మెఱయ
తే. బళుకుబళుకున గతులయం దళికి బెళుకు, కులుకుఁ గొనున జాళువాతళుకులొలుకు
మేటియొడ్డాణ మలరార నీటుఁబూని, వచ్చి రాయంచకడనిల్చె వనరుహాక్షి. 4

వ. ఇత్తెఱంగున నిరుపమశృంగారతరంగితాంగయై రాజపుంగవసంగమార్థం బరుగుచు దనచెంగట నిల్చిన యారాజాననావతంసంబునకు రాజహంసం బిట్లనియె. 5

నాల్గవరాత్రికథ.

క. గమ్మత్తుచిమ్మ నొకకథఁ, గ్రమ్మఱఁ జెప్పెదను వేణి: గ్రమ్ము విరులపైఁ
దుమ్మెదలు ఝుమ్మ ఝుమ్మనఁ, గొమ్మా తలయూఁచి మెచ్చుకొమ్మా నన్నున్. 6

వ. అని యిట్లు చెప్పఁదొడంగె. 7

క. కలదభ్రంకషకేతన, చలదభ్రం బైనచైత్ర శక మనుపుర ము
జ్జ్వలదభ్రకచాదర్శన, దలదభ్రపురీసుపర్వ దారోదరమై. 8

సీ. వేదశాస్త్రపురాణ విద్యాగరిష్ఠులై విలసిల్లుచుండెడి విప్రవరులు
గరిడీలో సాఱిపాంతకారులై సాముల మీఱినరాజకుమారమణులుఁ
గోటికిఁ బడగెత్తుకొని యున్నటెక్కెము ల్బెక్కులై వర్ధిల్లు బేరిజనులుఁ
గడుధాన్యరాసులు గగనంబుతో రాయు కలిమిచే మించిన కాఁపుప్రజలు

తే. భూమిమదధార లూరెడు వారణములు, ధాటిపాటవమున నొప్పు ఘోటకములు
ఘోరరణరంగపటు లైన వీరభటులుఁ, బ్రబలియుండఁగ వెలయు నప్పట్టణంబు. 9

క. ఆపట్టణంబులోపలఁ, జూపట్టును దంతువాయ చూడామణిరే
ఖాపట్టభద్రుఁడై సిరి, నేపట్టున నోరపోర మింతయులేకన్. 10

సీ. కుంచె మగ్గపుగుంత గూటంబు పగ్గంబు పంటె ద్రొక్కుడుపట్టె పలకదోనె
పరిపరియచ్చులు చరికుండయూడిత చీడు దబ్బలు దండె నాడె త్రోవి
కోఁలిపుల్లలు నాల్క కుదుతరికొయ్యలుఁ జొప్ప యూచలుఁ గోఁత చూఱుకత్తి
కారంపుఁ బడుగులు గండెలకప్పెర గోలము లాకలు నీలికడవ

తే. గంప డొల్ల కళాసంబు కదురుచెమికె, నూలు రాట్నంబు జాలంబు గ్రాలుగ్రోడ
వఱల నాశుభభద్రు నివాసభూమి, యప్పురంబున సంతతం బొప్పుచుండు. 11

తే. గొప్పకన్నులం జిఱునవ్వు గులుకుమోము, బవరిగడ్డను చక్కనై పరఁగు ముక్కు-
నెగుభుజంబులు విపులత్వ మెసఁగురొమ్ము, జిగిమిగులులీల గనుపట్టుఁ దొగట సెట్టి.

ఉ. ఆఁటది నేర్పుతో నగల యందముఁ జందము జూపఁ బూని కో
లాటము వేయుకై పడిని లాలితదృక్తరళప్రభావళుల్
పాటిగఁ బోఁగు వెంబడిని బౌర్వ్యములం జరియింప వస్త్రముల్
ధాటిగ నేయుం నప్పలుకతట్టున బెట్టు ఖణి ల్ఖణి ల్లనన్. 13

తే. అరవిరుల తేనియలచాలు మరునివాలు, మిసమిసలప్రోలు వలరాజు మేటిడాలు
మురిపెముల మెచ్చుకొనఁజాలు ముద్దరాలు, వానియిల్లాలు దొమ్మరవానిడోలు. 14

ఉ. దానిముఖప్రభాగరిమ దానికపోలకళావిశేషముల్
దానిబెడంగుచూపులును దానికుచంబులఁ జెందునందముల్

దానివచోవిలాసములు దానికచాళిరుచు ల్గణింపఁగా
మానవతీలలామ విను మర్త్యు లమర్త్యులు నైన శక్తులే 15

క. జిగిఁజిలుకు కులుకుగుబ్బలు, నిగనిగలు చెలంగు నెఱులు నిద్దపుఁగన్నుల్
నగవు దళుకొత్తు మోమును, మగువా యాబిడకె కాక మఱికలదటవే. 16

క. తొడలందము కటిచందము, నడ గుం దమ్ముల బెడంగు లాస్యము రంగుల్
జడతలుకుల్ మెడకులుకు, న్నడబెళుకుం జూడ నాఘనస్తని కమరున్. 17

తే. చిన్నచీమల నునుబారు చెలువయారు, గదళికాకాండములమీఱు కాంతయూరు
లందముల జెందు రతిఁ గేరు నతివసోరు, దాని కెనయైననారు లిద్ధరణి లేరు 18

క. కందర మాచెలి పొక్కిలి, కందర మావిలసనంబు కచము రదంబు
ల్కుందరమాసమములు నా, కుం దరమా పొగడ నల కుకుందరసుకటిన్ 19

సీ. మిళదంబుజలదంబు బలుడంబుచెలువంబుఁ దులకించు నమ్ముద్దు కలికి వేణి
సిరిపట్టు గలిగట్టు జిగిగుట్టు వెలిఁబెట్టు చెన్నారు నక్కన్నె చన్నుదోయి
నునుకందుపైఁ జెందు నని యిందురుచి గ్రిందు పఱుపఁగాఁ జాలు నబ్బాలమోము
తెలిదమ్ములను గ్రమ్ము కళఁగ్రమ్ము ననయమ్ము మిన్నయౌ నబ్బోటి కన్నుఁగవయుఁ
తే. దావి తేనియబావియందములదీవి, మావిచిగురాకు చెంగావి మారురీవి
కప్పురంబులక్రోవి యక్కాంత మోవి, యనుచువినుతింపనానేత వనితయలరు. 20

తే. పరిమళ మెసంగు బంగారు ప్రతిమవంటి, తొగట వాల్గంటి జగినీటు తొలకరింప
సొగసుకాంద్రకు మోహరాసులుజనింప, నూరయొకయూరఁ జెలువారబారసాచి

సీ. పోఁగువెంబడిఁ బర్వి పొల్చు వాల్చూపుల ధళధళల్పదండ కళలనీనఁ
బుంజంపుకట్లు డెంపుటకుఁ బత్వొత్తుచో మట్టెల ఖణఖణ ల్బెట్టు మ్రోయ
గీలెత్తుచో బాహుమూలజాతప్రభాచకచకల్ పైఁడి వసంతమాడ
బరిటఁ ద్రిప్పగ జాఱు పైఁటలోఁ గన్పట్టు గుబ్బలమిసమిస ల్గ్రొబ్బులాడ
తే. వింతవగకప్పు నెఱిఁగొప్పు వీట మెఱయఁ, నిగనిగ ల్జాతినీలాల నిగ్గునింపఁ
గుచభరంబున నడుము కొంకుచు వడంక, నూలుదోఁడును వేడ్క నవ్వాలుఁగంటి.

చ. కరములఁ గంకణాళి ఘులు ఘుల్లన రాట్నము ద్రిప్పువేళఁ బైఁ
టర దిగజాఱ వెల్కుఱుకు నబ్బురపుల్ వెలిగబ్బిగుబ్బపై
సరు లిసుమంత చిందుగొనఁ జక్కని చూడ్కులఁ జూచువారి దే
గురిమున గాడ నవ్వెలఁది యోర్పునఁ గండెలు చుట్టు నేర్పునన్. 23

ఆ. పడగుఁ జేయువేళఁ బటము లల్లెడువేళఁ, గూడు దిసెడువేళఁ గూర్కువేళ
మగని కన్నారంగి మార్మగలను గుఁడు, నింటిపొరుగుసఖుల యిండ్లలోన. 24

క. గడిజేఱి జారవిద్యకు, వడిగట్టి దురంతకంతువనజశరాళిన్

బడఁజాలనికతమున నా, పడువున నత్తొగటబోటి వర్తిలఁ దొడఁగెన్. 25

వ. ఇత్తెఱంగున నత్తెఱవ చిత్తజాయత్తచిత్తయై వర్తింపుచున్నసమయంబున. 26

సీ. నొసలిపైఁ జుక్కల మిసిమి నామపురేఖ లనువొంద భుజముపై నసిమి సంచి
వాలువీనులఁగాజు నీలాలపోఁగులు పైనొప్ప పప్పళి పచ్చడంబు
మెలిగొనఁ జుట్టిన తలపాగ చెఱఁగుంచి పైటపేటాచుట్టు పట్టుశాలు
కడిఁదిమీఱఁగఁ జంక నిడినబొట్టియకోల డాకమోఁసెసుడు బుడకక్కకేల
తే. వఱల దిక్కుల నెంచి దుర్వాంఛమైన, కీడు మేలును దెల్పుచుఁ గేక లిడుచు
గొల్లకొనుచును దనపేరు కేరికొనుచు, వచ్చె నచటికి డుబుడుక్కవాఁ డొకండు. 27

ఉ. ఆడుబుడక్కవానికి రయంబున భిక్ష యొసంగ నేఁతపూఁ
బోఁడి ప్రకోష్ఠకస్థలికిఁ బోయి తనుం గొనియాడువాని నా
మ్రేడితసూక్తిపైఁ బెదవిమీఁదను లేనగ వంకురించి చిం
దాడఁగ ముష్టిఁ బెట్టి బహిరంగణభూమిని నిల్చియుండఁగన్. 28

సీ. మెలిఁబెట్టి చుట్టిన తెల్లపైఁడిపాగ చెవిసందిపాగలోఁ జెక్కుకలముఁ
దొడిగిన నెఱచల్వ నదరు నంగీజోడు జీరాడునడికట్టు చెఱఁగుకొనలుఁ
బదతలంబుల నెట్టుపాఱుపాపోసలు టెక్కుగాఁ జంకఁ జీటీఖలీతి
నడికట్టులో మొల నిడినకలందాను హస్తాగ్రమున వ్రేలు దస్తరంబు
తే. మించుబాహువుమీఁదఁ గాశ్మీరశాలుఁ, జెవుల ముత్యాలపోఁగులు చెలువుదనర
కలఁతి నీర్కావిదోవతి యమర నటఁడుఁ, బారుపత్యంబు సేయు వ్యాపారి వచ్చె.

తే. వచ్చుచుండెడి వ్యాపారి పెచ్చువగలు
మెచ్చి యచ్చెరి తమి హెచ్చి రచ్చసేయఁ
బగటువగమీఱఁ గోర్కులు బారుదీరఁ
బొగరుఁ జూపులతోఁ బడాపగలఁ జూచె. 30

ఉ. చూచినయంతలో మరుఁడు చొక్కపుఁ గప్రపుటాలపుంటలన్
లేఁజివురాకుఁ గ్రోవి నల లేమ పయోధరచక్రవాకముల్
వే చలియింప వ్యాత్యుపటము బీటలు వారఁగఁ దెప్పుతెప్పునన్
గోచునదాఁక నూఁది మది గోలుపడన్ వడి నార్చి వ్రేసినన్. 31

క. ఊహలు కుతుకబంధాలై, మోహము తలమునుఁక లగుచు ముద్దియ మదిలో
బాహాబాహి కచాకచి, కూహక మతిపట్టి పెనఁగి కో యనుచు వడిన్. 32

తే. అంత నయ్యింతి యింతంత యనఁగరాని
వంత మదిఁ గొంత చింతించి కంతునిశిత
కుంతహతి కోర్వలేక దినాంతవేళ
మంతనంబున వెడలి గేహాంతరమున. 33

చ. ఉరిసినపల్లవెండ్రుకలు నూడినదంతము లంబకంబులం
గురిపెడు బొవ్వజాలములు గూను వడంకెడు మస్తకంబుఁ గం
ధరఁ దగు తోలు పాదములు దర్శనము ల్వడి చీరపోఁగునూ
త్నెరసెడు మంత్రసానిఁ గని మించెడువేడ్క నుతించి మ్రొక్కినన్ 34

ఆ. ఆలకించి లేచి యది యెవ్వ రని చీ, యమ్మ నీవ కే యటంచుఁ బొడవి
యేమిపనికి వచ్చి తీసందె వేళల, ననుచు నడుగఁ దొగట వనిత పలికె. 35

ఉ. ఆరయ నిమ్మహాపురికి వాసము మాసము మీఁదఁ జిల్క వ్యా
పారి యొకండు నిండు రతి భర్తను బోలినవాఁడు వచ్చెనే
నారసికాగ్రణిం గదియు నాస వహించితినమ్మ వానిలోఁ
గోరినపొందు నాకు నొనఁ గూర్చిన నీ కొనరింతు సంపదల్ 36

సీ. నవరైన రతనాల బవిరెకమ్మల నిత్తు నవి నీకు మనసురా వంటివేని
యాణిముత్యమ్ముల హారమ్ము లొసఁగుదు వానిపై నీ కిచ్చ వూనదేని
గరుడపచ్చలకీలు కడియంబు లర్పింతు నందుకు నీయాస చెందదేని
తళుకుఁగెంపులసందిదండలు చెలింతు వానిపై నీబుద్ధి యానదేని

తే. సూసకము తీఁగ మెడనూలు సొబగునాను
గుండ్లపేరును గైకొన్న కోరిసేతు
నమ్మ నావిన్నపంబు నీ వాలకించి
వాని ననుఁగూర్చు నీసేర్పు వూని మెరసి 37

మ. అనుచున్ వేఁడిన మంత్రసాని విని నెయ్యం బారఁగాఁ బల్కె నో
ననబోఁడీ నినుఁ జూడ మన్మథునకైనన్ మోహము ల్పుట్టఁగా
మనుజుం డీతఁడు భీష్ముఁడో సనకుఁడో మౌనీంద్రుఁడో వ్యాసనం
దనుఁడో యెంతటివాఁడు వీఁ డనఁగ బంధాకోర్ఘఁగాఁ జేసెదన్ 38

క. సౌనమందు రసముఁ బసరును, ఘనమణిమంత్రౌషధములుఁ గైకర్ణికకా
వును మొగసిరి క్రియ బంతిబ,దనిక గుళికమూల్క బూతిఁ దవిలిచి తెత్తున్ 39

వ. అని చెప్పి వీడ్కొల్పన. 40

క. తనయింటికి హేమంతిని, చనె నానిశిఁ గడపి మంత్రసాని రహస్యం
బునఁ బొరుపత్తేగాఁ దుం,డిన చక్కికిఁ బోయి మ్రొక్కి నిపుణత మెఱయన్. 41

సీ. దాక్షిణ్య మనురక్తి దయయును విశ్వాసంబు బాంధవ్యము హితంబు భయము భక్తి
యంతరకరణము సఖ్యంబుఁ బోరామియును నేస్తంబుఁ జెలిమియు సొనరుఁ బ్రేమఁ
జల్లఁదనంబు వాత్సల్యంబుఁ గలుపుఁగోల్తనముఁ బ్రీతియు మంచితనము మైత్రి
ప్రాణపదంబుఁ దాత్పర్యంబు గారాబ మనుగుణ్య మనుబంధ మనుసరింపు

తే. మచ్చికయు జుట్టరిక మైక్య మిచ్చకంబు
స్నేహ మనురాగ మాసక్తి మోహనియతి
నలిపి కడుఁ దక్కు నని పెంచి సొలయఁ జేసి
వెగడుపడ కప్పు డాత్మప్రవీణమహిమ. 42

చ. స్తుతులు ప్రసంగము ల్కథలు సుద్దులు వార్తలు రాచకార్యముల్
చతురతకేళిహాసములు శాస్త్రములం దగుజాతిగాథలున్
శతకడము ల్పురాణములు సామెతలుం బరిహాసకంబు లిం
గితములు జారజారిణుల కేళిచరిత్రముల న్వచించుచున్. 43

ఉ. దేవపరాకు పకాసుకళ దేవెడు నీదగురూపవైభవం
బేవిధినో కనుంగొనెర తీర్చనుఁ బొల్పడి చిక్కి సొక్కి నీ
సేవయ చేయఁ గోరె నిను శీఘ్రమె రమ్మని చెప్పి పంపె నో
భావజరూప యాతొఁగట భామిని కామవికారచిత్తయై. 44

తే. హత్తుకొనవచ్చు నీవంటి యందగాని
కట్టిముద్దులగుమ్మను గుట్టుతోడ
ననిన మన సిచ్చి మదిలోన హర్ష మెచ్చి
మంత్రసానికి విడె మిచ్చి మమతతోడ. 45

క. ఆపనులకె యేఁకారెను, తాపము గలవాఁడు గనుకఁ దగ నాతఁడు ని
క్షేపముఁ గనిన దరిద్రుని, యేపున ముద మంది దాని కిట్లని పలికెన్. 46

ఉ. అచ్చటి కేను వచ్చుసమయం బగువేళ యెఱుంగఁ దెల్పినన్
ముచ్చట దీర్చు నంచు మది ముద్దియతో వివరించి పంపఁగా
నచ్చెలి తంతువాయకులటాంగన చెంగట నీప్రసంగముల్
చెచ్చెరఁ జేయ నత్తఱిని చెట్టిదుకూలము లమ్ము వేడుకన్ 47

సీ. కలసమీపపుఁబాళ్ళ కాఁపుగుబ్బెతలనిమ్మళికి నాకర్షింప మంత్రవిద్య
బచ్చుఁ బ్రాయపుపృషభవ్యూహముల నెల్ల వలలంగ గుమిగూర్ప వల్లెత్రాఁగు
చిల్లరసరకుల సెట్లదేరాల కింపుగ లాభ మొందింపఁ బూఁటకాఁపు
పెనుకోలుకాండ్రకు జనసమూహంబుల గణితిచూపెడు నాయకప్రభుండు

తే. ముద్రగరిటియ భుజముపై మోనయఁ బెట్టి
ఘంట ఖంగని మ్రోయ నంగళ్ళఁ బడిని
మరిగి తిరుగు సళాడికి మణియకాండ్ర
కవనిబడికాఁపు సాలింత నలరు సంత 48

క. అంతట నాసంతకుఁ దన, కాంతుఁడు వస్త్రమ్ము లమ్మఁ గా నేగిన హే

మంతిని వ్యాపారివిటో, పాంతమునకు మంత్రసాని ననిపిన నదియున్. 49

తే. పోయి సమయంబుఁ దెల్పిన బ్రౌఢగు వేడ్క
వింత నెఱపూఁత గందంబు విరులు సరులు
కప్రపువిడెంబు జిగిచెల్వ గలుగు సొగసు
దనర హేమంతి యిలు సేరెఁ దత్క్షణమున. 50

ఉ. చేరినఁ దంతువాయసతి సిస్తుగ నిస్తులరత్నవస్తువి
స్తారసువర్ణవర్ణముల సంపద లిం పొనరించు కేళికా
గారములోన దివ్య మగు కమ్మనితావుల హంసతూలికం
జేరిచి మేర మీఱుతమిఁ జీరగ మారునిపోరి కయ్యెడన్. 51

చ. త్వరపడి గబ్బిగుబ్బ కడ వాఁడినఖంబులఁ జీఱి చీఱి పై
సింతళుకొత్తు తేటనునుఁజెక్కులు ముద్దులు పెట్టి పెట్టి వా
తెఱ మొనపంటికొద్ది కసి దీఱఁ జుఱుక్కున నొక్కి నొక్కి యా
కరణిఁ బరస్పరంబు జయకాంక్షఁ బెనంగఁగ నింతి పైకొనెన్. 52

సీ. చిటిలెడుగందంబుఁ జెటిలెడుకస్తూరి చనియించురత్నకుండలయుగంబుఁ
గదలెడునెఱివేణి వదలెడుపువ్వులుఁ జెమటఁ గరంగు కుంకుమపుఁబొట్టు
వికసించుకన్నులుఁ బ్రకటించుమణితము ల్గంకణఝుణఝుణత్కారరవముఁ
బొదలెడుచనుదోయి కదలెడుహారము ల్ఘననితంబాఘాతనినద మడర

తే. నిటలసంచలదలక ముత్కట నఖాంక
మమితవిశ్వాసమారుతం బతనుగేహ
దర్శనోత్సాహిపతిచపేటప్రదాయి
యైనపుంభావసురత మయ్యతివ సల్పె 52

వ. మఱియు నయ్యువరిసురతంబుతమి యెక్కువయై దృఢకుచాశ్లేషంబు విడువఁ జేయంజాలక శీతకాలంబును బ్రకటీకృతతారకంబును సంశ్లిష్టప్రియతమంబుఁ గావున నిశాసమయంబును సంచలితపయోధరంబును నిర్గళితకృష్ణవేణ్యాదికమలంబుఁ గావున శరత్కాలంబును బల్లవరాగసంపాదకంబును గలకంఠకూజితంబునుం గావున వసంతకాలంబును ధ్వనిప్రధానంబును గలితవిశ్రమంబుఁగావున సత్ప్రబంధంబును గళితవసనంబును బహుబంధబంధురంబును గావునఁ బ్రబుద్ధసిద్ధమార్గంబునుఁ బోలి వెలయుచుండె. 54

ఉ. ఆసమయంబునం జెమట లాస్యముఁ గప్పఁగ నిండుబళ్ళిక
ల్గాసిలఁ జేయఁగాఁ గబళకాంక్షకు జీవము వేగురింప ని

శ్వాసము బాఱుదీర నిజవల్లభుఁ డా శుభభద్రుఁ డట్లు సం
వాసముఁ జేరవచ్చి తలవాకిలిఁ దీయని పిల్చె వల్లభన్. 55

తే. అప్పు డేరీతి నృపనాథు నవల కనుప, సుందరీ యేయుపాయంబుఁ జూడవలయు
జాణవౌదువు జారవాంఛలకు నైతె, తెలుపుమనిపల్కెఁ గలహంస దేవవిభుఁడు

క అని యడిగిన హేమావతి, విని దీర్ఘోచ్ఛ్వాస మొనర విడిచి నిజాంఘ్రిం
గనుదృష్టి నిలిపి మెల్లన, మునిప్రేల న్నేల గీచి మునుకొని పలికెన్. 57

క. తెలియ దెటువనుపవలెనో, పలుమఱు నే బ్రహ్మలోకపర్యంతంబుం
గలయ వివరించి చూచితి, నలవడ దది నీవె తెలుపు హంసవిభ జా 58

క అని యడిగిన హేమావతి, కనురాగం బొప్ప రాజహంసం బనియెన్
వినుము నిజాధిపు డటువలెఁ, దనుఁ బిలిచిన యువతి లేచి తరలక ప్రీతిన్. 59

క. పిలిచిన గుండె లొట్టుకొనఁ, గలఁగుచు వ్యాపారి వెడలఁ గానెటు లనుచున్
దలఁచినచో వెఱవకు మని, నిలిచినదార్ఢ్యమున మానినీమణి వేడ్కన్. 60

ఉ. అత్తఱి బిత్తలై ఘనముదాత్తసుచిత్తపు మత్తుపొత్తుతో
బిత్తరి తత్తరింపకయ పేర్కొని వాకిలి దీసి వేగమే
చిత్తజువంటినాయకునిచెంతను నిల్చి తదీయనేత్రముల్
మెత్తనిచేత మూసి దయ మించఁగఁ దోడ్కొనివచ్చి డెచ్చెఁన్. 61

ఉ. ఆవగఁ జూచి యవ్విటమహామకరాంకుఁడు చిత్తవీథిలో
నావగమాన మానిని నయంబొదవం గనుసైగచేసినం
దా వగు చోటి కేగెఁ దదనంతర మత్తులివేల మూసితే
పోవఁగరా దటంచుఁ బతి ముద్దియ నిట్లడిగెం బ్రియంబునన్. 62

తే. అటుల నడిగినప్రియభర్త యంబకముల, మూఁత చాలించి యామించుముద్దుగుమ్మ
సిగ్గు కడ్డంబుగాఁ బతిచేల మలమి, కొనుచుఁ బలికెను జిన్నెలు కొసరు చూప. 63

చ. జలకము లాడఁ గోరి బురుసాపని చీర సడల్చి సందులో
పలికిఁ జనంగ నీడు నునుఁబల్కు వినం బడఁ దల్పుఁ దీయఁగా
వెలువడి వచ్చితిన్ వలపు వెల్లువ దొట్టఁగ నంచు నాయకుం
గులుకుమిటారి గబ్బిచనుగుబ్బల గౌఁగిటఁ జేర్చి పల్కెనన్. 64

తే. భామ తనమీఁద నెవరైన బాగుఁ జూచి
చిత్తము గరంగి శుభభద్రశేఖరుండు
గుణవతి వటంచుఁ బ్రియురాలిఁ గుస్తరించి
నిందుమోదమ్మున సుఖాన నుండె నపుడు 65

క. ఇంతయుపాయముఁ గలిగిన, నింతీ చనవచ్చు జారు నెనయఁగ లేదా

కాంతుఁ డెఱింగిన నృపమణి, చెంతకు నేమొగముతోడఁ జేరెదొ చెపుమా. 66

తే. అనుచు రాయంచ నుడివిన విని శిరంబుఁ
ద్రిప్పి హేమావతి ప్రమోద మొప్పఁ బలికె
నౌనె మజ్ఝారె యదిగాక యేఁడువారి
తల్లి యనుచును జిరునవ్వు దలకొనంగ. 67

క. తెలవారె నపుడు దీపపుఁ, గళికలతో వెల్లఁ బాఱఁగాఁ దనమోమున్
భళిర కథాలాపం బని, జలజేక్షణ చనియె నిజసదనంబునకున్. 68

చ. చని జలజాప్తుఁ డస్తగిరిచాటున కేగినయంత మజ్జనం
బొనరిచి ప్రాంతపుంబనుల నొప్పు దుకూలము గట్టి రత్నకాం
చనమయభూషణంబులును సారపుమేల్తిలకం బమర్చి ఘు
మ్మనువిరు లూని యచ్చెలి నృపాగ్రణి చెంగటి కేగుచున్నెడన్. 69

మ. కని చక్రాంగవిడౌజుఁ డిట్లనియె శృంగారంబు లెస్సాయె మే
ల్దనరారెన్ భళి హాంతకారివిగదే తన్వంగి రాజాంతికం
బునకుం బోయెద వేమొ యొక్కకథ యొప్పం దచ్చమత్కారము
ల్విని పోనిచ్చిన నంటిపండ్లనె నసుర్ ప్రేయించు మంత న్వెసన్ 70

క అన విని హేమావతి మోమున నవ్వు జనింపఁ గథలమునిపుట్ట సుమీ
కన నీదుకడుపు బ్రహ్మకు, వినఁ దరమా యనుచుఁ బల్కె వినుపింపు మనన్. 71

క. కప్పురపుఁదునుక లలవడ, విప్పుగ విరితేనె వాన విడివడి కురియం
జొప్పడర హంస సురపతి, చెప్పెను హేమావతీకుశేశయముఖికిన్ 72

ఆయిదవరాత్రికథ.

క ఆలింపు మహోభ్రంకష, కేళీ ప్రాసాదనీలఘృణిగాఢతమః
పాళీ సతతవిహారిసు,రాళీ పురజాలకులటమై సర మనఁగన్ 73

తే. పుర మొకటి యుల్లసిల్లు సంస్ఫురితపూర్ణి
మానిశాకరధిక్కారిమంజులాస్య
యందు నొకగొల్ల సంపల్లతాంగి పిల్ల
విజయయుఁ దనుపేర సిరులచే వెలయుచుండు 74

సీ. కంటిశిలదుడ్డు కవ్వము మజ్జిగ బాన గొడ్డలి సుచ్చు పాఁతలగుది
కావడి యుట్లు చిక్కము సంది కడియంబు నూకలతోఁప పొగాకుతిత్తి
బొప్పి మజ్జిగముంత బొటమంచిపిల్లలగూడు దామెనత్రాడు కోఁతకత్తి
లొర్లుగట్టెయుం జలదుబ్బుచిల్కుడుగుంజ బూజబిందెలు వెన్నపూసచట్టి

తే. పాలబుడిగలు వడిసెల ప్రాఁతమెట్లు
మలపమందులపొడి బుఱ్ఱి మస్నెమల్లు
తోలుకుళ్లాయి తోడుపును దొడ్డికంప
చుట్టు చవిరెయుఁ గొమరొప్ప నొలయు నతఁడు 75

చ. కుఱుబఁదోరచారినలగుం డ్లెఱగొండిలిపూలబొల్లివిక్
నఱిగివి సెట్టుజోడు పుఁ నల్లని వెఱ్ఱివిపుల్ల చిల్లఁకిక్
బఱిగివి మొట్టెవిక్ గరకపల్లవి సాఁ దగుపేళ్ల నొప్పెడుక్
గొఱియలు వేనవేలుఁ గలగుంపు లసంఖ్యము లుండువానికిన్. 76

తే. బోడి పొడమట్టినామంబు బొల్లిపూరి, జాఁలనల పుల్లవెరబట్ట చారబరిగి
కఱుకుగడ్డము తెలిమొట్టి గౌరదోర, వసెడుపేరుల మేకగుం పతనికుండు 77

తే. మట్టె చేమటె కరపస్నె మైలబట్ట, కోరతలపూఁట దెఱ్ఱినిచార బోడ
పొడకపిలకన్నె బొలిచుక్కపుల్లవియును, పేళ్ల నొప్పారి మందలోఁ బెక్కుగలవు

క పల్లవి నల్లవి యెనుములు, బిల్లల నిసుగోడిగలుఁ బెంపుడు పెదపా
ట్లల్లను దుక్కిడ్లును విల, సిల్లఁగ నావిజయుఁ డచట నిస్తుగ నుండున్. 79

క. అతనికి మంజుల యనఁగా, సతియొక్కతె గలదు దాని సరి యెన్నుటకుం
గొతుకుపడు రతికిఁ జతురత, యితరుల నిఁక నెన్న నేల యిందునిభాస్యా. 80

క. ఆకుల్కు లాయొయారము, లాగనుదమ్ముల మెఱుంగు లాగౌనుబెడం
గాకుచయుగ్మము బింకం, బాకోయిలముద్దుఁబల్కు లతివకె చెల్లున్. 81

క. అవిశగర్భోత్పత్తికి, నై బిగిసియుఁ మాలి పతిరతావృతిమీఁదక్
లోఁబోడమిన రుచిమించినఁ, బ్రాబల్యము గలుగు విటులపాలిది యయ్యెన్. 82

సీ వేశ్యాపతిచకోర విసరంబులకు నురి విట మృగావళికి లవిత్రకంబు
యువరాజికరులకు నొనరారు నోదంబు కాముకవ్యాఘ్రింపు గమికి బోను
పాంథమానసమత్స్య పటలికి గాలంబు పల్లవోష్ఠములకు నల్లెత్రాడు
షిద్గకపోతరాజికిఁ జేరు దీమంబు లలిభుజంగవిహంగములకుఁ జివురు
తే. జారకిరిసంఘ తులకు మోటు సరసశశక, ములకు గట్టువయుపకాంత ముఖ్యచటక
సంఘములకును గుబ్బికశంబరారి, ఘోరరణహారి జయభేరి ఘోషవారి. 83

తే. ఇత్తెఱంగునఁ జిత్తజాయత్తచిత్త
వృత్తిఁ గైకొనిఁ జారులపొత్తు సలిపె
నలసటయుఁ వేసటయుఁ లేక యటుల నయ్యుఁ
జాలు గాంచఁగ లేక యాసుదతి గుంది. 84

చ. తిరుమలకంచిపుష్పగిరితీర్థములుం జని కొంగుముళ్లతో
వరములు దపంతు ల్వడయ వారిగఁ గాన్కలు వైచియంతటన్
బరికలు దృష్టిదీపములుఁ బన్నినగద్దెలు పెట్టి యేమిటన్
గర మగు పుత్రవాంఛ కడఁ గానఁగలేక విచారఖిన్నులై 85

వ. ఉన్నసమయంబున. 86

ఉ. కొమ్ములు వీరణాలు జెగిగులెక్కుడువ్రేఁతల కృష్ణుండలం
గ్రమ్ముగడార్లు వీరు దగు కాటమరాజుకథానులాపముల్
బమ్మనపుస్తకాలు ముఖపట్టికకట్టురుమాలలున్నెనా
సొమ్ములు నామము ల్వెలయ సుదుల గొల్లలువచ్చి రెంతయున్. 87

వ. ఇట్లు వచ్చి 88

సీ. పెళఫెళవీరణాల్ ఖిళ్ళ పెళివాయించి పోటుబో కొమ్ములు నాట నూఁది
దొనకొండగంగను డోలుత సన్నుతిచేసి కృష్ణున కతిభక్తిఁ గేలుమోడ్చి
యాదికాలపుగొండ్ర నందఱఁ గొనియాడి తాతతండ్రులపేళ్లు దలఁచి పొగడి
బిరుదుల నరుదుగాఁ జేర్కొని మొఱయించి దీవించి వీరుల త్రోవలెన్ని
తే. కులము పెద్దలకథ లామికొనఁగఁ జెప్పి, సివము పుట్టించి పుత్రులఁ జెందఁగలరు
వీరులను గొల్వఁ డని తెల్పి వీడుకొల్పఁ, జనిరి సుద్దులగొల్లలు సంతసిల్లి. 89

వ. ఇట్లు వారలు సెప్పిపోయిన నత్యంతభక్తిప్రియపూర్వకంబుగా నంతట. 90

మ. కొలిచెం గాటమరాజులన్ నతులు చేకూర్చెన్ మహావీర్లకుం
బొలమున్ రాజుల నెంతభక్తిపరతం బూజించె నాగంగకున్
వెలయన్ వేటలు బోనమున్ సిడులు గావించెన్ సుతోత్పత్తికై
చెలి యీలాగున సల్ప దైవముకృపన్ సిద్ధించెఁ దద్వాంఛయున్. 91

వ అంత. 92

ఉ మోము వహించెఁ దెల్వ జిగి మోవిరుచు ల్దగ సందడించె వృ
త్తస్తనమతి మించెఁ జన్మొనలు శ్యామలకాంతి వహించె యానముల్
వేమఱు మందగించెఁ గడువృద్ధి భజించెను గౌను చిట్టుముల్
రామకు సంభవించె నభిరామతరంబుగఁ జీర చిక్కనన్ 93

తే. అంత నొకనాఁడు శుభముహూర్తాంతరమున
మంజులాంగన రంగైన మంచిమణుల
నొఱపుగాఁ దీర్చి కట్టినయొక్కదివ్య
మందిరములోనఁ జిన్నికుమారిఁ గనియె. 94

చ. వడఁకెడుకౌను రంగుతలవాసెనగట్టినకొంగు పుక్కిటన్
విడియపుఁజొంగు మైలఁ గొని ప్రేలెడుచేలచెఱంగు పాలచే
పుడు చనుదోయిపొంగు వసపూసలవింత బెడంగు నూనె క్రొ
మ్ముడిరుచి చుక్కబొట్టమర ముద్దియ యొప్పెను బిడ్డ కాన్పునన్ 95

వ. అంత. 96

క. అదిప్రతిపచ్ఛశిరేఖా, భ్యుదయముపతె దినదినమ్ముఁ బొదలెడుకళలం
బొదుఁగంబడి లేఁబ్రాయపు, మద మెక్కఁగ ముద్దుగులికె మనమలరారన్ 97

క. చన్నులపస యటుమీఁదట, గన్నులపస ముద్దుగులుకఁ గెంముఖమున పై
ల్గ్రొన్నెలమిస గిబిగివగ, చిన్నెలమస చూచి వలచుఁ జిత్తజుఁ డయినన్. 98

తే. తమకమున గొగ్గదనెడు నేరము ఘటించి
తరుణితను వెళ్లఁ గొట్టింపఁ దలఁచి మదను
కైర్యగుండలు వెళ్ల వేఁయించె ననఁగ
బాల్యము చనంగఁ గుచము లేర్పడియె సతికి. 99

తే. కౌమరపొక్కిలిబంగారుకుందెయందు, రతియు శృంగార మనుధాన్యరాశి నించి
దంచ నిడినట్టిరోకలి సంచుమీఱె, రోమరాజి దనర్చు నారూఢిగాఁగ. 100

క. చెందిర మామెయిసిరి సిరి, నుందిర మామోము గోము మదనాలస
న్మందిర మాకుచయుగ మిం, దిందిర మావేణి యనఁగ నెలఁత రహించున్. 101

సీ. రాణించు నెఱికురుల్వేణి కందకమున్న కనుబొమల్వక్రిమఁ గనకమున్న
చిగురుబ్బులు మొగాన కెగయ నిక్కకమున్న నునుఁబల్కు నేర్పు గైకొనకమున్న
చూపుల జాఱుకుగాఁ జూడ సేరకమున్న వీనుల మరుకథ ల్వినకమున్న
లలితయానము మదాలసతఁ బూనకమున్న కటసీమ పెంపృతిఁ గనకమున్న

తే. చిత్తజుఁడు తమ్మిపూఁదూఁపు చెఱకువింటఁ
గూర్చి గుఱిచేసి తనునేయ గొల్లవనిత
మమతఁ గని చోరసుంతసామ్రాజ్యమునకు
దిట్టతనమునఁ బట్టంబు గట్టుకొనియె. 102

వ. అవ్విధంబున ఘోషకన్యారత్నంబు శైశవయౌవనసమయంబున మన్మథప్రేరితయై
విజృంభించి వర్తించునప్పుడు. 103

సీ. చిన్నిచన్నులు గోళ్ళఁ జీరఁ జెక్కులుగొట్టుఁ గౌఁగిలించు మటంచుఁ గదియఁ దివురు
గిలిగింత లొకకొన్ని కలయంగ నెనయించి మోవి నొక్కుమటంచు మొనసి నిలుచు
నిచ్చకం బిగురొత్తఁ బచ్చిదేరఁగఁ బల్కు ముద్దిడరా యని యొద్ది కరుగు

బకదారి కపటీవ లోకదారి మైఁ జూపు తమిఁ గూడరా యంచు దరికి నేగు

తే. సురతికి సెంచుఁ బరిహాసకోక్తులాడు
చేష్ట లెనయించుఁ బొలయల్కఁ జేతఁ గుందు
వెతల నేకారు మది నిట్లు విటులఁ జూచి
చిత్తజోన్మత్తయై గొల్ల చిన్నెలాడి 104

చ. జిగిసెరవన్నె కాఁ డెదుటఁ జేరిన వేళల ముద్దుగుల్క మె
ల్లఁగ నపవం దొడంగు ఘనలౌల్యము చూపులఁ జూచి మోహపుం
బిగువునఁ బల్కరింపఁ జను బెళ్కుచుఁ బయ్యెదకొంగు దీటుఁ డె
క్కఁగఁ జెఱువవ్వ నవ్వ నొడఁ గూడిన సిగ్గున నేగు నవ్వేఁన్. 105

తే. ఇట్లు చరియించు నయ్యింతి యొక్మై లెటిఁగి
పొరుగునను యుండెడు నియోగిపుత్రుఁ డొకఁడు
జారశేఖరుఁ డను బ్రహ్మచారి మీఱి
యింటిపాలైనఁ దెరువులో నొడిసిపట్టి 106

మ. అసమాలాప మచుంబితాధర మశయ్యానోన్యవిక్రీడితం
బసమాలింగన మస్థిరోత్సవ మధైర్యస్తంబతాంబూలితం
బసుదంతాంకమ నిర్భయం బమణితం బప్రస్తసివ్యాదికం
బసిధారావ్రత మైనచోరరతికార్యం బప్డు సంధించినన్. 107

సీ. చిఱుచెమ్మటలతోడఁ బెరసినఫాలంబు కసవంటిపీడినకప్పుఁ గొప్పు
కపెర త్తిమము గల్గు గండస్థలంబులు వెనకకు దిగజాఱె ప్రేలుసరులు
పులకలు నిండారఁ బొడమిన దేహంబు ధూళిధూసరితమై దొరయుపీఁపు
మందస్మితంబగు మధురాధరంబును మందవీక్షణ సమ్రమ స్తకంబు

తే తడఁబడ వడంకుచుండెడు తలిరుఁదొడలు
వదలిన బిగించి సవరించి వలువ దనరఁ
దిరిగి చూచుచుఁ దనయింటి తెరువుఁ బట్టె
గొల్లప్రాయంపుఁ జెల్కల కొల్కి చనియె 108

క. ఆదిమొదలు జారశేఖరుఁ, డాదవినయపుడెల్ల గొల్లయుగ్మలి సెంతో
మదనాహవమునఁ దేల్చుచు, మది మీఱఁగ మరుని లంకె మానిసిఁ జేసెన్. 109

క. చలి విడిచి జారశేఖరు, కలయక చవి మరిగి తెరువు కాపెట్టుక ని
చ్చలులేని పనుల కొన్నే, నలవఱచుక యుండు విరహ మగ్గల మైనన్. 110

ఉ. కమ్మనిజున్ను మంచిపెరుగట్టిది మీఁగడతోఁ బెరుంగుచా
క్కమ్మగు జున్నుపాలు చులుకమ్మిసి దీసినవెన్నముద్దలె

చ్చుమ్ముల కైదుసాల్లు దివసాలకు మాడలమల్లె లిస్మెయిం
గిమ్ములఁ దెచ్చియిచ్చు రతికిం బ్రతిమాలుచుఁ బిల్చు నిచ్చలున్. 111

తే. ఇటుల నజ్జారశేఖరుఁ డేలఁబట్టి
యింటిలో నున్నవస్తువు లెదురువెట్టి
వలపులకుఁ జిక్కి కేరడములకుఁ జొక్కి
సంగమసుఖంబు కొన్నాళ్లు జరిపెఁ గన్నె. 112

ఉ. అంతటఁ బెండ్లిచేసెద మటంచును దత్సతిదల్లితండ్రు ల
త్యంతమహోత్సవంబునఁ గులావళితోఁ దగురూపరేఖలం
గంతునిఁ బోలునట్టి మృదుకాయము గల్గినవాని నొక్కశ్రీ
మంతుని జూచి తెచ్చియుఁ గుమార్తెవివాహముఁ జేసి రంతయున్. 113

తే. వేగఁ దలఁబ్రాలుఁగాఁ జేసి నాగవల్లి
యైనపిమ్మట నత్తింటి కనుపఁ దలఁచి
పయన మొనరించి నెమ్మదిఁ బ్రమద మలర
ననుఁగుఁగూఁతును నల్లుని ననిపిరపుడు. 114

ఉ దువ్వెనతీరుగాఁ బసపుతో నలగించినబొట్టు నున్నఁగా
దువ్విన కొప్పువన్నెగల దుప్పట మొప్పు విడెంబు పుక్కిటన్
మవ్వపుఁ బోఁగునూల్ రవలమట్టెలు చేతులఁ బూలగాజులున్
నివ్వటిలంగ గోపహరిణీశర లీక్షణ పోవ ముందటన్. 115

సీ. సద్విజరాజసంశ్రయమహాస్పదలీల శాఖలు కకుబంతచయముఁ బ్రాకఁ
సాంద్రవర్ణక్రమస్థాయిత్వమున మించు జట లనంతావాప్తి పటిమ మెఱయ
విష్ణుపదార్పితవిహితవృత్తిఁ దనర్చు నగ్రము లస్తాశ్వ ననుకరింప
నహీలోకరాడ్భూషణాధారమై యొప్పు మూలంబు కుండలిముఖ్యు దొరయఁ
తే. దనమహాగమవిఖ్యాతి ధరణిలోన, నఖిలజనులకు నద్భుతం బావహిల్లఁ
దేటపడఁగాను జూపెడుతెఱఁగు దోఁప, మలసి చూపట్టెఁ బథి నొక్కమఱ్ఱిచెట్టు.

క. ఆవటభూజము చెంగటి, త్రోవను ముందట విభుండుఁ దొయ్యలి వెనుకం
బోవంగ జారశేఖరుఁ, డావెలఁదికి నెదురుపడియె నంతన్ వేడ్కన్. 117

చ. తమకముఁ బట్టఁ జాలక పథంబున ముందరఁ బోవుభర్తవి
క్రమము దలంపఁ బోక యధికం బగుమోహము నిల్పలేక వే
గమె యెదుకించి వచ్చి నుపకాంతుని వల్లవకాంత తెప్పునం
గమకముఁ జేసి గుబ్బకవకౌఁగిట దాచ్చి సుఖించె వేడుకన్. 118

తే. భ్రామికలు దీర నన్యోన్యభాష లూరఁ, గలయికలు జాఱఁ దాహాన్నికణము లాఱ
సౌఖ్యములు మీఱఁ జేష్టలుసరణి దేఱఁ, జెలఁగె నయ్యిద్దఱకు దృఢాశ్లేషణములు.

క. ఆయెడ నిజపతి సతి రా, దాయె నని తలంచి మర్మి తనుఁ జూచినచో
నాయింతి పతికి హితముగ, నేయచువున బొంకవలయు నెఱిఁగింపఁగదే. 120

క. ఆమాడ్కి హంస మడిగిన, హేమావతి యనియె నెవ్వఁడు నిక్షేపం
బేమఱి వారే కనపలె, నేమనుచుం దప్పఁ దాల్చె నెఱిఁగింపుమనన్ 121

ఉ. హంసహిమాంశుఁ డిట్లనియె నయ్యలివేణిని భర్త చూడ జా
రాంసమునందు వ్రేలు కులటాంగన దేహము కంప మొంద సా
యంసమయాడఁ గేకివలె నారట మందుచు వీఁపుఁ ట్టు మో
పుంసవరా యటంచు విటపుంగవు కర్ణము నాటఁ జెప్పినన్. 122

తే. జారశేఖరుఁ డాగొల్లసకియ నపుడు, వీఁపుదట్టుచు వెఱవకు వేయటంచు
పలుకఁగించెడునంతలోఁ బఱుపువాఱి, దానిప్రియనాయకుఁడు భీతి డాయ వచ్చె.

క. వచ్చి యిది యేమిచెలి యని, విచ్చలవిడి వీఁపుజఱిచి వెఱవకు మని లోఁ
జొచ్చిన భయమున నదరిన, గచ్చుగ నిట్లనియె గోపకన్యక పతికిన్ 124

ఉ. ముందర నీవుపోవ భయముల్ వెదచల్లెడు నీవటద్రుసం
క్రందనుఁ జూచి గుండెలు వకావకలై వెతఁ బొంది యీదయా
తుందిలుపొందునం బ్రతుకులోవకువచ్చితి లేకయున్న నా
కుం దరిలేక యొంటి నిటఁ గుందుదుఁ గాదె యనుంగువల్లభా. 125

క. అని చెప్పి నిజేశ్వరుచే, తను దన మోహంపువిటునిఁ దద్దయుఁ బొగడిం
చి నలినలోచన వేడుక, దనరారఁగఁ గనియెఁ బలియుఁ దానును సరణిన్. 126

క. అట్టియుపాయము నీకుం, దట్టిన నృపుపొందుమాట పలుకుము లేదా
గట్టిగ నీమగఁ డెఱిఁగిన, యట్టయినను సిగ్గుపాటు లాగదె చెలియా. 127

ఉ. నాపిని హంసపల్కు వదనంబున హాసము దోఁపఁ బల్కె హే
మావతి యద్గిరా మగలమార్పు నెలంతదిగాక యింకక
ద్దా వివరించి చూడ వసుధాస్థలిలోనను నంతలోవ కే
వేవినఁ గేళికాగృహము వేగ చనెన్ నృపమోహమగ్నయై. 128

వ. మఱియు నయ్యహర్ముఖంబ ప్రకాశమానకావ్యలక్షణంబయ్యును బ్రకాశమానకావ్య
లక్షణంబై యనిద్రాళువనాంతరాళపుండరీకసముదయంబయ్యును నిద్రావసాంతరా
ళపుండరీకసముదయంబై యప్రస్ఫుటీకృతకువలయంబయ్యును బ్రస్ఫుటీకృతకువల
యంబై యవిభాసమానద్విజరాజం బయ్యును భాసమానద్విజరాజంబై యవిభాసితతా
రాళిగణంబయ్యును విభాసితతారాళిగణంబై యొప్పె నప్పుడు. 129

క. ఒకనిమిషం బొకమాసం, బొకఘటికయ యొక్కయయన మొకజా మొకయే
డొకదిన మొకకల్పముగా, సకి గడపెం బవలు విరహసంతాపమునన్ 130
క రవి యనెడు కాలచక్రము, దివసాంతప్రళయవేళ దీపాగ్నులచే
దివిఁ గాల్చి యడఁగ నమ్మషి, నివహం బన ఘోరతమము నిండెం బెలుచన్. 131
వ. అప్పుడు. 132
చ చందురుకావిపావడపస ల్వెలిఁ డిమ్మగఁ జల్వఁగట్టి కా
లందెలు సందిదండలును హారములు న్మణికుండలమ్ములుం
బొందుగఁ దాల్చి వాసిలెకు పూలసరు ల్కచసీమఁ జుట్టి పొ
ల్పొందఁ గళాస గంధవొడిఁ బూసి మృగేక్షణ వచ్చి నిల్చినన్ 133
క. చూచి కలహంస మిట్లను, వాచావైచిత్రి నెఱయ వనితా చోద్యం
బై చెలువొందిన యొకకథ, యాచించి నృపాలుకే కరుగు మటన్నన్. 134
క ఆమధురతరసుధారస, సీమాసామోక్తిధార చెవులకు నెంతో
యామోదము చేసిన విని, హేమావతి యనుగ హంస మిట్లని పలికెన్. 135

ఆఱవరాత్రికథ.

శా. జంబూద్వీపధరారవిందముఖ కంచద్భూషణప్రాయ మై
సాంబప్రస్థ మనంగ నొక్కటి మహాస్థానీయ మొప్పారు ర
మ్యంబై యప్పురిలోన నుండు హరిశర్మాఖ్యుండు విప్రాన్వవా
యంబుల్ శోభిలఁ జేయుకర్మఠుఁడు కల్యాణాంగి యాలింపుమా. 136
సీ బలుకంచు గుబ్బబొత్తలు పులుతీనెల వాకిలి నడవ చావడియుం మగులు
నఖిలవస్తువుల ధాన్యముల కణంజలు దేవతార్చనమిద్దె తావిపడక
యిలునంటకొట్టంబు పలుగాఁడి పసిదొడ్డి పసపాకుపందిరి బావి తోఁట
మడిసంచిదోవతి మడతప్రేల్లందెంబు ధమనికుండంబు బృందావనంబు
తే. నతితలచిప్ప సాన చిత్రాసనమును
గిండి చిటిచాప పళ్లెంబు గిన్నె పెట్టె
కుశసమిత్పత్రములు పెట్టు గొప్పయటుక
యమరఁ గా పుర మండు నయ్యగ్రజుండు 137
చ. అతనికి హేమచిత్ర యను నంగన ద్రుంగినవెన్కఁ జారుభా
స్వతి యను ముద్దుగుమ్మను వివాహ మొనర్చిన నింతి యట్టె య
య్యతనుని చేతికత్తిచివు కంతయుఁ బోయినఁ జేవఁ జిక్కఁగ
స్మతి కెలజవ్వనంబు పొడమన్ జిగిదేఱెడు దేహసంపదన్. 138

క. ఆపటుకుచములచందం, బౌ పెద్దపిఱుందుమంద మా మో మందం
బౌ పాంకం బౌ బింకం, బౌ పంకజముఖికె కాక యన్యకుఁ గలదే. 139

ఉ. ఆమధురోష్ఠి గుబ్బకవ నబ్బినసిబ్బెపుఁదళుక్కు లంద మా
యామృదులోరుకన్నుఁగవ నన్నవ వెన్నెలలొల్కుచందమా
యామితమధ్యసోముకళ లానిన మోము మెఱుంగులందమా
యేమని చెప్పవచ్చు నలినేక్షణ యాచెలిరూపసంపదల్. 140

తే వక్రయానంబుతో నాగచక్రకుచలు
నిలువుఁ గన్నులతో దేవనీలకచలు
సాటిమృదుగతిచపలేక్షణములకలికి
క్రిందుమీఁదయ్యెఁ గాదె పూర్ణేందువదన. 141

సీ. నెఱిగొప్పు మేఘసందేశంబు కనుదోయి యందమౌ కువలయానంద మరయఁ
బొంకపుమోము ప్రబోధచంద్రోదయం బధరంబు మణిసార మౌర చూడఁ
జెలువంపుఁ జిఱునవ్వు సిద్ధాంతకౌముది స్తనయుగంబు రసమంజరి నుతింపఁ
గరరుహంబులకాంతి కావ్యప్రకాశిక ఘననితంబము రసాయనము తలఁపఁ

తే. దను వలంకార మతనుశాస్త్రములు చూపు
లహహ మధ్యంబు నాటకం బవనిలోన
విద్యలకునెల్ల మూల మీచెలఁదిఁ గనిన
విద్యలు పఠింపఁగా నేల వేఱె బుధులు. 142

వ. అది మఱియును. 143

చ. బుగడలు నానుతీఁగె మెఱుపు ల్గనుకమ్మలు గుండ్లపేరు బ
ల్పగడపుఁ జేకటుల్ రవలపల్లెరుపువ్వులు కుప్పె సౌరముల్
జిగికడియంబులాణిమణిచెక్కినముక్కర గిల్కుమెట్టెలుల్
సొగసు దలిర్ప నచ్చెలియసొమ్ముల నెమ్మెల నొప్పు నెంతయున్. 144

సీ కప్పుఁగొప్పుఁ బడాబగలఁ జూడనిఘనుండు వదనంబునకు వింతపడనిజనుఁడుఁ
గన్నుల కాశ్చర్యగరిమఁ జెందనివాఁడు సరసభావలకు మెచ్చనినరుండు
గబ్బిగుబ్బలతీరు గాంక్షింపనివిటుండుఁ గౌను నుతింపనికాముకుండుఁ
గటికి శిరఃకంపపటిమఁ బూననిమర్త్యుఁ డంఘ్రులు బాపురే యననివిటుఁడు

తే. నాస్తి యన్నృతంబు దబ్బర నహి హుళిక్కి
కల్ల మఱియిల్ల లేదు భూగతులలోనఁ
గ్రమ్మి జిగిఁ జిమ్ము నమ్ముద్దుగుమ్మ హొయలు
తెలుప నెటువంటిదో కాని చిగురుబోఁడి. 145

సీ. పాపట యిడి నూనెపంకెనతో నున్నఁగా దువ్వి నెఱులు కీల్గంటు వైచు
నెఱి యొయ్యారముతోడ నీటికాఁగులనీడఁ జూచి కుంకుమబొట్టు సొంపుదీర్చు
గంధంబుఁ బూసినగతి గబ్బిజిగిగుబ్బకపమీఁద గుత్తంపురవికె దొడుఁగు
నుమ్మెత్తపూరీతిఁ గ్రమ్ముకుచ్చెల నేలఁ జీరాడఁగాఁ జల్వ చీరగట్టు
తే. నీటుబెళుకున దిగజారఁ బైటచెఱఁగు
జగ్గుతో దోపుఁగాటుక నిగ్గుకనుల
మిక్కుటపుఁ జూపు మెఱుఁగు తళుక్కు మనఁగ
వెడలు నొకవేళ గృహము నవ్విప్రవనిత. 146
క పతిరతిని దృష్టిఁ బొందక, మతిఁ జపతల పుట్టి యన్యమానవురతికిన్
హితముపడి మోహదశలన్, బతిమాల కృశించుఁ జారుభాస్వతి యెపుడున్. 147
తే. పురములోఁ గల్గుమోహంపుఁ బోగరు చిగురు
కోడె నెఱజాణవిటులకుఁ గొంతకొంత
వింతరతితంత్రములు నేర్పి విడిఁబడున్న
కంతుమదదంతి పంతంబు గదియఁ దిరుగు. 148
క. ఈలీలఁ గొంతకాలము, బాలామణి సంచరించు ప్రాయమునాఁడే
కాలూఁదియున్న యిందిర, తాలిమిచెడి నిలువ కచటు తలఁగినయంతన్. 149
సీ. కులమహీరుహమహాకుఠారకురారంబు కోపాగ్నివృద్ధికృద్ఘోరనాడి
సంసారసుఖశైలశరకోటిపతనంబు దేహవ్యథాలతాదోహదంబు
శశిముఖీదృక్పాతసంరోధిజంబీరఫలరసం బతిధైర్యభర్మకషము
ప్రతిభాంబుహృద్గ్రీష్మపవనంబు నిజవధూరచితనిందాసారనిచయఘనము
తే. సంతతాహారిసంపాదిసంభ్రమప్ర, యత్నవిఘ్నదమతనుక్షుధార్తిదాయి
యమితలఘుతాశ్రయస్థానమై కడంగు, భూరిదారిద్ర్యదోషంబు పొదలె నపుడు.
క. అట్టిమహాదారిద్ర్యము, దొట్టిన హరిశర్మధృతియుఁ దూలక తృష్ణం
గొట్టుపడకుండఁగాఁ దన, పట్టపుటిల్లాలిఁ గష్టపడి పోషించెన్. 151
సీ. పంచాంగములు సెప్పి బాజారులోపల రంజిల్ల యాయవారంబు లెత్తి
తలమీఁద మంత్రాక్షతము లుంచి కలకాఁపుటిండ్ల నుపాదాన మెత్తి తెచ్చి
గ్రహణసంక్రమణాదికాలంబులను రాచనగరాశ్రయించి దానములుపట్టి
తిలలు దర్భలు పూని తీర్థసన్నిధిమంత్రములు సెప్పి నీరుకాసులు గడించి
తే. జన్నిదము లమ్మి గ్రహశాంతి జపముఁ జేసి
శవములను మోఁచి దుర్దానసమితి గొగ్గి

వచ్చునా దాయములు గ్రాసవాసములకుఁ
గాఁగ దినములు గడపె నక్కాలమునను. 152

శా. అంభోజప్రియతిగ్మదీధితిచయవ్యాఘాతనిర్భగ్నభూ
గంభీరోరుజలోద్గతాధరజగత్కద్రూజరాడ్భోగస
చ్ఛుంభత్ప్రత్నఘృణీభ్రమప్రదకనత్పూరోర్వ్యపలజ్వాలా
జృంభత్పావక మొక్క వేసవి జనించెం గాలకూటాభమై. 153

చ. శరచరసాధ్వసప్రదము సర్వబకౌఘమదప్రదాయకం
బురుజలహైన్యకారము సముజ్జ్వలసాంద్రమరీచికాసము
త్కరవనరూపకారకము గాఢపయోధివియోగకార్శ్యభీ
కరతటినీతనుప్రదము కాసరభీష్మము గ్రీష్మ మెచ్చినన్ 154

చ. పవలను వర్తకాగ్రణి నభశ్చల సాగరమధ్యమంబులో
రవి యనునోడమీఁద నపరక్షితిభృత్పురిఁ జేర రా మరు
జ్జవగతి సుళ్లఁ బెట్టు నది సాగక చిక్కినమాడ్కి సూర్యుఁ డ
య్యవసరమందు మందగతు లానిన దీర్ఘము లయ్యె ఘస్రముల్. 155

తే. మల్లికాకుంజపుంజాబ్ధిమధ్యమున మ
రీచికాస్వాతివృష్టి గురియ జనించి
పత్రపుటశుక్తు లెండలఁ బగుల బయలు
పడినముత్తెము లన మొగ్గ లడరెఁ దోడఁగ. 156

సీ. దేహంబు బలువెట్టదీసి సిస్తుగ నుండుఁ జలువగాఁ బన్నీట జలక మాడి
ఘనసారయుక్తమై తనరారు పాటీరపంకంబు తనువున నింకఁ బూసి
విమలసాగరచూర్ణవిహితమా మాహిషదధ్యోదనము ప్రొద్దుతటి భుజించి
బహుళిలామజ్జకప్రసవసౌరభమిశ్ర శీతలజలముల సేవఁ గలిగి

తే. కప్పురపుఁదిన్నె లమరి బూఁజప్పరములఁ, జిగురుఁ బొన్నున వసియించి శీతవాత
జాతకరతాళవృంతము ల్సతులు వీవఁ, బ్రొద్దు పుచ్చిరి కొందఱు భోగు లపుడు.

లే. అట్టివేసవివేళ ధనాఢ్యుఁ డైన, యుచ్చటనియోగి చలివెంద్ర లాదియందుఁ
బెట్టఁ గట్టడిఁ జేసినఁ బేద లగుటఁ, జారుభాస్వతి హరిశర్మ చేరి రపుడు. 158

సీ. లవణకుంతిజంభలరసానుయుక్తమౌ నీరుమజ్జిగకుండ బారు లలర
లఘుపృతైలానూనలలితసౌరభమిశ్ర శీతలజలకుంభజాత మమర
జీరకకైదర్యచారుగంధములొల్కు పలుచనియంబళ్లకుంట్లు దనర
రవయుప్పు నీరుల్లి రసము నించినకోళ్లు గంజికాఁగులగుంపు కడురహింప

తే. గంధబర్హిష్ఠలామజ్జకప్రశస్త, శాయమానముహుర్ముహురాయమాన
మందపవమానఘనసారబృందవేది, కాలయవితానపానీయశాల యొప్పె. 159

వ. మఱియు నచ్చలిపందిరి గవాక్షాదిసమాకలితవాయుజాలసంచారంబు గావున రఘు
రామమనోరంజకంబును బాంధజనసంతాపహరణంబు గావున సత్కృతసంగమం
బును గబంధప్రచురంబు గావున దండకావనంబును సితాభ్రసంచయకలితంబు
గావున శరత్కాలంబును నమృతసంపూర్ణకుంభంబు గావున సురేంద్రనివాసం
బును ఘనాయాసమేతంబు గావునఁ దపననిలయంబును వివిధకుసుమసుగంధబంధు
రంబు గావున నారామంబును బురుడించు నప్పుడు. 160

క. అచ్చలిపందిరిలోపల, వచ్చుచుఁ బాంథకోటిపరసవారికి జల మం
దిచ్చుచును జారుభాస్వతి, యచ్చట వారిశర్మయందు నాసమయమునన్. 161

చ. ఉపమ బుద్ధిశాలి వినయోత్తము డప్రతిమప్రభావశీ
తపనుఁ డవార్యధైర్యుఁడు నుదారచరిత్రుఁడు సర్వసత్కళా
నిపుణుఁడు రూపనిర్జితపచేరుహసాయకుఁ డొక్కవిప్రుఁ డా
తపసంతప్తుఁడై జలముఁ ద్రావఁ బ్రపాస్థలిఁ జేరి వేఁడినన్ 162

తే. చారుభాస్వతి శీతలజలము లపుడు
గిండితోఁ దెచ్చి యిచ్చి వీక్షించి వాని
చక్కఁదనమున కలరారు సరస కేగి
యలఘుసాహసమునఁ దమి నిలుపలేక 163

క. ప్రక్కకెగఁబొడువ మన్మథుఁ, డక్కొమ్మ పలికి వెఱప కానందముతో
నక్కునఁ జేర్చుక పాంథుని, నొక్కుచు నుండంగ మగఁడు చూచె లతాంగి.

తే. ఎట్లు బొంకంగవలె నప్పు డిందువదన, నేర్పు గలిగిన దానవు నృపతిమౌళి
కేళికై తేను నీ కిది కేవలంబు, దొడ్డగాదు విచారించి తోఁచె చెపుమ. 165

క. అనిన కలహంసపలుకులు, విని హేమావతివిచారవిపులాబ్ధి మునిం
గినమది నా కిది తెలియదు, వినుపింపుము నీవె యనిన విధి హంస యనియెన్. 166

చ. అటువలె జారుభాస్వతి ధరామరుఁ గౌఁగిటఁ జేర్పఁ జూచి తాఁ
జటులతరోగ్రభాష హరిశర్మ యదల్చినఁ దొట్రుపాటునం
బెటిలక యాతనిన్ వినుము పిన్నతనంబున దేశచారినై
పటుగతిఁ బోయి మాతులునిపట్టి సుమీ యని లేనిదీనతన్. 167

తే. కాంతునకుఁ దెల్పి మఱిమఱి కౌఁగిలించి
చెమటకణములఁ దనపైఁట చెఱఁగుచేతఁ

దుడిచి యాతనికే ల్వట్టి తోడితెచ్చి
మేల మాడుచుఁ బానీయశాల కపుడు. 168

సీ. గొనబులో నెన్నాళ్లకో సెల్వుగా నేటి కైన నిన్నెనయ నా కబ్బె ననుచు
నీకు నామీఁద నిజముగాఁ జెప్పుమా నాయందుఁ బ్రేమ కద్దా యటంచుఁ
బదిదినా లుండక పారిపోయెద నన్నుఁ బోనిచ్చునా వెఱ్ఱిదైన ననుచు
నీప్రొద్దు సుదివసం బేనోము ఫలమొ నా మనసులో నెంగిలి మానె ననుచుఁ
తే. జేరిక లొనర్చి లేనియ ల్పలుకఁ బలికి
మోహ మూఁదించి తరిదీపు మోపుకొల్పి
యతనిమీఁ దను బతికిని హితము వొడమ
మున్నె యొనరించి వానితో ము యఁ దొడఁగె. 169

క. ఈకరణిఁ జారుభాస్వతి, యాకాంక్షలు గీఱి నా డహర్నిశ మతనిన్
డీలొప్ప రతులఁ జిపురాం, జేకత్తి వజీరు సద్దసేయక యుండెన్. 170

క. అటువలెఁ గాలోచితసం, ఘటితోక్తిస్ఫూర్తి నీకుఁ గలిగిన భూభృ
న్నిటలాక్షుఁ గదియఁ జిటిపొటి, నటనలఁ బోవమ్మ కుందనపుజిగిబొమ్మా 171

చ. అన విని మందహాసము ముఖాబ్జమునం జిగురొత్తఁ గర్ణవే
ష్టనమణికాంతి చెక్కులపుటాపుటినాట్యము సల్ప నౌర యం
చును వలయూఁచి వేఁకు వగుచోఁ జెలికేళిగృహాంతరంబునం
దనసి నృపాప్తెచ్ఛఁ బవల్లను ద్రోయుచు నుండె నంతటన్. 172

చ. సమయమహేంద్రజాలకుఁడు స్మారసమిత్రుఁ డనేటిపద్మరా
గము వెస మాయఁ జేసి కుతుకంబున హా యని నీలపంక్తులన్
భ్రమపడఁ జూచి రంగా యనుచుఁ బల్కి సుపాణులఁ జేసి చూపెఁ జి
త్ర మనఁగఁ బ్రొద్దు గ్రుంకెఁ దిమిరం బెసఁగెన్ దివి నొప్పెఁ దారకల్. 173

క. ఆవేళను గృహకృత్యము, తావేగమె తీర్చి పేర్చుకమకంబున రా
డ్దేవేంద్రునిఁ జేరఁగ హే, మావతి నెమ్మదిఁ దలంచి మహితోత్సుకతన్. 174

ఉ. దిద్దిననాభినామము కదించినమేల్మడిచీఱ చీర్ణమై
నిద్దపుఁబూఁత పుష్పములు నించి ముడించినకొప్పు రత్నము
ద్దరయుఁ గల్గుసొమ్ములు గళమ్మునఁ జొక్కపుఁజుక్క యొప్పఁగా
ముద్దియ వచ్చి హంసమణిముందర నిల్చె నృపాభిలాషయై. 175

క. నిలిచిన యాహేమావతి, పొలిచిన కరుణామృతంపుభూరితరోక్తుల్
పొలయఁగ దృష్టిఁ గనుంగొని, దల చినపని కపుడు హంస ధరణిపుఁ డనియెన్.

ఏడవరాత్రికథ.

క. మున్నొక్కపట్టణంబున, సన్నారి మిటారి నేర్పు శూరత్వము నై
కొన్నదియై నడచినకథ, చెన్నుగ విని పొమ్ము కడువిచిత్రము కొమ్మా. 177

తే. అనినఁ జిఱునవ్వు నవ్వి యయ్యంబుజాక్షి, యేమి చిత్రంబు గల్పించి తింతలోన
శీఘ్రముగఁ జెప్పి దయచేసి సెల వొసంగు, మఱిగెదను రాజుపొందునకనిన నపుడు.

క. కాదంబవంశవల్లభుఁ, డాదృతిని బరాకు లేక యక్కరో వినవే
మోదముతో నని చెప్పెను, మేదురమాధుర్యసాధుమేధాభణితిన్ 179

క. విను మనఁగా ననఁగా నిల, ఘనమణివర మనెడుపురము గలదొకటి వినూ
త్నకేతన పటజాతపవన హృతసురసురతఘర్మ వనవారం బై 180

చ. కమటము కట్లసంచి యొరగల్లును గత్తెర సుత్తె చీర్ణముల్
ధమనియుఁ ద్రావణంబు మొలత్రాసును బట్టెడ నీరుకారు శా
ణము పటకారు మూస బలునాణె పరీక్షలమచ్చు లాదిగా
సమరఁగ భద్రకారకసమాహ్వయుఁ డొండొకఁ డుండు నప్పురిన్. 181

చ. కరఁగను బోఁతఁ బోయఁగను గ్రాఁచి కడించను గమ్మిదీయఁగా
నొరయఁగ వన్నియ ల్మిగుల నుండఁగఁ జూడఁగఁ బూదగట్టరే
కరయఁగఁ దీరఁ జెక్కఁబడి యచ్చునప్రేయఁగ సుద్గించఁగా
సొంపది విచిత్రచిత్రముగ సొమ్ములు సేయ నతండు నేరిచెన్. 182

క. కంతువసంతజయంతుల, సంతసమున గెలువఁజాలు సౌందర్యమునన్
సంతతసంపన్నగరిమఁ గృ, తాంతజిదాప్తుని జయించు నతఁడు శుభాంగీ 183

వ. మఱియు నాభద్రకారకుఁడు కాణంబు నాడీప్రచురంబు గావున శరీరంబును శుక్రాంగారప్రశస్తంబు గావున నక్షత్రమండలంబును గుంభతులాదిసహితంబు గావున రాశికూటంబును గాంగేయశిక్షగలిగినది గావున శిఖండిఖండనంబును మధూచ్ఛిష్టసంయోగంబు గావున యవననివాసంబును వప్రోన్నతంబు గావున మహాపురంబును మూషికావృతంబు గావున శూన్యాలయంబును దీక్షాసాధనయుక్తంబు గావున యుద్ధరంగంబును శ్రావణయోగంబు గావున వర్షాకాలంబు ననుకరించు. 184

తే. ఆతనివధూటి శుకఘోటి నలరుమేటి, యొడయఁ డేలేటి సీమాటి యొఱపుగోటి
కొనసెగయమీటి యిదియేటి కులుకనేటి, పోటి కెదిరేటి శుభవాటి సీటుమెఱయు.

తే. దానికచకుచగళలక్ష్మిఁ బూనఁ దలఁచి, నీలశైలాబ్జములు మ్రోల నిలిచినపుడె
కసపుకట్టెలు నీళ్లనుఁ గడఁగి మోయఁ, జేసె నే మనవచ్చు నచ్చెలువ చెలువు. 186

క. కుందనపురవలు గుప్పెడు, తుందిలపుం జన్నుఁగవయుఁ దొలతే నెలతుక్
వింద లొనరించుపలుకులుఁ, జందురునింబోలు మోము సకియకె యమరున్. 187

క. కువలయ మాకను:గవజిగి, కువలయ మావలుదవిఱుఁదు కుచకాఠిన్యం
బవలయ మామోహనతా, రవలయ మానఖము లనఁగ రమణి రహించున్ 188

మ. కచశోభాగరిమంబు నెన్నడుము సైకంబుక్ మధుప్రాయమా
వచనవ్యూహము లోచనాబ్జములధావళ్యంబు శృంగారవ
త్కుచకుంభమ్ములపొంకముక్ ముఖకళాంకూరప్రభావంబు న
య్యచలశ్రోణికిఁ గాక నేసకియలం దైనం బ్రవర్తిల్లునే 189

సీ. కుప్పెరాగిడిబిళ్ల కుంకుమరేఖ పాపటబొట్టు కమ్మలు బావిలీలు
లలిసూర్యచంద్రవంకలు సూసకము కెంపురవలపల్లెరుఁ బూవు రావిరేక
బుగడలునానుఁగ్రోవులు తీగె మెడనూలు కుతికంటుసరపణగుండ్లపేరు
సరిగె ముక్కర బన్నసరము నుత్తుండాలు కంకణంబులు తట్లు కడియములును

తే. సందిదండలు నొడ్డాణ మందమైన
ముద్రికలు హంసకంబులు మ్రోయుగజ్జె
లలరు బొబ్బిలికాయలు గిలుకు మట్టె
లాది యగుసొమ్ము దాల్చి యయ్యబల మెఱయు. 190

క. దాన నెగాదిగఁ జూడని, మానవునిం దానిపొందు మదిలో నెప్డుం
బూని తలంపని పురుషుని, గానము త్రిభువనములందుఁ గలవారలలోన్. 191

క. ఆశుభవాటి మనోహర, పేశలతర మృదులవాక్యపృథుమాధురిచే
నాళువడి మారభూతా, వేశమునఁ జరించు వీట విటయూథంబుల్. 192

శా. నీవీబంధము చక్కదిద్దుకొనిపేశెక్ లెస్సఁ గైసేయుఁ గ
న్మోవిం జిల్కుదరస్మితంబు జిగిచూపు ల్వాఱఁగాఁ జూచుచుం
గ్రేవ ల్గన్పడఁ జేయు నెచ్చెలియతోఁ గేల్కేల దట్టించి వా
చావైచిత్రిని ముచ్చటాడు సకి తక్ జారు ల్వీలోకింపఁగన్ 193

తే. ఇటుల మదమెత్తి తమిచేత నేపురేఁగి, తిరుగు నవ్వీటఁ గల్గినధీరవిటుల
పొందునకు నాసపడి పోవసందులేక, కుందుచుండును విరహార్తిఁ జెంది యెపుడు.

వ. అంత 195

మ. చిగురుం గత్తివజీరుమాఱుపఱుపం జెన్నొందు నొయ్యారపుక్
సొగసుం బ్రాయము గల్గువాఁ డొకఁడు మేల్పొన్నారి ధూర్తాఖ్యచేఁ
దగఁ బెం పొందినవాఁడు శిల్పఘనశాస్త్రప్రక్రియ న్నేర్వఁగాఁ
దెగువ న్నిల్చెను భద్రకారునకు నంతేవాసియై వేడుకన్.

క వానికుశలత్వసంపద, వానిమనోహారిరూపవరవైభవముక్
వానిఘనబుద్ధిఁ జూచి య,హీనకరుణ నింట నిల్పె హిత మలరారన్. 197

తే. కీర్తికై భద్రకారుఁ డాధూర్తులకుఁ ద, నింటనే యన్నవస్త్రాదు లిడుచుఁ గల్గు
పనులు నేర్పుచు నుండంగ భక్తిమీఱ, నలఘుశుశ్రూష సేయుచు నాతఁ డుండె.

క. కందువమాటలబెళుకుల, మందస్మితరుచిరవచనమాధురిచేతన్
దుందుడుకుఁ జెంద ధూర్తుని, డెందము గరఁగించి చెలి ఘటించెను రతికిన్. 199

తే. ఎడతెగని మోహ మూరించి యెపురేఁగి
వేశ్మమున నొంటిపాటైన వేళలందు
మదనకదనంబునకుఁ జాల మరులుకొనఁగఁ
జేసె శుభవాటి ధూర్తుని చిత్త మలర. 200

చ. అలయక భద్రకారుఁడు గృహంబున నుండినయప్పుడెల్ల వే
డ్కలఁ బను లభ్యసించుచుఁ దడంబడ కాతఁడు లేనివేళలం
దెలఁగుచు వానిభార్యకడఁ జేరి మనోభవకేళికాక్రియల్
తొలఁగక యభ్యసించు శశితుల్యుఁడు ధూర్తసమాఖ్యుఁ డన్నలిన్. 201

తే. స్నానపానాన్నవస్త్రాదిసంగ్రహంబు, భద్రకారుఁడు సెల విచ్చెఁ బనికి మెచ్చి
వానిచెలువంబునకు మెచ్చి వలచినపుడు, చాల శుభవాటి సెలవిచ్చె సంగమంబు.

క. ఈతీరు సకలభోగము, లాతతగతి నడచుచుండ నాధూర్తాఖ్యుం
డాతలిరుఁ గత్తిగలదొర, చేతికటారికిని సడ్డ సేయక యుండెన్. 203

వ. అయ్యవసరంబున 204

ఉ. ఆదర మొప్ప నొక్కదివసాంతమునందు దుకాణముం బహి
ర్వేదిని భద్రకారుఁ డమరించుక ధూర్తునిఁ జూచి మిద్దెలో
బోదియమీఁదనున్న తుల బొందుగ వే గొనిర మ్మటంచు సం
మోదముతోడ నంపఁగ సముద్రగభీరుఁడు పోయి చూడఁగన్. 205

తే. వానియొయ్యార మొకవింత యైనపుడు
చూచి వలరాజు రాజ్యంబుఁ జూరఁ గొలుపఁ
దలఁచి శుభవాటి ధూర్తుతోఁ దారసిల్లి
తలుపు గదియించి రతికేళి సలుపుచుండె 206

క. చెన్నారి చుంబనంబులుఁ, జిన్నారివగ ల్వినోదచేష్టలుఁ జిన్నెల్
గన్నారఁ జూపి యపుడా, సొన్నారి మిటారి ధూర్తు సురతుల గడఁచెన్. 207

క. ఈలీల మదనకదనా, లోలత్వముఁ బూని యింటిలోపల ధూర్తుం
డాలస్యం బొనరించినఁ, దాలిమి చెడి భద్రకారధన్యుఁడు చింతన్. 208

చ. తడసె నిదేమొ ధూర్తుఁ డల దర్పకు బోలినవాఁడు భార్యయుం
గడు రతిఁబోలు రూపుసిరి గల్గిన జవ్వని యేమిద్రోహముం

గడిమి నొనర్చిరో యనుచుఁ గా లటునిల్వక వచ్చి గట్టిగా
గడెనిడుతల్పుఁ జూచి ఘనగర్జితభాషలఁ బిల్చె శిష్యునిన్. 209

తే. అప్పు డాజాయ యేచాయ నధిపుమదికి
హితముగా బొందవలయు నో యింత యనుచు
హంస మడిగిన దహాస మలర మోము
నంచి హేమావతీసాధ్వి యంచ కనియె. 210

క. ఒకరొకరి బుద్ధి యెట్లో, యకటా తెలియంగ బ్రహ్మకైనను వశమా
కికురించక యిది నీవే, యకుటిలగతి నుడువు మనిన హంసం బనియెన్. 211

మ. విను హేమావతి భద్రకారుఁ డటకు న్వేగంబుగా వచ్చి శి
ష్యునిఁ బిల్వన్ భయ మంది వాఁడు జనితాస్తోకవ్యథం గుంద నా
తని భీతిల్లకు మంచుఁ జెప్పి తులసూత్రంబు ల్వడిం ద్రెంచి వై
చి నిరాఘాటత నేగి వాకిలి సడల్చెన్ నాయకున్ గూఁకుచున్ 212

వ. అట్లు వాకిలి దీసి భర్తతో మఱిగాఁ నిట్లనియె. 213

చ. తులఁ గొనితేను మంచిగుణధుర్యునిఁ బంపితి రాను మీరలుం
బిలిచినఁ జూడపత్తుఁ గద భీతిని దారము లన్ని దెంచి యీ
తలుపు గదించి సూత్రములు త్రాసునఁ గూర్చుచునున్నవాఁ డిసీ
పలువ మఱెంత నేర్పరని భర్తకుఁ జూపి దురుక్తు లాడినన్. 214

తే. ఎంతలే దింతెకద దీని కిట్టు లనకు
తాని పోయెను గాంత చేఁ దప్పిపోవ
నేమి సేయుదు మని ధూర్తు నితర మనక
రెంగనున సందియ మొకింత చెంప కపుడు. 215

క. ఎప్పటివలె నుండె విభుం, డప్పగిదిన సూక్ష్మబుద్ధి నారయవలె నో
యొప్పులకుప్పా నీ కని, చెప్పఁగ హంసంబు మునము, జెలువము దోఁపన్. 216

క. ఆవేళ శిరఃకంపము, గావించి యయారె యని చొకాటం బగుకే
ళీవాసముఁ జేరను హే, మావతి నృపమోహ మగ్నమానస యగుచున్ 217

మ. కనదృష్టాలయ మామహాబిలమునం గన్పట్టు భాస్వచ్ఛమం
తనవానర్ఘ్యమణిం దటిన్యధిపసత్త్రాంత్తునిం జేర్చె నో
ముసు దాఁ గైకొని కాలకృష్ణుఁ డన సంభోజాప్తుఁ డన్పశ్చిమాం
బునిధిం జేరెఁ దదబ్జనాథరుచి నాఁ బొల్పొందెఁ గ్రొంజీఁకటుల్. 218

వ. అయ్యవసరంబున. 219

సీ. విటమనోధృతిశిలావిచ్ఛేదతాటంక తాటంకమటికాంతితతులు వెలుఁగఁ
బల్లవమానసపటుధైర్యహారక హారకళాస్తోమ మాఘుళింప
గమనహృద్దార్ఢ్యాబ్దగణశీతకంకణ కంకణాంగదములు ఘల్లు రనఁగ
జారాత్మదృఢతాసమీరాహిసంతాన సంతానకుసుమవాసనలు వొలయ
తే. యువజనస్వాంతకాంత్యదవసమీర, బంధుఘనసారఘనసారగంధసార
సౌరభోదారకుంకుమస్థానకంబు, దనర రాయంచకడకు న త్తరుణివచ్చె 220

ఉ. వచ్చినఁ గాంచి హంసకులవల్లభుఁ డాత్మశిరాకుబోఁడిపై
లచ్చికి నిచ్చగించి యనులాపకలాపకళారసజ్ఞతన్
మెచ్చి నృపాలుపాలికిని మేకొనిపోయెద వేమొ పొమ్ము నా
ముచ్చట లాలకించి కడుముద్దులుగుల్కెడు ముద్దియా యనన్. 221

క. అనిపల్కు నంచవాచా, తనుమాధుర్యమున సొక్కి తత్కన్యయుమీ
వినియెం నన హేమవతి, కనురాగం బొప్ప రాజహంసం బనియెన్. 222

ఎనిమిదవరాత్రికథ.

మ. కలదుద్యద్ధ్వజశాటికాపటలజాగ్రద్వాతసంచారసం
చలదభ్రస్థలినిల్వనళ్కితదవస్థం బాపఁ దద్భూమిరా
ట్కులమాళిక్ శరణంబు వేఁడుటకుఁ దోడ్తోవచ్చెనో యంబుదం
బులనన్ మత్తకరుల్సెలంగ నొకప్రోల్పున్నాగపుంజం బనన్. 223

సీ. గోళ్లరిక్కలజోళ్ల ప్రేళ్లమావిచిగుళ్లఁ జెలుఁ బుక్కిళ్లల్లసిల్లు సుళ్ల
దూండ్లు బాహులు గిండ్లు చెండ్లుబో ల్పాలిండ్లు కండ్లు మీల్సింగాణివిండ్లు బొమలు
జూపు మారునితూపుఁజూపు మోములయేపు బాపురే శశిరూపు మాపనోపుఁ
గప్పు పెన్నెఱికొప్పులొప్పు చీఁకటిచొప్పుఁ గప్పు నవ్వులు విప్పు కప్పురములు
తే. బొంగు బంగారురంగు లనం గడంగు, నంగలతల నెసంగు మెఱుంగు గుంపు
లనుచు నిఁరూఢవైభవం బఖిలజనము, లభినుతింపఁగ వెలయుఁ రచటిసతులు 224

వ. వెండియు నప్పురంబు సర్వమంగళాభ్యుదయనివాసంబై హిమమహీధరంబు పోలికిని సుధర్మాస్పదరూపరమ్యంబై, మేరుశిఖరిభాతిని బురుషోత్తమశోభితంబై శ్వేతద్వీపంబు కరణిఁ బుణ్యజనానందసమృద్ధిదంబై యలకాపురంబులీలను విబుధమనోరంజకరంబై యమరావతీపట్టణంబుచాడ్పున రాజహంసాభిశోభితంబై పద్మాకరంబువైఖరిఁ జతురాస్యవాణీప్రచురంబై సత్యలోకం బన నొప్పు నెప్పుడు. 225

సీ. గొడియబీగములావు గొలుసులోపలియడ్డమ్రానుబోల్తులుపు లమగులుగోడ
గాయధాన్యంబుల కణఁజము ల్బియ్యంపుగరిసెలు దినుసలు గలకొటార్లు

మిద్దెచిల్లరలు నమ్మెడుదుకాణముబచ్చు మళిగెబొక్కసపిల్లుమచ్చులుఁ దుల
కషణముల్ నాణెము ల్గలకట్ల సంచిగోతము లెక్కకడితెంబు దడము ధరణి

తే. తక్కెడి సమస్తవస్తువు ల్గనరునటుక, బావిరుగ్గులకుచ్చెలపాడిపసుల
గాడిజాలాది దివెగూఁడుగాబుతొట్టి, యొప్ప ధనచిత్తుఁడనుసేరి యుండునచట.

సీ. జాజికాయలు రాష్న జాపత్రియు హరిద్ర నాగరి గంధక నాభిరసము
లతిమధురంబు దుత్తాభ్ర శైలా శిలాజిత్తులు మురుదారుసింగు హింగు
నన్న ఘేదియు వస యక్కలకర పచలవణచవ్యములు బోళము మణిశిల
పిప్పళ్లు కోష్టువు పిప్పలీ మూలంబు హరిదళ నాగకేసరము లింగి

తే. లీకము సదాపవేళ్లు ధాన్యాకములును
గటుకరోహిణి పటిక జంగాలపచ్చ
కర్పురియుఁ గారవియు రేణుక మతి వసయుఁ
దాళకము మాంసనఖము నేపాళములును. 227

తే. క్షారపాషాణములు నభ్రకంబు లైదు, గ్రంథితగరంబును యవానికాద్వయంబు
కచ్చురములు మరాటిమొగ్గలు కుళుత్థ, కుసుమములు కుందురుష్కము లెసఁగఁగలవు.

సీ. గంటుభారంగియుఁ గంకుష్టమును మెంతి మంజిష్టి జిలకఱ్ఱి ప్రానిపసపు
విషకంటకాలామ్లవేతసంబును నీరు చించలంబును బులిచించలంబు
జీరకంబును నల్లజిలకఱ్ఱి పుష్కరమూలంబు కాంపిల్యమును సముద్ర
ఫేనంబు ధాతకీసూనంబు సాసువు లుప్పళులును గజపిప్పలియును

తే గాకమాచియు స్థౌణేయకంబు చిత్ర, మూల గోరోచనములుఁ గాపోతతార్క్ష్య
శైల సౌవీర రసముఖాంజనములు వెలి, గారమును గగ్గి యుండు నచ్చేరియింట.

వ మఱియును. 230

సీ. వింతగాఁ బుంజీభవించి నానాధాన్యములరాసు లుండెడి నిలయములును
సకలరత్నాకరస్థలములై యేకీభవించి విస్మయ మిచ్చు వేశ్మతతులు
నఖిలదేశంబుల నమరు నాణెములపుంఖీభవించిన చిత్రగేహములును
జీనిచీనాంబరానూనబృందంబుల మందీభవించిన మందిరములు

తే. సర్వరసవర్గములు టంకసాల ప్రేయు, చావడి హమాదినుసుమేలు సరకుఁగలిగి
నాల్గుదిక్కులపేటల నగరజనుల, కలర నమ్ముచు ధనచిత్తుఁ డచట వెలయు. 231

క. వానికి వసుమతి యనఁగా, మానిని విలసిల్లు నొకతె మదనునిచే నా
నానవసుమపూజిత మగు,చీనీజము దాళి యనఁగఁ జెలువు దలిర్పన్. 232

ఉ. అబిడమోము గోముజిగి యాబిడముద్దులకావిమోవిరం
గాబిడ కప్పుగొప్పు సొగ సాబిడ సూకెలకోపు చూపు జ

గ్గాబిడ గబ్బిగుబ్బసిరు లాబిడ లేయనదైనకొను సొం
పాబిడ యారుతీరు చెలియా వచియింపఁ దరంబె యే కిన్. 233

క ఆలరుం బ్రాయపుఁజిన్నెల, కలిమిన్ రంజిల్ల మెఱుఁగు రుగునఁ బోయన్
విలసిల్లు నటనపుత్రిక, పొలుపున నవ్వీటిలోనఁ బోలఁతుక మెఱయున్ 234

చ పొలఁతుకవేణి కృష్ణతను బూనినయంతనె మోము సూచుచేఁ
దలకి విధుస్థితిం దనరెఁ దాళక చన్నులు నచ్యుతాకృతిం
బొలిచె సహింపలేక నడుమున్ హరిరూపు వహించె నిట్టివా
ర్తలకు మధుస్విషత్వమును దాల్చెను జక్కెరలొల్కు మోవియున్. 235

సీ. కులగోత్రములవారి నిలిపి కట్టెలు నీళ్ల మోయించుచుండెడు మలుచఁదనము
తనుగన్నవారలఁ బన్నిత్రొక్కక నిల్చి చెలఁగి పంకావాప్తి చేర్చు సూపు
వినుతకళాఢ్యుఁడై ద్విజరాజు ననిశంబు దోషాకరుని జేయు దూషణంబు
ఘనరసస్థితిఁ జెంది తనరు మానససీమ బహుభంగములఁ గూర్చి ప్రబలు నగడు

తే. బ్రహ్మ వారించికొనియె నప్పద్మనేత్ర, కలరు కుచశైలములును హస్తాంబుజములు
నవ్యముఖచంద్రబింబంబు నాభిసరసి, మెఱయఁ గౌశల్యశక్తి నిర్మించిమించి. 236

క అంబుజముల బింకంబులఁ, గంబుల నగు నయనయుగము గళముఁ గుచంబు
ల్చెంబులఁ గ్రొంబగడంబుల, డంబుల నిరసించు నప్పడంతి బెడంగుల్ 237

క. డాలా మెఱుఁగులు గ్రొంబగ, డాలా నెత్తావిమోవిడంబులు కోదం
డాలా కనుబొమ లతనుని, డాలా వాల్చూపులన మిఁగారి రహించున్ 238

ఉ గుబ్బలనీటు మోముపస కుంతలబృందమునిగ్గుఁ గౌనులో
బిబ్బుదనంబు గన్నుఁగవచందముఁ జెక్కులతేటమోవిసొ
గబ్బిచకచ్చకల్ రదనకాంతి కటిస్థలియుబ్బు గంధరం
బుబ్బర మారుతీరు దరహాసము హాసము డంబు చూడఁగన్. 239

తే దానిసొగసెల్ల మెచ్చి తలఁ గదల్చి, కేరిమీసంబుపై ముద్దుకేలు వైచి
యడరి నిట్టూర్పువుచ్చి యయ్యారె యనని, మానవుఁడు లేఁడు ధారణిలోనఁ జూన.

క. అటువంటిరూపరేఖా, పటిమం దనరారియుండుభామిని రతులన్
ఘటియింపక పరతరుణీ, విటుఁడై ధనచిత్తుఁ డెపుడు వెలయుం జెలియా. 241

తే అటువలె నిజాధినాయకుఁ డన్యమృగదృ
గానుకూల్యాగ్రచిత్తుఁడై యహరహంబుఁ
దిరుగఁ దనమీఁద పసలేనితెఱఁగుఁ జూచి
వసుమతియుఁ గాంచె జారాంకవాహనంబు. 242

క. పతి నడచునట్లు నడచెడు, సతియ పతివ్రత యటంచు సజ్జను లనుచుం
బతి పరదారలఁ గూడిన, సతి జారులఁ గూడఁ దొడఁగె సతతము వేడ్కన్ 243

తే. ఇటుల నావైశ్యదంపతు లేపురేఁగి, మనసు లెచ్చోటఁ గగ్గిన మరులు కొల్పి
నెగిమరునితూపు తమచూపు నిర్గమంబు, వెట్టి మరుచివ్వకేగుదు రెట్టులైన. 244

క. ఈతెరు కొంతకాలము, నాతియుఁ దానును బరేచ్ఛ నడచుచు నొకనాఁ
డాతతమదనశరాహత, చేతఃకంజాతుఁడై నిశీథిని వేడ్కన్ 245

క. అత్తింటికోడలికిఁ గా, హత్తుక నఁ బుండె నొకయువాగ్రణికొఱకై
యత్తన్వి యటకె పోయినఁ, జిత్తజుఁ డెసకొల్పె వారిచిత్తము లలరన్. 246

తే. తాను గోరినకన్య యీతరుణి యనుచుఁ, జేరె నాసక్తిచే ధనచిత్తుఁ డప్పు
డాయువాగ్రేసరుం డేతఁ నటంచుఁ, గదిసె వసుమతి యత్యంతకాంతుతోడ.

వ. అయ్యవసరంబున. 248

మ. సహసాసంఘటితస్తనగ్రహణసంజాతాంగరోమోద్గమం
బు హరాచ్చుంబితపాటలాధరముఖాంభోజాతికంఠంబు దు
స్సహసీచ్యుతికంచుకాపహృతినఖాంచద్గంధగాఢక్షతా
వహనం బిర్వురకయ్యె సంగమము దిగ్వారార్పితేష్టార్థమై. 249

క. కలయికల నాఱజంబులఁ, గులసతిఁగా నతఁ డెఱింగెఁ గోమలి మగఁడీ
యంఘుఁ డని తెలిసె నపు డెటు, వలె నచ్చెలి బొంకవలయువనితా చెపుమా. 250

తే. అనిన హేమావతీభామహంసదిక్కు, చూచి యది యెటుబొంకెనో చోద్య మహహ
తెలియఁగాఁ జాల నిదినీవె తేటపడఁగ, దెలుపు మనిపల్క రాయంచ తెఱవ కనియె.

క. ఆవేళ నాయకుఁడు కో, పావేశహృదంబుజాతుఁడై యాలికిలో
నీవిటకు నొంటి నేటికిఁ, గా వచ్చితి వనుచుఁ గినియఁ గామిని యనియెన్. 252

తే. మగఁడ నామీఁద నీకింతమమతలేని
తెఱఁగుఁ గన్గొని కాళికాదేవి కేను
బడుచుఁ దనమున మ్రొక్కి నాపతిని రతికిఁ
గూర్ప నీసేవ సేయింతుఁ గోర్కిమీఱ. 253

క. అని వేఁడుకొనిన యప్పుడె, ఘనకరుణామృతకటాక్షగరిమను గాళీ
జనని నను జూచి పో పతి, నెనసెద వనునింతలోన నిట నెఱిఁగితి నిన్. 254

ఉ. వింతలు కాళికాజననివిశ్రుతసత్యములంచుఁ బల్కఁగా
నంతకుమున్నె యచ్చెలియకై చనుదెంచిన జారుఁ డొక్కఁడుం

శాంతరసీమ నుండి యిది యేా నిజ మంచు వచింప వర్తకుం
డెంతయు విస్మయాకులితహృత్పుటుఁడై నిజభార్య నున్నతిన్ 255

తే. స్తుతులఁ గరఁగించి సాష్టాంగనతు లొనర్చి, గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి నీకోర్కు లలర
జేసెద నటంచు బాసలు చేసి సతిని, దొడరి ధనచిత్తుఁ డింటికిఁ దోడితెచ్చె. 256

క. అది మొదలుగఁ బరభామలఁ, గదియక ధనచిత్తుఁ డెపుడు కాంతామణికిన్
ముద మలర వశ్యుఁడై తగఁ, బొదివెను నీ కట్టిసేర్పు పొసగినఁ బొమ్మా 257

క అనవిని నాసికఁ దర్జని, యునిచి కడుశిరంబు ద్రిప్పి యోహో చిత్రం
బని తెల్లవారుచుండుటఁ, గని హేమావతి వియోగకలనం జనియెన్. 258

వ. అని ప్రత్యుత్పన్నమతి చెప్పిన విని సంతోషించి నలుం డాతరువాతివృత్తాంతంబు
జెప్పు మని ప్రార్థించిన. 259

మ. స్మరవాత్సల్యవిశేషరక్షితవనీమాతంగమాతంగసం
హరయోషిన్నుత పాదపంకరుహశోభాభంగభాభంగభా
స్వరసర్వామరమానిచిత్తజలరుట్సారంగసారంగరా
ణ్ణిరవద్యస్తుతిజాతముత్పలకవన్నీలాంగనీలాంగదా. 260

క. నవనాసవ జగదవనా, దవనామ విషాగ్నిహరణ దారుణ భువనా
భువనాధిపనుత సవనా, సవనాభ్రద్యుతిజితార్కజాసరసవనా. 261

పృథ్వీవృత్తము. కులాచలకులాచలావలయకూటఘోణీఫణీ
తలాతలతలాతలాది జగదభ్రవిగ్రాహ్యవా
త్కళాధరకళాధర ప్రబలకార్ముకారోపకృ
త్కళాదళయిళాధర ప్రతిమశౌర్యచర్యాకరా 262

గద్యము ఇది శ్రీమత్కౌండిన్యసగోత్రపవిత్రార్య్యులరాజాన్వయసుధావార్ధిపూర్ణిమా
చంద్ర నిస్సహాయుకవిత్వసిర్మాణచాతుర్య నిస్తంద్ర శ్రీరామనామపారాయణనారా
యణామాత్యప్రణీతం బైనహంసవింశతి యను మహాప్రబంధంబునందు ద్వితీయా
శ్వాసము.

శ్రీరస్తు

హంసవింశతి.

తృతీయాశ్వాసము.

క. శ్రీ జానకీక్షణోత్పల
రాజా రాజాధిరాజ రాజన్నిజసే
వాజాతహర్షమునిజన
తాజలరుహచండధామ దశరథరామా.

వ. ఆవధరింపుము ప్రత్యుత్పన్నమతి నలరాజన్యున కిట్లనియె నట్లు ప్రభాతసమయంబుగా వచ్చినం గనుంగొని. 2

మ. చని పూఁజప్పర మొప్పుచుండెడు మణీసౌధంబులోఁ గెంపుటా
మొనముక్కుల్గలపచ్చటాచిలుకకో ళ్ళొల్పొందు బంగారపుం
బని రంగారెడుతూఁగుటుయ్యలపయిన్ బాగొప్ప మేన్సేర్చి యా
వనజాతాక్షి దినాంతవేళ మనుజస్వామిస్పృహాధీన యై. 3

చ. మిడిగలవజ్రపున్ రవల మిన్కులకమ్మలు జాతికెంపుటా
కడియములున్ సుపాణులచొకాటపుహారములున్ మృగీమదం
బడరెడుపట్టుచీరసొగసౌననఁ దాల్చి నృపాలుకేళికిన్
నడిచె వధూలలామ తమినాటినచిత్తము తత్తరింపఁగన్. 4

క. ఆయెడ హంసకులాగ్రణి, యాయోషామణిని గాంచి యనుపమవచన
శ్రీ యలరఁగ నొకచిత్రో, పాయపుఁగథ విను మటంచుఁ బలికి వచించెన్. 5

తొమ్మిదవరాత్రికథ.

ఉ. సాలము మిన్నునంటి ఘనసంపదఁ గాంచె నగత్త యీర్ష్యచేఁ
దాళ కనంతభోగములు తద్దయుఁ బద్దునఁ దాను జెంద నా
మేలనఁ గోట యున్నతియు మిక్కిలి ఖేయము లోఁతు గల్గి శో
భాలలితం బనంగ నొకపట్టణ మొప్పు నితంబినీమణీ. 6

క. ఆసీటిలోన రంగా, శీవకులాంభోధి పూర్ణశీతమయూఖుం
డై వెలసి చిత్రఘనుఁ డనఁ, గా వార్తకు నెక్కె యతఁడు కాఁపుర ముండున్.

తే. హరితహారిద్రకృష్ణరక్తవదాత, శబలపాటలధూమలశ్యామకపిశ
వర్ణములఁ గూర్చి చిప్పలవాగె లునిచి, చిత్తరువు వ్రాయుంగుళ్ళలోఁ జిత్రఘనుఁడు.

క సురవిద్యాధరకిన్నర, గరుడోరగసిద్ధసాధ్యగంధర్వహరి
ద్వరయక్షాసురనలినజ, హరిహరమర్త్యర్షివరుల నతఁడు లిఖించున్ 9

సీ. హరికరిమృగఖడ్గకిరితరక్షుద్వీప సైరిభగోకర్ణశరభచమర
గంధర్వరోహిషగవయభల్లుకరామ శశజంబు కోష్ట్రాశ్వశల్యకోక
వామీఖరోరణశ్వానౌతుకపిబభ్రు సరటేర్య్యలూతాఖుసర్పమకరి
శతపదిబస్తమత్స్యడులీకులీరాళి గౌధేయరక్తపాకమరనక్ర
తే. గోమహిషజలశుశక్తిచిక్రోడములను, సింగిలీకాలురయుమింద చెలిదిపురువు
కొక్కువెంట్రువనలికిరి కోర్ణ లాది, గాఁగలుగు జంతువులఁ జిత్రఘనుఁడు దీర్చు.

తే. గరిమిడిబ్బంని చౌఅపందిగాఁడు మంద
గగడ బెగ్గోలుకేచు గగ్గరమురాళ్ల
రాచిపెంకులజెట్టి పున్నారిపక్కి
పేచిచెక్కలచేరనుపేళ్లఁ గలుగు.

సీసమాలిక. గరుడుండు సంపాతి గండభేరుండంబు చీకురా యాడేలు చెఫలపంత
వాక్షము భైరిజావళము సాళ్వము డేగ గూడ బా తుల్లంగి కుందటీల
పాలనారాయణపక్షి పాముల మ్రింగు డంచవేష్టము గ్రద్ద క్రౌంచ మాట
లగు లోద గొరకు తెల్లనిపంతబలసట్టె గూట శంబరకాకి గుబిలిగాఁడు
నామాలకేతఁడు నల్లాస కప్పెర కాకి యంబటిదారిగాఁడు మూఁగ
చిందర లకుముకి చిఱుత తీతువకోడి కారుకో డేకులనారిగాఁడు
ముసుఁగుకోడియు డాలముట్టెకోడియు బోద పొన్నంగి కకళేటి బొల్లికోడి
గొంగడి గోక్కెర కక్కెర గోరవంక పూరేలు కనుపెంటి నీరుకాకి
వెలిచె లావుకసిట్ట చిలుక జీనువకాఁజు పెడిసకేర్జము డబ్బుబెలవ నెమిలి
జిట్టువ మునుగపూజిట్టువ గిజిగాఁడు వల్లడ పొడిపిట్ట వంగపండు
బరతము కోకిల పసిరికె తంగేడు గోరవంక జక్కువ చెఱువుకోడి
పట్టుజీనువు కొంగ పాపేరు పిచ్చుక పోలిక పిక్కిలి యిాలమ్రుచ్చు
చిలుక చకోరంబు జబ్బిటాయ జటాయు కొండపిచ్చుక వానకోకిలయును

ప్రాసుపొక్కటిగాఁడు మాలకాకి బెనాసి పాపెర గొరవంక పంది కైర
గబ్బిలంబును జాతకము కంకచిటిచెవ్వ పొనుపెంటి మేత్రింత భూతపోతు
గున్నంగి కనకాక్షి గుడిసె బయ్యకపుల్ల సీతువ బెగ్గురు జిక్కతురుక

ఆ. పికిలిసేల సెమిలి పెనుగువ్వ బకదారి
పావురాయి సివడు పలువరింత
చదులకోడి గువ్వ పదరుతోఁకలవేడి
యాది యైనపక్షు లతఁడు దీర్చు. 13

వ. అదియునుంగాక. 14

ఉ. వానిమనోహరాంగవిభవంబును వానిముఖేందుకాంతియుఙ్
వానికటాక్షవిస్ఫురణ వానివిలోచనదైర్ఘ్యసంపదల్
వానియురస్థలోన్నతియు వానిభుజప్రతిభావిశేషముల్
మానిని యేమి చెప్ప ననమానము లౌను తదీయవైఖరుల్ 15

క ఆతనిగృహమున విద్యా, చాతురి కలరారి నృపు లొసంగ రహించుఙ్
జాతిహయవస్త్రభూషణ, మాతంగద్రవ్యమణిసమాజము లెపుడున్ 16

క. పౌరుషముఁ దారతమ్యముఁ, గారుణ్యము దానధర్మగరిమయుఁ గలవి
ద్యారసికత్వము వినయము, గారవముం గలిగి చిత్రభుఁ డట్లలరుఙ్. 17

క. ఆచిత్రభునున కల వల, రాచవజీరునిజిరాగుణానకు సెనయై
సూచింపఁ దగినసావసుడి, వాచాలి యనంగ నొక్కవనిత చెలంగున్. 18

ఉ. ఆకమలాక్షి చంచలదృగంచలసీమల బెళ్కుతళ్కులా
యాకలకంఠికల్కు లలరార సుధారస మొల్కుతుల్కులా
యాకనకాంగియంగరుచిహాటకకోటులఁ జల్కుబెళ్కులా
హా కుటిలాలకా సరసిజాసనుఁడై నను సేరఁ డెంచఁగన్. 19

క. హారు లాపల్కులు తుమ్మెద, గరు లాకచరుచులు నడలు కరులా కదళీ
తరు లాతొడ లిందునిభి, త్తరులా గోళ్లెంచఁ బ్రౌఢతరు లాపరసుల్. 20

సీ.) మాటలా యమృతంపుతేటలా కపురాల మూటలా యని జారకోటులెన్నఁ
గన్నులా తెలిదమ్మిచెన్నులా మగతేఁటియన్నులా యని పల్లవాళులెన్నఁ
చేతులా సుమలతాజాతులా కిసలయఖ్యాతులా యని యుపకాంతులెన్న
గుబ్బలా యపరంజిలిబ్బులా రుచిమించు దిబ్బలా యని పాంథధీరులెన్న

తే. గోరులా రిక్కసౌరులా కులుకుతళుకు
నవ్వులా జాజిపోవులా నాఁటునీటు
చూపులా వాఁడితూపులా సొలపు దెలుపు
ననుచు విటు లెన్నఁదగు నింతి యతనుదంతి. 21

చ. వగ లిగురొత్తఁ జిత్తరువు వ్రాయుము సారెకు దీనిఁ జూచుచుం
దగ నని పద్మసంభవుఁడు దారదయామతిమీఱ మేలుబం
తిగ నొసంచి తత్పతికి దేకువ నిచ్చిన మేటి జాళువా
జిగిబిగిఁ గ్రమ్ము బొమ్మ యన సింధురగామిని యొప్పనున్నతిన్. 22

తే. కురులు ఘనసంపదలఁ జెంది గోమరుమిగుల
ముఖము రాజవిభూతిచే మురియఁ దొడఁగెఁ
గటిమహాచక్రవిభవము ల్గాంచె ననఁగఁ
జెలఁగు వాచాలి గమననిర్జితమరాళి 23

ఉ. ముద్దులుగారు నెమ్మొగము మోహరసంబులు చిందు గుబ్బలున్
దిద్దినయట్టులుండు జిగిఁ దేలెడు చెక్కులు కావి మోవియున్
నిద్దపుజాళువాపసిఁడి నిగ్గులు జిల్కు నయారె దేహమున్
దద్దయుఁ జెన్నఁగా వశమె దానినవీనవిలాససంపదల్. 24

తే. దానివగలకు లోఁ జిక్కి దర్ప ముడిగి
దర్పకాస్త్రాగ్నికీల దందహ్యమాన
మానసుఁడుఁ గానినరుఁడు భూమండలమున
వెదకినను లేఁడు సుమ్ము సాధ్వీలలామ. 25

చ. అది తమయూరిదేవళమునందు దయ న్నెలకొన్న భక్తకా
మదుఁ డగురామచంద్రపెరుమాళ్ళలరం దిరునాళ్ళలోన నిం
పొదవఁగఁ దార్క్ష్యవాహుఁడయి యున్నతితోఁ దిరువీధు లేఁగఁగా
ముదమున నమ్మహోత్సవపుముచ్చటఁ జూడఁ దలంచి రా నటన్ 26

తే. పరఁగఁ బదియాఱుగుజ్జులప్రభ యొనర్చి, గంటవేదియు బంగారుకలశ మెత్తి
కంచుగుబ్బలు రావిరేకలును లోవ, కక్షములు దీర్చి గొప్పచప్పరముగాఁగ. 27

మ. జగతీజ్యోతులు కాగడాలు బలుబంజాయీలు మోంబత్తులుం
బగలొత్తు ల్దివిటీలుఁ దిర్వళిఘులుం బంజు ల్మహాజ్యోతులుం
దగ సూర్యప్రభ లాయిలాయులును జంద్రజ్యోతులున్ మైనపుం
జిగటాల్నిచ్చెనబంజు లారతులు నగ్నిజ్యోతులున్ వెల్గఁగన్. 28

వ. అప్పు డప్పద్మపత్త్రాయతాక్షునితాదృశమహోత్సవం బేకశరీరంబున నిరీక్షించిన సంతుష్టి గాదని కాయవ్యూహయోగసామర్థ్యంబున ననేకదేహంబులుఁ దాల్చి భక్తిసంయుక్తి నిరుచక్కిం జేరి వీక్షించు సూర్యచంద్రబింబంబులదంబునం బొలుచు పట్టుగొడుగులు ధవళాతపత్త్రంబులు రాణింప గరుడధ్వజాదివివిధకేతనజాతవాతాహతి నంతరిక్షంబున నుండ నళికిపడుచుండెడు నుడుగణంబుల వడువున

నక్షత్రబాణపరంపరలు చెలువుమీఱఁ బాతాళభూతలంబుల సంచరించు సంచున
వియత్తలంబునఁ దారు విహరించం దలంచి విషవహ్నిజ్వాలికలు గురియుచు గగ
నంబున కెగయు కాకోదరానీకంబులవీఁక రివ్వురివ్వున నెగఁచను నాకసపు జు
వ్వలు మింటనెఱయ ననంతకోటిబ్రహ్మాండనాయకుండైన పుండరీకనాభుం డేతేరం
గనుంగొని ప్రమోదంబున మహావేదండయానలు సేసలు సల్లిన నుల్లసిల్లు వెండి
పసిండి క్రొవ్విరితండంబుల పాండిత్యంబునఁ బలుదెఱంగులబిరుసుల వింజామరల
కైళకేళారభటి నెఱయ రాలు సువర్ణపర్ణనీయంబు లగుపూవుమొత్తంబులు
భూనభోంతరాళంబులం గప్పి యొప్పుచుండఁ దదుత్సవవీక్షణకుతూహలసమాగత
శుక్ర బృహస్పతి బుధాదులపగిదిం బగులొత్తులు వెలుఁగ వెండియుఁ జక్రబాణం
బులు నా కాశచక్రంబులుఁ బిట్టబాణంబులు శతముఖబాణంబులుఁ దాటబాణం
బులు దేలుబాణంబులు గురుజులు ఖండబిరుసులు సంపంగిపూలబిరుసులు జక్రబిరు
సులుఁ బంచవన్నెబిరుసులు గజబిరుసులుమొదలయిన బాణవిద్యలవైఖరులు చిత్ర
విచిత్రంబుగాఁ జూపుచు బాణకారులు ముందరనడువ డమరుపురభిడ్డమరు సహ
చరభయదఢక్కాహుడుక్కారవచానుకలహ పటహ తమ్మటావజనిస్సాణ
ఝుల్లరీమర్ద్దళమురజపణాతుత్తుంభికజర్ఝరీ పాశక్రోశక్రోలు మోరీభేరులును డోలు
గౌరు గుమ్మెతమ్మెట వీరణయురుమ యొంటికంటియురుమ పంబ జిమిడికతప్పెటగిడి
బిడితుడుము చక్కిచుయ్యంకియునుఁ దాళమహోత్తాళంబులును జేగంట చిటి
తాళంబులు. టికెలు ముఖవీణ శంఖకాంస్యశృంగకాహళంబులును సన్నేగాళెన
ఫీరు కరకొమ్మునాగసరమును సుతిచెంగు చేసన్నాయి సింగినాదము పిల్లఁగ్రోవి
మ్రోలుఁ బీకలును వీణె రుద్రవీణ స్వయంభువీణ మనోహరవీణ సారదవీణ
బాణవీణ సరస్వతివీణ స్వరమండలంబు తంబుర రావణహస్తంబు రవాలుఁ గిన్న
ర తిపిరికిన్నర సిద్ధకిన్నర దండె మొదలయిన హృద్యానవద్యవాద్యవిశేషంబులు
దిక్కులు బిక్కటిల్ల నిర్ఘోషంబులు బోరుకొల్ప నడుగడుగునకు నీరాజనంబులు
కేశారతి పంచారతి యళఘారతి కుంభారతి శేషారతి గరుడారతి పురుషమృగా
రతి మంగళారతి యేకదళారతులు కూర్మ స్వస్తిక నభోమంటప రంగవల్లిక లింగ
స్వస్తిక సర్వతోభద్ర గిరిబంధ మయూర నాట్యనాగబంధవింజామరవ్యజనచ్ఛత్ర
సింహతలాట బృందావన కల్పవృక్ష పాలసముద్ర గంగాతరంగ శంఖచక్ర
పద్మంబు లనుపేరు గల్గిన మ్రుగ్గులు మాణిక్యమౌక్తిక ప్రవాళ మరకత పుష్య
రాగ వజ్ర నీల గోమేధిక వైడూర్యంబు లను నవరత్నంబులం దీర్చి పుణ్యాభామిను
లెత్తుచుండ దశాంగగుగ్గులు సామ్రాణిసజ్జరసశ్రీవాససరళ యూపవనవృక్షధూపం
బులు ఘుమ్మురను వాసనలుఁ గ్రమ్మఁగాఁ బశ్చిమభాగంబునఁ బరమభాగవతోత్త

ములు శ్రీవైష్ణవులుఁ గులశేఖరులుఁ ద్రైవర్ణికులు యతిరాజవింశతి పూర్వదినచర్య యుత్తరదినచర్య క్షమాషోడశము శరగోపస్తవము శ్రీగుణరత్నకోశము ముకుంద మాల యష్టశ్లోకి చరమశ్లోకి యాళవందారుస్తోత్రముఁ దిరువాయిమొడి తిరుమంత్రద్వయచరమశ్లోకంబులు మొదలయిన ద్రావిళప్రబంధములు ప్రపత్తి పూర్వకంబుగాఁ బ్రసంగింప స్థల పరస్థలంబులనుండి చూడవచ్చిన బ్రహ్మక్షత్రియవైశ్య శూద్రులును గోమటి కమ్మ వెలమ వేకరి పట్ర గొల్ల బలిజ కుమ్మర వలగండ బెస్తల చిప్ప కమ్మరి వడ్రంగి కాశె కంచర యగసాల వడసాలె సాలెన సాతని కటిక భట్టు జెట్టి జాండ్ర తొగట గాండ్లవారును జిత్రకార వంది మాగధ వైతాళిక జైన ఘూర్జర గౌడమిశ్రులును భేరి భళియ ఘటికి సృగాలక చత్రజాతులును బోయ యెఱుకు చెంచు యేనాది జీలగరి వానివన్నె గట్టి రంబళి యీడిగె మేదర వీరముష్టి మాష్టి యొడ్డె యుప్పరులును నసిధావక మైలారి తురుక పింజారి విప్రవినోదులును జాతికర్త దొమ్మ డొమిణి బొమ్మలాటవారును నింద్రజాలిక మహేంద్రజాలిక హస్తలాఘవసూత్రనాటకక్షౌరకరణులును బోగమువారును దెరనాటకభుజంగాలును జంగాలు బిద్దెమువాండ్రు తెల్లకోకబత్తులు సివసత్తులు మత్తులు పలునాటివీరులు పరిహాసకులు సుద్దులకుమాళ్లు కొమ్మూరిదాసళ్లు తవిరుదాసళ్లు కోణంగులు సేవపరులు పరసలు పడిగెవారు కంచికావళ్లవారు పరంగు లింగిలీసులు పరాసులు వళందలు సన్యాసు లేకదండ త్రిదండు లేకాంగులు వానప్రస్థులు యోగు లవధూతలు పరమహంసలు బైరాగులు జటాధారులు దిగంబరులు గోముఖులు నియమస్థు లూర్ధ్వబాహులును గోరడజోగులు కాటి పాపలు మందపిచ్చులు పిచ్చుగుంట్లు చర్మకర్ములు చండాలమాతంగులు తల క్రిందు జోగులు రామగోవిందులు మొదలగువారును బురోభాగంబున నేల యీనినచందంబున విల్లివిరిసిన చాడ్పున నుసుళ్లవిధంబున మిడుతగమిలాగున జేడిసెకదుపుభంగిని యూకఁ జిలుకలమొత్తంబువంతునఁ బెరయాఁగలపగిదిని స్వాతిబకంబుల వీఁకను గంగాతరంగంబులకై వడి జలబుద్బుదంబులవై ఖరి వర్షధారలపోల్కిని రామరావణబాణపరంపరలరీతినిఁ బుంఖానుపుంఖంబులుఁ దండోపతండంబులు లక్షోపలక్షలు శాఖోపశాఖలుఁ గోటానకోటులు సంఖ్యాతిసంఖ్యలుగా నడుచు సమయంబున. 29

క. కౌఁగంట మాళ్లిడుదు ని, ద్దఱు మంచి కుమాళ్లుగలుగ దయచేసినయో
పెరుమాళ్లని యూవాచా, లిరుమాళ్ల నొసంగి మ్రొక్కి యేగుచు నుండన్. 30

క. ఆయెడ వర దత్తుం డను, కాయజరేఖాసమాన కలితాకారుం
డా యింతి యున్న చక్కటిఁ, బాయక నిలుచుండి దానిపై మోహమునన్. 31

ఉ. కందువమాటలాడి వగకారితనంబులుసూపి సన్నలం
పొందఁగ నొప్ప చేరికల నుల్లము రంజిలఁజేసి తమ్మలం
బందఁగనిచ్చి మెచ్చి భుజమందుఁ గరంబిడి నవ్వుచేష్టఁ
ళిం దమిరేఁచి గుబ్బలు భళీయని నల్చిరతైకచిత్తుఁడై. 32

క. ఆవాచాలిని సంకే, తావాసమ్మునకు రమ్మటని ప్రార్థింపం
గావలచి మనసుమెత్తని, దైవానిమనోభిలాష లమరం దీర్చెన్ 33

క. అదిమొదలు సుదతి మదమునఁ, బొదలఁగఁ దుదలేనిమోహముల కాస్పదమా
పదిని ముదంబులు గుదిఁగొన, మదన ప్రదర ప్రభగ్న మర్మస్థలయై. 34

చ. చవిఁగొని జారవీరవరసంగమ సంగ్రహణక్రియా మహో
త్సవ పరిశుద్ధబద్ధఘన తద్గతబుద్ధిని సంచరింప న
య్యువిదకు నొక్కపుత్త్రుఁడు సముద్భవమొందె మహాంతసైనఁ బ
ల్లవసురతం బసహ్యతఁ దలంపక యెప్పటియట్ల సల్పఁగన్. 35

ఉ. సొంపుల నింపుచిత్తరువుఁ జూడఁగ వచ్చితిమంచు వేడ్కమో
హంపువయస్సు దిచ్చటికి నైపుణి తేలె నటంచు మీదె యా
సంపల్లుల్లసిల్లు ఘనసద్మమటంచును దానికోసమై
గుంపులు గూడి వీటివిటకోటులు వత్తురు బోఁటియింటికిన్. 36

క. ఈలాగు జారకోటికి, మేలా నభిమతముఁ దీర్చి మెలఁగుచు నుండే
కాలమున నొక్కనాఁ డొక, బాలుండను విటుని బిల్చి సంధ్యావేళన్. 37

తే. పురమువెల్వడి కాళికాపుణ్యభవన, సీమ సంకేత మటకీవు చేరు మనుచుఁ
జెప్పి వాచాలి పతిలేనిచొప్పుఁ జూచి, పుత్త్రు నిద్దురఁబుచ్చి తాఁ బోయె నటకు.

తే. పోయి యాకాళికోవెలపొంత నిలిచి, కటికిమబ్బున నలుదెస లలయఁ జూచి
బాలుఁ డాచాయ లేకున్న సంశయించి, మనసుదెలియంగడాఁగెనో యని తలంచి.

ఉ చీమచిటుక్కుమన్న వినఁ జిమ్మట బుట్టిన నేగునంతలో
నేముదమంది చూచుసరణిం బశుపక్షిమృగాదిజంతువుల్
వేమఱుఁ బోవుచప్పుడులు విస్మయమందఁగ నాలకించు నా
హా మఱి రాకతక్కెనె యటంచుఁ దలంచు వియోగవేదనన్. 40

క. ఏరా తాళఁగలేరా, రారా నన్నేచనేల రారా రాపుల్
మేరా మోహనరూపక, రీరా యటుడాఁగి పల్కరింపవదేరా. 41

మ. అని వాచాలి ప్రియంపుఁబల్లవునిడాయం బిల్వఁగా ప్రోయు వా
గ్ధ్వను లాలించి నిశాంగనాగళరవవ్రాతం బిదౌ నిశ్చయం
బనుచుం దద్విభుఁ డప్పు డొక్కపనికై యాదారిగాఁ బోవుచుం
గని యిక్లేటికిఁ జీరదీ వనుచుఁ బల్కెం గాంత తానంతటన్ 42

క. ఎటువలె బొంకఁగఁ బలెనో, కుటిలాలక నీవు తెలిసికొమ్మని యనఁగా
నిటునటుఁ జూచిది తెలియదు, పటుసూక్తిని నీవె తెలుపు ప్రతిప యనినన్. 43

క. ఆమానసౌకమప్పుడు, హేమావతి కనియెఁ దను నిజేశుండడుగన్
భామిని ధైర్యము వదలక, తా మగనికి ననియె వేడ్క దళుకొత్తంగన్. 44

ఉ. అయ్యలు సందెవేళఁ జని యాడఁగ నింటికిరాక తక్కుతే
నియ్యెడ నీదువెంటఁ జరియించుచు వచ్చెనొ యంచు భీతిచే
నయ్యెలలాగు ప్రాణముల నోర్వక కీరవ వీటఁ జూచితే
నియ్యెడలేదు చెల్లనిఁక నేమియొనర్తు మనోహరాధిపా. 45

క. అనివాపోవుచు సలిప, ఘనవిని యాచిత్రఘనుఁడు కినుకెడలి దిగుల్
గొని మనసు వకావకలై, చనఁ జెడిలినె యేగెనంచు సతితో ననుచున్. 46

తే. నగరమునకేగి యుద్దము నాల్గువీధు, లరయుచుండంగ వాచాలి యంతలోన
భవనమునకేగి చనుదెంచి భర్తతోడ, వేడ్క లిగురొత్తఁ జెప్పెను వింతగాఁగ. 47

క. నే నింటికేగిచూడఁగఁ, దా నిద్రాసక్తిఁ బూని తనయుం డున్నాఁ
డో నవమదనా రమ్మని, మానిని దోడ్తెచ్చె మగని మందిరమునకున్. 48

తే. అట్లుతోడ్తెచ్చి నిద్రించు నసుఁగుసుతుని, లేపి ముద్దాడుకొనుచుఁ దొల్లింటియట్ల
చిత్రఘనుఁడును వాచాలి చిత్తమలర, నిండుమోదంబున సుఖాననుండి రపుడు. 49

క. ఆరీతి నేర్పుగలిగిన, భూరమణునిఁ జేరుమనుచుఁ బులుఁగులదొర తన్
జీరఁగ హేమావతి విని, యారా చెలియాగడం బటంచు గణించెన్. 50

క. ఈరీతి కథను జొక్కి ప, యోరుహముఖి మెచ్చ నప్పు డుత్ఫుల్లత్వం
శేరుహ గంధానిల మను, దేరఁగఁ దెలవారవచ్చె దృఢమని యంతన్. 51

సీ. పట్టెమంచము మెత్త పయిఁ దలగడబిల్ల లరుధూపముదివ్వె లడపమువిటి
చాపజాబిల్లికె సానపువ్వులచెండ్లు తబుకు దంతపుగద్దె తావి పుడుక
గొడుగుపావలు గంధ పడిపెట్టె గంధపుగిన్నె సున్నపుకాయ గిండి సురటి
తంబుర నిల్వుటద్దము తమ్మపడిగము వీణకస్తురి రుద్రవీణ పునుఁగు
తే. కరవటంబాకు సంబళ కప్పురంపుఁ, గ్రోలిబాగాలు బకదారి గూండ్లుఁ దనరు
లోవతీనెలు చిత్తర్వుగివిఁ దనరు, కేళినిలయంబుఁ జేరె నక్కీరవాణి. 52

క. చేరి దినాంతంబైనవ, నీరుహశరకుసుమచాపనిర్ముక్తశరా
సార మొకయింత సైఁపక, భూరమణీరమణుఁ జేరఁ బోయెదు బుద్ధిన్ 53

సీ. జలదావళి రహించు చంచలాలతలన వేణిఁ గైతకదళశ్రేణి మెఱయ
దినవిభాంతరము మైత్రిని దమ్మిఁ జేరె నాఁ గాశ్మీరరేఖ వక్త్రమునఁ దనర
జయశంఖమునకు ముత్తియపుఁజిల్లులు వ్రేసె మరుఁడు నాఁగ గళమున సరులుదూఁగఁ

బుర్వుగుత్తులఁ గప్పుపుప్పొడి యన గందవడిపూఁత గుబ్బలఁ బరిమళింప
తే. రమ్యమేఖలఘుళఘుళల్ రత్నహేమ,కలితనూపురఝుళఝుళల్ చలువవలువ
ఫెళఫెళల్ గిల్కుమట్టెల గిలగిలల్ ర,హించ రాయంచకడ నిల్చెఁ జంచలాక్షి. 54
తే. నిలిచి హేమావతీనామజలరుహాక్షి, హంసకులపట్టభద్ర నేఁ డైన మాన
వేంద్రుకడ కేగుమని సెల విమ్మటన్న, శిరము గదిలించి రాయంచ చెలియ కనియె.
శా. అక్కా రత్నపుబొల్లసొమ్ము లివి లెస్సాయెన్ దుకూలంబహో
చొక్కంబై తగె బుక్కపూతసుమముల్ సొంపారె సేబాసు నా
దిక్కుం జూడు శిరోవిధూననము సంధిల్లన్ వచోమాధురిం
జొక్కం జెప్పెద నొక్కగాథ విని మెచ్చుల్ మెచ్చి పొమ్మంతటన్. 56
క. అనుచున్న హంసపలుకులు, వినుచున్ నళినాక్షి పలుకు వినియెదనని తన్
గనుచున్నఁ దేనె ధారలు, పెనుచున్ నవభణితి నపుడు బిసభోక్త యనెన్. 57

పదియవరాత్రికథ.

క. వినుము సుధానిధి యనుపే, రునఁ గృష్ణాతీరమందు రుచిరోన్నతకాం
చనగోపురాధరీకృత, ఘనగోపురమైనపురము గలదొకటి సతీ. 58
సీ. సౌధఖేలద్వధూజనదత్త ఖనదీబిసాహార తుందిలహంసచయము
హితవయస్యాసమర్పితకల్పతరుసుమస్రగ్వృత్తసౌధయోషాజనంబు
సాలశృంగగశారికాళీపునఃపునః పఠిత నిర్జర సతీభాషణంబు
జనకార్పితోస్రాస్తపవనభూజగలవృద్ధభర్మగోపురశుకీపైకగణము
తే. మందిరవిటంకకలరవామందకలక, లారవప్రతిరావకార్యమరనాథ
కేళికాగారమణికుడ్యవాళికంబు, దనరు వస్తుసమృద్ధంబు తత్పురంబు. 59
వ. వెండియు నప్పురంబు విబుధరాజమనోరంజకంబై సుధర్మాస్థానంబువై ఖరి ఖురు
షోత్తమాధిష్ఠానం బై మెఱుపుపోకిని రాజశేఖరకుమారాధీనం బై యమర
సైన్యంబు రేవను జనసమృద్ధంబై యలకాపురంబుచాడ్పున నొప్పుచుండు. 60
క. కరితురగరథభటోర్వీ, సురభూవరవైశ్యశూద్రశుభసౌధాళీ
వరణజలఖేయతరుణీ, పురుషోపవనాదిగరిమఁ బుర మది వెలయున్. 61
ఉ. భూతియుఁ గావిబొట్టు మెయిఁబూనినమాల్కెలు నుక్కుకల్కెముల్
చేరఁగ డెంబుఁదాయెతులఁ జేర్చినమందులు మంత్రతంత్రకో
పేతపునాగబెత్తమరఁ బెట్టెలు నొప్పఁగ క్షాద్రకర్మఁడన్
భూతచిత్సకుండొకఁడు పొల్పుగ నచ్చటనుండు మానినీ. 62
సీ. పైగాఁ సోకినఁ బాఱుఁ బిశాచకతండంబు లెల్లను దల్లడిల్లి
పొలఁకువఁ దనుఁగొన్నఁ బోవుదయ్యంబుల విసరము ల్భీతిచే విస్తరిల్లి

పేరు విన్నప్పుడే దూరమై చనుఃభూతచయములు దిగులున సరభసిల్లి
తొడరి నిల్చినయంతఁ దొలఁగు దుష్టగ్రహప్రచయముల్ భయమునఁ బరిఢవిల్లి
తే. యఁఱుకు నారాచ్రకర్మనికరము సోఁకఁ, బ్రేతభేతాళమోహినీ పిశితభోక్తృ
కామినీ శాకినీ ఢాకినీ మదాంధ, భయకరబ్రహ్మరాక్షసు ల్వల్లటిల్లి. 63
క. క్రూరగ్రహ చోరగ్రహ, చారగ్రహ కూర్మశాక చండిగ్రహ కా
టేరి గ్రహాంతరగ్రహ, వారిగ్రహములును బోవువానిఁ దలంపన్. 64
క. వెలగల రావుల మఱ్ఱుల, వెలుగులఁ బాడిండ్ల శూన్యవిపినస్థలులం
గలుఁగుల నిలువక తొలఁగును, మలయకభూతములు వానిమంత్రోద్ధతికిన్. 65
క ఈలాగు మంత్రమారుత, తూలతృణీకృత సమస్తదుష్టగ్రహుఁడై
యాలోకాలోకాంచిత, భూలోకఖ్యాతి నతఁడు పొలుపొందు సఖి. 66
తే. వానిప్రియురాలు విరివాలుఁ బూనజాలు
ఓఁడు తమినేలు జవరాలు రేఖఁబోలు
మేలుగల జాళువాడాలుఁ గ్రాలు ముద్ద
రాలు ఘనురాలుపేరు నవ్వాలుఁగంటి. 67
క. కుందనపుబొమ్మ తేనియ, చిందెడుక్రొవ్విరులకొమ్మ శృంగారము చె
ల్వొందెడుగుమ్మ శుభాకృతిఁ, గందర్పునికమ్మ దానికథ విని పొమ్మా. 68
తే. వాలుమీలఁబోలు వామాక్షిచూపులు, సోము సాముగోము భామమోము
మించు మించు సంచు నెంచుమై దులకించు, మిన్న చెన్నుఁ దన్ను సన్ననడుము.
మ. భళిరా ముద్దుమొగంబు తేటలవురా పాలిండ్లసొంపద్దిరా
బెళుకుంగన్నులసోయగంబు కటిబల్బింకంబు సేబాసురా
కులుకుంజెక్కులనిక్కు మిక్కుటపుఁడెక్కు ల్బల్చొకాటంబురా
తలరా దీనికి సాటిలేదని విటుల్ తక్ మెచ్చ బోఁటొప్పగున్ 70
చ ఘనకనకంపుసొంపుగలకాయము కాయజుతూఁపు రూపులక్
కెనకినచూపు కజ్జలవిశేషముతోషముఁ జిల్కుపల్కులుం
దనరునవీనసూనముల నవ్వెడునవ్వులు తేనెసోనజా
ల్కొను పెనుతావిమోవి యల కోమలికే తగు నొప్పు చెప్పఁగన్. 71
క. నెలరామొగమును నుచువె,న్నెల రాజీవాక్షి నవ్వు నీలపురావ
న్నెలు రాజిలు బలుకీల్జడ, నెలరాలజయించు మిగుల నెలఁతనఖంబుల్. 72
క. నెఱితురులగుఁ గంధరములు, ధరములకన్నక్ గుచములు తగ సుందరముల్
దరముల సిరి బిత్తరముల్, తరమె లతాతన్విగళము ధర వర్ణింపన్. 73

క. ఇటులఁ దులలేనిరేఖా, కటివయ్యు జవ్వనముఁ దనరఁ బతిపైని రుచుల్
పొటమరిల కన్యపురుషుల, ఘుటియింపం దొడఁగె గతికిఁ గామినివేడ్కన్. 74
సీ. ఏనాఁటి కేపాట మెఱుఁగనికన్నుల కిడిరెఁ గాటుకరేఖ లేపుగులుకఁ
బుట్టి పుణ్యా మెఱుంగనట్టిసెమ్మేనికిఁ బసపునల్గు ఘటించె మిసిమి బెళుకఁ
గలనైనఁ బంకించి కలయదువ్వనివెండ్రుకలు దువ్వి కొప్పిడెఁ జెలువమొలుక
నెన్నఁడు సొగసేని యెఱుఁగనిగుబ్బల కలరించెఁ గంచుళివలపుచిలుకఁ
తే. బూర్వ మెక్కాలమందైన ముడువఁగనని
విరిసరులఁ జుట్టెఁ గ్రొమ్ముడి సిరులుదొలుక
నుదుటవిటకోటి నెన్నేటిమదమునాఁటి
యాఱజముమించి యాచంచలాక్షి యపుడు 75
ఉ. పాటలు మోము త్రిప్పులును బైఁ దిమిరించుట లోరచూపులున్
మాటలు ముద్దు జంకెనలు మవ్వపునవ్వులు గోటిచిమ్ములున్
నీటుదొలంకుచిన్నెలును నెవ్వగసన్నలులేనియూరువుల్
మీటిగ పల్పు వింత పగమిండలఁ గాంచి వధూటి మాటికిన్. 76
సీ. పూటపూట మెఱుంగు నీటుగాఁ బెట్టుచుఁ గమ్మలు గ్రొమ్మించుకాంతులీన
మాటిమాటికి నూనె పాటుగాఁ బదనిచ్చి తలదువ్వి కొప్పిడు వలపుఁగులుకఁ
గడెగడెకును బెట్టి నిడియున్నగడితంపుఁ జలువలుగట్టును జెలువు దనర
దినదినంబును వింతదేఱఁ జొక్కటపుసొమ్ములు దాల్చు నెమ్మేనఁ దళుకులొలుక
తే. గళమునను బూయు గందంబు గందవడియఁ
గ్రొమ్ముడిని జెక్కుసవరంబుఁ గ్రొవ్విరులును
సొగసు దనరార విటకోటి సొక్కి తిరుగఁ
జిత్తజాయత్తచిత్తయై చిగురుబోఁడి. 77
తే. మదనపీడితయై యన్యమానవాభి, లాష మెదఁబూని యిటుల నలంకరించి
తిరుగుచుండెడుపినవాఁడె వెరవుపఱుచు, కొనియెఁ దమిదీఱ నమ్ముద్దుగుమ్మ విటుల.
క. కరణమును నూరిరెడ్డిని, గరిమం దగుపారుపత్తెగానిఁ దలారిన్
దళితయైనవేళ నీదలు, గురితోఁ బొలివోనిరతులఁ గూడి సుఖించున్. 79
సీ. పురిబాహ్యసంకేతపరిగృహంబున కేగి యామికాభిప్రాయ మలరఁ దీర్చుఁ
దళితయైనయెడఁ జేనిదగ్గఱకేపోయి ప్రియముగొల్పఁగ రెడ్డి ప్రేమఁదీర్చు
సంచారికాలయస్థలికిఁ బిల్పించుక యధికారికోరిక లమరఁ దీర్చు
తనయుకైయున్నఁ దనయింటికేపిల్చి గరిమతోఁ గరణంబు కాంక్షఁదీర్చుఁ

తే. బగలు రాతురులను నెడఁబాయకుండు, మోహపరితాపవేదన ల్మదిరి చెదరి
చెదరఁ జేయంగ వేఱొకచింతలేక, చండమదమత్తభద్రవేదండగమన. 80

తే. సొగసి సొగయించునెఱయోర చూపు చూచి
పలికి పలికించుఁ జిన్నెలు బయల నెరపి
భ్రమసి భ్రమయించుఁ దనకు లోఁబడఁగఁజేసి
వలచి వలపించు నది యెంతవానినైన. 81

క. ఈస్థితిని గొంతకాలం, బాస్థన్విటకోటిఁ గూడి యలరుచు మోహా
వస్థలఁ జరుపఁగఁ బతికొక, ప్రస్థానము సంభవించెఁ బ్రమదం బెసఁగన్. 82

చ. పరపురభూమిభర్త కుంభామిని కుగ్రములైనభూతము
ల్తిరముగఁ బట్టి బాధించు చంపుననుండఁగ నానిమిత్తము
న్నరపతి పిల్వనంప గమనం బగువేడుక రాధ్రకర్మఁడా
తఱి నెఱమాంత్రికుం డగుటఁ దద్దయు నేగెఁ జికిత్ససేయఁగన్. 83

తే. అటుల నిజనాయకుం డేగి యన్యరాజ,పురవరముఁ జేర నంతటఁ బోలఁతి యలరి
తోడుసు మాసెఁ గదా యంచు దుడుకుచేసి, ఐటుల నలరించె నిచ్ఛానువృత్తిమీఱి.

క. ఆజ్ఞ యొకింతయు లేమి మ,నోజ్ఞవయోవిటపులకు మనోభవసమర
ప్రజ్ఞలఁ జూపుచు రతిపై, సుజ్ఞానము వీడమి పడఁతి సొంపున నుండెన్ 85

క. ఈతీరు కొన్నిదినములు, చేతోజాతాహవములచేఁ దనరారన్
శీతాంశువదన మెలఁగఁగ, నాతలవరి యొక్కనాఁటి యామిని వేడ్కన్. 86

ఉ. పువ్వులతోడి కోరసిగఁ బొందుగఁ జందురుకావిజాళువా
మవ్వపుటంచు పద్మపురుమాలు సుగంధపుఁబూఁత సేఁతచే
రవ్వగుచల్వ దుప్పటి కరంబున నాకులఁ జంక పట్రముల్
నివ్వటిలంగ దానికడ నిద్దురఁజెంద బిరానవచ్చినన్. 87

క. చూచి ముదమంది దిగ్గున, లేచినదై యెదురుగా నిలిచియుచు నొకకేల్
డాచికొని పట్టి మెల్లనె, యాచెలి తనకేళిగృహము నతనిం జేర్చెన్. 88

ఉ. చేర్చి సరాళము ల్గలుగు చిల్కలకోళ్ళఁ దనర్చి పట్టెచేఁ
దీర్చిన తూఁగుపాన్పునఁ గదించినకమ్మనిపువ్వు సెజ్జకుం
దార్చి వినోదము ల్సలిపి దర్పకదర్పరణప్రవీణయై
పేర్చుచు నుండఁగా రతికిఁ జేరొకని రెడ్డి ప్రియంబు సంధిలన్. 89

సీ. కమ్మపచ్చడముతో గంటీలపోఁగులు మొలఁజీటికమ్మలముద్దుగుపల్లె
నింపుచల్వరుమాలు రెంపొంకుటుంగరంబులుఁ జక్కబొట్టు సొంపాలయు మెపను

గందంపుసుసుబూఁత కర్ణయుగంబున నేర్పుగాఁ జెక్కుగన్నేరుపూలు
కత్తెరగండంబు గజ్జెలు నందెలు నాదించు జిగిసకలాదితిత్తి

తే. పాదములఁ గిఱ్ఱుకిఱ్ఱని పలుకుమెట్లుఁ, గుచ్చుటద్దాలుఁ జేపట్టు కోలయమర
రెడ్డి ప్రియురాలివాకిటఁ బ్రేమనిలిచి, వాకిలి సడల్పు మనుచుఁ బిల్వంగ నపుడు.

క. తలవరి గడగడవడఁకినఁ, గలఁగకుమని వీఁపుఁజఱచి ఘనురా లతనిన్
నిలిపె నొకమూల నటుక, న్నెలమిని వాకిలి సడల్చె హితమలరారన్ 91

తే. రెడ్డి నింట్లోకిఁ బిలిచి నీరేరుహాక్షి, వాకిఁగదించి యపుడుఁ దా వానికేలు
పట్టుకొనివచ్చి శయ్యపైఁ బవ్వళించి, ననవిలుతుకేళి నిద్దఱు పెనఁగుచుండ 92

చ. తెలితలపాగచొక్కమొలతిత్తి భుజంబునఁ జల్వపచ్చడం
బలచిటిప్రేలముద్రిక యొయారముమీఱఁ బొగాకుచుట్ట సొం
పలరెసు కావిదోవతి పదాబ్జయుగంబున ముచ్చెలొప్పగా
నలవిభుఁ డంత గ్రామకరణం బటకై చనుదెంచి వేడుకన్. 93

క. పెనుతలుపుగడియఁ దీయని, ఘనురాలి నతండు పిల్వఁ గాఁపుకొడుకు తా
విని దిగులొందిన వెఱపకు, మని రెండవమూల నటుక నాతని నుంచెన్. 94

తే ఉంచి కదలకు మిచ్చోట నురగ మొకటి, కలదటంచును జెప్పి యా కాంతవేగ
కరణమును డాయఁగాఁబోయి గడియఁదీసి, లోపలికిఁ బిల్చి మరలఁదల్పునుగదించి.

మ. దయ కద్దా యని పల్కరించి తమిఁ జెందంజేసి లేనవ్వులం
బ్రియ మొందించి కడించి ముద్దు లిడుచుం బృథ్వీధరోరుస్తన
ద్వయిబల్ బొమ్మునఁ గ్రుమ్మిక్రుమ్మి యనుమోదం బొప్పఁ గావించి యా
వియదాకారసుమధ్య సంగమసుఖోద్వేలస్ప్రహాధీనయై. 96

క. తనివారక నరికట్టక, యనివారకమోహదోహళామోదము హె
చ్చను వా రట్లనోన్యము, చనువారఁ గళాదు లరసి సమరతిఁ బెనఁగన్. 97

వ. ఆసమయంబున. 98

క. నిలువంగి యోరమెలికల, తలపాగ ఖలీతికాలు తావిమెయంబూఁ
తలు పోఁగు లంఘ్రిరక్షలు, వెలయఁగ వేపారి మాఱి వెలఁదుకకడకున్. 99

మ. వగకాఁడై చనుదెంచి రీవిని బహిర్ద్వారంబునన్ నిల్చి త
ల్పు గడెం దీయు మటంచు నా ప్రవిమలాంభోజేక్షణం బిల్వఁగా
దిగులుంబొంది నియోగి యెట్టులనుచున్ దేహంబు కంపింప నా
చిగురుంబోడి యమాత్యుపీ పడఁచి తాఁ జెన్నొంద శీఘ్రంబునన్. 100

క. మూఁడవమూలను నట్టుక, పైడించి నియోగి నయ్యబల యధికారిం
గూడఁ జని తలుపు సడలిచి, వేనుకఁ గీడాలయంబు వేగమె చేర్చెన్. 101

తే చేర్చి వాకిలిగదియించి చెలిమి మించి, కాంక్ష లూరించి చిన్నెలకలిమిఁ గాంచి
మొలకనవ్వులఁ దేలించి మోహముంచి, కళలఁ గరగించి సంధించి కౌఁగిలించి.

చ. మునుకొనిమూఁడుమూలలను ముగ్గురు గ్రక్కలుద్రుంగఁ జెంగలిం
చిన తమిచేత హెచ్చి మరుచెట్ల తెఱంగున డొంకిడొంకి పొ
గ్లినగితిఁ బొర్లుకాడి చనులీలల నిద్దఱు నేకకాంక్షతో
ననవిలుకానిపోరునఁ బెనంగెడువేళ నిజేశ్వరుం డొగిన్ 103

తే. పరధరాధిపుభార్యకుఁ బట్టినట్టి, భూతముల వెళ్లఁగొట్ట భూభుజుఁడు మెచ్చి
దనపరిష్కారవస్త్రము ల్లన కొసంగి, యంపకముసేయఁ దనయింటి కరుగుదెంచి.

క. తలుపు సడలింపు మనుచుం, గులభామ సుమాంత్రికుండు కూపెట్టినచోఁ
దలఁకెడివ్యాపారి మన, శ్చలనముపో వీఁపుఁజఱచి సంభ్రమ మొదవన్ 105

ఉ. నాలవమూలయందు సుపనాథునినుంచి కృశాంగవల్లియై
యీలువు భక్తియుక్తిఁ దమి హెచ్చు భయంబునఁ దల్పుదీసి యా
నీలశిరోజనేత్రముల నీళ్లనె కాళులఁ గడ్గి కౌఁగిటం
దేలిచి యింటిలోపలికిఁ దిన్నఁగఁ దోడ్కొనివచ్చె మెచ్చుచున్ 106

తే పరధరాధిపుభార్యకుఁ బట్టినట్టి, భూతముల వెళ్లఁగొట్టినభూభుజుండు
దనరఁగా నీకొసంగిన ద్రవ్యమేది, కనుఁగొనెదఁ జూపు మన రౌద్రకర్ముఁ డపుడు.

చ. తెమలని చిమ్మచీఁకటిని దీపములేమిని జూపుటెట్లు ది
పము గొనితెమ్ము చూపెదను భద్రముగా నివి నీవె దాఁచి పె
ట్టుము మును దాఁచుమూలనె కఠోరకుచా యని పల్కరింపఁగా
నమితభయార్తచిత్తులయి యయ్యధికారిముఖుల్ చలింపుచున్. 108

క. మునుదాఁచు మూలదాఁచు మ, టని భార్యను బోడిచియాడె నది దీపము చూ
పినఁ జూచి వీఁడు మమ్మే, మనునో యనుశంకచేత మదిఁ దహపడుచున్. 109

చ. నలువురు గుప్పుగుప్పునను నాలుగుమూలలనుండి దూకి వి
చ్చలవిడిఁ బాఱసాగినను సాహస మొప్పఁగఁ దద్విభుండు గొం
దలపడి చూచి వీరెవరు దాపక చెప్పుము చెప్పకున్న న
గ్గలమున నిన్వధింతు నని కత్తిని దా నొఱదూసి పల్కినన్. 110

క. ఆవేళ నెట్లు బొంకం, గావలయునొ కొమ్మ తేటగాఁ జెప్పి ధరి
త్రీవిభుని సెనయఁ జను మనఁ, గా వినియోజించి వనిత కళవళపడుచున్. 111

ఉ నింతకథారహస్యములు వీనులవిందుగవింటె పార్వతీ
కాంతునకైన శక్య మిదిగాదు వచింపను బ్రహ్మలోకప

ర్యంతము చూడఁ దోఁప దిది హంసవతంసమ నీవె చెప్పి భూ
కాంతునిఁ జేర నన్ననుపు గాథలచేత నె ప్రొద్దుపుచ్చఁగన్ 112

క. అనవిని మేల్నెఱజాణవు, గనఁ జెప్పఁగరాదె యెంత కథయిది నే నీ
కును దెలియకున్నఁ జెప్పెద, వినవే ఘనురాలి బొంకు విశదముగాఁగన్. 113

చ. వినుము నిజేశ నీవు చని వేఱొకయూరికిఁ బోవ నాఁటిరా
త్రిని నొకతెం బరుండఁగను దృష్టికిఁ గన్పడెఁ గొన్నిరూపముల్
కనుపడి మమ్ము నీమగఁడు కాలిడనీయఁడు మాస్థలంబులం
దునిమెక మేము నిన్ననుచుఁ దూటిన నందొకభూత మయ్యెడన్. 114

తే. నాతి యీవేళకును గాచినాము నిన్ను, నీదుమగఁ డంటి కరుదెంచి నిలిచినపుడు
మాతెరువు దాను రాకుండ మనివిచెప్పు, చెప్పకుండిన నీచావు సిద్ధమనుచు 115

క. బెదరించి నాఁటిరాత్రికిఁ, గదలెన్ భూతమ్ము లంతఁ గనుకూర్కదువే
ళ దినము దినమును వడి నా, యెదుటం బొడకట్టి నాపయింబడి యల్కన్.

క. పదియైదు నాల్గు భూతము, లదియత ననుఁ జూచి నీనిజాధిపుఁడు మమున్
మెలఁగనీయఁ డియ్యెడ, విదళింతుము నిన్నుఁ బట్టి వెలఁదీ యనుచున్. 117

క. ఇంతకుమునుదనుకను న, న్నెంతయు బాధించె నింటి కీవిప్పుడు రాఁ
బంతముచెడి నీభయమునఁ, గాంతుఁడ యవి పాఱిపోయెఁ గడువడిఁ గంటే. 118

క. ఈరీతి నీభయంబునఁ, బాఱెను భూతములఁ జూచి భామా వారె
వ్వారని సంశయమున ననుఁ, గారింపఁదలంచి తహహా కరుణయులేకన్. 119

క. నీవింటలేనితఱి భూ, తావళిచే నొచ్చుకంటె నదయుఁడ నీచేఁ
జావగుట లెస్స తనకటుఁ, గావున నిదె నఱుకుమనుచుఁ గంఠము వంచెన్. 120

ఉ. వంచినభామినీమణి నవార్యకృపం గని తద్విభుండు హ
స్తాంచిత మండలాగ్రము రయంబున నవ్వలఁ బాఱవైచి రా
ణించినవేడ్కఁ గౌఁగిటను నిల్పి సెఱు లొక్కనగొల్లఁదీటి లో
నుంచకు భీతియంచు వినయోన్నతి నూఱటఁబుచ్చి యంతటన్. 121

తే. భూతకాఁపును బెట్టి విభూతిబెట్టి
యంత్రములుగట్టి వెఱవకు మనుచుఁ దట్టి
పోయె లెమ్మన్న స్నానాన్నభుక్తిరతుల
మగనిఁ గరఁగించి ఘనురాలు మమత నుండె. 122

క. అని యంచ పలుకు నత్తఱి, నినుఁ డుదయాద్రిని వసింప నింటికిఁ జని యా
దిన మెల్లఁ గడపి యామిని, చనుదెంచిన నృపతిసెనయు సంతోషమునన్. 122

ఉ. కొప్పున జాజిపూలు మణికుండలము ల్చెవులందుఁ గంధరన్
గొప్పను ఘోణిపేరుఁ జనుగుబ్బలఁ గుంకుమపూఁత పుక్కిటం

గప్పురపుఁ విడెంబుఁ గనకంపుకడెంబులు చేతులం గటిం
జొప్పడు చల్వదువ్వలువ సొంపు ఘటింప లతాంగి వచ్చినన్. 124

క. కనుఁగొని హంసము తరుణీ, విను మొండొక చిన్నకథ వివేకముతోనే
వినియెద నని నీవడిగిన, వినుపించెద నని విరహ విహ్వలబుద్ధిన్ 125

క దినములు నీ గాథలచేఁ, జనెఁగాని నృపాలుఁ జేర సాగకపోయెం
జనియెద నేఁడైనను నా, మనవిని విని వేగ తెల్పుమా పతగమణీ 126

పదునొకండవ రాత్రి కథ.

క. అని పలికిన హేమావతిఁ, గని పల్కెఁ బతంగవిభుఁడు కనకంబను పే
రునఁ దగు పురి నొకవిప్రుం, డనవద్యుఁడు చండశర్మ యనఁ దనరారున్. 127

వ. అతఁ డక్షర లక్షణ ఋగ్యజుస్సామాథర్వణంబులు వేదాంతవైశేషిక భాట్ట ప్రభాకరపూర్వోత్తర మీమాంసశాస్త్రంబులును, బ్రహ్మాండ విష్ణు నారదమార్కండేయ వామ నాగ్నేయ గారుడ భవిష్య ద్భాగవత స్కాంద మాత్స్య లైంగ కూర్మ వాయు వరాహ పద్మ బ్రహ్మవైవర్త బ్రహ్మోత్తరఖండంబు లనుపదునెనిమిది పురాణంబులును, ఆది సభారణ్యోద్యోగ విరాట భీష్మ ద్రోణ కర్ణ శల్య సౌప్తిక స్త్రీ శాంత్యనుశాసనీ కాశ్రమవా సాశ్వమేధ మౌసల మహాప్రస్థానిక స్వర్గారోహణంబు లను పదునెనిమిది పర్వంబులును, శిక్షా కల్ప జ్యోతి ర్వ్యాకరణ నిరుక్తులును, ఉక్తాత్యుక్త మధ్యప్రతిష్ఠ సుప్రతిష్ఠ గాయత్రీ ఉష్ణిక్ అనుష్టుప్ బృహతీపఙ్క్తి త్రిష్టుప్ జగతీ అతిజగతి శక్వరి అతిశక్వరి అష్టి అత్యష్టి ధృతి అతిధృతి కృతి ప్రకృతి ఆకృతి వికృతి సుకృతి అభికృతి ఉత్కృతి యను నిరువదాఱు ఛందస్సులును, బైలజ రోమజ వాసిష్ఠ సోమసూర్యాది సిద్ధాంతంబులును, ఉపమా రూపక దీపకా వృత్త్యాక్షేపార్థాంతరన్యాస వ్యతిరేక సమాసో క్త్యతిశయోక్త్యుత్ప్రేక్షా హేతు సూక్ష్మ లేశక్రమ సర్వప్రియోర్జస్వపర్యాయో క్తిసమాహి తోదా త్తాపహ్నవ శ్లేషోక్తి తుల్యయోగి తాప్రస్తుతప్రశంసా వ్యాజస్తుతి నిదర్శనాసహోక్తి పరివృత్తి సంకీర్ణవిభావనాద్యలంకారంబులును, అమరామరశేష విశ్వశాశ్వత శబ్దార్ణవ యాదవ వైజయంతీ నానార్థరత్నమాలికాశార హలాయుధ వాగురికేశవ తారపాల ధన్వంతరీ ధరణీ ధనంజయ రభస విశ్వప్రకాశ మాధవ చింతామణి జయప్రతాప శుభాంగ జయపాల క్షీరస్వా మ్యేకాక్షరాది నిఘంటులును, సంస్కృత ప్రాకృత శౌరసేని మాగధి పైశాచి చూళికో క్త్యపభ్రంశాంధ్ర ములను నష్టభాషలును, స్వరనిత్యసమాసప్లుత కాకా్వదేశ ప్రాదిప్రాది యోగవృద్ధ్యభేద దేశీయోభయశ

కంధ్వఖండవిభాగ వికల్ప ప్రభునామ భిన్నవర్గ సంయుక్త వికల్ప సంయుక్తము
లను జక్కటియొక్కటిపోలికలును, సరసానుస్వార ఋజువు లనంబరఁగు యతుల
విధంబులును, సమనామసంయుక్త సంధిగతోభయ ప్రాది వికల్ప బింద్వర్ధబిందు
ఋప్రాస త్రికారసమలఘుప్రాస మైత్ర్యంత్య దుష్కరద్వంద్వ త్రిప్రాస చతుర్థ
ప్రాసా ద్యష్టాదశ ప్రాసంబులును, మగణ యగణ రగణ సగణ తగణ జగణ భగణ
నగణంబులును, ఇంద్రేంద్ర సూర్యగణంబు లను నుపగణంబులును బ్రయోగించి
తత్తద్దేవతాలక్షణంబు లెఱింగి శర్కరా ద్రాక్షా నారికేళపాకంబుల కవిత్వరచన
లెఱింగి సకలవిద్యాపారంగతుండై యుండె నప్పుడు 128

తే. అతఁడు తనసతు లిద్దఱు నహరహంబు, వా దొనర్చుట నైఁపక వలపుఁగులుకు
చిన్నపెండ్లాముపక్షమై పెద్దభార్య, భాషిణీనామఁ గడనుంచె దోష మనక. 129

సీ. నెఱిగొప్ప నెఱఁగు నీలంపుసద్రుచుల్ నారదభావంబు జూఱఁగొనఁగఁ
గలికి కాటుకకంటి చెలువుభారద్వాజు గరిమంబునైనఁ జీకాకుపఱుప
మించు సిబ్బెపుగుబ్బ మినుకులు కుంభజ సద్వృత్తమంతయు జడియఁజేయ
మందయానపుఁ బ్రౌడిమము మతంగజస్థైర్య పర్యాయ మెంతయుఁ బగులజేయ

తే. నవసుధామయ మధురోక్తి నైపుణములు, శుకమనోవృత్తి నెంతయుఁ జులుకఁజేయ
మెఱుఁగు జిగినిచ్చువగజక్కనెఱతనంబు, వెలయఁ జరియించునదియు నవ్వీటిలోన

తే మగఁడు పెఱవాడవైచిన మట్టుమీఱి, బిడ్డపాపలఁ గనియొత్తి పెంచుజోలి
లేదు గావునఁ దిండిచే నూఁది పోఁత, బొమ్మగతి నుండు నక్కొమ్మ యెమ్మెచిమ్మ.

చ. కుడువ సమస్తభాగ్యములు కోరికమీఱఁగఁ గట్ట వస్త్రముల్
దొడుగ విశేషభూషణములుం దనరార నలంద గంధముల్
ముడువను మంచిపుష్పములు మొత్తముగ గ్గిన భోగహీనలై
పడఁతుక లుండనేర్తు రటె ప్రాయమునం బెఱత్రోవ డాయకన్. 132

తే. పిఱుదుఁ బిక్కలుఁ జెక్కులు బెడఁగుఁదొడలు
పెడఁదయొడలును జన్నులు పెండ్రు కిడను
సందులేకుండ బలియుట సకియమనసు
జారసంభోగకేళికి స్వారివెడలె 133

వ. అది మఱియును. 134

క. జారుల మదిజారఁగ నా, నారీమణిమోవి లేఁతన వ్వొసగించుక్
హారంబుల వారంబుల, హీరంబులనక్ రదాళి యించుక మెఱయక్ 135

తే. మనసు నిలువక తమి హెచ్చి మాఱుమగల, వెదకుచుండంగ నవ్వా డావీథివెంట
వింతపరదేశి చతురాఖ్యవిప్రుఁ డొకఁడు, వచ్చె భాషిణి కనువిచ్చి మెచ్చిచూడ.

ఆ. విప్రుఁ డివ్విధమున వీథి నేతెంచుచు, సొలసి కెలఁకు లరసి చూచికొనుచుఁ
దన్నుఁ జూచుచున్న ధరణీసురాగ్రణి, తరుణిఁ గాంచి వాని దఱియ వచ్చె. 137

తే. వచ్చి ధర్మాభివృద్ధిఁ గావలె నటంచుఁ, బరమభాగీరథివి మహాభాగ్యశాలి
వనుచు దీవించి నా కింత యన్న మనుచు, వేఁడ భాషిణి యావిప్రవిభున కనియెం.

క. పేరెయ్యది యీ యెయ్యది, మీ రెయ్యెడ కేఁగఁదలఁచి మెట్టితి రిటకం
చారసి యడిగిన బాడబ, సారసలోచనకు వేడ్కఁ జతురుం డనియెన్. 139

చ. మునుపు ప్రసిద్ధిమీఱఁ దమమూఁడవతాతతరాన నుండియుం
డిన యది కాణయాచిగను డెంకణదారణియందుఁ దండ్రి నన్
గని చదివించు బుద్ధి నయగారికి నప్పనసేయ నక్షరా
స్యునిగ నొనర్తునంచు బడి కొయ్యనఁ దోడ్కొనిపోయి యచ్చటన్. 140

సీ. నన్నయ్య వార లోనామాలు దిద్దుకొ మ్మనినచోఁ గడుపునొప్పనుచు నేడ్చి
దండమ్మునను గుణింతము పెట్ట రమ్మన్న నంగుళిప్రణమాయె ననుచు జాఱిగి
శిష్యులచేఁ గాలు సేతులు గట్టించి తెచ్చి పద్యముఁ జెప్ప దెమలకుండి
పలక వ్రాయుమటంచు బడి కెత్తుకొనిపోవ బలపంబు లేదని పలుకకుండి

తే. యలుకచే నుండ బుగ్గలు నులిమి తిట్టి, తొడలు వడిపెట్టి కోదండ మదరఁగట్టి
కొట్ట లెగఁబెట్టఁ బట్టించు కోపు మాపుఁ, గొట్టుబెట్టుగ సజ్జనకోల దెగను. 141

సీ. గద్దించి వడిదిట్టి దిద్దుమంచును వ్రేలు వెట్టింప నచటనే బెట్టుకుండుఁ
బలుమాఱు లో యని పల్కుమంచును గొట్టి చెప్పినశిలనృత్తి దప్పకుండు
నొకటికి సెలవియ్యనుటికి చీఁకటిదాక బసులగాపరుల వెంబడిన పోదు
జననియడుకొని చదువుకోఁ బొమ్మన్న వినక వేమఱు వెక్కి వెక్కి యేడ్తు

తే. సారె పద్యపుఁ బలుకపైఁ జమురుపూఁతు
నెప్పుడును బెద్దపలక బాకొత్తఁ జేతు
బాలరామాయణము పుస్తకాలు దాతు
వేయుసజ్జనకోలలు విఱిచివైతు. 142

క. చరికుండ పగులగొట్టుదుఁ, బరువడి సూత్రంబు ద్రెంచి పాఱఁగవైతున్
మరిమరి బలపము లిచ్చినఁ, బొరిదినమును బగులఁగొట్టి పోయె నటందున్ 143

తే. నన్ను బింగీలు పెట్టించునాఁడె యయ్య, వారునిద్రింపఁగాఁ జూచి చేరియచటఁ
జింత వ్రేల్కొమ్మవంచుక సిగనుగట్టి, విడిచి యుఱికితి నయగారు మిడికిరాయ. 144

తే. అంతఁ దలిదండ్రు లయగార లడిమొదలుగ, వేఁడివెసలట్టు వేసరి విడువనేను
గొంటెవగ నారతాయిలఁ గూడుక పలు, గాకిచేష్టల నాటల గ్రందుకొంటి. 145

వ. అంత మఱియును. 146

సీసమాలిక. దూచియు జాబిల్లి బూచి కన్నులకచ్చి గుడిగుడిగుంజాలు కుందెనగిరి
చీఁకటిమొటికాయ చింతాకుచుణుదులు పుఁటియాటలును జిల్లపోట్లకాయ
తూరనడుక్కాలు తూనిగతానిగ చిడుగుడు మొకమాట చిల్లకట్టె
దాఁగిలిమూతలు తనుబిల్లయాలాకి గుబ్బట గురిగింజ కొండకోఁతి
చిక్కణబిల్లయుం జెల్లెము గొడుగును బిల్లబిద్యము లక్కిబిక్కడండ
గడ్డెనబోడి యొక్కసికొక్క బగి గాయి పోటు గీరనగింజ బొంగరములు
పెంచులజేరిదోపిల్లుగాలిపటంబు సరిజేసి పుటచెండు చాకిమూట
గోట దొర్లుడుకాయ గొబ్బిళ్లమోపిళ్ల సీగపోగిసబంతి దూగిలాట
వెన్నెలకుప్పలు వ్రేలుబొట్టగ గిగి సింగన్నవత్తియుఁ జిందుపఱుపు
గచ్చకాయలు కిఱ్ఱు గానుగత్రిప్పళ్లు గుఱ్ఱపెక్కుడు మంటు గూళ్లసూళ్లు
కాలికంచంబును గట్టెగుఱ్ఱమువినా యకుతిరితూనె కోట్లాటచెమట
కాయత్తుగ్గొడుగు బొంగరమురామన్నాట పొడగుళ్లనుయ్యాల బోగ్లపక్క
బంట్లికలును జొప్ప బెండ్లమంచంబులు గంగెద్దులాటలు గనికెకుండ
వీకెగాజులుపోతుటీనెగుఱ్ఱంబులు నాల్గుకంబాలాటనట్టకోఁతి
దంటికిన్నరమంటిగంటిపోట్లాటలు సింగన్నదాటులు జిరుకురాతి
దాబాటలను మంచితాటాకు చక్రచ క్రాలత్రిప్పడుతోఁచి గాయపసుపు
పాడుపాతరమాళ్లు పాతరల్ బంతులు చిమ్మనగ్రోవులు చిఱ్ఱుబుఱ్ఱి
లాకుపీకలు జండ్రలాటలు చుండ్రాళ్లు గిలకలు చిటికెలు కీచుబురలు
కోలాటములు పిల్లఁ గ్రోవులు గుమ్మడి క్రోవికూఁతలు నూఁదుక్రోపులొడ్డు
విడుపునెట్టునుగాయ విండ్లమ్ములాటలు పులిజూదములుకట్టెపుట్టచెండ్లు
దాయాలు సొగటాలు దాట్రాయ చదరంగ మునుజోటురాళ్లును మూఁతపొడుపు
వామనగుంటలు పడిగుప్పిగంతులు చెఱకులపందెముల్ చిమ్ముటాయి
తుమ్మెదరేఁపుళ్లు కుమ్మరసారెలు బందారుబసవన్న పత్తికాయ
తిరుగుడుబిళ్లల త్రిప్పుళ్లు జరుగుళ్లు చటితాళలు మిాళలు నెటికెతట్లు
తే. తాటియాకులచిలుకలు తాళ్లపాము, లకటయగచాట్ల స్రాఁతనై యాడుకొనుచుఁ
జదువుపై సంస్యపై నాస్థ చాలలేక, పొలతి యీరీతి నేఁబ్రొద్దు పుచ్చుచుండ.
క. విను మాళ్లాడఁగఁ బెద్దలు, ననుఁగని పనినేయుమనుచు నాటినకోపం
బున నేపలాడ వినలే, కను దేశభ్రమణవృత్తిఁ గైకొని మఱియున్ 147
క. సత్రాశన పాత్రుఁడనై, వితాసము మానివింత విషయయలవడిన్
యాత్రావస్థలఁ దిరిగితి, రాత్రి పవళ్లనక వినుము రాకేందుముఖి. 148
వ. ఇంత యేఖిటికంటేని 149

సీ. తల్లికిఁ గలకైన దయలేదు నామీఁదఁ దండ్రి యెప్పుడు చూచి వేండ్రపడును
బినతండ్రి బెదరించుఁ బెదతండ్రి కారించుఁ బెదతల్లి యూరక బెట్టుఁదిట్టుఁ
బినతల్లి మైటికెలు పెట్టనవిఱుచును నన్నదమ్ములుచూడ రతులకరుణ
వదినెలు మఱఁదండ్రు నదరుచు శాపెంతు రక్కలుఁ జెల్లెండ్రు లెక్కఁ గొనరు
తే. మేనమామలు బావలు గానివారిఁ, గాఁగఁ జూతురు మావాడ కట్టువారు
కంటగింతురు నన్నంటెఁ గమలజాతు, వ్రాఁతఫలమేమియో కాని వనజగంధి
తే. ఇంక జెన్నైనఁగలవు నాహీనదశలు
నావదలుఁ జెప్ప నేఁటిమీఁద దాఱు నెలలు
పట్టునది యేటిజోలి నాపాపఫలము
నేఁటితోఁ దీఱె నోయమ్మ నిన్నుఁ జూడ. 151
క. అని చతురాఖ్యుఁడు వేగమె, తనవృత్తాంతంబుఁ జెప్పి తరలాక్షి క్షుధా
ర్తిని డస్సితి భోజనమిడు, మని భాషిణి నడగఁ గానె యది యిట్లనియెన్. 152
క. ఈవేళమాత్ర మన్నము, గావించెదఁగాని మాపు కదలక దినముల్
నీవు వరుండెదవా సుఖ, జీవితముగ నిచట నొకటి సెప్పెద నిజున్ 153
తే. అనినఁ జతురాఖ్యుఁ డామాట కాశఁ బొంది
నీవు చెప్పినమర్యాద నిజము నేను
జేయఁగలవాఁడ నని బాసఁ జేసి యపుడు
భోజనమొనర్చి వెలువడి పోయి యతఁడు. 154
సీ. అప్పుడె యేమని యడుగనైతి నటంచుఁ బలుమాఱుఁ దలఁచి యార్పులునిగుడ్చు
నీసారిచనివేఁడ నేమనునోయని సంకోచమునఁగొక్కి చక్కఁబోవు
నస్తమానముగా దటంచుఁ బాదచ్ఛాయ లొనరంచు వ్రేళ్లెంచికొనుచునుండు
నీయూర గడియార మేడలేదాయని వీథివెంబడిఁ బోయి వెదకి చూచు
తే. లీలఁ బవళించు దిగ్గన లేచిపోవు
నిలుచుచోటను నిలువక నివ్వెఱొక్క
కోఁతిచందానఁ జతురాఖ్య కుండుదిరుగు
వెలఁదిపై మోహమెద హత్తి వెఱ్ఱియెత్తి. 155
క. ఇటులఁ దమి హెచ్చి మారుఁడు, నటలం బెట్టంగ నొచ్చి పడి నటునిటుఁ గెం
దుటకు వెఱసొచ్చి రతిసం, ఘటనార్థము మిగుల వేగుకాలమునందున్. 156
ఉ. భానుఁడు గ్రుంకఁగాఁ గని యపారముదంబునఁ బొంగి భాషిణీ
మానిని యిల్లుచేరి పగమాటలు లేటలఁ గ్రొద్దుపుచ్చి యా

హా నిపుణోక్తులుం జెనక సాబిడఁ జా చిటురమ్మటన్నచోఁ
బూనిక నిట్లు! చేకొనెడు బుద్ధిటువచ్చితి నేమి చెప్పరా 157

తే. మంచి తగినగృహస్థుఁడ వెంచఁబరక, కెత్తుకొమ్మన్నఁ బాతిక తెత్తుకొంటి
వనినఁ జతురుండు వణఁకంగ నప్పళించి, జడియకు మటంచుఁ గొఁగిటఁజక్కఁ జేర్చి

క తరితీపు వగలుఁ జిన్నెలు, ముంపెములు వినోదకథలు మోహపుభాష
ల్పరిపరివింతలవలపులు, నెఱయంగాఁ జూపి సురత నీరధి ముంచెన్ 159

వ. ఇట్లు చెలంగి. 160

చ. కురు సురతక్రియాం ప్రణయకోపమతిం త్యజ పూర్వసంగమం
పరిచిను దేహిగాఢభుజబంధనమంగజశాస్త్రవాసనాం
స్మర దద ఖండనం ఘటయ పామవ మారశరాన్నఖక్షతం
విరచయ యంచుఁ బల్కుఋను వేడ్కఁ పచింతురు జారదంపతుల్. 161

వ. ఇట్లన్యోన్యసరససల్లాపంబుల నెడతెగని మోహాతిరేకంబున సంఫుల్లహల్లకభల్లమల్ల యుద్ధమహోద్ధతసన్నద్ధబుద్ధిని సరకట్లం బెనంగి యుల్లసిల్లి కరంబులు కరంబుల నురంబు నురంబున ముఖంబు ముఖంబున నూరువు లూరువులం గీలు కొల్పికొని నిద్రించు సమయంబున. 162

చ వనితయుం నిద్ర లేచి తెలవాఱెను లెమ్మని జారులే ని
వనుదిన మిట్లు రాత్రిసమయంబున వచ్చి యనంగసంగరం
బున నను డాయు మంచు నెరమోహముతో వినుతింప మంచి దం
చను వచియించి వేడ్కఁ పడుచుం జతురావ్వాయుఁ డేగె నెంతయున్. 163

తే. ఏగి సంధ్యాద్యనుష్ఠాన మెలమిఁదీర్చి, పురములో రచ్చరావులఁ బ్రొద్దుపుచ్చి
యస్తమయము సమీపమా నంత నేటి, కేగి మజ్జనమాడి యిశేచ్ఛతోడ 164

క. అతిసరం బార్ద్రాంశుక, వక్షయ కరపాత్ర మమరఁ నతఁ డప్పురిలో
భిక్షాందేహి యటంచు న, పేక్షం బ్రతిగృహముఁ దిరిగి భిక్షం బెత్తున్. 165

తే ఎత్తితెచ్చిన భిక్షాన్న మెల్లఁ జల్ల, శాకమిడునింట భుజియించి సకలవైశ్య
జాల యాచితలబ్ధతాంబూలచర్వ, ణోన్మశోణిమ మోమున నొఱపు నెఱప. 166

క మనుజులు నిద్రాశయులై. యొనరినతఱి నాల్గుదిక్కు లొగిఁ జూచుచు వే
చని భాషిణియింటికి ముద, మున. జతురుఁడు నిచ్చదాని మెచ్చుటఁ దీర్చున్. 167

వ. ఇట్లు ప్రతిదినంబున నతండు భాషిణీయోషాభిప్రాయంబు దీర్చునంత 168

మ. ఉపాంతహాకారితమాధిమానవ జనవ్యాపారోపభూజృంభమా
ణపాపంతీవ్వలనంబు శీతపవమానస్పర్శరోమోద్గమా

ఏహానాంగాఖిలజంతుసంఘము హిమవ్రాతంబుచే నొందమి
మ్మహిమీఁదం బొడసూపె నెయ్యెడల హేమంతంబు దుర్దాంతమై. 169

సీ. సకలదిక్ప్రాప్తబకసితీకృతములు బహుళనిద్రాముద్రపంకజములు
నిబిడవర్తితమహానీహారకణములు శీతలోత్తరజాతవాతతతులు
వర్ధితనిర్ధూమవహ్నిహసంతులు కైరవవికసనకారణములుఁ
దాలవృంతవిహారకేళిదారుణములు యామినీసముదయాయామదములు

తే. సరసమృగమద మేచకాగురుసుగంధ, బంధురశ్రీకుచద్వంద్వబాధయుక్తి
చకితపురుషావళీశీతసాధ్వసములు, భాసురము లయ్యె హేమంతవాసరములు 170

ఉ. శాంతములయ్యె నెండలు నిశాంతములయ్యె వధూకుచంబుల
త్యంతము వాఁడి వేఁడిమికిఁ దాంతములయ్యెఁ బయోజము ల్హిమా
క్రాంతములయ్యె వాతెఱలు కాంతములయ్యె మహోష్ణవస్తులా
శాంతములయ్యెఁ దావులు నిశాంతములన్ హిమవారివారికిన్. 171

తే. అట్టి హేమంతకాలంబునందు నొక్క, నాఁడు చతురుండు భాషిణితోడఁగూడి
రాత్రిఁ బరిపరిరీతుల రసికవృత్తి, సురతకేళుల నైపుణిఁ జూపు నపుడు 172

చ. నెలవునఁ జందరశ్మిని గనిష్ఠకుటుంబిని లేనిపోనివా
దులఁ బగడించు చిత్వాడల దోఁచిన ప్రాఁచిన చింతనొంద యూ
ర్పు లేనయ దైవమా యనుచు. బొక్కుచు నెవ్వరు బల్కరించుఁ దే
కెలుఁగున భాషిణీయుఁ బతి యంటికి వచ్చె నతండు ఖిన్నుఁడై. 173

తే. వచ్చి యచ్చంద్రరశ్మి తావాకిటికడ, నిలిచి తనయగ్రమహిషిని బిలువఁగానె
గుండె ఝల్లని చతురుండు కొంకుచుండ, నతని నెట్లింతి యిలువెళ్ల ననుపవలయుం.

క. ఇది తెలిసిన నృపునెనయుం, బది నని రాయంచ వలుక భామామణి నా
కది తెలియ దెటుల నని పెను, విదితముగాఁ దెలుపు మనిన విహగం బనియెన్.175

తే. అటుల నిజపతి తనుఁ బిల్వ విటుని కేలు, పట్టి తోడ్తెచ్చి భాషిణీ పద్మగంధి
తలుపుఁ దెఱచుచు సామూల నిలిపి వాని, నాత్మనాథుని కెదురుగా నరిగియపుడు

ఉ. నెయ్యము మీఱఁగాఁ జరణనీరజము ల్తలసోఁక మ్రొక్కి వే
డ్కయ్యెడఁ బల్లవింప హృదయంబున భాషిణి యాత్మ నాయకున్
శయ్యకుఁ దార్చి దివ్వె లిరుచక్కి వెలుంగ ముసుంగు వెట్టి నే
డెయ్యెడకైన నేగవె చెలీ యని పక్క పరుండెఁ దిన్నగన్ 177

చ. అనువచనంబు దన్ను నొకయన్యగృహంబున కేగ మంచుఁ బ
ల్కనదని యాత్మ నెంచి పడిగేహము వెల్వడి యా విటుండు పో

యినతరువాత భాషిణి నిజేశునిదగ్గఱఁ బండసైఁపకం
గొనకొనలేనివాడు లొనగూర్చి చరించెను వేగునంతకున్. 178

క. జారులపై నాసక్తులు, నారుల కున్నటుల నాత్మనాయకులపయిం
గోరిక లున్నవె యని ఖగ, మారయ వచియించుతతి నిశాంతంబైనన్. 179

మ. కని హేమావతి దానిమెచ్చుచు సమగ్రస్వర్ణసౌధాంతరం
బున నక్షీణనిజాళివాగ్విలసులన్ బొల్పొందు నుయ్యాలపై
ఘనతం జేరి వసుంధరాధిపతి యోగప్రాప్తిఖుప్రాంతమా
దనుకం గుంది తమిస్రమాట కెదమోదం బంది యాపమ్మటన్ 180

సీ. సకటాక్షదీప్తికాంచనరత్న తాటంక ధగధగల్ చెక్కిళ్లు దలఁగఁ ద్రోయ
సకపోలకాంతి మౌక్తిక హారవల్లికా చకచకల్సాంద్ర చంద్రికలుగాయ
నవలయధ్వని హేమనప్తకింకిణీ ఘణఘణల్ శ్రుతి కౌతుకముగ మ్రోయ
నస్థానకసుగంధసారసదళదామ ఘుమఘుమ ఘ్రాణోత్సవముగఁ జేయఁ

తే. గళుకుపనిచిల్కవగలేత తళుకు లొలుకు, జాళువాకమ్మి సరిగంచు చలువవలువ
థళథళ ల్లాజిపువ్వు మొత్తములు గురియ, నంచకడఁ జేరి సాతానిమించుబోఁడి.

క. చేరిన హేమావతి ముఖ, మారసి నెఱజాణ వౌదు వనుదినము మెయి
స్వేచ్ఛాక ఖగ గుల్కఁగ శృం, గారింపఁగ ననుచు ముదము గల్పించి యనెన్.

పండ్రెండవరాత్రికథ.

చ. మనవి పరాకుమాని విను మానిని ఘూనికమై కళింగభూ
మిని నీరి కాస్పదంబు జనమేజయుఁ డేలు సుగంధబంధురం
బనుపుర ముల్లసిల్లుమణిహర్మ్యవినూతనకేతనచ్ఛటా
జనితసువాతధూతసురసాలపతత్సుమధౌతవీథియై 183

శా. ఆం దుండున్ ఘనసిత్రిపుండ్రమును గామాతుల్జడల్ కాషపా
లందెక్ దండము కావివస్త్రములు రుద్రాక్షల్ దువాళించు కా
లందెల్పాదుకలు న్మృగాజినము బెత్తం బొప్ప నంసారియో
గీంద్రుం డొక్కఁడు కూద్రుఁ డీశపదభక్త్యేకాగ్రచిత్తాబ్జుఁడై. 184

వ. అతండు పృథివ్యప్తేజోవాయ్వాకాశంబు లను పంచభూతంబులును, త్వక్చక్షుశ్శ్రో
త్రజిహ్వాఘ్రాణంబు లనుజ్ఞానేంద్రియంబులును, వాక్పాణిపాదపాయూపస్థలను
కర్మేంద్రియంబులును, శబ్దస్పర్శరూపరసగంధంబులనువిషయేంద్రియంబులును
మనోబుద్ధిచిత్తాహంకారంబులను నంతఃకరణచతుష్టయంబును, జీవునితోఁ గూడి
పంచవింశతితత్త్వంబులను వవియొఱింగి యమనియమాసనప్రాణాయామప్రత్యా

హార ధ్యాన ధారణ సమాధు లనంబరగు నష్టాంగయోగంబులఁ జతురుండై కమల యోగబ్రహ్మగారుడ సుఖ వీరకూర్మ సిద్ధానంత కుక్కుటాసనంబులనిశ్చలతనిలిచి రేచక పూరక కుంభకంబులను, బ్రాణాపాన వ్యానోదానసమానంబు లను ప్రధానవాయువులను, నాగ కూర్మ కృకర దేవదత్తధనంజయంబు లనునుపవాయువులను స్వాధీనత నొందించి యిడాపింగళసుషుమ్నా మార్గంబులను, నున్మనిమనోన్మనులను నాదబిందుకళలను, సాంఖ్యతారకామనస్కంబులను, మంత్రహర లయ రాజయోగంబులను, మూలాధార స్వాధిష్ఠానమణిపూరకానాహత విశుద్ధాజ్ఞా సహస్రారంబు లను చక్రంబులను దెలియనేర్చి యాత్మాంతరాత్మ పరమాత్మజ్ఞానాత్మ స్వరూపంబు లెఱింగి సత్పురుషుల నాశ్రయించియుఁబత్సల లబ్ధిఁ గానక కేవలంబు శైవమతధురంధరుండై యుండెనంతట 185

క ఆరాధ్యుఁడు తమవంశా, చారమునకు గురుమహాత్వ సత్తముఁడు ప్రియం
బారఁగ నతనికిఁ బెట్టిన, పేరును శివదత్తుఁడం(డ్రు) బిసరుహగంధీ 186

తే సంతతమ్మును జంగమార్చనలు సల్పిఁ, భౌమవారంబునను వీరభద్రుపళ్లె
రంబునిడి వారిపాదతీర్థమున భుక్త, శేషమునఁ దృప్తిఁబొందుచుఁ జెలఁగు నతఁడు.

సీ. అయ్యావళీ ముఖ్యమైతనరారెడు మిండజంగంబులు మెఱసి నడువ
గౌరఘేమల్లప్పగంగకు ననుకంచి కాపళ్లవారును గలసి చనఁగ
గుమ్మెత (క)న్నెర ల్గూడి వాయించుచు బైరవజోగి వెంబడిసె కదల
బసనగంటలు బృహత్పటుశంఖములు మ్రోయ శివరాత్రి జంగాలు చేరికొలువ

తే లశునతిలపిష్టచూర్ణభాగశనమిసిమి, యుల్లిపచ్చళ్లు పుంిదోసె లూరుబిండ్లు
మూటజోలలు చిటిగాళ్లు మ్రోసిలేగ, నాత డేఁటేట శ్రీశైల మగిగి పచ్చు. 188

తే. వీరశైవంబు ముదిరి యేవేళనైన, హరహర శివా మహాదేవ యనుచుఁ బల్కు
పలుకు నేకాని యితరసంభాషణంబు, లాడఁడెన్నఁడుఁ బెండ్లాముతోడనైన. 189

క ఆతనికి విశాలయనం, గాఁదరుణి యొకర్తు దవరుఁగమ్మవిరిలకో
రీతురకరాతులాయము, లోతేజీరతన మనుచులోకులు పొగడన్. 190

క. దానివిలాసపువదనము, దానిచొకాటంపుగబ్బి తళుకులగుబ్బల్
దానిపసమించుదేహము, మానవతీపొగడ శక్యమా విధి కైనన్ 191

సీ. నీలాల రుచినవ్వు నెఱివేశిమొత్తమ్ముత్తమ్ములనిరసించఁదగుమొగంబు
గంబూరభుగభుగ ల్గలపించు నునుఁ బల్కు పల్కుదు రాణులపసను మించు
మించులనిర్జించు మెయితీవపొంకంబు కంబుసోయగముల గళిమఁమారు
మారుగుడారము ల్మానినిగుబ్బలు బలుదీవి నగు నితంబంబుమహిమ

తే. హిమమయూఖాస్యయూరులయేపుతెగడు
గడుసు రంభలసొగసు జంఘలుజయించు
నించు విలుకానిశరధుల నేణనయన
యనఘ పదములు కెంజివుళ్ల పహసించు. 192

చిపురా వాతెఱ నల్లని, కవురా నునుసోఁగ వెండ్రుకలు పత్తడిమేల్
సవురా దేహము ముద్దుల, దవురా యని జనులుపొగడ నాబిడ యమరున్. 193

తే. దానిసెమ్మేను మెఱుఁగు దాఁ బూనఁగడఁగి
పుత్తడి వెలంది చిదపలై ముద్ర వేసి
యొఱసియొట్టంబు వడికాఁగి నెఱయఁజిమిడి
కఱఁగి నీరయిపోవును గలువకంటి 194

ఉ. సారసమానవీనఘృణి సంపద కాంచును నెమ్మొగంబు కా
సారసమానవిభ్రమము సారె జయించును నాభియుర్ సుధా
సారసమానమాధురిని జాల గహించును మోవి చంద్రికా
సారసమానహృద్యరుచి సంతతి మించును గాంతహాసముల్. 195

శా. పున్నాగంబును గెల్వఁజాలు రుచిరాంభోజాస్య వేణీరుచు
ల్పున్నాగంబును నవ్వనోపు నెఱయర్ గోలాక్షియానంబులుం
బున్నాగంబును గేరిమీఱి మెఱయుం బూఁబోఁడినూగారుడాల్
బున్నాగంబును మించు నాభిచెలువంబుర్ సారెవర్ణింపఁగన్ 196

క ఆతనుజయధర్మలీలా, హితవృత్తిర్ గన్బొమలు రహించె నచ్చుఁదా
నతనుజ యదర్మలీలా, హితవృత్తి రహించి మించు నింతికుచంబుల్. 197

చ. అని పతిభక్తిమీరక దివంతముదాఁకను సేవఁజేసియిం
పొదవఁగ నారగించి వసనోత్తమభూషణపుష్పగంధసం
పదలను దేఁ కేలుప్రియభర్తను సిబ్బెపుగబ్బిగుబ్బలర్
గదియఁగఁ గౌఁగిలింపఁ జనఁగాఁగని కోపవిఘూర్ణితాత్ముఁడై. 198

క శివదత్తుఁడు హరిహగయని, యవ్వఁకిఁబో రంకులాడి యని తను ద్రొబ్బం
గవయసుదిగనుకసాళలఁ, దివురు ప్రతికతివ మోహదీక్ష చెలంగన్. 199

సీ. పదను లొత్తెదనంచుఁ బతిజంఘికలు దన తొడలపైవ్రేసికో మిడిసిపడును
నడుము పట్టెద నంచు నాథునిచిఱుతొడ ల్పుడికినఁజేయని పొరలునవల
నుపటర్హా మెగఁద్రోయ నుంకించి మోముపై మోముఁజేర్చినఁజూచి ముదుగులాడు
వ్రేశ్లెటికెలుదీయ వెనసొత్తి హస్తంబు కుచములపైవ్రేసిపొవినఁదిట్టు

తే. బక్కలోఁ జేరి కాఁగిటఁ జిక్కఁ బట్టి
కులుకుగుబ్బల సెద ఱొమ్ము గ్రుమ్మి క్రుమ్మి
రతిబలాత్కారమునఁ జేయ ధృతి వహించు
ప్రేయసిని జూచి రోయుచుఁ దోయు నతఁడు 201

క. ఈలాగు నిచ్చ నిచ్చలు, వాలుగు టెక్కెంబుఁ బూను వానిదురంబుల్
లీల నొనరింపఁ జూచు వి, శాలను చీ రంకులాడి చను మని తిట్టున్. 202

తే. అతఁడుపరసౌఖ్యము నెకోరి యూసఁబొందఁ, డిహమునం దుచ్ఛసౌఖ్యాప్తి కింతయైన
తాలి కిడునట్టి గిలిగింత లైతనర్చఁ, గాని ప్రియురాలిచేష్టలు గలవ వతని. 203

వ. మఱియును 204

సీ. ఎడలేక కవ గూడి యెప్పుడు రతిసల్పు వారివైఖరుల కేకారఁ దొడఁగు
సర్యాటములు గల్గు జంపతీక్రీడకుఁ గెరలి వేమాఱు గ్రుక్కిళ్ళు మ్రింగు
గంధర్వ కేళులఁ బొందుసతీపతు లాసక్తికిని భావమందుఁ గుందు
సురతఖేలనవధూవరుల మైత్రికిమాన సమున నిట్టూర్పులు సల్పి పొక్కు

తే. విరి లకోరీ దుసేదారి దురముఁగోరి, మీరి పోరాడు సుకుమారమిథునతతుల
వైభవముఁగాంచి హాయంచు వడిఁ దపించు, సంగమవిహీనయైన యాజలజనయన.

తే. కుడువఁ గట్టను దొడుగను ముడువఁ బుడమి, నెంతగలిగినఁ బ్రాయంపుటింతులకును
గ్రామ్యధర్మంబు లేకున్నఁ గలుగు దుఃఖ, మెంతని వచింపవచ్చునో దంతిగమన.

తే. వినుము నానావిధంబుల దినము దినము
రాత్రి రమణుని గదియఁబో రంకులాడి
పోవె యని త్రోయ గుబ్బలఁ బొందు పైఁట
చెరఁగు బఱుచుకఁ బండు నుస్సురు మటంచు. 207

ఉ. మిన్నక యిట్లు భర్త తనమీఁద విరాళి వహింపకున్న యా
కన్నియ చూచి యీముదిబికారునితోఁ బని యేమి నా కటం
చు న్నిరసించుఁ బంచశరసుందరరూపుల జారవీరులం
గ్రొన్నన వింటివాని మొనకుం గదియించెద నంచు నెంచుచున్. 208

క. వేవిన శివదత్తునకును, సేవలు సేయుటలు మాని చిత్తం బలరన్
భావజనిభు లగుజారుల, త్రోవలు గనుచుండె విరహదోహళ కాంక్షన్. 209

చ. చికిలి విభూతిరేఖ జిగిఁజిక్కఁడు కమ్మలకాంతిఁ జోక హా
టకమణిభూషణంబులమిటారపుఁ డెక్కులమూఁక వాసనా
ధికసుమగంధసంపదల తేటగుసిస్తులవీఁక యొప్పఁగా
నకట విశాలసామసఖ హర్షములోఁ జరియింపు చుండఁగన్. 210

క. అంతట నితాంతహర్ష, స్వాంతయుతద్యూత జనరవక్షుభితవాగ్
ధ్వాంతిశ్రుతియై నగర, ప్రాంతంబునఁ గోడి పదువు పందెము సాఁగెన్. 211
తే. కావి ప్రాఁతలు దారాలు కట్టుముళ్లు, ముష్టులును నీళ్లముంతలు మూఁకలును
గత్తులపొదుల్లు మంత్రము ల్కట్టుపసరు, లెనయ వచ్చిరి పందెగా ళ్లేపురేఁగి.
తే. డేగ సౌమిలి పింగళి కోడి డేగకాకి, వన్నెలైదింటి కిరులండు వన్నెలందు
రాజ్యభోజనగమననిద్రామరణము, లను విచారించి యుపజాతులను వచించి. 213
సీ. పట్టెజుట్టుది మైలపుట్టమిట్టుది గూబ బిలుకజుట్టుది మూఁగ బిట్టుకోడి
పట్టుమార్పుది యర జుట్టుది బోరది బూడిదెవన్నెది పొడది సెల్లు
కాలుది గుజ్జుది గాజులగాడునో చలది పండెల్లిది గద్దెకోళు
దెబ్బనిదురగలి దీకెలదారెము నల్లది కొప్పుది తెల్లయురగ
తే. పిల్లవేళ్లది మొద్దుది నల్లయురగ, లనఁగఁ దగుకత్తికా ల్పంజు లందులోనఁ
బసపుపావల్లు కాలందె లెసఁగునట్లు, రావిరేకలు బిరుదులు రివి గలుగు. 214
సీ. గరుడండు శరభంబు కంచుడమారము రణభేరి కార్చిచ్చు జాతిబొమ్మ
రాముబాణము మిత్తి రాహుత్తి పిడుగు హనుమ్వీరుండు పుంజుల వేరువిత్తు
గండగత్తెర గుండె గాలంబు మాష్టీఁడు పట్టభద్రుఁడు బెట్టి భైరవుండు
కత్తులపొది సింహ గాలి బేతాలుండు పసులపాతర పాదరసము చిలుకు
తే. టమ్ము సుడిగాలి చక్రంబు నలజడదరి
శూలము పిరంగి వెలినక్క సాలువంబు
కాళరాత్ర్యంతకుఁడు పందెగాండ్రు మెచ్చు
లశేడు పేరులపుంజులఁ గొని ముగించి. 215
చ. చొరఁబడి కాంచి ప్రాఁతలును చుట్టియుఁ గత్తులు వ్రేసి సందిటం
బెరయఁగఁ బట్టి చెక్కు గఱపించి గి రేర్పడ గీచి నిల్చి కొ
క్కెరయఁగఁ జూచి పందియపు టెంకువ దిద్దుచుఁ జిక్కె వేసి స
ళ్లిరి మరిపో యటంచును ఖళీవెళిపుంజులు దన్నులాడఁగన్. 216
క. కృకలాశువులం బుట్టిన, కకపికలా దడచుచుండఁ గాలఙ్కరణో
ద్వికడను నిలిచిన శకసా, మశు నొకనాయకునిఁ జూచి మానిని మెచ్చెన్. 217
ఉ. మెచ్చినయంతలోఁ జిగురుమే లడిదంబు బిరాన దూసి బల్
పచ్చనివింటిబోయ చెలిపైఁ బడి నిబ్బరపుబ్బుసిబ్బెపు
న్నచ్చగలట్టి గుబ్బకవ నాఁటఁగ చిక్కనఁ గ్రమ్మిక్రమ్మి తా
నచ్చుగఁ జేర్చి యార్చె హరిణాక్షిమనంబు గలంగ సెంతయున్ 218

తే. అపుడు తనుదాని తెలుసుక యబ్బనయన, కులుకు గుబ్బలఁ జిన్నారి కోట్ల రవికె
విగలఁ బోకము డూడిపోఁ జేర్మి తోడ, శకునిఁ జూచుచుఁ దనయింటిచక్కి నిలిచి.

చ. అతఁ డొకనీటికాల్వకడ కంతట వే చనితామ్రచూడ కో
ణితయుతహస్తముల్ గడుగుచేర్పున నుండఁగ వానిచెంతకుం
గుతుక మెలర్పఁగాఁ జని శకుం గని కోమలి కొంతుపాటుతోఁ
గొతుకుచుఁ బల్కె నొంటి నిటు గూడినె రాఁదనవంటిదానికిన్. 220

క. అని నీళ్లఁ గాళ్ళు గడుగుచుఁ, జనఁ గాంచి నమ్మ చెల్ల సరె తడవాయెం
గన నెవ్వారును లేరని, ఘనకుంతల పల్కుచుండఁగా శకుఁడంతన్. 221

క. ఇంతీ యెవ్వరు లేరని, గొం లేటికిఁ జేసె దవరు గొనిపోయెదరే
యెంతపనివచ్చినను నిదె, చెంతనె యున్నాఁడ భీతిఁ జెందకు మనన్. 222

చ. విని చిఱునవ్వు నవ్వి భువి వింతలు పో మగవాండ్రు నీగతిం
బనుపడి యొంటి నుండఁగని పల్కుట న్యాయమె యంచుఁ బల్కని
పనుదిన మెందు నుందు వెవరైనను వచ్చెద రేల చెప్పుమా
ననవిలుకానివంటి నెఱనాయక యంచు విశాల వేఁడినన్. 223

క. నేనుండు దెపుడు మాహురి, లోన న్నాపేరు శకుఁడు లోలాయతనే
త్రా నారుల మానసములు, పూని కనుంగొనెడు బుద్ధి భూమిఁ జరింతున్ 224

వ. అని చెప్పి నవ్వుచు వెండియు నిట్లనియె 225

క. ఈవీట నొండుచిత్రము, గావించెడిపాటిదానిఁ గన మీవఱకున్
నీకై తె జాణ వౌదువు, గావోలు న్మాట లటులఁ గావినఁబడియెన్. 226

క. అదిగాక నిన్నుఁ జూచిన, మొదలున్ మదనాస్త్రతతుల మొనఁబడితి ననుం
గదియించి గబ్బిగుబ్బల, పొదుగున నీడేర్పు రతులఁ బొసఁగించి సఖి. 227

తే. అనిన విని యావిశాల యహారా యటనుచు, మెచ్చి తనమదిలోఁ గల మేలెమెల్ల
దెలిసితివి జాణ వౌదని పలికి యతని, నెమ్ము నాయింటి కిపు డని నెమ్మి మీఱ 228

క. త్వరితగతిం దనయింటికిఁ, దిరిగి తిరిగి చూచుకొనుచుఁ దెరవయు జనెనా
సరణిని వడి శకుఁ డాబిడ, శరణమునకుఁ జనియె వేడ్క సఫలతఁ బొందన్ 229

ఇద్దఱీరీతి నింటిలోఁ కేఁగినప్డు, డొంటిపాటయ్యె శివదత్తుఁ డింటలేని
కతన నని పొంగి యన్యోన్యకాంక్షలూర, సురతకేళికిఁ జెలరేఁగి చొచ్చి హెచ్చి.

చ. అలసటలేక సవ్యగుణ మందక తగ్గక తొట్రుపాటునం
గలఁగక ప్రాలుమాలక వికారము బొందక యాలసించకం
దొలఁగక నిద్రముఖ్యగొని తూలక సిద్ధఱు నేకకాంక్షతోఁ
దలిరుకటారివానిబెడిదంపుదురం బొనరించి రంతయున్. 231

చ. లకుముకులట్ల సర్పములలాగునఁ గుక్కుటజాతిచాడ్పునం
బికములలీలఁ బావురపుబిట్టలతీరునఁ బెట్లవీఁక ధే
నుకముల వైఖరిం గప్పులసూఁకుడు భంగిని భైరవాశ్వయు
గ్మకములరీతి సింహములకైవడిఁ బోరి రసూనచాతురిన్. 232

తే. అటులఁ దమిదీర నుండెడి యాస్థలోడ
ముచ్చటలుఁ దీర నిరువురు మొనసి పెనఁగు
వేళ శివదత్తుఁ డింటికి వేగ వచ్చి
చూచె నాశ్చర్యకోపవిస్ఫురితుఁ డగుచు 233

వ. ఇత్తెఱంగున. 234

క. ఘూర్ణించి కనులనిప్పుల, వర్షంబులు గురియఁ జూచు వల్లభునకు నా
ఘర్షిణి యప్ప డేవిధమున, హర్షము గావింప వలయు నని యడుగుటయున్ 235

తే. హంసకులసార్వభౌమ నీ వనుదినంబు, కథకుఁ గథ కిట్లు నన్నడుగంగ నేల
చెప్పు మేలాగు హర్షంబుఁ జేసె మగని, ననిన హేమావతిని జూచి హంసయనియె.

క. విను మటుల మగఁడు కోపము, పెనఁగొని ఘూర్జించి పలుక భీతిల్లక యా
వనజదళాకారవిలో, చన ధైర్యము చెదరనీకఁ జతురత ననియెన్. 237

క. మరుకేళిఁ గవయ కవ్వలి, కరుగవె చీ రంకులాడి యని నను నిచ్చల్
నిరసింతువు సోఁగిన గన, నరకా నీవాకె తాఁకె నాకుం జూడన్. 238

చ. పలుమఱు రంకులాడి యని పల్కెదు నీవచనం బమోఘమై
చెలఁగొని తాఁకె సిద్ధుఁడవు నీమహిమం బదియేల వ్యర్థమై
తొలఁగు నటంచుఁ బల్కు చెలి దూరిన నాత్మతపోవిభూతిచేఁ
దలఁకొను వాక్యసిద్ధికి ముదంబు గొనెన్ శివదత్తుఁ డెంతయున్ 239

చ. అటుల నిజాధినాథుఁడవు డాత్మమహత్త్వగుణోపలబ్ధికు
త్కట ముగు మోదమందఁ గను గామినిఁ జూచి ననుం బతివ్రతా
పటిమ వహించు మంచు బహుభాషల బల్కుము పల్కుచున్న నీ
కిట ఘటియింతు హత్య తను వేటికి నేఁటికి నింప వచ్చినన్. 240

తే. ఆపెడు పతివాక్యమునకు స్త్రీహత్యకులికి, తనదువాక్సిద్ధికిని నద్భుతంబుఁ జెంది
నీవిఁక మహాపతివ్రతాభావమహిమ, వెలయవే యనియోగి దీవించెఁ బ్రీతి. 241

క. అటువలె దీవించుచు నె,ప్పటియట్లనె వేఱులేనిపక్షంబున న
జ్జటిలుండుండెను జెలియును, బటుముదమున మెలఁగుచుండెఁ బడఁతుక వింటే.

క. ఆరీతి మహోపాయము, చేరిచిన జ్జారుఁ గవయ జెలఁగొను మన నా
దార జగజంత యని తెల, వారుటఁ గనిభామ కేళి వసతికిఁ జనియెన్. 243

వ. అని ప్రత్యుత్పన్నమతిచెప్పిన విని హర్షంబునొంది నలుండు దరువాతివృత్తాంతంబాన తిమ్మని ప్రార్థించిన. 244

మ. నిరవద్యస్వయశోవినిర్జిత మహాసీహారసీహారభూ
ధరపుత్రీశ్వర కావ్యగోత్రవిధికాంతా గౌరవా గౌరవా
కరమందార పటీర శంకర పతాకాతారకా తారరా
డరవిందోద్భవవాహ పక్ష్యతిథిపాకాహార కాహారపా 245

అనులోమవిలోమకందము. రామానుజరాజసుత ర
మామరసుమరాగకర సుమాకర సమతా
రామ సరకమాసుర కగ
రామ సురమమారతనుజ రాజసుమారా 246

తోటకవృత్తము. వారణ వారిణ వారణరక్షా
సారస సారస సారసపక్షా
శారద శారద శారద కీర్తీ
హారిమ హారిమ హారిమమూర్తీ 247

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యసగోత్ర పవిత్రాయ్యలరాజాన్వయసుధావార్ధిపూర్ణిమా చంద్ర నిస్సహాయకవిత్వనిర్మాణచాతుర్యని స్తంద్ర శ్రీరామనామపా రాయణనారాయణామాత్యప్రణీతం బైనహంసవింశతి యనుమహాప్రబంధమునందుఁ దృతీయాశ్వాసము.

శ్రీ ర స్తు.

హంసవింశతి

చతుర్థాశ్వాసము.

పదుమూఁడవరాత్రికథ.

రాజితజితవారిధి
వారిధితనయాంశజాతవసుధాపుత్రీ
హారి స్తన కుంకుమఘన
సారమృగీమదసుగంధచర్చితవక్షా 1

వ అవధరింపుము ప్రత్యుత్పన్నమతి నలునకిట్లనియె నట్లుప్రభాతకాలంబుఁగావచ్చినఁ
గనుంగొని. 2

క చిగురాకుబోఁడి యప్పుడు, మగరాజిగిరాయిడించు మందిరభూమిన్
బగరాజిల్లెడు తొగరా,జగరాతికి నది రసించు సాయంబైనన్. 3

క. కని జలకమాడి సొమ్ములుఁ, దనరంగ నలంకరించి తరలేక్షణరా
ట్తనయునిపై మోహంబునఁ, జనఁగా రాయంచ చూచి సఖితో ననియెన్. 4

తే. అక్కరుచిఁగల్గు చక్కెర లానవాలు, పెట్టెదవె యొక్కగాథఁ జెప్పెదను వేడ్క
నది నవీనప్రవాళరాకాధరోష్ఠి, వినిన నొక్కింతచేర్పు నీ కెనయు సుమ్మి. 5

క. అనవిని చిలుక వ్వాలయం, బని చెలువులకథలు చెప్పి పార్థివుఁ జేరం
జననీయ వైనఁ జెప్పుము, వినియెద నన సతికి హంసవిభుఁడిట్లనియెన్. 6

తే. పూర్వమున బ్రహ్మసభకు నేఁ బోయి కొంత
కాలమందుండి యజుఁ డంపకంబు నేయ
మానససరంబునకు వచ్చిమామకీన
కులజాలను గాంచి భువిఁ జూచుకోర్కి బొడమి. 7

సీ. హిమవన్నిషధమేరుహేమకూటాస్తోద యద్రోణమలయవింధ్యాద్రికూట
మాల్యవద్గంధర శైవాల గంధమా దనసహ్యాపారియాత్రకసువేల

ఋషభ మతిత శృంగ ఋశ్యమూక మహేంద్ర సోమాన గోశృంగ చంద్రవృషభ
శాలేయ సుశిరబిజ మతంగ కైలాస, శతకేతు భృగునీల చక్రవాళ ?
తే. కనకమేఘాంశుమత్పుష్పగరుడభద్ర, చిత్రకూట సుదర్శన శేషసింహ
రోహణ శ్రీగిరిక్రౌంచ రుద్ర మత్స్య, సూర్యరోహణముగిరు లూచియంత 8
సీ. కోరింద నలతుమ్మ గోటికె కోడారయ వెణుతు రూపంగ దంతి వెఱ్ఱినిమ్మ
చిటిగార సుంపిరి చీ కెఱ్ఱదుమ్మయుఁ దెల్లదుమ్మల్లింద కళ్లితొట్టి
జమ్మి బలుసు గార చండ్ర పఠికి తెల వుప్పిగొద్దుగ జిడ్డు బుడ్డతుమ్మ
కలివిరి గుండ్రయు గచ్చ పెన్నంగయు దుడ్డుమంగయు భూతతొట్రుకోవె
తే. మాడ్పు చిటికొక్కిసికాయ మండ్ర తొఱ్ఱ, వెలఁగ వాకుడు పల్లేరు ములకవేఁప
నగిరె నీర్గొబ్బి మొదలుగా జగతిగల్లు, కంప లన్నియుఁ వేవేగ గడచి కడచి. 9
సీసమాలిక. జిల్లేడు వెంపలి జిడ్డువెంపలి పైఁడి తంగేడు తంగేడి తగిడి నుస్తె
ములువెంపలి ములుస్తె గలిజేరు గుంటగర్జెరును దంతిబందారి నేల
తంగేడు మెట్ట బందారి దుండుగ బ్రహ్మదండి భూతులసెఱ్ఱదొండి చల్ల
పిల్లిమాడు వు చార పిల్లడ్గు చిత్రమూలము నల్లతీఁగె కోలాకు పొన్న
ముయ్యాకు పొన్నయు మొగబీర తుత్తెర బంకదుత్తెర హంసపాది గంటె
కామ జిలుగుమెట్టదామర వెఱ్ఱిసె నగ జంబిరము కాచి నల్లకాచి
శ్రీతులసియు సంబరేణు నేలుసిరి కేశ్వరి నేలవే మూటి చల్లగడ్డ
సహదేవి జుట్టుప చరిపిండి చిటిముటి పెన్నేరు విషబొద్దిపిండి దొండ
సెనుటాయి గొరిమిడి నీరుబచ్చలి ప్రబ్బి వేరు గన్నేరాఁడు బీరనేతి
బీరపేరా ముట్టి పీచరములు గొలి మిడి చేదుపొట్ల యుమ్మెత్త తిప్ప
తీఁగె విష్ణుక్రాంత తీం డ్రెఱ్ఱ చిత్రమూ, లము దొండతీఁగె ముల్లంగి గొల్ల
జీడెద్దు మట్టెకు చేగొద్ద చంద్రకాం, తెఱ్ఱనియబ్బెంద యెఱ్ఱతుమ్మి
కుప్పి సూర్యక్రాంత ముప్పుడు నరవందు గాడిదెకడపర కన్నెకొమర
నల్లగెంటెనవూరి తెల్లగెంటెన యుత్త రేణు గుబ్బిర సంబరేణు బండి
గురిగింజ గురువింద తురతపత్రియుఁ బత్తి తిలదిడ చబ్బంద నులియచీకె
వెలగ విషమదారి వెఱ్ఱికుందెన మంచికుందెన కలబంద గువ్వగుత్తి
మామెనయును నేలమామెన యటకమా మిడి దూల గోవెల మేఁకమేయు
తే. నాకు నల్లేరు నులిజము డాకుఁ జెనుడు
నేలతటక సింజెయుఁ గోలచెముడు
బొంతచెము డుల్లియును, సదా ముష్టి మొదలు
గాఁ గలుగునట్టి చిఱుచెట్లఁ గాంచి యంత, 10

సీసమాలిక. రావి మామిడికొండరావి మేడియు బ్రహ్మ మేడియు జీడిమామిడియుఁ జింత
పులిచింత మోదుగ ములు మోదుగును వెల్గ పుల్లవెలఁగ వెట్టిబిల్ల చిల్ల
బూరుగ కలుగొట్లు భూతపాసిరి కుక్క బూరుగ చిట్టిగొట్టి భూతనెంద
నేరేడు మఱి యల్లనేరేడు పాదిరి తడగూబ తడబేఁకు కడపబట్ట
కడపకొడిశ పాలకొడి శెట్టిలొద్దుగు చిరిబేఁకు లొద్దుగు జీడిపాల
కలు జువ్వి వావిలి గంధవావిలి యేరు మద్ది మద్దియును నేలొద్దియొద్ది
తెల్లకాంచనము తుందిల మెట్టకాంచన ముష్టి తెల్లుప్పి నీరుప్పి యిప్ప
తాండ్రచందన మేపి దాసాన మెత్రదా సానము బందుగ జారజేన
మత్రివిరిగి తొండ్లి మత్రతూ కిచ్చెడ పెద్దవిరిగి పక్కి గద్దనెల్లి
కాకితూ కందుగు కానుగ వరగోఁగు గోఁగుబొట్టు కచిక్కి గోఁగుకొండ
గోఁగుపొగడ ములు గోరంజలును బెద్ద వెలమ సుంకేసర వెత్రిచిక్కి
నారుప సురపొన్న వారిజమును బొన్న నెల్లి మూలుగబిల్లు నెమలియడుగు
కొండగుమ్ముడు రేఁగు గొరమి సంపఁగికొండ సంపెంగ మారేడు సరళదేవ
దారు గుమ్ముడు మోవి తపసియుఁ గుమ్మర పొల్కి గుగ్గిల మెత్రపొల్కి వేగి
దేవదా రుసిరికె తిలకము తెల్లన గిరి వేఁప కరువేఁప తురకవేఁప
వేరుపనసగుత్తి వెత్రినారు పరేల పనస కరకకొమ్మి పలుకరేణి
బండచింతయు నల్లబలుసు సురభి చీకి రేని కూకుడు నెమ్మి ప్రేంఖణమ్ము
భూతాంకుశ మశోక భూర్జపత్రమ్ములు బోళము మంకెనపులుసు గంగ
రేఁగు తక్కిలి ములువేగి భూచక్రము మొక్కస కొక్కస మొల్లమ్రాను
హనుమంతబీర మంకెన గిరికర్ణిక పెడమల్లె కొండముక్కిడియుఁ గోల
ముక్కుదాడిమ బీర మొగలింగ గోదాడు సేదాను ఖర్జూర మీఁత నేల
తాడి బగిస పోఁక తాడు కొబ్బెరచెట్టు పెద్దమాను పతంగి బెండగలుగు

తే. కణుదు ఠరుకుడు కాలుగ కాన్గ సన్న
విరిగి సోమింద గున్నంగి దిరిసెనంబు
మొదలుగా గల్గు బహువిధభూరుహములు
నిండి యుండెడుకానలవిందు లరసి 11

క. వెస జంబూప్లక్షక్రౌం, చసుపుష్కరశాల్మలికుశశాకద్వీపా
ళిసఁగఁ గనుగొంటి లవణే, క్షురసాజ్యదధిపయోవిశుద్ధజలాబ్ధుల్ 12

సీ. స్వాయంభువోత్తమ స్వారోచిష బ్రహ్మ దక్ష వైవస్వత తామసేంద్ర
రౌచ్య రైవత రుద్రభౌచ్య చాక్షుష సూర్య్య లనెడు చతుర్దశమనువు లమరి

త్రాష్ట్వర్ష దివ్యబార్హస్పత్య సౌరచాంద్ర గురు పావన పితృనామకవన
మానమ్ములును గేతుమాల కింపురుష హిరణ్మ యైలావృత రమ్యక కురు
తే. భరత భద్రాశ్వ హరిసంజ్ఞ వర్షములును, భారతేంద్ర కశేరు గభస్తి నాగ
తామ్రరోహిణి సౌమ్యగాంధర్వకాఖ్య,లమరు నవఖండముల నొప్పు నవనియందు.

సీ. ద్రవిళ విదేహ మాళవ మత్స్య మళయాళ కొంక ణాంగ విదర్భ కురు పుళింద
చేది టంకణ వత్స సింహళ కర్ణాట మగధ ఘోట కళింగ మద్ర యవన
కుకురు బాహ్లిక పౌండ్ర ఘూర్జర నేపాళ శక వంగ కాంభోజ సాల్వ లాట
సౌరాష్ట్ర చోళాంధ్ర శబర పాండ్య వరాట కుంతల కేక యావంతి కాశి
తే. నాట కరహాట సింధు గాంధార నిషధ, కేరళ తురుష్క పాంచాల శూరసేన
కోస లోత్కల కాశ్మీర కుత్స బర్బ, ర మరు హూణాఖ్యసర్వదేశములు చూచి.

క. యమునాతమసామధ్య, క్షమఁ గమలోత్పలమరందసంగ్రహణాద
భ్రమతిభ్రమద్భ్రమరవి,భ్రమగీతతతాభ్రభ్రసురతరంగిణి చెంతన్. 15

సీ. పొడయొండగాయని పొన్నగున్నలనీడఁ గ్రొమ్ముత్తియపుటరంగులుచెలంగ
గొజ్జంగిపొదరిండ్లపజ్జలఁ బచ్చకప్రములు నిండినద్రాక్షపందిలి తగ
శశికాంతకుట్టిమస్థలులను బన్నీటి పరజల్లు జలయంత్రపాళి దనర
కేళి కేళాకూళి క్రేవ చక్ర చకోర హంసభ్రమ త్సారసాదికలిత
తే. కలకలారావ విస్తార కమల కుముద, సౌర భాగార నీహార నీరపూర
వీచికావార దుర్వార విహృతి ధీర, శీతలసమీర కాసారసీమఁ గంటి. 16

వ. మఱియుఁ దత్కాసారంబు ననిమిషసంచారయోగ్యం బై యమరావతీపురంబును, శంఖమకరకచ్ఛపాధిష్ఠానంబై యలకాపట్టణంబును, ధార్తరాష్ట్రవిహారస్థలంబై హస్తినగరంబును, బకనివాసంబై యేకచక్రంబును, శంకరాధారంబై కాంతారంబును, శింశుమారచక్రవికాసితంబై మేరువునుం బురుడించుఁ దత్తీరంబున. 17

క పల్లవిత కలిత పుష్పిత, సల్లలిత మరంద వళిత సత్ఫలిత మహీ
జోల్లసితాభ్రంకషమై, యుల్లము రంజిల్లఁ జేయు నొకవన మొప్పున్. 18

ఉ. ఆవనసీమ నొక్కతరు వంబరచుంబితశాఖమై మొదం
బావహిలంగఁ జేయఁ గని యాగమన శ్రమముక్త క్షుధార్తియుం
బోవ ఘటింపఁ బూనియును భూజముపై వసియించి నాకగం
గావనజాతజాతబిసఖండము లానుచు నుంటి వయ్యెడన్. 19

ఉ. కొండలు క్రిందుమీఁదుగను గూల దిశావళి వ్రీల సుప్త్రివే
దండము లుర్వి వ్రాలఁ ద్వరితంబున బారిషు లింకి క్రాలభ్ర

ష్టాండము తూల నాదిమమహాహిపసూకరకూర్మమూర్తు లొం
డొండఁ గలంగి సోలఁ జటులోద్ధతి నుర్లను నేలయ న్మొగిన్ 20

వ. అప్పుడు. 21

చ. హరిశిఖిదండిదైత్యవరుణానిలయక్షపభర్గు లెక్కి యా
మరకరిమేషవాహరిపుమానవనక్రమృగాశ్వనందులన్
గురుపవిశక్తిదండవరకుంతగుణధ్వజఖడ్గశూలభృ
త్కరులయి కుంభయంత్రగతిఁ దాల్చిరి దిక్పరసైన్యసంగతిన్. 22

క. ఆతఱి నే నాకసమున, కాతతసంరంభగతుల నతిజవ మొప్పం
గాఁ దెలివి నెగసి చూడఁగ, భూతలచలనం బడంగి పోయినపిదపన్. 23

క. ధరణీసుర భూభృద్వి, ట్చరణజభటరథగజాశ్వసద్వస్తులచే
నిర వొందు పాండ్యభూమిని, బరిపూర్ణం బనఁగ నొక్కపట్టణ మున్నన్. 24

తే. కని మహామోద మొనరింపఁగాఁ బురంబు
కాపురంబుగ నుండెడు ఘనజనముల
కలిమి బలిమియు వీక్షించు కాంక్ష వొడమి
యొక్కసౌధంబుపై డిగ్గి యుంటి నందు. 25

తే. పరకతలగుడ్డ యొకపాటిపచ్చడంబు, ముదుక నీర్కావిదోవతి మొలనుసంచి
తిత్తివెండుంగరము వ్రేలహత్తి యొప్ప, నుండు శరుఁ డనుపేదనియోగి యొకఁడు.

సీ. క్షేత్రఘాతంబులస్థితులు వక్కాణించి సౌవర్ణగణితోక్తసంఖ్య దెలిసి
మిశ్రితగణితార్థమిళితమునస్కుఁడై గాఢప్రకీర్ణకగణిత మెఱిఁగి
త్రైరాశికాద్యంతసారాంశము గ్రహించి సూత్రగణితములు జొచ్చికలఁచి
మఱిభిన్నగణితంబు మార్గమెల్లను గాంచి పరగణితంబులు పాఱఁజూచి

తే. నిఖిలసిద్ధాంతసూత్రము ల్నేర్చి జగతి
గణకకులసార్వభౌమత్వగణనకుఁ దగి
గణితమర్మజ్ఞుఁ డితఁ డని ఘనులు మెచ్చఁ
దెలిసి యతఁ డెంతలెక్కైనఁ దేటపఱుచు. 27

గణితముపేరులు.—

సీ. త్రైరాశికప్రకీర్ణ సువర్ణపంచరాశిక మేరుపౌర్ణరాశికసమాధి
శాఖవీరాచారఘాతకుంటాహ్వయచ్ఛాయార్యభటబృహజ్జాతకోత్క
లితసప్తరాశికలీలావతీవర్గ వర్గమూలక్షేత్ర వాస్తుభాగ
గణితసారచతురంగప్రశంసాభళి నాదియబీజభిన్నవరాశి

తే. ఘనఘనామూలశిల్పసంకలితసూర్య, సోమసిద్ధాంతయుగలబోధతత్న

ఘుట్టితైకోనరాశ్యాదిగణితతతులు, దెలిసి యతఁ డెట్టిలెక్కైనఁ జేటుపఱుచు. 28

తే. సరవి గుడికట్టుగా చెంగ సరసి ప్రాసి, యంతకము లేని ఘలవర్గ లాయకట్లు
దీర్చి దినవహీనపరగతి ప్రతీర, నౌరవణి నిర్ణయింప శేషాహి యతఁడు. 29

చ. చదువులుచెప్ప చూచె మఱిసారెకుఁ గూలికి లెక్క వ్రాసి చూ
చదయతఁ గోలుకాఁ డగుచు నన్నిఁట మండుఁ జల న్నటించి చూ
చదియునుగాక రాయసపుటార్యుల ఘంటము లాకు దుష్టెలుక్
వదలక మోసి చూచె నొకపట్టునఁ బొట్టకు లేక తక్కినన్. 30

క. పొరుగిరుగువారికలిమికి, గుఱిగాఁ దా నెంతకూడు గుడుచుచు విటం
దిరుగాడి ప్రొద్దుగ్రుంకెడు, వర కొకపాటికకుఁ గొలుచు వడిఁ గొని తెచ్చున్.

తే. తెచ్చి సుఖమతి యనునామధేయమునను
పరఁగు ప్రియురాలిచేతి కేర్పడఁగ నీయ
నాబిడన్నంబు సంకటి యంబలియును
జేయ సమరేయివేళ బోనేసి పోవు. 32

క. అతఁ డీలాగున గ్రాస, స్థితికై యూరెల్లఁ గలయఁ దిరుగాడంగా
నతనాలు మరునికేళికి, వెతఁగొని తిరుగుట్ భుజంగవీరులఁ గలయన్. 33

క. ఒసపరి వగలది ముద్దుల, నసియాడెడుగౌను గలది యందము గలపైఁ
డి సరైన మేనుచాయల, వస గలదని విటులు దానిపని కలఁచెదుచున్. 34

తే. ఎనయ నేవేళ నెందైన నేపురేఁగి
పురిని గలజారు లత్యంత మోహు లగుచుఁ
గ్రుక్కిళులు ప్రింగికొనుచు నొక్కొక్క రొకరె
తిరుగుచుందురు దానింటితెరువుఁ బట్టి 35

ఉ. ఇందుఁడు కందునిద్దపురహిం దగు సుందరిమోముగోము తా
నందమి నిందిరేందుముఖనందనుఁడుం దనడెందమందు నిం
దిందిరకందబృందకచదృక్తతిచందముఁ జెంద జాళువా
లొందమిఁ గుందు జారులిఁక యెుగ్మలిఁ బొందమిఁ గంది కుందరే. 36

శా. చెత్తావు ల్వెదచల్లుపువ్వులతల న్నెమ్మేను సింగంపురా
మొత్తంబున్ మనుగౌను శ్రీలగరిమంబున్ పీనులుం దమ్ము ద
క్కొత్తుం గ్రొవ్విరిగుత్తులన్ మినుకులొల్కున్ గబ్బిచన్గుబ్బలున్
జొత్తమ్మున్ గళదేరుమోము దెగడు న్నీమాటి రంభన్ నగున్. 37

క. ఆసుఖమతి తరుణవయ, శ్శ్రీసంగతి నలరు విటులఁ జేరి రతులకున్
జేసారక పసికొల్పఁగఁ, దా సుఖపడి పచ్చునట్టి ధన్యులలోనన్. 38

చ. ఒకనికి మోముచుంబనము లొక్కనికిన్ మొనగుబ్బపోటు వే
ఱొకనికిఁ బంటిపెట్టు మఱి యొక్కనికిన్ బిగికౌఁగిలింపు లొం
డొకనికి గాఢసంగమము లొక్కనికిన్ రతిబంధనైపుణిన్
శకటిక చూపు మన్మథుఁడు గట్టినకట్టి పడల్ప నియ్యకన్. 39

చ. దుపికలఁ జారుచీఁకటుల దూఁకొనుచుండె పికీలుగంటు పైఁ
బస పొనరించునిగ్గు గల ఫాలతలంబునఁ జాదుబొట్టు దృ
గ్వసతికిఁ గజ్జలంబు నరకాలున నంచులుఁ జీఱుచీరఁ దా
రసమగుపుష్పకంచుకము రంజిలఁగాఁ జరియించు వీథులన్. 40

తే. ఇటులఁ జరియింపఁ గా దాని యెమ్మె తెలిసి,పట్టియనుమానములచేత బెట్టుగుంది
కని విరూపినిఁగాఁ జేసి కాంతవీడి, చనియెద నటంచు నెమ్మది శకుఁడుఁ దలఁచి.

క. ఒకనాఁటిరాత్రి యింటను, సకియకడం బవ్వళించి సంభ్రమమునఁ బొం
ద్రకదేశమునకుఁ జనియెద, నొకపని కని వేగ యామ ముండెడువేళన్ 42

తే పయనమై లేచి పోవుచో భార్యతోడఁ,జెప్ప నొక్కింతదూర మచ్చిగురుబోఁడి
సాగ నంపి బహిశ్శంక కేగ నతఁడు, దిరిగి కిటురించి వేగ మందిరము సొచ్చి 43

ఉ దూలముమీఁదియట్టుకను దొంగవిధంబున నిశ్చలాంగుఁడై
తాలిమిఁ జిక్కఁబట్టి కులతామరసేక్షణచర్యలెల్ల నా
మూలముగాఁ గనుంగొనెదు బుద్ధిని నాశరుఁ డుండునంతఁ బ్రా
క్శైలశిఖాగ్రభాగమున సారసమిత్త్రుఁడు దోఁచె నంతటన్. 44

క. పనిపాటఁ దీర్చి సుఖమతి, పనిపడ నేఁ డింటితోడుసు బాసెఁ గదా యం
చును వెల్వడి చని వీథిని, మనసిజవేదనల జాలి మాలి తిరుగఁగాన్ 45

సీ. గౌరిపంచాంగంబు గౌళిపంతులపంచపక్షుల శకునము లైఁ డికంటి
పలుకులరీతులు ప్రశ్నభాగంబులు గవ్వలు గూయంగఁ గలుగుమేలు
కీడును బోచిల్లి జాడెఱంగెడునేర్పు దిక్కు విదిక్కులు దెలిసి కుదుపు
కుష్మలక్షణములు తొడరు కాకరవంబు సాముద్రికస్థితిఁ జతురమహిమఁ

తే. దెలియ నేర్చినయేకమహాధీరవరుఁడు, శకునవిద్యావిచక్షణాధికుఁడు సౌత
మార్యరేఖల మారట మారుఁ డైన,యువనిదివిజుండు మతిమంతుఁ డనెడువాఁడు.

క. ఎదురైనఁ జూచి సుఖమతి, కదియం జని వాని సొబగు కలిమికి మోదం
బెదనొంది యతని నో నవ,మదనా యని పిలుచునంతమాత్రనె యతఁడున్. 47

తే. దీనిఁ దగిల్చికొనవలెఁ దియ్యవిలుతు, దురము పనిలేకనేఁడు ముద్దుగ నటంచు
దలఁచునంతటిలో జాణతనములాడి,లోఁబఱచి వానిఁ దోడ్తెచ్చె తొలవయస. 48

మ. అటులం దోడ్కొనివచ్చుచోఁ గులుకు టొయ్యారంబుగాఁ జూచి చొ
క్కటపుం జిబ్బెపుగబ్బిగుబ్బ నెలవంక ల్సాము గాన్పింపఁ బై
పట మొక్కింత సడల్పఁ బచ్చిదొరల్ భాషించు లేనవ్వుతో
నటులుం జేష్ట లొనర్చఁ బైపయిఁ బడున్ జారుండు హర్షింపఁగన్. 49

చ. నిలయములోని కిట్లు విటునిన్ వెసఁ దోడ్కొని వచ్చి హెచ్చి కం
బళము ముదంబునం బఱచి పల్లవుఁ డందు వసించినంత న
య్యళికచ యొక్క్రియం గనెనొ యట్టుకపై నిజభర్త యుంపుటం
దెలిసిన భీతిలేక సుదతీ యపు డేమని బొంకెఁ జెప్పుమా. 50

చ. అని యలవాన జాలిపులుఁ గా వనజాక్షినిఁ జేరి వేఁడినన్
విని తలపోసి చూచి యిది వింతసుమీ తెలియంగలేను చే
ర్చున నది భర్తకింపు మదిఁ బుట్టఁగ నెట్టులబొంకెఁ జెప్పవే
యనఁ గలహంసవంశకలశాంబుధిచంద్రుఁడు కాంత కిట్లనున్. 51

క. విను హేమావతి సుఖమతి, తనవల్లభుఁ డటుకమీఁద దాఁచుక యున్నాఁ
డని తెలిసి ధృతి చలింపక, యనుపమచాతుర్యధుర్య యై విటుమ్రోలన్. 52

క. పక్షా కిడి సద్భక్తిని, మ్రొక్కి కనుంగొంటి శకునములు చూడు వరుం
డేక్కార్యంబున కేగెనొ, యక్కార్యము లెస్సఁగ సఫల మౌనో కాదో. 53

తే. లెస్సఁగాఁ జూచి చెప్పుము లేఖుచేతఁ
జనిన నాపతి శీఘ్రంబె సఫలుఁడై సు
రక్షితంబుగ వచ్చునో రాఁడొ యనుచుఁ
దెలియ యడిగిన నాసైఁగఁ జేసి యతఁడు. 54

సీ. అంగుళిక్రమమున నశ్విని భరణియుఁ గృత్తిక రోహిణి మృగశి రార్ద్ర
పొసఁగఁ బునర్వసు పుష్య మాశ్లేషయు మఖ పుబ్బ యుత్తర మఱియు హస్త
వరవిఁ జిత్రయు స్వాతి వరుఁగ విశా ఖానురాధలు జ్యేష్ఠయు రమణ మూల
పూ ర్వోత్తరాషాఢ లుర్విని శ్రవణ ధనిష్ఠలు శతభిష ప్రోష్ఠపదలు

తే. యుత్తరాభాద్ర రేవతు లొనర నెంచి
మేష వృషభ మిథున కర్కి మృగప కన్య
కా తులాళి ధనుర్లగ్న కలశ మీన
రాశి సంఖ్యలు వరుస నేర్పడ గుణించి. 55

తే. సూర్య శశి భౌమ బుధజీవ శుక్రమంద, రాహు కేతుగ్రహస్థాన రాశికూట
తారహోరోపచయకేంద్ర సారసీచ, పరమసూక్ష్మాంశలగ్నము లుదిలపఱచి. 56

తే. జన్మకర్మసాంఖ్యాతిక సాముదాయ, కాంగజామిత్రవైనాసికారివామ
పార్శ్వవేధలులత్తలు భావమస్వ, భావనీచాస్తమయములఁ బరిహరించి. 75

సీసమాలిక. ద్వాదశాబ్దాబ్దమాత్రగ్రహామాత్యనక్షత్రాంశరాశిమాసదిన మరసి
పద్మసింహాసనపణమూర్మనరచాప కుంతలఖలజీవ కుంభవర్గ
శనిఖడ్గరగగజాశ్వవ్యూహనాడికాదిద్విధచ్ఛత్రద్వితీయపంచ
విధదశవిధరాహువృశ్చికలాంగూల పంచసప్తశలాక పక్షిడింభ
కామాఖ్యతోర్మణగౌళిశ్రుతశ్యేన యాత్రాత్రికాలసూర్యఫణిజయక
ఘోరకాలానలగూఢకాలానల భూచరఖేచర పుణ్యభూమి
చంద్రకాలానలసంకటసూర్యకాలానలరాహుకాలానలకలి
వర్తులభాస్వరవామగౌడద్వితీయతృతీయమాతృకాచతురదీర్ఘ
వర్ణేశ్వరాహ్వదైవతయోగతుంబురు ప్రస్తారసర్వతోభద్రకులకు
లాలకోటామహాలక్ష్మీనఖక్షితివలయలక్షక్షేత్రవాలభూమి

తే. ఘనపుళిందకొల్లాపుర వెనకపటక, కాలరేఖమహామాలికానిరామ
యాఖ్య లలరారుచక్రను లందు బెజ, పంక్తిఁ దీక్షయించి తత్ఫలాఫలము లరసి.

క. ఈలాగుచక్రముల గ్రహ,జాలము వీక్షయించి చూచి చంద్రాస్యవరుం
డాలయమున దాఁగుండుట, కాలజ్ఞుఁడు దెలిసి పలికెఁ గౌతుక మెసఁగన్. 59

తే. కడుపులోఁ జల్లగదలక కలికి వినుము
నేఁడు రేపటఁ దలపువ్వు వాడ కతఁడు
రాఁగలఁ డటంచు శపథ మేర్పడఁగఁ జెప్ప
యతఁడు దానిల్లు వెలువడి యపుడ చనియె. 60

ఉ. ఆసమయంబునందు శకుఁ డట్టుపవైౖ వసియించి యుండి యొం
టో సుముఖత్వ మొప్పఁ గని తొయ్యలిభక్తికి సచ్చరిత్రలీ
లానుగుణప్రసిద్ధికి భళా యని మెచ్చుచు డిగ్గి వచ్చి రా
వే సరసీరుహాక్షి యని వేగమె కౌఁగిటఁ జేర్చి వేడుకన్. 61

క. ప్రమదా నీపాతివ్రత్యము భక్తియుఁ గంటి సందియము లేదిక నం
చు మనోరాగంబున శకుఁ, డమితస్తుతు లొనరఁ జేయ నది యిట్లనియెన్. 62

తే. కాంత నే నెన్నఁ దోరాదు గాక నన్నుఁ
బోలఁ గలసాధ్వు లున్నారె పుడమిలోన
ననుచుఁ బతితోడఁ జెలరేఁగి యాడుకొనుచు
నిండుమోదంబున సుఖాన నుండి రపుడు. 63

చ. అని కలహంస చెప్పిన నయారె కథాస్థితి యంచు మెచ్చికొం
చును దమనోదయప్రభులు సుందరి గన్గొని యింటిలోనికిం
జని పవలెల్లఁ బోఁగడపి సారసమిత్రుఁడు పశ్చిమాద్రికిం
జనినయనంతరంబ మనుజప్రభుపై విరహంబు మీఱినన్. 64

సీ. కళదేరు కస్తూరితిలకంబు వాసన ల్లపననంథములకు లంచ మొసఁగ
నవరత్నతాటంకవివిధకాంతిచ్ఛటల్ నునుఁజెక్కుజిగికిఁ గానుక నొసంగ
నలరుమానికపుసోయగఁపుదండలటెక్కు కలితాంగదీప్తికిఁ గట్న మిడఁగఁ
జెంగావిరంగు పెంపు చీరంచు సరిగడా ల్పదశోణఘృణులకుఁ బగిడిఁబెట్ట

తే. మనసమదహస్తివిడివడ్డమాడ్కిఁ బడఁతి, పుడమి యొడయనికడ కేఁగ బెడఁగునడల
నడుచువడిఁ గడ క్రొమ్ముడి పడఁగ విరుల, జడి పొడమ నిల్లువెలువడి చనఁగనపుడు.

క. కని రాజహంసవరుఁ డి, ట్లను భళి మేల్జాణ నౌదువౌ సొగ సమరెన్
జననాథు నెనయఁ బోయెదొ, విని పొమ్మొకకథ యటన్న వెలఁదిట్లనియెన్. 66

మ. కలహంసాధిప నీస్వబుద్ధి నిటులం గల్పించెదో కాక పె
ద్దలచేఁ బూర్వము విన్నవాఁడవొ మహాదైవప్రసాదంబొ యిం
తలుసు మ్మట్లు వచింప నన్యులకు మేధాశక్తి నీకుం బోలువా
రలు లేరింక భళారె చెప్పు మనుచున్ రాజాస్య ప్రార్థించినన్ 67

పదునాల్గవకథ.

క. ఆమానసౌక మభినవ, తామరసమరందబిందుతరబృందంబుల్
నేమించుగుఱియు వాక్కుల, హేమావతి యనియె మోద మిగు రొత్తంగన్. 68

చ. వినుము విదర్భదేశమున విశ్రుతమై సిరులందు విప్రాలం
బన నొకపట్టణం బమరు నచ్చట నొండొకవైశ్యుఁ డెంతయుం
దనకు హిరణ్యగుప్తుఁ డను నామముతోడఁ దదీయభార్య హా
స్తిని యను పేరునం బరఁగుఁ జెప్ప నశక్యము దానివైఖరుల్. 69

క. మిలమిలమిలఁ దళుకులజలు, పొలయలరుల వలపుగులుకు పొలతుక నవ్వుల్
మొలకరిక ల్చలదలకలు, చెలిసొలపులపలుకు లలరు చిలుకలకొలికిన్. 70

క విరులా నగవులు నీలపు, సరులా కురు లుబ్బుగబ్బిచన్నులు జాళ్వా
గిరులా యూరు లనంటుల, సిరులా యని జనులం మెచ్చఁ జెలువ చెలంగున్ 71

క. చిందం బనఁదగు గళమును, గుందమ్ములఁబోరు రదనకోరకపంక్తుల్
మందమ్ములు గమనమ్ములు, నందమ్ములు పొగడఁ దరమె యతివపదమ్ముల్ 72

ఆ. కలువచెలువు చెలువుఁ గైకొనుకన్నులు, జగ మెఱుంగురంగు జిగి మెఱుంగుఁ
గులుకు దొలుకుమొలకగుబ్బల పసగల, వనిత మేలు కొక్క వనిత మేలు 73

సీ. బలితంపుఁ బులినంపు వెలఁబెంపు జఘనంబుఁ బోఁడి మెన్నఁగ నొక్కనాడు పట్టుఁ
విరితమ్ములను గ్రమ్ము సిరిజిమ్ము వదనమ్ము చెలువ మెంచుట కొక్కనెలయుఁ బట్టు
నిరులెప్పుడును గుప్పు నెఱికప్పు గలకొప్పు ప్రణుతింపగా మహాబ్దంబు పట్టు
జితజంభ కరికుంభ తతడింభ కుచకుంభ యుగ మెన్నుటకు నొక్కయుగము పట్టు

తే. జొక్కటపుటిక్కగమినిక్కు టెక్కుజక్కు, సుఖములనుతింప గల్పకాంతంబుపట్టు
గెంజిగురు సంజకెంజాయపుంజిఁ దెగడు, పదము లెన్నంగ బ్రహ్మకల్పంబు పట్టు.

క. ఘనజఘన స్తనయుగములు, వెనుకను దనుమోఁ)ల నుద్దవిడి నొత్తంగాఁ
జనలేక యూరుమరుఁగుల, బనుపడ దాఁగె నన నొను భామకుఁ దనరున్. 75

సీ. విష్ణుపాదంబంటు వేమఱు మేఘంబు చంద్రుండు ముట్టె నీశ్వరుశిరంబు
తీర్థంబులోఁ గొని ధృతి నిల్చె శంఖంబు కోరి ప్రసాదంబు గొనె ఘటములు
దండనుండిన సాధుతరుల దాఁటె నులత లతనుధర్మములతో డనియె విరులు
పుణ్యానదీవదంబుల నిల్చెఁ బులినమ్ము లలపితామహునాజ్ఞ నలరె నంచ

తే. కుంతలానన కంధర కుచసుబాహు, నఖకటీయానపటుశోభనత వహించి
దీటురావే మటంచును దృఢమనీషఁ, జెఱియ యంగమ్ములకుఁ బాస చేసినటుల.

ఆ. మొగము నిండియుండు మోహంపు గన్గవ, యుగము నిండియుండు నుబ్బుచనులు
వీఁపు నిండియుండు వేనలిజొంపంబు, దానిఁ బొగడఁ దరమె మానవులకు. 77

క ఆహస్తిని యౌవన ము, త్సాహమునన్ బిడ్డపాపసందడి లేమిన్
మోహనతరవిటవృషభ, వ్యూహములకు నల్లెత్రాఁటియొఱపున మెఱయున్. 78

చ. మిడిమిడి గాని చేకటులు మేఁగిమిసూనలదండ జోడుబాల్
కడెములు సందిబొందె విడి కమ్మలమించులమించుమించులన్
నిడి బుగడల్ జరాసరిహాణిలఁ దనర్చినకట దండచే
గడ కులికంట్లు సూసకము ఘుల్లను మెట్టెలు పూని వీఁగుచున్. 79

క. అది గరగర నగుపురుషుం, డెదుటం బడ వీఁడు జీవితేశ్వరుఁ డయినన్
మది గలదుఃఖం బెల్లను, దుదముట్టు నటంచు మోహ దుర్దశ నొందున్. 80

వ. అది మఱియును. 81

చ. ముదమునఁ బల్లెబట్టలకు మూఁటకు ముల్లె కటంచు నాథుఁ డిం
పొదవఁగ నేగ జారజనయూథహితప్రదభాగధేయ మై
కదిసి చరించుఁజిన్నెలను గాసిలఁజేయుచు మోహకాంక్షతో
మగనుఁడు సొనచిమ్ములు సుమాళముతోడుతఁ జిమ్ముచుండఁగన్ 82

వ ఇట్లు సంచరించు నయ్యవసరంబున. 83

సీ. హేరాది యొడ్డాదిభారాదులను పచ్చ గోనెలు తణగాలు గోతములును
నూలాసునగలు కంట్లాలు కంబడికట్లు మూఁటలు చిక్కాలు బాటరుండు
వలలావణము పట్టి వారతుకొక్కలును సుంకము నీటికాసులును మగలు
కావలి దేవళ్ల కాసులు నుప్పబత్తెము విశేషము దోఁటీర్వ యర్థ

తే. మాన్యములు తరుగువిడుపునుమడుపుమణియ, గానికోల్కానిబంత్రోతుకరణములకు
నారిపెట్టి బసివిగణాచారు లచట, వాదిలెక్కలు రాఁబట్టువాఁ డొకండు. 84

ఉ. సుంకరకొల్వుకాఁడు సరసుం డనుపేరిఁటవాఁడు చూడ నే
ణాంకవసంతకంతుల జయంతుని నెంతయుఁ బోలువాఁడు ని
శ్శంక నలంకరించుక హుశారున వీథికి వచ్చి యప్పు డా
పంకజలోచనం గని సెబా సని మెచ్చినయంతలోపలన్. 85

చ. పొగడలు చారుచెంగలువబొందల మేలకిపువ్వు థట్టి సం
పఁగి విరతేఁటిమేల్గనినపాగశిరీషపుగోషఫేషుమేల్
జిగితొగడాలు జాజిబరిసిం గొని చిల్కలవాజి నెక్కి పుం
డెగువను గంతుపాదుప హదే యని యార్చెద లొమ్ము గ్రమ్మినన్. 86

సీ. వ్రీడావహిత్థప్రవేగోన్మదోగ్రరోషప్రదోషవితర్కచపలదైన్య
పరుషసత్రాసకచరమలీలాఘనిర్వేదనాసూయవిషాదగర్వ
మోహాంచితాస్మృతిమోహనమాధుర్యజడగుస్థితిధృత్యపస్మారహైన్య
హర్షవిజ్ఞానశంకాలస్యసుఖనామధేయముల్ గల్గి వర్తిల్లునట్టి

తే. ముప్పదియు మూఁడు సంచారములను మ్రగ్గి, స్వేదవైవర్ణ్యలోమాంచవిశ్రుతాస్య
కంపముల్ ప్రళయస్తంబకము లనఁ జను, సాత్వికపుభావములచేత జడిసి తెలిసి.

సీ. సాక్షాత్కరించిన చంచలాలతికయో మాటాడనేర్చిన మణిశలాకో
జీవంబువచ్చిన చిత్తరుబొమ్మయో కడతూపుదాల్చు శృంగారరసమొ
చేష్టలు వెలయించు చిగురుపూరెమ్మయో చెలిలాడుజాబిల్లిచిన్నికళయొ
కలితరేఖ నటించుకమ్మనెత్తావియో మోహింపఁ జేయు సమ్మోహనంబొ

తే కాకయుండిన నీతళుక్కాంతిముఖువు, సొగ సలంకృతికళయును సురభిశుభద
విభ్రమంబులు గలవె త్రివిష్టపముల, నిండి యున్నట్టి చక్కనిసెలఁతలందు 88

క. కరములు సుమలతికా శ్రీ, కరములు చిఱునవ్వు లబ్జకరములు పద్మా
కరములు నాభీరుచు లా, కరములు సొగసులకుఁ జెలికిఁ గలయవయవముల్. 89

క. నారికైన సఖులు లేరే, లేరే దొరఁ దొగడునిటలలీల లయారే
యారేవునమరునారే, నారేఖకుఁ దనుఘనాళి నాఁగను మెఱియన్. 90

క. బాలాదృక్తతి వాలా, వాలాయుంగన్ను లతులవనజశ్రీలా
శ్రీలా చెవులు సులీలా, లీలావతికంఠరవము తెరబాబాలా. 91

సీ. శశిరేఖశశిరేఖ సత్కళాసౌందర్యములు మాయఁ జేయు నిచ్చెలువతీరు
పద్మినీపద్మినీపరిమళజాతుల నలరింపుచుండు నిక్కలికిసౌరు
రేవతీరేవతీరేఖావిలాసముల్ తలకింపఁ జేయు నిత్తరుణిమురువు
వరహేమవరహేమసురుచిరలీలలు గఱఁగంగఁ జేయు నీకాంతహరువు

తే. తారతారను దారను దారసించు, భద్రభద్రను భద్రను బరిహసించు
నౌర యిట్లుండ వలదె శృంగారి మనుచు, మెచ్చి పల్మాఱుబలుమోహ మెచ్చి కెరలి.

క. మిణుకైనయాకృశాంగీ, మణి నిష్టపు మోహినీసుమతమంత్రాక
ర్షణకళ సాకర్షించుక, కణకం బలుగతుల రతులఁ గవిసెద ననుచున్ 93

క. మది నూహచేసికొని తన, సదనంబున కపుడె వచ్చి చలమునఁ దన్నున్
మదనుం డేచఁగఁ దమిచే, నొదవిన యొకయమృతసిద్ధయోగమునందున్. 94

సీ. వైష్ణవి కౌమారి వారాహి చాముండ బ్రాహ్మి మహేశ్వరి బగళ లలిత
కాత్యాయనీంద్రాణి కాళరాత్రి భువనేశ్వరి మహామాయి పంచదశ దుర్గి
భగవతి మాతంగి బాల మహాకాళి కామేశ్వరియు భద్రకాళి శక్తి
మలహారి కృష్ణాక్షి మాధవీ శాంభవీ శాకంభరియు లఘుశ్యామలాంగి

తే. మోహినీ కామరాజాఖ్యముఖ్యదేవి, రాజరాజేశ్వరియుఁ మంత్రరాజరాజ
ముఖ్యవరూపిణి భైరవి ముఖ్యమూల, మంత్రములలోన మోహినీమంత్ర మరసి.

సీ. కడుభక్తి శుక్లపక్షమున బుధవారమునాఁడు హస్తిని వీథి నడుచువేళఁ
గుడియడు గిడుమన్ను గొని తెచ్చి శయనమందిరము గోమయమున నెఱియ నలికి
మధ్యమంబున నెఱ్ఱమంటిప ట్టిడి కుసపున ముగ్గొసఁగి మధ్యమునను మన్ను
నెఱపి యాపైని నన్నెలంతరూపము వ్రాసి చుట్టుయంత్రము గురుస్తుతి యొనర్చి

తే మొదల నోం శ్రీం వినిర్మించి మోహ మోహి, నీపటుస్వాహయనిమంత్ర నియతిఁ దీర్చి
యుందు దిగ్బంధన మొనర్చి యరుణగంధ, పుష్పదీపాదులకు లెస్స పూజఁ జేసి.

ఆ. లక్షజపముచేసి లక్షణయుతముగఁ, దద్దశాంశము మధుతర్పణంబు
తద్దశాంశ మగుచుఁ దగు పలాశలతాంత, హోమవిధియుఁ దీర్చు చున్నయపుడు

సీ. మిసుకొప్పు నునుగొప్పు మినమిన ల్దూలాడఁ గన్నులధళధళ మిన్నులాడ
ఖునుఁగిడ్డ కెంజివ్రాతభుగభుగ ల్చెలలాడ గుబ్బలచకచక ల్దొబ్బులాడ
జిగివ్రాని తగుమేనిధగధగ ల్తిరుగాడ నగుమోము నిగనిగల్ నాట్యమాడ
గుమిగూడుసగిదండఘుమఘుమ ల్పొరలాడ నందెలఝుళఝుళ ల్చిందులాడ
తే నెదుట సాక్షాత్కరించుమోహినికి నతఁడు
గరిమెతో లేచి మ్రొక్కినఁ గరుణ జూచి
తనకుఁ బూర్ణాహుతి యొనర్చి తప్పకుండఁ
బంత్రము ముగింపుమా నీవు పలఁచినట్టు. 98
క. పర మొసఁగెద నన నటువలెఁ, జరిపి మనోజాత పంచశర యని యంత్రా
వరణము దుడిచి మదీప్సిత,ము రయంబునఁ గిర్పు మనిన మోహిని యంతన్ 99
తే. మంచి దని యచ్చెలిని నావహించి శక్తి, తెచ్చి ముందట నిల్పి యదృశ్య యైన
సంభ్రమంబున సరసుండు సరసరతులఁ, బరవశత్వంబు నొందించి భ్రమము గొల్ప.
చ కనుఁగవ విచ్చి చూచి యల కామిని యెక్కడి దీనికాంత మీ
ఘనుఁ డితఁ డెవ్వఁ డిట్టిరతి గల్గుట యేమని విస్మయంబుచే
మనమున నెన్ని యే మయిన మంచిదె నామదిఁ గోర్కెఁ దీర్చెఁ బ్ర
బ్బినమకరాంకు నింకఁ దనభృత్యునిగాఁ బని వ్రాని యేలెదన్. 101
వ. అదియునుంగాక. 102
తే. భద్రుఁ డన దత్తకుఁ డనంగఁ బరఁగు కూచి, మార పాంచాల విట పీఠమర్దనాగ
రిక విదూషకు లనఁ బ్రాఘరీతి మెలఁగు, నాయకులవంటిరసికుఁ డీనాయకుఁ డని.
చ. మనమున మెచ్చి నాయకుఁడ మానెఱజాణవు ప్రాఘ వేక్రియన్
గాని రతి నేలినాఁడ వనుకూలము నా కిది నిచ్చనిచ్చలున్
ననవిలుకానికేళికల నన్ వెలయించు మటంచుఁ బల్కినన్
విని సరసుండు మంచి దని వేడుక నాతినిఁ బంపె నింటికిన్. 104
క అది మొదలుచేసి హస్తిని, మది రంజిల సరసుమీఁదిమమతను నిచ్చ
ల్మదనునికేళికిఁ బిల్చును, దుదఁ దనగృహమునకు సందు దొరికినయెడలన్. 105
వ. ఇట్లు విహరింపుచుండి యొక్కనాఁడు. 106
క. మధ్యాహ్నవేళ జనతా, రాధ్యుం డగుసరసుఁ డలగి రతిపతికేళీ
సాధ్యత బుద్ధిమతాంకిను, సాధ్య మ్మని యావధూటి సదనమె చేరెన్. 107
తే. చేరినప్పటినరసునితీరుఁ జూచి, భుజము లుప్పొంగి హస్తినీప్రప్పగంచి
కలయఁబడి మటి కన్నుటఁ గాఁగిగడిగి, మేల మాడుచుఁ దోడ్తెచ్చిమెచ్చు హెచ్చ.

సీ. జీవదంతపుజగాజీనినఖాసుమే త్తళుకుటద్దపుబిళ్ల బెళుకురవలు
వింతసంతనఁ జేసి విష్వగాఁ దాపిన హురుమంజుపాసల మెఱుఁగుకుచ్చు
లునిచి తీర్చినసొంపు మిను కైనకెంపురా మొనముక్కు లూడెడు ముద్దుగులుకు
కళుకుఁ గ్రొంబని పచ్చచిలుకలు రహిమించు తొగరాచలువరాల నిగడు లోప
తే. గలవగలనిండుపచ్చనిజిలుగుప్రతిమ, కతల నిరవొందు చిత్తర్వు కప్పురంపు
మెప్పు మేల్కట్లు చపికెలో మెరయు హంస,తూలికాతల్పమునఁ జేర్చితోయజాక్షి.

క. తొడరి నునుగబ్బిగుబ్బల, పొడ వడఁగఁగఁ గౌఁగిలించి పొడమినదార్ఢ్యం
బెడలంగనీక మన్మథు, బెడిదపుదురమం దతనికిఁ బ్రియ మొందించెన్ 110

తే. ఇత్తెఱంగున వారిద్ద ఱేపురేఁగి
మఘనకార్యప్రవిష్టులై మెలఁగుచుండ
దానిపతియింటి కరుదెంచి తలుపుదెఱవు
మనిన నది యెట్లు బొంకఁగఁ జనునొ చెపుమ. 111

తే. తెలిసెనా నీకు హేమావతీలతాంగి
తెలియకుండినఁ జెప్పెదఁ దెలిసికొనుము
విభుఁ డటులఁ బిల్చిన విని విటుఁడు వడఁక
వెఱువకు మటంచు ధైర్యంబు గఱపె యపుడు. 112

చ. ముసుఁగిడి పండుకొమ్మనుచు మోహముతోడ వితర్దిఁ జూపి తా
నుసు రసు రంచు ఖిన్నయయి యొయ్యన నేగి కవాట మవ్వలన్
బెళబెళఁ ద్రోచి మూఁటఁ దలఁ బెట్టుక వచ్చినభర్త కింత సా
ధ్వస మొదవంగఁ జెప్ప విని వాఁడు వితావిత యేమి యంచనెన్. 113

వ. అని హీనస్వరంబున. 114

క. అడిగినపతితో నిట్లను, దడవాయెను సుంకరీఁడు తమలెక్కలకై
పడియున్నాఁ డిదె కనుమని, పడఁతి యతనిఁ జూపఁ జూచి భయ ముప్పొంగన్.

క. వెను కడుగు లిడుచు నవ్వలఁ, దనపొరుగింటను విభుండు దాఁగినచో జా
రునిరతితృప్తార్థ వే, తనిఁ వెడల ననిపి తరుణి ధవునిం బిల్చెన్ 116

తే. పిలువ నతఁ డెప్పటట్లన భేదపడక, కూర్మితో నుండెఁ బతి దాను గుందరదన
వింటివా యిట్టిచాతుర్యవిశదశక్తి, నీకుఁ గలిగినఁ బోవమ్మ నృపతి కనయ. 117

చ. అని కలహంస చెప్పఁగ మహాదరణంబున నాలకించునం
తని తపనోదయప్రభలు దద్దయుఁ గాన్పడఁ గేళికానికే
తనమున కేగి యచ్చట సుధాకరబింబనిభాస్య ప్రొద్దుగ్రుం
కినఁ దను కావియోగమునఁ గేవలముక్ వెతఁ జెంది యుండుటన్. 118

కుముదమ్ములు కుముదమ్ములు, సముదమ్ములు గాఁగ మెఱయు సాయం బైనన్
రమణీమణి ఘనరుచిభా, రమణీఘృణి సిరులు నిరులు రంజిలు వేళన్. • 119
తారకావృతపయోదముమాడ్కి సుమదామపరివృతం బగుకొప్పు వఘఁపిల్లఁ
దీఁగను ననలు హత్తినచందమున మేన సొగసుగా రతనంపుసొమ్ము లలర
పఱనచంద్రునిగూడ వచ్చినరోహిణి ముఱువున ముత్తెంపుముక్క రమర
మించు గప్పినగట్ల సంచున వలిపెంపుఁ బైఁటలో గబ్బిగుబ్బలు చెలంగఁ
బఱఁగు జగడాలపగడాలభరణిలోనఁ, గ్రాలు మగరాలనిగరాలలీల విడెపు
టరుణరుచిఁ జిల్కు నోరఁ బల్వరుస మెఱయ, వచ్చినిల్చినయా హేమవతినిగాంచి
జలజభవాశ్వం బిట్లనుఁ, జెలియా యింకొక్కగాథ చిత్రతరంబై
చెలు వొందెడిఁ జెప్పెద వినఁ, గలవే యని యడుగ వినెదఁ గాకని నిల్చెన్. 121
హంసం బ్లిసియె 122

పదునేనవరాత్రికథ

ఇతరధ్యానము మాని నీవు వినుమీ హేమావతీ ద్రావిడ
క్షితిలోఁ జిత్రవిచిత్రవస్తువితతిన్ జెన్నారు కాంచీపురిన్
స్థితుఁడై కాఁపుర ముండు శూద్రుఁ డొకఁ డాశ్రీదృష్టికిం బాత్రమై
శ్రితనానాజనభాగధేయ మగుచున్ సీరాంకనామంబునన్ 123
మంగిటఁ ఖులిజాపదములు గీచి యుండిన రచ్చబండలు గొప్పప్రహరిగోడ
పంచదిన్నెలు చాదుపట్టెలు మమ్మూల గూండ్లు దీర్చినయట్టిగోడ లలరు
దేవరచవికె పందిరి కోళ్లగూడులు గొఱ్ఱు గుంటుక కాడి క్రొత్తపల్పు
లట్టువగల గాడి కొట్టంబు పలుగడి కంపపాతినలేగ కదుపుదొడ్డి
త్రొక్కుత్తిగూటంబు తొట్టియు బలకపీట, బావి పిడకలకుచ్చెల పసులమేపు
మంగలము దాలి యోలుక్కి మ్రానిసందు, గరిగి విలసిల్లు నాతనినిలయ మెపుడు.
ఆదియునుంగాక మఱియును. 125
ముద్దగిద్దజపులమార్పు ముసకుపచ్చ, మార్పుజింకపురిపరంగి మల్లెమార్పు
పాల్పసరకొమ్ముసూగూరి పైరజిల్లి, మరవల్లెజొన్న లమ్మంగఁగలవు. 126
జడకొఱ్ఱ కొఱ్ఱలు చామలు వెలిచామ కుట్టారి కారిక కొండబరిగె
బరిగెసజ్జయు గిడగిరసజ్జ మజ్జపా ల్గిడ్డచే న్పెద్దరాగియును యవయు
గోధుమ పెసనువ్వు కుఱునువ్వు తెలినువ్వు కులుమ వెల్లగిసెయు గోఁగుజనుము
చిటిలోట వెలిపుద్దచెఱరంగి పేరామిదము చక్కెర చిఱామదమును మఱియు

తే. మినుము వెరతెల్లకంది చిర్సెనగ సెనగ, పిచ్చ నలపిచ్చ కుఱుసిల్ల పెసరగాయ
మఱ్ఱు పిలసంద లుబ్బడాల్ నల్లతెల్ల, యుల లు పటాణములు పుల్లకొలఁదిగలవు.

సీసమాలిక. బంగారుతీఁగెలు గంగాజలమ్ములు కస్తూరినిగరాలు కటకసరులు
నిప్పపూరాజనా లేనుంగుఁగొమ్ములు మల్లెశ్రీగంధులు మదనగంధు
లేలికరాజనా లీశ్వరప్రియములు రావిపూరాజనాల్ రత్నసరులు
కుసుమపూరాజనా ల్గుత్తిబల్గుత్తులు కస్తూరిపట్టెలు గంధసరులు
మంధిగండ్రలు నాగమల్లెలు తీఁగెమల్లెలు కృష్ణనీలాలు వెలువడాలు
మన్మథబాణాలు మరువంపుమొలకలు సన్నమణింగెలు జున్నుబ్రాలు
పొన్నశ్రీరాజనా ల్పసుఁగురాజనములు ముద్దుప్రా లారళ్ళు ముత్తుసరులు
సన్నసూదులు పచ్చగన్నేర్లు గోదండరాము ల్కేసర్లు రాయసర్లు
చంద్రవంకలు జీనిసరులు కాంభోజులు వంగాకు బొడమలు పొంగుబ్రాలు
జిరకర రాజనా ల్చింతపువ్వులు గోరు రాజన లబ్బదప్రోల్ రాజనాలు
రామబాణాలు రెక్కాములు వెన్నముద్దలు జిల్మ బుడమలు దాళువాలు
గొప్పకాయలు బలుగుత్తులు పాలమీఁగడలు శ్రీరంగాలు కామదార్లు
అక్కపాలలు కాకిఅక్కలు పుష్పమంజరులు సీతాభోగసరులు గౌరి
కుంకుమల్ రణబెండ్లికొడుకులు పిచ్చుకగోళ్ళు ప్రయాగలు గొజ్జెఁబ్రాలు
గరుడసరు ల్పోతుగంటరాజనములు మోదుగతొడిమలు ముదుకసరులు
పచ్చసరుల్ రెడ్డిపాలవంకెలు సుఖభోగులు పచ్చకర్పూరసరులు
నివ్వరు ల్దొబ్బస ల్నీరుకావులు గాజుకప్పెర లుక్కురుపడా ల్కుంరసరులు
సాలంక లలుగురాజనములు సంభావు లవసరదార్లు మోహనపుసరులు
మణిసరుల్మసరులు మంకెన ల్పగడంపుతీఁగెలు మడిప్రాలు దేవసరులు
లత్తుకబొత్తలు లక్ష్మీమనోహరా ల్భారతీసేసలు బాహుపురులు
వజ్రపుఁదళుకులు వాసనరాజనాల్జవ్వాణివంకెలు గవ్వసరులు
సంపంగిపూవన్ల జాజిరాజనములు గంబూరరాజనా ల్కన్నెసరులు
తుమ్మిపూరాజనా లమ్ముడుకొణిగెలు జీనువముక్కలు చిలుకముక్కు
లేదుకత్తిలు వంకె లిసుకరాజనములు పులిగోళ్లవంకెలుఁ బొగడసరులు

తే. జిలితొగలరాజనమ్ములు నలవరులును, దెల్లనల్లచెన్నంగులు దీపసరులు
నాద్రియగుపేరు గలుగువడ్లతనియింట, సుందరశతకోటిపుట్టులొక్కొక్కడినును.

తే. దొండకాయ ములుకకాయ తొట్లకాయ, జంబికాయయు నెట్టిలసందకాయ
వెలగయు నుస్తెకాయయు రామములుకకాయ, మేడికాయ కాకరకాయగూడ నింక

. రామగుమ్మడి యూబరాజుగుమ్మడి చారగుమ్మడి బూడిదెగుమ్మడులును
గిండిసొఱయుం దీగెకిన్నరసొఱయును బీఱ సముద్రపుబీఱ నేతి
బీఱ పిచ్చుకపొట్ల పొద్దపొ శేనుఁగుదంతపు పొట్లలు తంబలు వెలి
కాకర పొట్టికాకరలు మేఁకచెవి చిక్కుడు పాలగణపులగోరుచిక్కు
. డులు సుగంధాలు బొంతనంటులు సురళులు, గంజిపందిటికపురపొంకాయతరులు
బూజుపుచ్చ ఖరాసానిపుచ్చ పెద్ద,దోస నక్కదోసలు వానితోఁటఁగలవు. 130

. చేమ కంద గెనుసు చిఱిగోరు పెండ్లము, పొసఁగు తెల్లగెనుసు భూతగెనుసు
లల్ల ముల్లి పసపు ముల్లంగి వెల్లుల్లి, గాజరయును మొదలుగాఁగఁగలవు 131

. గురుగెఱ బొద్ది చెంచలియుఁ గుచ్చలి చిఱ్ఱి తగిర్సి తుమ్మి దు
స్సరి బలుగుఁటిబొద్దనెలి చల్మలి పల్లెరు రూకపాత్కె వె
ల్వరిగెసె ముస్త వెల్ల చెవిపావిలి దొగ్గలి పొన్నగంటి దే
దరి నరసంజిచేత రసదాపయు గొండలి కొండపిండియున్. 132

. పాల వామింట తక్కలి బచ్చలి కొయి, గూర చక్రవర్తము చిల్కకూర గోఁ
కూరదుంప బచ్చ్రి తోఁటకూర కొతిమ, రాకసోపు మెంతాకు చుక్కకుగలదు.

. పనస సీతాఫలా ల్చిననిమ్మ గజనిమ్మ దూదినిమ్మయు నార మాదిఫలము
నారదఖర్జూరనారికేళాదులు రామఫలంబులు జామఫలము
లలరారు బొంతక్కి త్తళియుఁ బోకయుఁ బోక పిప్పలి నేరేడు పెద్దవెలఁగ
రామావళియు గమరక జీడిమామిడి బారంగి పెనురేఁగు పాలసలము

. చెట్లుపండెడితోఁటలు చిట్టు గొట్టు, చెఱకు రసదాళిచెఱ కెఱ్ఱచెఱకు నల్ల
చెఱకుతోఁటలు కలుజొద్దు సీర్పి దినుసు, కారపా కాకుతోఁటలుగల వత్తనికి

. మామిడికాయయు మారేడుగాయయుఁ గొండముక్కిడికాయ కొమ్మికాయ
గరగుకాయయు మొల్గకాయ యందుగుకాయ లుసిరికెకాయలు నుస్తికాయ
లేకరక్కాయయు వాకల్మికాయయుఁ జిఱినెల్లికాయయుఁ జిల్లకాయ
కలబంద గజనిమ్మకాయ నార్దపుకాయ చిననిమ్మకాయయు జీడికాయ

. కొందనపుకొమ్ము మామెనకొమ్ము బుడమ, కాయ యల్లము మురియంపుకాయ బీఱ
కాయ కంబాలు కరివేఁపకాయ లాది, యైన యూరుఁగాయలు గల వత్తనియింట.

. పంట మోటాటి పెదగంటి పాకనాటి
యరవెలమలాదికొండారె మొఱసుగోన
కొణిదెకాఁపులు మొదలైన క్షోణిఁ దనరు
కాఁపులకు నెల్ల మిన్న యక్కాఁపుకొడుకు. 136

తే. ఆతసికొక్కకులాంగన యగ్రమహిషి, చనినపిమ్మట సత్యకేళిని యనేటి
పేరుగల్గినచిన్నాలు బిసరుహాస్త్ర, దేలుప్రియురాలు నాఁగ సొంపెక్కఁ గ్రాలు.
సీ. మెఱుఁగంచుకమ్మలు మేణ్ణాలు గెరలముక్కర యుడ్డబుగడలు కట్లసరులు
దండిటీకైన చింతాకుటీఁగెయు నానుపల్లేరుబూవులు బన్నసరము
కుప్పెసౌరము మెచ్చికొన్నసూనలదండ యంగించినజోకు సందిబొందె
నిగర మైనసిరాజిపగడాలచేకట్లు కాంతికడెంబు లుంగరపుజోళ్లు
తే. గిలుగుమట్టెలు గొంటిలేఁ గులుకు అవికె
సన్నమా వేయుఁగన్నుల చలువచీర
పసిమిఁ జిల్కెడుముంజేతిపచ్చలమర
దుద్దెతనమునఁ దిరుగాడు రెడ్డిసాని. 138
క. ఆచొక్కపుజిగి చల్లవ, లాచిక్కనిమెఱుఁగుటారు లామోమంతం
బాచక్కనిరూపమువస, చూచిన మరుడైన భ్రాంతి సొలయక యున్నే. 139
సీ. మేఘేందుకార్ముకమీనదర్పణవజ్రకచముఖభ్రూనేత్రగండనాస.
దరసుధాబింబకుందశ్రీమణీకీరగళవాగధరదంతకర్ణజిహ్వా
పద్మలతాధరభంగభోగమృగేంద్రకరభుజాకుచవళికక్షమధ్య
బిసతుండచక్రకాహాళతారపల్లవనాభ్యూరుతటిజంఘనఖరపాద
తే. ప్రసవవిద్రుమచలదళపత్రకనక, కదళికాపర్ణకౌముదీగంధసార
మారవాంగుళ్యనంగసద్మరుచిరమగు, హంసవాసన యగుచు నయ్యబల మెఱయు.
క. మినమినలీనెడు నునుమే, నునవొనరిన వనజనయననూతననలినా
నలమున నునువుగఁ గనుఁగొనఁ, దనరిన కనదనఘనఖనిదానసునాభిన్ 141
సీ. పలుకులు కప్రంపుఁబలుకుల వర్షించు చూపు మారునితూపు రూపుమాపుఁ
గరములు బిసఖేలికరములై సిరులొందు జడజగ్గు విరులకు జడతసేయు
మందయానము హంసమందము నిరసించు మించుమైనిగ్గు క్రొమ్మించు నొంచుఁ
గుచములపస లాలికుచముల నిర్జించుఁ జెక్కుల్లు ముకురాలఁ జెక్కువైచుఁ
తే. దావికెమ్మోవి యమృతంబుబావిరీవి
యూరు చెన్నారు చీమలబారు దూరు
నూరు లలరారు నన్నటుల సౌరు గేరుఁ
గాంత యగుఁ గాంతలతికాంతకుంతకంత. 142
క. కమలంబులఁ గమలంబులఁ, గమలాననలోచనముల కాంతి జయించుం
భ్రమదాళులఁ భ్రమదాళుల, రమణీమణివాలు జూపు రతి నిరసించున్. 143

తే. దానిబిగిగబ్బిసిబ్బెంపుఁ దళుకుటుబ్బు, గుబ్బచన్నులకాఁగిలిఁ గోరనట్టి
మానవాగ్రణి వసుమతీస్థానములను, వెదకి చూచిన లేఁడు పో విప్రమోహి.
తే. అది మనోజ్ఞము లైనయాహారములను, గంధమెం డైనమదముచేఁ గన్నుఁగాన
కమితపల్లవరతికేళి కాస వొడమి, మీఱుచిత్తములోఁద నేకారఁ దొడఁగె. 145
సీ. బనివంటవార్పులబాధ లించుక లేక తీరిన మంచిసంసార మొదవె
నత్తమామలపోరు నాఁడుబిడ్డలపోరు లేక యా ధైర్యంబు గలిగెన్
గుడువఁ గట్టను బూయఁ దొడుగ వస్తువులు యథేచ్ఛముగా నుండునిల్లుదొరకెఁ
బెట్టిపల్లార్చ కేపట్టున దయఁ జిల్కు మనసు గల్గినయట్టిమగఁడు గలిగె
తే. నింతగల్గిన నేమి నాహృదయ మెఱిఁగి, మమత దీరను బదివేలమంది మగలఁ
గలుగఁజేయక వెనుదోసకారిబ్రహ్మ, యొకనిగాఁ జేసె ననుచు నూరక తపించు.
క. ఆపాప మేమి చెప్పుదు, గాఁపుది మదమెత్తి కన్నుఁ గానక పురిలోఁ
జూపరుల నెవరినైనను, నేపున సంభోగకేళి నెనయంజూచున్. 147
చ. అటు లెఁ జూచువేళ నొకఁ డంగదనాముఁ డాయుధోపజీ
వటుఁ బ్రయోజనార్థము రయంబున వచ్చిన వానిఁ బెక్కుచో
క్కటపుటొయార మారఁ గని కాఁపుది మోహము నిల్పలేక మి
క్కుటపురతిప్రయత్నమునకుం గరఁగించెద నంచు నిట్లనున్. 148
తే. ఎన్నఁడును రానివాఁడ వీ వేమి పనికి, వచ్చినాఁడవు కూర్చుండు పన్నె కాఁడ
మంచ మదె తెచ్చి యింటిలోనుంచినాఁ, నటన్న వినివాఁడు పోవలె ననుచుఁ బలుక.
ఉ. పోవలెనంటివా రమణిమో మటుచూడక నీడ నుండ లే
వో పలపెంచుబిడ్డలకు నొయ్యనఁ జన్నిడి నిద్రఁ బుచ్చఁ బోఁ
గావలెనో భ్రమించు విటకత్తెలయల్కలు దీర్పఁబోదువో
శ్రీవిభవోత్తమా యెఱుఁగఁ జెప్పు మటంచును వెక్కుపట్టుచున్. 150
తే. కోర్కెలు నిండారఁగా దొడ్డగొంగ డపుడు, పరిచి యాతనిమంచంబు పైకిఁ జేర్చి
వలచి వలపించి చిన్నెలవగలు చూపి, యెనసి రతికేళి నేలెన య్యగురుబోఁడి
వ. ఇత్తెఱంగున 152
క. అనిరుద్ధచేష్టఖేలన, మనివారితదంతఘాత మతిచిత్రతరం
బనిశము పూర్వానందం, బనుపమగురుసురతసౌఖ్య మబ్బినయంతన్. 153
క. ఈలాగు నిచ్చ నిచ్చలు, మేలుగఁ గోరికలు దీర మిథునత నన్నుం
దేలింపు మనుచు ననిపినఁ, జాలం బాదుగ నతండు సలుపుచు నుండెన్ 154
క. అలకాఁపువగల చిలుకల, కొలికికిఁ దమి యింతయైనఁ గోల్పడక మదం

బలరాని యుండ నొకనాఁ, డెలమిని నయ్యార్యదేరి హిత మలరారన్. 155

చ. ముదుకరుమాలుగుడ్డ భుజమూలమునం గిడితంబుమీఁదఁ బ్రాఁ
తది యగుదుప్పటంబు మొలఁ ద్రాసును గిసరయుండు లిత్తి స
న్నది చెలవంకనామము వినాయకు నుంగర మంగుళంబునన్
బొదవఁగ రత్నగుప్తుఁడు సమున్నతి నింటికి రాఁ బ్రియంబునన్. 156

క. ఆసత్యకేళినీసతి, నాసత్యమాను వైశ్యనాయకురూపం
బాసఁ గొని చూచి మోహము, తో సరసము లాడుకొనుచుఁ దోషణ మొదవన్.

క. పక్కాకుఁ బోగా కిదు మని, చక్కటికిని బోయి పైఁట జాఱఁగ నెదుటన్
మొక్కనఁగ వొప్ప నిలఁబడి. దక్కిలి వి.క నెందుఁ బోయెదవురా బావా

తే. అనుచుఁ దమి నిల్పలేక నయ్యంబుజాక్షి
వలుదగుబ్బలఁ గౌఁగిట బలియఁబట్టి
సురతకేళులఁ దేలించి చొక్కుచుండ
నపు డటకు వచ్చి యయ్యంగదాఖ్యయుండు 159

ఉ. వచ్చుటి రెడ్డిసాని తలవాఁకిలి దీయు మటంచుఁ బిల్వ లో
హెచ్చినసాధ్వసార్తి నపు డెంతయు వైశ్యుఁడు సంచలింపఁగా
నచ్చపలాక్షి వాని భయమందకు మం చొకగాదెలోపలం
జెచ్చెర నుంచి నాయకుని చెంతకుఁ జేరి మహానురాగయై. 160

ఉ. వాకిలి దీసి చొక్కటపు వాలుగకన్నులఁ దేలఁ జూచి నా
ళీకదళాక్షి కుందనపులిబ్బుల నేలెడు గుబ్బచన్నొనల్
సోఁకఁగఁ గౌఁగిలించి చెలి సొంపునఁ గేళిగృహంబులోనికిం
దోకొనిపోయి వానిరతినూతనసంభవపారవశ్యయై 161

క. అలకాఁపుసంపదల నల, రలకాఁపువధూటియూననాలంకృతికా
ర్యాలకాపుంజతయై వే, ద్కలఁ గాఁపుర మొప్పఁ జేయుకాలమునందున్. 162

ఉ. నల్లనికమ్మిపచ్చడము నాదుమ బొట్టును గుచ్చుటద్దముల్
తెల్లరుమాలు వల్లె మొలఁ దిత్తి కరంబునఁ గోలవ్రేళ్ల నం
ధిల్లిన వంకుటుంగరము తీరగువ్రాజలజంటగుండ్లు రం
జిల్లఁగ వచ్చి రెడ్డి తనచెల్వగువాఁకిలి దీయఁ బిల్చెనన్. 163

క. ఆరెడ్డి నిద్దఱు మిండలఁ, బాయక రతిసల్పు కాఁపుపడఁతుక యొంటుల్
మేయించి బొంకవలెఁ జెపు, మా యని చక్రాంగవంశమండన మవినన్. 164

ఉ. ఆవచనంబు వేడ్క విని యాదల యూఁచి నిడూర్పు పుచ్చి హే
మావతి పల్కె హంసవర మాటికి మాటికిఁ బృచ్ఛ యేల నీ

వే వినుపింపుమా వినెద వింత సుమీ తెలియంగరా దట
ట్లో విశదంబుగా ననిన నుత్పలగంధికి హంస మిట్లనున్. 165

చ తననిజనాయకుం డిటులఁ దల్పు సదల్పు మటంచుఁ బిల్చినన్
విని యలవన్నెకాఁడు భయవిహ్వలుఁ డైన ఏడంకవద్దురా
యని నగి వీఁపుఁ దట్టి చను మాపగఁ జాటుచు మళ్లి చూడ కే
మనకయుఁ రెడ్డితోడ నని యాసఖి పంచిన నాతఁ డంతటన్. 166

వ పంచి దని యప్పుడు. 167

క. త్వరితమ్మునఁ బలవాఁకిటఁ, దెరచుక బంట్రవుతు నోటితీఁటయుఁ దీరన్
బోరిబోరి ఏదరుచుఁ జనియెడి, తెఱఁగు నిరీక్షించి రెడ్డి తెగువ న్నగువన్. 168

తే పిలిచి కోపారుణాక్షుఁడై పేర్చి పలికె, నేమిబంట్రవుతుగాఁ డిటు లెమ్మెమెఱసి
వచ్చినాఁ డదిగాక తా వదరుకొనుచుఁ, బోవుచున్నాఁడు సెప్పుమా పువ్వుబోఁడి

క. అని పతి యడిగిన జడియక, వినుమా యని రెడ్డిసాని వింతలు గులుకన్
నునునగ వొప్పఁగఁ జెప్పెను, గనుమా యీసెట్టిగానిఘుర్ణ మొనపన్. 170

తే నగరివారలు పిల్చుచున్నా రటంచుఁ, దఱుముకొని రాఁగ నిలుఁజొరఁదలుపువేయ
గోడతఁడు దూఁకి వచ్చితోడ్కొనుచుఁ బోవ, రెడ్డి లేఁడుగదా యని యడ్డపడితి.

ఉ. అంతట నీవు వచ్చితివి యాతఁడు నాగ్రహవృత్తిచేత న
న్నెంతయుఁ దూఱుకొంచుఁ జనియెన్ మగడా యని చెప్పి వైశ్యునిం
జెంతకుఁ జేరఁ బిల్చిన వసించుకుసూలము వెళ్లి సాధ్వసా
క్రాంతశరీరుఁడై యెదురుకట్లకు వచ్చిన రెడ్డియిట్లనున్. 172

తే. వానిదయఁ జూచి నే నున్న వాఁడ నీవు, భయపడకు సెట్టిగా యని పల్కరించి
పొమ్మనిన మస్తకవిధూననమ్ము చేసి, యేగె నాతఁడు తనయింటి కేమి యనక. 173

ఉ. ఆవిధి బొంకనేర్చిన నృపాగ్రణిడగ్గర కేగు మన్న హే
మావతి నాసికాగ్రమున మాటికి వ్రేలిడి కర్ణపత్రశో
భావళి చెక్కుల న్నటన మాడ శిరం బటు లూచి మెచ్చుచున్
వేవినఁ జూచి యంత నిజవేశ్మముఁ జేరఁగ నేగ గొబ్బునన్. 174

క. ఈఁగరిమను నిజగృహమున, కేగి ధరాధీశమోహహృదయాంబుజయై
యాఁగజగామిని యొండొక, లాగున దిన మెల్లఁ గడపి లలినిశ యైనన్. 175

చ. ఘనశితికంఠకంఠకలకంఠఘనాఘననీలకంఠకం
జన యన ఝంజరీటబలశాసననీలతమాలమాలికా
ప్రణుతమృగేక్షణాచికురభారమృగీమదచంచరీకకా
ననాటికోటికజ్జలవనద్విపసన్నిభ మైనచీఁకటిన్. 176

ఉ. కొప్పున జాజిక్రొవ్విరులు గుంకుమగంధవుఁబూఁత గుబ్బలం
గొప్పసుపాణిరాసరులు గోమలదేహలతాంతపల్లికం
గప్పెడుసొమ్ము పెక్కసిరులు గన్నులపండువు లాచరింపఁగా
సెప్పటియట్ల వచ్చి హరిణేక్షణ నిల్చెను హంససన్నిధిన్ 177

ఆ. నిలువఁ గలువకంటిచెలువంబు వీక్షించి, దినముదినము కొక్కతెఱఁగు దోఁప
సొగసుఁ బూననేర్చుసుందరాంగివి నీవె, యనుచు మెచ్చి హంస మనియె సతికి.

పదునాఱవరాత్రికథ.

మ. పొగడం జొప్పడు సౌరసేనజగతిం బుణ్యోపలబ్ధం బనే
నగరం బొక్కటి యందుఁ గాఁపురము దీర్ఘప్రౌఢితో నుండు భ
ద్రగుణోపేతుఁడు సూతవంశజుఁడు శుద్ధాలాభిధానంబునన్
దగఁ బెంపొందినవాఁడు రూపజితకందర్పుం డతు భామామణీ. 179

గీ. రాజ నలరాజ రతిరాజ రాజరాజ, రాజరాజాత్మజామర్త్య రాజ వదన
రాజ రాజితరేఖావిరాజమాన, సౌష్ఠవాకారసంపత్తి జరుగు నతఁడు. 180

క. తరణిజను దరణిధరణీ, తరుణీరమణీయవేణిఁ దతనిర్ఝరిణీ
వరరమణీమణిక్రీతజన,దుతితాటవ్యరణిసుగుణధోరణి యమునన్. 181

తే. ఈఁదుకొయ్యలు తెప్పలు నీఁదుకాయ, లరడ లరికోళ్లు పడవలు తరులు పుట్లు
చేపడవ లోడ లాదిగాఁ జెలఁగునట్టి, యంబుతరణంబులకు నెల్ల నధిపుఁ డతఁడు.

క. ఆకర్ణదఘ్నపుణ్యాక, ళాకర్ణనలలితహృదయుఁ డసమానయశుం
డాకర్ణధారుఁ డంహతి, ధీకర్ణుఁడు ధీవరకులదేవుం డరయన్. 183

తే. కొడమ తిట్టిడ్డకొడకు ద్రొబ్బుడుపటంబు, చాప యొత్తిలిగూడయుఁ జల్లుదూఁడు
లుంటకాలంబు తెరదీములుసురుగాల, మొసుకుగొరకపుణుకుసొక్కు లెసఁగుచుండు.

క. మెడవల సన్నపువల త్రో, పుడువల డొంకవల మింటముక్కిడివల దాఁ
టుడువల సింగిత మనుకువ, లెడవల కుండెవల లోదు లెసఁగెడివలలున్. 185

సీ. నీరుకుమ్మరపుర్వు నీరేఁగె తలకప్పు తెలిదమ్మకరివేల్ల శాలికె నత్త
గుల్ల చుట్టుడుగుల్ల కురిమింద నాచుదు గవ్వ మురుండము కాకిచిప్ప
నులిగుల్ల యెరబిల్ల పురుగు గోదురుగప్ప కప్ప కత్తెరి యెంద్రకాయ జెలగ
గులకరింతయు నీరుగుట్టు శంఖనఖంబు పలుకాసినసిమిరి బంగపురువు

తే. పెలుక నిర్ఘాత కోచుఁ తాఁబేలు పిడక, మొసలి శింశుమారము పెద్దమొసలి నీరు
పాప నీరెన నీర్పంది ప్రాచిపురువు, లాదిగాఁ గలగానిజంతువు లన్ని విడిచి. 186

సీ. కొరదు దాసరికొయ్య కొఱ్ఱమీను సులసముచ్చంగి బేడిస జెల్లచారమీను
వాలుగు ముకుదొమ్మ వస్లికతట్ట చ్చ, త్రాడికాసు పూమేను కడిసెలంబు
పక్కి చిత్తర నీరుపాపెర మలుగు మీ, నరిజె యిల్లెపుచేప యాకుజెల్ల
పిసికల్లు రుజు తేలు మేను తొల్లికసాతి గొరక మాపురమును గుంటముక్కు

తే. మోర పక్కెర దొండును గూరముక్కు, పుల్లరుజు గెజ్జ గెండయు బొమ్మడాయ
యల్లెదమ్ముప్పుచేపయు గొల్లదొందు, పరిగెరొయ్యాదియగుమీలఁ బట్టు నతఁడు.

క. కులకాయకపుంజాలకు, కులనాయకమంబుతరుణకోటీశత్వం
బులు జారక్రియాశాసన, ములపడు కుద్దాలుఁ డందమాసన మెలఁగున్. 188

తే. మేఁబలువాలుగల నేలుమిసిమిగ్రాలు, కన్నుగఁడాలు మరువాలుకరణిఁ బోలు
మురిపెములప్రోలు కల దొక్క ముద్దరాలు, వానియిల్లాలు దొమ్మరవానిడోలు

తే. దానినామంబు తగు భద్రసేన యనగ, రూపయౌవనగరిమ నారూఢి కెక్కి
యీజగంబు జోడును సరిసాటి యెందు లేక, విఱ్ఱవీఁగుచు నుండు సావిద్రుమోష్ఠి. 190

సీ. జడ చిల్వయాస్యంబు శశి నొసల్ నెల బొమ ధనువు లక్షులు తొవలన్నాస గంధ
ఫలి చెవుల్ శ్రీ దంతములు మొల్లలధరంబు తళిరుచెక్కిళ్ళద్దములు గళంబు
జిగిశంఖ మంగుళుల్ పగడాలు కరము లబ్జములు కక్షములు భోగములు భుజము
లు లతలు గుబ్బలద్రులు ఎళు లూర్ములా వాల్నాభి గుహ గౌను బయలు కటులు

తే. దొడలనంట్లు మోఁకాళు బిరడలు పిక్క
లు శరధులు గుల్ఫములరడలు ప్రపదములు
కూర్మములు గోరు లుడు లంగులు మహోత్ప
లములు వెళ్ బల్కులైయై యొప్పు లలన కెపుడు. 191

క. కెంపా వాతెర జిగిబిగి, శంపా నును మేను మోము సౌరందుని మేల్
సొంపా బలభిన్మణిఘృణి, గుంపా కుంతలవిభూతి కోమలి కెన్నన్ 192

సీ. సారంగసారంగసారంగములఁ గేరు గమనంబు కనుదోయి కచభరంబు
సారాబ్జసారాబ్జసారాబ్జముల నేలు వదనంబు కంఠంబు పదయుగంబు
పున్నాగపున్నాగపున్నాగములఁ బోలుఁ దీరైన నాభిసూగారు నడుము
తారకతారకతారకమ్ముల మీఱు దంతముల్నఖములు దరహసములు

తే. పడిఁ బ్రవాళప్రవాళప్రవాళగతి న, ధరము భుజములు వ్రేళ్లు కెత్తావి మోవి
రమ్యతరచక్రచక్రచక్రములఁ దెగడు, ముదితజఘనంబుచనుగవ మణుఁగులరయ,

ఘు

క. మబ్బులు గ్రమ్మెదు గ్రొమ్ముడి, జొబ్బిల్లెదు, తేనెమోవి సొబగౌ మొగమున్
సిబ్బెంపుగబ్బిగుబ్బలు, నిబ్బరమా పిఱుఁదు తొడల నిగ్గుచెలంగున్. 194

సీ. మృగధరబింబంబు మెలఁత నెమ్మోము మృగంబు కన్దోయి ధరంబు లుదుటు
గబ్బిసిబ్బెపుచనుగుబ్బలు బింబంబు తావిచక్కెరలొల్కు మోవి కీవి
సుమచాపబాణంబులమరు పాదమ్ములు సుమముల నవ్వుచాపములు బొమలు
బాణము ల్క్రొవ్వాఁడి రాణించు వాల్చూపు లళులు నిద్దపు గుటిలాలకంబు
తే. లమృతధరమావిహారంబులలరుచురులు, నమృతములుపల్కులుకుదరంబు రమణిగళము
మోవికెంపుల చిపుళ్ళు సమ్యక్కరములు, హారములు దంతపంక్తిసోయగము లరయ.

ఆ. భ్రమరకములఁబోలుభ్రమరకములడాలు, పృథులకుచములొ యయఁబృథులకుచము
లతనుభామఁగేరు నతనిభామాకృతి, యిలరుఁ గొమ్మఁదెగడు నలరుకొమ్మ. 196

శా. ఆరాజన్ముఖ మావినీలచికురం బాచెక్కుటద్దంబు లా
శ్రీరమ్యాధర మాభుజాలతిక లాసిబ్బెంపుచన్గుబ్బజో
డారోమావళిపొంక మానడలయొయ్యారంబు వీక్షింప న
మ్మారుండైనను దానిసంగతికిఁ బ్రేమన్ బంటు గాకుండునే. 197

తే. ఆదియుఁదల్లికి జనియించి నది మొదలుగ
సంగమాపేక్ష తలకెక్కి చాలఁదిపురు
నంత నుపకాంతసంగతి యబ్బె నేని
యాకసముతూఁటు వొడుచుకయైనఁ జనును. 198

సీ. కలికిచౌకాణంపుబెళుకుచూపులు ముద్దు కనుబొమల్జంకించుకొనెడు హాయలు
కలయికమాటలఁ గరఁగించు చెలువంబు లాస పుట్టఁగ నవ్వునట్టినేర్పు
తేలించి చేతులు ద్రిప్పెడు పొంకంబు హర్షించి తాను చుక్కనెడు సొబగు
చిన్నెలవసఁ జూపి సన్నఁ జేసెడితీరు ముక్కుపై వ్రేలిడి చొక్కుపగలు
తే. వలుదగుబ్బలఁ బయ్యెద వైచు రీవి, నఱకుమెట్టెలరొదవిన నడుచు సొబగు
వినుత్రిలోకములందుండు వెలదులందుఁ, గానఁబడ దెన్నటికి నైనఁగమలగంధి.

తే. అదియుఁ గ్రొవ్వున వీడు వాఁడనక చొచ్చి
టెక్కు గలవాని రూపుసొంపెక్కువాని
బలము గలవాని రతులఁ దేర్పడినవాని
గనిన విడువదు వానితోఁగలసి కాని. 200

వ. ఇట్లు ప్రతిదినప్రవర్ధమానానూనమోహాతిరేకంబున నన్యమానవవిలాసమీనకేతనా
యోధనాధీనమానసాంభోజయై యయ్యంభోజనయన విజృంభించి మెలంగుచున్న
యనంతరంబున. 201

చ. ఒకఁడు కిరాతదేశమున నుండెడు కోమటిపోలిసెట్టిపు
త్రకుఁడు హిరణ్యనామకుఁడు తండ్రి యదల్చిన నల్కతో సఖి
ప్రకరము గొల్వఁగా సుకృతిపాటవ మొప్ప మహానదుల్నిధుల్
సకలముఁ జూడఁ గోరి చనె సత్వరయానమునన్ ముదంబునన్. 202

వ. ఇట్లు చని చని. 203

ఆ. బదరికాగుహేక్షుకదళికాచంపక, నహుషదేవదారునైమిశములు
దండకావనంబు దనరు వింధ్యాటవి, యాది యగుమహావనాళు లరసి 204

సీస మాలిక. గంగ సరస్వతి కాళింది గౌతమి, చిత్రోత్పల విశాల శిఫ చంద్ర
భాగ కావేరి విపాశ సితాలక, శీతలవాహిని సింధు సరయు
గిరి విరావతి గండకి దశార్ణ కృష్ణవే, ణిక శంకమాల దేవిక తృణఘ్ని
బహుళ విశాఖని బ్రహ్మభాగ సురస, వాలుకావాహిని వర్ధమాన
శోకావధూతపినాకిని ఋభుతామ్ర, పర్ణి వలనితామ్రవతి వితద్రు
నర్మద బాహుక నంద చిత్రిత యంత్ప, లావతి కపిల మాల్యవతి త్రిదివ
లక్షణ హారిణి కలాంగలిని త్రినామ, ద్యుమతి కుముద్వతి తుంగభద్ర
ఋషిత జితాపగ ఋజ్వాభద్ర సునంది, భృగువర గండకి భీమరథి మ
హాజల గోమతి హంసావళీశ్వర, గండక హరిగండక శతభద్ర
బ్రహ్మగండిక నీల పద్మావతీ శావ, తి హిరణ్యశాఖావతి హిమక్రౌంచ
హరితల మానస హంసకంబు సుమేఘ, సౌభద్ర కౌశిక చక్రధార
శ్యామ మహోత్కట సోమ మహావక్ర, శౌక్తి పాశావతి చంద్రమత్త
పంచగం ధ్యరుణప్రభాంజని వలరవ, వజ్రవాలుక శూక వరుణ వక్ర
పంచమహామాయి ఫల్గుణి సురకర్త్రి, మధనుష్మతి వితస్త చంద్రవక్త్రి
స్కందావతి సమూల చక్షుక దంబక. పుండరీక పయోష్ణి భూత పాద
కూట వైఘయుఁ జిత్రకూట వేదవతి న, క్రవతి వేగవతి వేత్రవతి గర్భ
వతి యింద్రనందియుఁ గృతమాలకృష్ణపా, దజయంత వందశాత్రాఖ్య శుక్తి
మతి హరిధృతి సువర్ణతటీ మణిప్రభా, ప్లక్ష కుజల పిప్పల శుచి సింధు
వర్ణ కాశ్యపి మణికర్ణిక మందాకి, ని మలప్రహారి సానుమతి క్షీర
కౌమోదకీ సఖీమోమిత కరతాళ, వేదత్రయి మయూఖ విలయ విదిత
భవనాశనియు సర్వపాపహ కటికక్షి, ప్రోదవేదస్మ జంబూర కుంభ
కరణి త్రిసంధ్యయు గాయత్రి ఋషికుల్య, ప్రభ విష్ణువు వికూట రత్నకృష్ణ
తోయపాపఘ్ను విద్యుత దౌర్గ్యసర్వదా, వైర్ణదృష్టిద్యుతి వందవార
శిఘ్రోదయుఁ బ్రణీతచెయ్యేరుగుండ్లక, మ్మయుఁ గుందమొదలుగా మహిఁదనర్చు

తే. పుణ్యకూలంకషాబృందము లన మంద, వికస దరవింద గంధిల విపుల కమల
ఝురరవంబుల నురుభక్తి జలక మాడి, సకలదానాదిసత్క్రియల్ సలిపె నంత. 205
తే. శార్ఙ్గకోటి గదాకోటి శంఖకోటి, చంద్రకోటి శరకోటి చక్రకోటి
సిద్ధకోటి మహాకోటి చిత్రకోటి, పుణ్యకోటి ధనుఃకోటి ముక్తికోటి. 206
తే. పద్మసర సీంద్ర సరసిని బ్రహ్మసరసి, శుభ్రసరసి మహాసర సభ్రసరసి
గృధ్రసర సీందుసరసి నిక్షీరసరసి, మానసరసి నన్నిట స్నానమాడె. 207
సీ. స్వామిపుష్కరణిలో స్నానంబు గావించి శశిపుష్కరణి నీళ్లు చల్లులాడి
చంద్రపుష్కరణిలో జలకంబు ఘటియించి సోమపుష్కరణిలోఁ జొచ్చి పారలి
గుహపుష్కరణి నీత కొమరొప్ప నొనరించి యమృతపుష్కరణిలో నాడి వెడగి
నిత్యపుష్కరణిలో నీళ్లాడి చిత్రపుష్కరణిలో స్నానకక్రమము జూపె
తే. శంఖపుష్కరణిని గ్రుంకి చక్రపుష్క, రణి మునిఁగి దేవతాపుష్కరణిఁ దొలంచి
క్షీరపుష్కరణిని దూఁకి సేతుపుష్క, రణిని మజ్జనమాడి సరాళముగను 208
సీసమాలిక. మత్స్య కూర్మ వరాహ మాండవ్య నరసింహ, రామ పరశురామరామవామ
న మహేంద్ర చక్ర గోనారద శంఖపాం, డవ శార్ఙ్గ పత్యగస్త్య విజయ జయ
కపిల వసిష్ఠ మార్కండేయ భృగు జహ్ను, వాయుముని బ్రహ్మ వరుణ విష్ణు
ధర్మ పరాశర దామోదర కంపిజల శుక గౌండిన్య గాలవ హిరణ్యా
వసు కృష్ణ శాండిల్య వజ్ర కౌశిక ధనం, జయ ముక్తిదేవర్షి సర్వాప్స
ల సరస్వతీ ముద్గల భరత పర్వత, వరమకాశ్యప శేష పంచగోప
రైభ్య భరద్వాజ శైభ్య తుంబురు గౌత, మ జటిల భార్గవ మాధవ గురు
భాద్రవ్యపుణ్య గోపాల ముకుంద త్రి, విక్రమ సౌర గోవింద మోక్ష
కు ల్యాచ్యు తామృత గోమద సురకృప, నారాయణ మను జనార్దన హరి
వైకుంఠ కేశవ వాసుదేవ పతంజ, రి జరధ ధన్వంతరి కురు భోగ
పావన శ్రీధర పావన ప్రద్యుమ్న, పురుషోత్తమ పరమపురుష సిద్ధ
పాతక నాశన పాపహర ణ్యోరు, విమతి భాస్కర మధుకమల సోమ
ఆ నామధేయములను భూమిలో సార్థత్రి, కోటితీర్థములను మేటి వసఁగఁ
దనరు నట్టినూటయేనిమిది తీర్థాల, స్నానదానవిధులు సలిపె నంత. 209
క. తిరుకోశము నూతిలోటయు, చెరువు మడువు లొండు కుంట చెలమ వడియలో
నెరు బుగ్గచాఁగు దొనతల,పరిగుండము కాల్వ డిగ్గి బావి దొరువులన్ 210
సీ. సంకల్పములు సెప్ప సాగు బ్రాహ్మణు లుండ, స్థైరవాక్యం బిచ్చి భక్తితోడ
స్నానంబు గావించి సంచిమాత్రము దక్కఁ, గలధన మెల్ల బావల కొసంగి

కపిలగోఘృతములు క్రముకపర్ణంబులు, గుడములు ఫలములు గుగ్గిలములు
గానుక ల్వత్తులకట్టలు పూలస, రాలు గైకొని మోదరసముఁ జిల్క

తే. నార్ద్రవస్త్రంబు లంగంబు లంట వడఁకి, కొనుచు నమ్రత నడుగడుగునకుఁ బెద్ద
మాట గోవింద యనుచునునూఁటయెనిమి,దితిరుపతులలో స్వాములఁ దెలియఁ జూడ

వ. మఱియుఁ దలంచి చనిచని. 212

మంజులగతిరగడ. శ్రీవైకుంఠక్షేత్రంబునఁ దగుఁ వాసుదేవునకు వందన మొనరించి
యామోదస్థలియందలి సంకర్షణునకుఁ గర్ణాచ్ఛాదనములు నిడి
సరవిఁ బ్రమోదస్థలమునఁ జెలఁగిన, ప్రద్యుమ్నునకును బ్రణతి యొనర్చుచు
సమ్మోదాఖ్యస్థలమున నుండెడు, ననిరుద్ధునకు సమారాధన మని
సత్యలోకమున సతముగ నెనసిన, విష్ణునకు గోవిందలు సల్పుచు
సూర్యమండలము సొంపుగఁ బ్రబలిన, పద్మాక్షునకుఁ బ్రపత్తి వహింపుచు
క్షీరాబ్ధిస్థలి శేషశయనునకు, హస్తస్వస్తిక మనువందింపుచు
శ్వేతద్వీపక్షితిఁ బ్రభవించిన, తారకహారికిని దండము లొసఁగుచు
రమణబదరికారణ్యం బందలి, నారాయణునకు నమ్రత లొసఁగుచు
నైమిశపుణ్యవనంబునఁ బొందిన, హరికిని మంగళహారతు లెత్తుచు
దనరు హరిక్షేత్రంబున నెలకొను, సాలగ్రామస్వామి గణింపుచు
బొసఁగ నయోధ్యాపురిలోఁ జెలఁగెడు, రఘునాయకులకుఁ బ్రణిపాతము లని
మధురాపురిలో మహిమలఁ జెందినఁ బాలకృష్ణునకుఁ బ్రాణాచారము
మాయాస్థలిలో మధుసూదనునకు, నిరతం బల్లో నేరేళ్లను కొని
కాశస్థలిభోగశయానునకును, నమరంగ నూర్ధ్వశయంబుఁ జొనుపుచును
దలఁప నవంతీస్థలిలో నవనీ, పతిదేవునకును బ్రాంజలు లిడుచును
ద్వారవతీ యాదవకులభర్తకుఁ, దాళహస్తములు దప్పక కొట్టుచు
వజ్రపురిని దావలమై చిక్కిన, గోనప్రియునకు గొబ్బిళ్ళచుచును
పసలిగ బృందావనమున నిలిచిన నందాత్మజునకు నతు లొప్పించుచు
నలరఁగఁ గాళియహ్రదతలమునఁ గల, గోవిందునకును గొండీ లెన్నుచు
గోవర్ధనమున గొలువై కన్పడు, గోపవేషునకుఁ గొణిగె లొనర్చుచుఁ
దనరు భక్తలోచనము భవఘ్ను, స్వామికి భక్తస్తంభనఁ బట్టుచు
మహిమ వెలయ గోమతపర్వతమునఁ, జేరినకొంగికి సేవ లటంచును
రమ్యహరిద్వారమునఁ బ్రసన్నుం, డైనజగత్పతి కభివాదన మని
చాలబ్రయాగస్థానమ్మునఁ గల, మాధవునకు నస్నానకరంబులు
గయలో సాక్షాత్కారము నొందు గ, దాధరునకు జోతలు చెల్లింపుచు

గంగోదధిసంగమస్థలిఁ జెలఁగిన, శ్రీవిష్ణువునకు జేజేలాగుచుఁ
చిత్రకూటమున నేమం బందిన, రాఘవునకు నేత్రనిమీలన మని
నందిగ్రామమునను జెలువొందిన, రాక్షసఘ్నుఁ డగురామున కెరగుచు
సరవిఁ బ్రభాస్థలి సంచారుం డగు, విశ్వరూపునకు వినుతులు సేయుంచు
శ్రీకూర్మస్థలిఁ జేకొను కూర్మ, స్వామికిఁ బుష్పాంజలు లర్పించుచు
నీలాచలమున నెలకొను పురుషో, త్తమునకు హారతులు దండిగఁ జేర్చుచు
సింహాచలమున జెందు మహాసిం,హాకారునకు జోహారులు నెరపుచుఁ
దులసీవనమునఁ దులకించు గదా, ధరునకుఁ జర్యలు తఱుచుగఁ గల్పుచుఁ
కృతశౌచస్థలిఁ గేళిక లొందెడి, పాపఘ్నునకు సపర్యలు సలుపుచు
శ్వేతాద్రిస్థలిసింహాలోచనున, కెలమిని గేకిస లిచ్చుచు భక్తిని
ధర్మపురక్షేత్రము యోగానం, దస్వరూపునకు దాస్యము సలుపుచు
శ్రీకాకుళమున సిస్తుగఁ దోఁచిన, యాంధ్రనాయకున కర్చన మనుచుచు
ఘనత నహోబలగరుడాద్రివిహార, న్యాసురవఘ్నునకు నతిజోబిళ్లని
పాండురంగమునఁ బాటిలు విట్ఠల, దేవునకు సదా దిగ్విజయము లని
వేంకటగిరిపై వెలసిన తిరువేం, గడముడయానులఁ గాంచి నమస్సులు
యాదవపర్వత మందలినారా, యణునకు జయజయ లావర్తింపుచు
ఘటికాచలమునఁ, గల్గు నృసింహుని, గృపణత్వంబునఁ గీర్తనఁ నడుపుచు
వారణగిరిపై వరదస్వామికిఁ, బిడికిలింత లని పెంపుగ నొడువుచుఁ
గాంచీపురిలోఁ గమలాక్షునకును, మోదముతోడుత ముకుళితకర మని
యొప్పన నుండు యథోక్తస్థలము య,థోక్తకారునకు దోయిలి దీర్చుచుఁ
బరమస్థలిలోఁ బరమేశ్వరునకుఁ, గర మర్థింపుచుఁ గన్నుల మ్రొక్కుచుఁ
పాండవభూస్థలిఁ బాండవదూతకు, నెలయుబాహువులు వైపునఁదీర్చుచు
విక్రమస్థలిఁ ద్రివిక్రమహరికిని, సారెకు సారెకు స్వాగు భళా యని
కామాక్షిలోఁ గణుతికి నెక్కిన, శ్రీనృసింహునకుఁ జేతులు మొగుపని
యష్టభుజస్థలి నష్టభుజునకును, జిత్తము రంజిలఁ జిన్నిపువ్వు లని
ప్రవాళస్థలిని బ్రవాళవర్ణునకు, నమర నమోనమ యని వర్ణింపుచు
దీపాభస్థలిదీపాభునకును, మోహముతోడ నమోవాకం బని
రాజిలు గృధ్రసరస్తీరస్థలిఁ, గలుగు విజయరాఘవునకు శర ణని
రసికతవీక్షారణ్యశయానపు, వరరాఘవులకు పరపుకరం బని
తోతాద్రిస్థలిఁ దుంగశయాన, స్వామికి నిత్యోత్సవములఁ బనిగొని
యలరు గజస్థలమందు గజార్తి, ఘ్నునకు శయద్వయిఁ గోలాటం బని

బలిపురమందుల బలియును మహాబల, దేవున కిదిగో తిరువారాధన
భక్తసారమునఁ బ్రబలు జగత్పతి, కిని సంధించిన గిడిగిళ్లో యని
యైంద్రస్థలమున నవతారముగొను, దేవదేవునకు ధృతహృత్పుటములు
గోపపురస్థలి గోపదేవునకు, నెలమి బ్రదక్షిణ మేగెద గొబ్బున
శ్రీముష్ణస్థలిఁ జెలఁగు వరాహ, స్వామికిఁ దేర్చెదఁ జంకలఁ జేతులు
మహిత్రస్థలమున మసలక పాదలెదు, పద్మాక్షునకును బడుబాటలు పడి
శ్రీరంగస్థలి శేషశయనుఁ డగు, రంగస్వామికి రహి మ్రొక్కెద నని
శ్రీరామస్థలి సీతాప్రియునకు, మానక యెప్పుడు నమస్కారము లని
శ్రీనివాస మనుక్షేత్రంబునఁ గల, పూర్ణమూర్తి కిదె పొరిఁ బూజింపని
స్వర్ణమందిరసువర్ణస్వామికిఁ, గేరుచు జరపెద గిడిగిళ్లనుచును
వ్యాఘ్రపురస్థలియందు మహాబా, హుస్వామికిఁ గే లొసఁగెద హితముగ
నాకాశనగరమం దనువొందెడు, హరిమూర్తికి నిదె యప్పాల్ దిరిగెదఁ
బరఁగ నుత్పలావతగస్థానం, బందలికౌరికి నారాధన మని
మణికూటస్థలి మలయును మణిప్రభు, పెరుమాళ్లకుఁ గడుఁ బింపిల్లాడుచు
విష్ణుపురంబున విలసిల్లుమహా, విష్ణుస్వామికి వెన్నెలకో లని
భక్తస్థానము భక్తిప్రదునకుఁ, బొసఁగఁగఁ జేసెదఁ బొర్లుదండములు
శ్వేతప్రార్థన క్షేత్రం బందలి, శాంతమూర్తికిని సంసర్గంబులు
నగ్నిపురస్థలియందు మురద్విషు, నకు నొనరింతుఁ బ్రణామము లూకొని
భార్గవతలమున భరతస్వామికిఁ, గీలించెద లంకెగఁ గేల్మొడతలు
వైకుంఠపురీవాసుం డై తగు, మాధవునకును నమస్కృతిఁ జేర్కొని
పురుషోత్తమునకుఁ బొల్పుగ భక్తిస, భాస్వామికి నిజకైంకర్యం బని
చక్రతీర్థసంచారిసుదర్శన, దేవుక మదిఁ బ్రార్థించుచు నంతటఁ
గుంభకోణమునఁ గొనకొని కదలని, శార్ఙ్గధరు నుపాసనఁ జేసెద నని
భూతస్థానము పురమును నెళవగు, శార్ఙ్గస్వామికిఁ జాగుబడికె లని
యరయఁ గపిస్థలమందలి దంతా, వళవరదునకు నివాళికరము లని
చైత్రకూటమున సరసతఁ గొల్వగు, గోవిందునకును గొల్పుడు చేతులు
నుత్తలతలమున నుత్తమహరికిని, ఘనతరభక్తిని గైలాటము లని
శ్వేతగ్రావక్షేత్రంబునఁ గల, పద్మలోచనునిఁ బ్రస్తుతి సేయుచుఁ
బార్థస్థలమున బాగ వసించు ప,రబ్రహ్మమునకు రామరామా లని

కృష్ణకోటి యను క్షేత్రము లోని మ, ద్విషునకు నిదె తొంగలిపా ట్లని
నందపురీభవనంబందు మహా, నందునకును శరణార్థి ఘటింపుచు
వృషపురస్థలిని విడియు విహాశ్రయ, దేవుని కిదిగో దీవెనకో లని
కడక సంగమగ్రామం బందలి, సంగమస్వామికి సాగిలింత లని
తనరు శరణ్యస్థలము శరణ్యా, స్వామికి నిదెకైవారపుచె య్యని
చె న్నగుసింహక్షేత్రమహాసిం, హస్వరూపునకు హస్తార్పణ మని
మణిమంటపమున మల్లరిసామికి, బొందించెద గోవింద లటంచును
నిబిడస్థలిలో నిబిడాకార, స్వామికి మతిగై చాపు లొసంగుచు
ధానుష్కస్థలిఁ దలఁకొను జగతీ, శ్వరునకుఁ బెట్టెద సరిబెంకణ మని
మాహురిమందసమానతపిడిసిన, కాలమేఘునకుఁ గైమోడుపు లని
చక్కని మధురాస్థానమ్మునఁ గల, సౌందరరాజస్వామికి మేలని
యనిశంబును వృషభాద్రిసి యిళఘురి, పేరిటిహరికిని బేడిస లెన్నుచు
వరగుణస్థలవ్యాపకుఁ డగుసా, ధస్వామిని బరధ్యాన మొనర్చుచుఁ
గురకస్థలమునఁ గూర్చున్నరమా, సఖుని మంత్రపుష్పము ౘడి వేఁడుచు
గోష్ఠిపురస్థలి గోష్ఠిపురస్వా, మికి నర్పించెద మేలుకొల్పు లని
దర్భసంస్తరస్థానంబందు శ, యానదాశరథి కతికై విష్కృతి
ధన్విమంగళకతలమున నెలకొను, శౌరికిఁ దగు పరిచర్య లొనర్చుచు
భ్రమరస్థలమునఁ బరఁగు బల్లాఢ్య, స్వామి సలా మని సత్కరమెత్తుచు
ధరణిఁ గురంగస్థలమందలిపూ, ర్ణస్వామి నివారణమునఁ గొల్చుచు
నవనివటస్థలమందలివిష్ణు, శ్రీమూర్తికి నిదె చెంగనలో యని
క్షుద్రనదీస్థలి శోభిలుచుండెడు, నచ్యుతునకును శిరోవనతులు నిడి
యంత ననంతశయనమందుండెడు, పద్మనాభునకుఁ బాణిమోడ్పు లని
ధృతి నూటెనిమిది తిరుపతులందుల, నవతారంబుల నలరఁగ వెలయుచుఁ
గృపతో మము రక్షించెడు స్వామికి, సలుపుదుఁ బదివేల్ సాష్టాంగంబులు.

వ. అని ప్రపత్తిపూర్వకంబుగా నష్టోత్తరశతతిరుపతులు సేవించి యంత. 214

సీసమాలిక. అభిషేకవల్లి మోహనవల్లి విద్రుమవల్లి చంపకవల్లి వజ్రవలి
మకరందవల్లి కౌమలవల్లి మాణిక్యవల్లి చందనవల్లి వచనవల్లి
జంబూరవల్లి కాసారవల్లి వసంతవల్లి శోభనవల్లి వసుధవల్లి
మరకతవల్లి నిర్మలవల్లి మౌక్తికవల్లి కస్తూరికావల్లి గంధ
వల్లి విభ్రమవల్లి వర్తులవలి వరహావల్లి నిక్షేపరాజవల్లి
యంబుజవల్లి విహారవల్లి వినోదవల్లి నిత్యోత్సవవల్లి చిత్ర
వల్లి మనోహరవల్లి కేతకివల్లి సారంగవల్లి కర్పూరగవల్లి
కల్యాణవల్లి శృంగారవల్లి మనోజ్ఞవల్లి మాయకవల్లి స్వచ్ఛవల్లి

సౌభాగ్యవల్లి కేసరవల్లి మాధుర్య మాలతీవల్లి సామ్రాజ్యవల్లి
మంజులవల్లి సంభ్రమవల్లి శుకవల్లి నర్తితవల్లి యానందవల్లి
కేయూరవల్లి కోకిలవల్లి సుందర వల్లి సుమంగలవల్లి మదన
వల్లి సరసవల్లి వైభవవల్లి కిసలవల్లి రుచివల్లి చారువల్లి
కౌతుకవల్లి శర్కరవల్లి వికసితవల్లి మండనవల్లి పరమవల్లి
హసవల్లర్యమృతవల్లి యనురాగవల్లిక సుమవల్లి సుఖవల్లి శుభ్రవల్లి
చంచలవల్లి భూషణవల్లి సుకుమారి వల్లి వనజవల్లి వామవల్లి
రంగవల్లర్యకలంకరత్నవల్లియు శ్యామ ల కుండలవల్లి వకుళవల్లి
విచికలవల్లియు వేదవల్లియుఁ బెరుం దేవివల్లియు భూమిదేవివల్లి
యలమేలుమంగ తాయారును బీబినాం చారు శ్రీరంగనాంచారుతాయి
కొమరొందు శ్రీచూడికుడుత్తనాంచారమ్మ చెలువొందుచుండెఁ బ్ శ్రీపరాట్టి
నం దగుపేళ్లఁ జెన్నొందు దయాస్వత సీతాభిధాన లక్ష్మీస్వరూప

తే. ములను నూటెన్మిదితిరుపతుల వసించు, విష్ణుమూర్తులతోఁ గూడి వివిధగతుల
నసుపమవిహారములమించు నమ్మవార్ల, పాదపంకజముల కతిభక్తి మ్రొక్కి 215

సీ. వారక పొయిఘాళువారుల గొనికూడి పరల భూదత్తాళువారఁ గొలిచి
ధీరతఁ బేయాళువారల దర్శించి పెరియాళువారల పేరు దలఁచి
నమ్మాళువారల నెమ్మదిఁగొనిప్పి తిరుమంగయాళ్వారి దెసియఁ జూచి
తిరుమఴిశయాళ్వార్లఁ బరికించి మఱి తొండరడిపొడియాళ్వార్ల కడిమిఁ బొగడి

తే. వేడ్కఁ గులశేఖరాళ్వార్లవినుతిఁ జేసి, మఱి తిరుప్పాణియాళ్వార్లమరుగఁ జెంది
మధురకవియాళువారుల మాట లెన్ని, నాథమునియాళువార్లకు నతు లొనర్చి 216

క. సాష్టాద్వైతుండం బిదె, వీక్షింపుం డనుచు జూపువిధిని బ్రపత్తిక్
నిక్షేపించి సుమేరుస, దృక్షంబుగ నున్నవైనతేయునిఁగొలిచెన్. 217

సీ. మత్స్యావతార నమస్తే మహాకూర్మ దేహ నమస్తే వారాహవరన
మస్తే నృసింహ నమస్తే వటో నమస్తే భృగుకుల నమస్తే దశరథ
తనయ నమస్తేర్కతనయావిభేదనోద్దండదోర్దండప్రచండవిక్ర
మతిబలోదగ్ర నమస్తే బలానుసంభవ నమస్తే బుద్ధ భవ్యరూప

తే. ధరనమః కల్కివేషసుందరసురారి, శక్రముఖదిక్పతిసరోజజాతరుద్ర
సిద్ధసాధ్యాదినుత నమస్తే యటంచు, వివిధవిష్ణుస్థలములు సేవించి వేడ్క 218

వ. తదనంతరంబ శ్రీశైల ఝిల్లి చక్రేశ్వర మూకాంబికాకోటీశ్వర గోకర్ణ కేదారహా
టకేశ్వర జంబుకేశ్వర బ్రహ్మేశ్వర పుండరీక పంచనదీశ్వ రారుణగిరీశ్వర జటా
నాథ వైద్యనాథ గౌరీనాథ రామేశ్వర శంకర నారాయణ సుబ్రహ్మణ్యస్థలాద్య

ధీశ్వరులగు నీశ్వరులను సేవించి వెండియు మహీమండలిం గలపుణ్యస్థలవిశేషంబు
లంజాచుచు సంచరించు నయ్యవసరంబున. 219

శా. సర్వద్వీపవతీప్రపూరితపయస్సంబంధధారాధరా
ఖర్వధ్వానధరోత్పతిష్ణుబిసకుగ్రాజ్యాప్యకూర్మాధికం
బుర్వింద్రాయుధపాతభగ్నకుటి వ్యూహాక్షుద్యాపక
త్రర్వత్ర క్షుభితాహిలోక మగుచున్ దప్పెంచె వర్షం బిలన్. 220

సీ. నెళనెళధ్వానులతో ఫెళఫెళ మనుగర్జితములు కర్ణక్షోభిదాధ మెనయ
ధళధళద్యుతులతో మిలమిల గ్గలమించు లక్షిబలౌద్ధత్య మడంచుచుండ
ఘుళఘుళార్భటులతో ఫళఫళా రనువాన ధార్తరాష్ట్రాదిమహోత్తనింపఁ
జిటచిటారవముతోఁ జటతట వడగండ్లుయువరాజముఖ్యులనొదుగఁ జేయ

తే. విజయవిఖ్యాతి నమ్మహావృష్టిసమయి, మమవపరధర్మవిలసనం బనిలజాత
ఖేలనము కృష్ణఘనయుక్తి చాలఁ గరఁగి, యువతిజనములు వినుతింప నతిశయించె.

క. ఆయెడ సఖు లొకఁ డొక్కఁడు, కూయిడి నితగూండ కెడసి గుసుకుపరువులం
బోయిరి చెంగటియూరుల, కాయూరవ్యుఁడు హిరణ్యుఁ డ స్తలితిగతితోన్. 222

తే. వడఁకు చట భద్రసేన యావాసమునకుఁ, బోయి నేను బ్రవాసి నోపుణ్యురాల
తడిసితిని వర్షధారలఁ దాళజాల, నేర్పెఱుఁగ నిందు రానిమ్ము నిద్రఁ జెంద 223

క. అని వేఁడిన వైదేశికు, ఘనకరుణాదృష్టిఁ జూచి కామిని పడుకో
మ్మని ముంగలిచావిడిఁజూ, పిన హా లక్ష్మీ యటంచుఁ జేరొక్కని యచటన్. 224

చ. తడిసినవస్త్రము న్విడిచి తాల్లపయి న్వైవ నారవేసి యో
పడఁతుక నీదు పెద్దలకుఁ బల్కఁగ శక్యముగానిపుణ్య మ
య్యెడు నిట కగ్నిఁ దెచ్చి నెగ యించుకచూపు మటంచు వేఁడఁగాఁ
దొడిపడ నట్లొనర్చియలతొయ్యని యూతనిరూపసంపదల్. 225

తే. మంటవెలుఁగున వేమాఱు మనసు దూలఁ, బలుకు తెలివాలుగన్నుల ఖిడుకుఁజూచి
యెవ్వ డేగ్రామమందుండు దేమి పనికి, నెచటి కేగెదు నీదుపే రేమి చెపుమ. 226

క. అనినసఖ కనియె నుందుదు, ననిశంబు కిరాతదేశమందు హిరణ్యుం
డనఁ దగుఁ దనపేరఁ బు, ణ్యనదీనిధులెల్లఁ జూచి యరిగెదఁ బురికిన్. 227

చ. అనివచియించు తైర్థికున కావనజాయతపత్రనేత్ర యి
ట్లను నవయౌవనంబున రతాస్థఁ దొలంగి కులాబ్జగంధిపైఁ
గనికర మింతలేక తిరుగన్ వసొంగె నటోయి నీకు నా
విని నిజమౌను నీపలుకు వేయున నేల వివాహమాడఁడన్ 228

తే. అలికేనంగలార్చుచు నన్యసతులఁ, జూచి గ్రుక్కిళ్ళమ్రింగుచు సుఖము లేని
కతన యాత్రఁ జరించెడికతయె కాని, మనసు సంభోగవాంఛల మఱిగి తిరుగు. 229

సీ. అనుపరదేశకుం గని మహాదరణంబున లేచి కౌఁగిటన్
నునుఁజిగిగబ్బిసిబ్బెపుఁజనుంగవ నాటఁగఁ జేర్చి మోహముం
జనుకఁగ మోవి నొక్కి మరుచిహ్నకుఁ దార్చిన వాఁడు పేర్చుచుం
డినతమి చేతఁగ్రతికి గీఁ సముత్సుఖుఁడై ముకుంబునన్. 230

తే. గుబ్బ లనువట్టు లూఁతఁగాఁగొనిమునోడ, కేలికావాప్తిలోపల నోలలాడు
చుండె నవ్వేళ దానికాఘనుఁడు వచ్చి, యొకరు వాఁరిఁ ఘన్నంచి హెచ్చరింప. 231

క. ఆసమయంబున నెటులెటులె, భాసురమతిఁ బొందు లను బలుకంగఁ గదే
యోసుదతీ యని యడిగిన, నాసఖి యిఁకి లేయ దనుచు నటుమొగమయినన్.

తే. హంస హేమావళికి నిట్టులనియె, వేద్కఁ దెలియకుండిన నేమాయెఁ దెలిసికొనుము
వింటివాసరి ఘన్నింపపటుఁడు వడిఁక, వెఱవకు మటంచుఁ జెలి పానివెన్నుఁ జఱచి.

ఉ. కీలెలుఁగున్ ఘటించి పరికింపక పండుకయుండి బల్కె యా
త్రాలసదుర్విచారులము రాత్రి జనించిన నేఁడు తావకీ
నాలయమందు మే మిదె సుఖాప్తి విసుప్తి యొనర్చి రే పుషః
కాలమునందు బోయెదము కారుణికోత్తమ పంపనీయవే 234

తే. అనిన మంచిది యని లోనికరిగె నాఘు, డంగనవి చూచి సఖ లేచి యంతలోన
బంటితో నీళ్ళు పట్టుక యింటిలోకిఁ బోయి యేడుంటి వీసపొద్దుదనుక. 235

క. ఒక్కతనెగ్రుక్కుమిక్కని,దిక్కెడసినరీతి నుండి తెరువరులెవరో
యిక్కడికిఁ బండవచ్చిన, నక్కట ప్రాణమ్ము లుండెనధిపాయనినన్. 236

ఆ. నిండినింటిలోననీ కేల భీతిల్ల, గోల యూరఁబ్రోగు గ్రుంకలేద
టంచుఁ గౌఁగిలించి యనుమాన మొందక, యోర్పుతో సుఖాప్తి నుండెఁజెలియ.

శా. ఈలీలన్ వెస బొంకనేర్చిన నృపత్యేకాగ్రచూడామణీ
కేళీసంభ్రమభూమిపాలసురతక్రీడాచమత్కారచ
ర్యాలాలిత్యకథాప్రయత్నమున కత్యాసక్తితోఁ బొమ్ము లే
దా లోలాంబక యూరకుండు మని కాదంబేంద్రుఁ డిట్లాడఁగన్. 238

చ. తెలతెలవారవచ్చుట సతీమణి యప్పుడు చూచి కేళికా
నిలయముఁ జేర నేగి ధరణీధవుపైఁ దమిమీఱ నుండెనా
చెలి యనుచుం బురోహితుడు సెప్పిన నాత్మ జనించు వేడ్క నా
నలనరపాలమౌళి తదనంతరగాథ వచింపుమా యనన్, 239

శా: రక్షశ్శిక్షకరక్షయక్షయనృపాధ్యక్షాసదాక్షేమకృ
ద్వక్షారక్షితశుభ్రపక్షహయదార్ఢ్యక్ష్మాఖ్యమద్రాగిస
ర్వక్షా యన్యబిలాక్షరాక్షసజలా ధ్యక్షాగ్నివాయుఃక్షపా
ధ్వక్షేత్రార్భకపద్మ రక్షకమాధ్యక్షారవిందేక్షణా. 210

పాదభ్రమకకందము రామానుతతనుమారా
ధీమదనవధీనసానధీనవదమధీ
తామసజయయజసమతా
నామగతాఘనయతతయనఘుతాగమనా. 211

మణిగణనికరవృత్తము హరిహయహరిణాభ్యదయవభరణా
హరిహయహరిణాభ్యదమవిభరణా
నరవరవిగమననవినుతచరణా
నరవరవిగమననవిమలకిరణా

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యసగోత్రపవిత్రాయ్యలరాజాన్వయసుధావార్ణిపూర్ణిమా చంద్ర నిస్సహాయకవిత్వనిర్మాణచాతుర్యనిస్తంద్ర శ్రీరామనామ పారాయణపారాయణామాత్యప్రణీతం బైనహంసవింశతి యనుమహాప్రబంధమునందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు

హంసవింశతి

పంచమాశ్వాసము.

ధర ధరధర వరధా
రాధరనిభవర్ణ సమదరావణమకుట
క్ష్మాధరచరశర విబుధా
రాధిత కరుణాభిరామ రఘుకులసోమా 1

వ. అవధరింపుము నలరాజన్యునకుఁ బ్రత్యుత్పన్నమతి యిట్లనియె నట్లుప్రభాతంబుగా వచ్చిన నిజమందిరంబు చేరి మరునాఁడు దినాంతం బయినయనంతరంబ హేమవతీ కాంత యత్యంతసంతోషంబున.

సీ. నిటలాధరీకృతస్ఫుటచంద్రకళలీల నెలవంకసామంబు నీటు గులుక
మరుదార్త్రిరేఖగా నెఱయుఁ బద్మరజంబువలె వక్త్రఘనసారతిలక మమర
సంతస్థనృపవిరహాగ్ని పైఁ బ్రాఁగతి గుబ్బకుంకుమకలప మమరఁ
జిగిరించి పూచినచిన్నారిలతరీతిఁ జిత్రపట్టాంబరగాత్ర మమరఁ

తే. గనకసుమదామఘుమఘుమల్కుచములందుఁ, గంబుగాపూఁతఘుగఘుగల్గళమునందు
నంద మొందంగ వాసింప హంసమున్న, నెలవునకుఁ జేరె సాతానియలరుఁబోఁడి.

తే. చేరినప్పుడె కలహంసశేఖరుండు, తివిరి హేమవతీకాంతదిక్కుఁ జూచి
వేడుకలరంగ నొకగాథ వింటివేని, చెప్పెద నటన్న మంచిది చెప్పు మనిన 4

వ. హేమావతికి హంసం బిట్లనియె 5

పదునేడవరాత్రికథ.

క. పరఁగు నొకపురము రత్నా, భరణం బనఁ దరణికిరణపటలీసంరో
ధ్యురుసౌధస్థిరకేతూ, త్కరచిత్రపటాంశుచిత్రితద్యుతలం బై 6

తే. తనయుఁ డగురాజు ఘనమార్గమునను రాఁగఁ, గోట యాత్రోవ నరికట్టుకొన్న సుద్ది
విని జలధి దానిచుట్టును విడిచె ననఁగ, నారసాతలనిమ్నఖేయంబు దనరు. 7

ఉ. అందొకకుంభకారకమహాన్వయమండలదుగ్ధవార్ధిపూ
ర్ణేందుఁడు చక్రదాసుఁడన నెన్నిక కెక్కిన పేరుఁగల్గి చె
న్నంది మనోహరాంగరుచిరాకృతిసంపదచేత నిందిరా
నందనుఁడే యితండగు ననందగి కాఁపుర ముండు నెప్పుడున్. 8

ఆ. సలుప కడవరాయి సారె కలాసంబు, కట్టెయినుము జల్లి కడవ ముల్లు
మంటిముంత గుబ్బమ్రాను నావంబును, మన్ను మోయఁ బోఁతు మలయుచుండు.

సీ. ఆదివరాహంబు మేదిని నెత్తినమాడ్కిఁ జొప్పడఁగఁ దా మన్ను మోయుఁ
బ్రథమవేళలసృష్టి బ్రహ్మచేసినయట్లు ఘటకోటు లుత్సాహగరిమఁ జేయు
విష్ణుచక్రంబు వేడుకఁ ద్రిప్పెడుచాట్పునఁ బలుమారు సారెఁ ద్రిప్పు
బయలిపురంబులు భర్గుండు గాల్చినడంబు సూపట్ట నావంబుఁ గాల్చుఁ

తే. గపివరుఁడు పర్వతంబులు గమిచి తెచ్చి, కుప్పలిడురీతిఁ గుండలు కుప్పవెట్టు
నవిదివియు ధాతకాండంబు లడఁచు సరణి, సాధుపదవర్తి ఘటకారచక్రవర్తి.

తే. కాఁగు మజ్జిగముంతయుఁ గడవ గూన, బాన వెసలయు బుడిగెలు పరపుచట్టి
కడవ ముంత కరిగెదుత్త పిడతగుఱిగి, కుండెలటికయు మూఁకుడు బిండె ప్రమిదె.

చ. చెవులపెనంబు గోలమును జిల్లులసిబ్బియు దోనితొట్టియుం
గువిచిలుమూఁతమాలయును గుమ్మైత యందపుధూపపాత్రమై
నవరని బూజిపెందొనయు సానికెయొప్పు కమండలంబు వే
డొవతెపకంబిదుత్త నెరదుల్చియుఁ గప్పెరపంటు లాదిగన్ 12

తే. తీర్థిపూడెలు కులుకులు త్రేటగట్లు, గరలమురువులు పడికట్లు కిరుదుకట్లు
బొద్దుటీనలు నునువులు మొదలుగాఁగఁ, బనులు నిర్మించుఁ గుండలపైనతండు 13

సీ. దేవకార్యములకుఁ దిరునాళ్లకునుమహోత్సవములకును గంగజాతరలకు
సంప్రోక్షణములకు జన్నములకుఁ బెండ్లి వడుగు నోములకును వ్రతములకును
సత్త్రంబులకు సహస్రంబులకును సమారాధనపితృకార్యయూథములకుఁ
బండుగులకు నాలపంబులకును బొంగలికిని దేవలకు గొబ్బికిని నడరు

తే. బంగమార్చనలకు బాలదాసభోజ, నములకును దండు వెట్టికి నగరివారి
కొండబక్కలకును భిక్షుకులకు నైనఁ, గొఱఁతవడకుండఁ గుండ లాకుమ్మరిచ్చు. 14

క. ఒకపాటికలిమిచేతను, గకపికపడకప్పులేక కనకాభరణాం
శుకముల గరగరికల నిం, డుక తక్కువగాక నతఁడు సుఖమున నుండున్. 15

క. అతని కొక్కకులాంగన, శీతాంశునిభాస్య రూపసేనాఖ్యను వి

ఖ్యాతిని వెలయును గంతుని, చేతిశరాబాఁ కనంగ జిగిబిగివగతోన్ 16

ఆ. ఘనము ఘనముకన్నఁ గచసైల్యవిస్ఫూర్తి, మెఱుఁగు మెఱుఁగుకన్న మేనిచాయ
విపుల విపులకన్న నుపమింపఁ గటితటి, దాని కెనయె భూమిలో నిసఖులు. 17

ఉ. పోఁకలరీతి నొండి మెఱుపుల్గాని మిట్టలు గట్టి పైమొనల్
జోకుఁగఁ దీసి తాళములచొప్పునఁ గన్పడి చెండ్లవైఖరిన్
దీకొని యొప్పి గిండ్లపగిదిం గొమరొప్పఁ బసిండికుండలై
వీఁకను దండనుండి యలివేణికుచంబులు పొల్చు నెంతయున్. 18

ఉ. పంచశరాహితుండికుఁడు భామిని పొక్కిలిపెట్టెలోనఁ దా
నుంచినకాలసర్పము సమున్నతి నాడఁగ రేప మీఱి ఖు
స్సంచుఫణాగ్ర మెత్తి యలరారెడుచాడ్పున రోమరాజి యు
ద్యంచితలీల మించి మది హర్షముఁ జేయు జనాళి కెప్పుడున్. 19

సీ. చంద్రభాగనిరూఢి సతిమోము రాణించు నెఱిగొప్పు కృష్ణవేణిగతిఁ గాంచు
సువిదవాల్గనుదోయి యుత్పలావళి నొంచు సఖియ పల్కులు సరస్వతిని మించు
శంఖవర్ణారూఢి సఖిగళంబు జయించు నవ్వులు క్షీరసుందరత మించు
స్తనము లుత్తుంగభద్ర సులీలదర్పించు నారు నివ్వరికృతి నందగించు

తే. జఘనము విశాలహేలల సంభ్రమించుఁ, బదయుగము పల్లవాకారమద మడంచు
నడలు హంసావళిఖ్యాతిఁ గడువహించు, నంగము హిరణ్యకళలతో నతిశయించు

క. తమ్ములు చెలికరములు కుం, దమ్ములు పలుపరుస పర్వతమ్ములు బలుచం
దమ్ములు చన్నులు తొవలం, దమ్ములు కను లలక లంబుదంబులు పొగడన్. 21

చ. హరివరకాంచనాబ్జకమలాళిఘనాకృతు లందు టెంతయు
బ్బురము కటూక్తి నాస గళముం గరముల్ కుచయుగ్మ మంచు న
త్తెఱవ సుమధ్య దేహముఖదృక్తతికుంతలకేశపాశముల్
హరివరకాంచనాబ్జకమలాళిఘనాకృతులందు నిచ్చలున్. 22

ఉ. దానిమిటారిసోయగపుదట్టపుమోహము లూరుచూపులున్
దానికచంపుపొంపువగఁదాల్చినచాయలరాయఁ డించుకన్
దానిరసోక్తు లాకులమనంబు గనుంగొని లోనుగాని య
మ్మానవుఁ డెందులేఁడు వినుమా యనుమానము మాని మానినీ. 23

చ. అది కెఱప్రాయపున్ సొగసు దాట నొకానొకపైన గర్భముం
బొదలని దాట యింటియెనుబోఁతునకంటె మదంబు హెచ్చి
మ్మది పరసంగమంబునకు మార్కొని సొక్కుఁగ జారవీరులన్
వదలక చూచుచుండఁ దలవాఁకిలి గాఁపుర మయ్యె దానికిన్. 24

క. చిటిపొటిసొమ్ములు పెట్టుక, పుటపుటగా వీథివెంటఁ బోరిగిండ్లఁ బడిక్
విటులనిమిత్తము మట్టెలు. చిటుకుచిటు క్కనఁగఁ దిరుగు సిస్తగు వగతోన్. 25

సీ. జేజేలరారాలజిగిఁ గ్రాలు నిడువాలుకురులు వేమరు దువ్వి కొప్పు బెట్టు
బలువాలుగ్గల నేలు తెలిడాలు గలమేలుకనులరేఖలదీర్చుఁ గజ్జలంబు
కపురంపురుచిఁ బెంపు కడునింపుఁదులకింపు పెదవిపైఁ గెంపు పెక్కు విడెము సేయుఁ
పఁసిబ్బెముల గుబ్బలులనిబ్బరపుగుబ్బచనులఁ బూయును మంచిచందనంబు

తే. మంగళాభంగరంగద్రథాంగవృత్త, ఘనజఘనసీమ సవరించుఁ గలువచెలువ
నలవరుచునల్లనైన దువ్వలువ మెఱయఁ, జిత్తజునిదాడి కుమ్మరచిగురుబోఁడి 26

సీ. తరితీపువగలు చిత్తరపుఁజూపుల మోవి విఱుపుల సొలపులు వింతమాట
లుదుటుఁబోకాటంపుటొయ్యారిచేష్టలు సోబానపాటలు సొగసుగుల్కు
బాగరువికావికనగవులు బెళకించు కనుసన్న నేర్పులు కలికితలు
సామితెల్చిన్నెలు జాణతనంబులు తెచ్చికోల్మరుపులు తేటపడని

తే. జంకెనలు బొమ్ముతాటింపుసాహసములు, పచ్చి తేరగఁ బల్కెడిముచ్చటలను
విటులఁ గనుగొన్న వేళల విస్తరించు, రూఢి మించినతమితోన రూపసేన. 27

క. ఈలాగునఁ జెలి కల్లప, జాలచకోరములకెల్లఁ జంద్రోదయమై
చాల విహరించుచుండెడు, కాలంబున నొక్కనాఁటికడయామమునన్. 28

మ. పరఁగం గూలినయిండ్లు పేళ్లు గరిసెల్ పలేరు లుమ్మెత్తలుం
జిలిపెంకుల్ చిగిరింతలుల్ గునుకలుల్ జిల్లేడులుల్ మూషకో
త్కరముల్ దున్నినపెంటదిబ్బలును నక్కల్పందికొక్కుల్ దరు
ల్దూరఁగం బాడినపాతరల్ పడినగుళ్లుల్ గల్గు పాడూరిలోన్. 29

ఉ. లాడికి మూఁగుకాకులపలాయన మొందఁగఁ జేయ వీఁపుపై
వ్రాడునవ్రేలు నీఁకె గుదిలాపినదేహము పేఁడి కాళ్లతుక్
రోడి నశించుతోఁక బలురోమము లంటిన జోఁటిగలుల్
గూడిన బంధముం గఱిగి కూర్కుచునుం డొకబక్కగుఱ్ఱమున్ 30

తే. మందగుది రిప్పగొరిసెలు మక్కురొల్లు, బరతుమురుకొమ్ములును దోటుబర్లతడక
వాటు తెరడొక్కమిడితోఁక పేటుగాళ, నేరుదోసిన యొకబీదరొద్దుఁ జేరి. 31

వ. అందు వసియించి యున్నసమయంబున. 32

చ. నలువగు తుంకిచేవన గనంబడుకొమ్ములు వింత చింతని
ప్పులసరివచ్చు కన్నుగవపోఁబరము స్మైడ ముస్దపక్కలుం
దెలుపులరాలు లావుపాలలిం దగుపాదము లుక్కుపోత సం
ధిలివిధాన నుండు బలుదేహము గల్గినపోఁతు వచ్చినన్. 33

ఉ. చేరి శుభంబె ఘోటకము శ్రీకరమే వృషభంబ మీర లీ
తీరున డస్సియుంతురకథ దెల్పఁ డటంచును బోఁతువేఁడ వే
సారక విన్మ చెప్పెదను సైరిభవర్య మదీయగాథయం
చారసి యార్తిఁ గ్రుంకుచు వృషాగ్రణి పోఁతును జూచి యిట్లనున్. 34

సీ. తలయేరుఁ బెట్టి బీసులు దుస్సి పడఁగొట్టి గాలుచిక్కినబండ్లఁ గట్టి మొత్తి
పొలముకాండ్లకుఁ బంచి తలదిమ్ము బట్టించి పట్టుడుకవి వెలపడను జెఱచి
పాపనమ్ములఁ జిక్కు పఱచియు రెండేసి గొర్రకాడి నమర్చి గొట్టుచేసి
బలుగుంటకలచేను పాయుఁబో సాగని తావులనెలకోలఁ దాఁక మొత్తి

తే. గానుగలఁ ద్రిప్పి సరువళి గలఁచి బంతి
దుక్కుబరువెత్తి యెకిరింత దోలి యడలు
గళ్ళిపడి రెండుదుక్కులు వెళ్లదున్ని
యట్టు గడగి పోఁదోల నిత్తెత్తి సుమ్మి 35

క. అనవిని తలద్రిప్పెనుబోఁ, తనియె మహోక్షంబ కష్ట మనుభవ మయ్యెన్
వనజభవ్రాఁతఁగడువ గ, మనతరమా యనుచు పగచి మహిషము హరితోన్. 36

తే. నీవు హరిరీతి గంధర్వనిచయమెల్లఁ, గొలువ దేవమణిచక్రములు వహించి
విబుధుల ధరింపుచుండెడువిధముతెల్లఁ, దొలఁగి చిక్కితి విటులేల తెలుపు మనిన. 37

వ. తురంగంబు మహిషంబున కిట్లనియె. 38

క. అనాఁటి కటులనుండితి, నీనాఁటికి నిటుల నయితి నేమందు నయో
లేనా టి మేనిసత్తువ, లేనాఁటికి గలవె విను చరించినవిధమున్. 39

సీ. ప్రేమ నెదురొల్కలు పెంట్లవారల కిచ్చి తెవులైనవారి కద్దలకు నొసఁగి
మేయఁ బోయినచోట మెడవెండ్రుకలు వట్టి యూరతాయలును వావ్యాళిఁ దోలి
సారె గృహప్రవేశమువారి నెక్కించి పంత సారెకులందు స్వారివెడలి
పల్లెపట్లనుంచి బర్వు వేసుకవచ్చి పలసలచే కంట్లములఖుటించి

తే. తీరకున్నట్టికట్నసం సారమునకుఁ గసపు కట్టెల లద్దుల గాసి పఱచి
లావు సత్తువ చెడఁగొట్టి లాఁడె పోవఁ, జేసి తోలిన నిటకు విచ్చేసినాఁడ. 40

చ. కొఱపము చెడ్డయెట్టు చఱగొట్టినచో కవణంబు కల్ల మే
నఱసినమాదమార జల మార్చుట యెన్నఁడు కానివాని యే
తఱిఁ గలలోనసున్ బడెడుదాణ యెఱుంగను జేదదంటుముం
దరఁ బడవైసి యెడ్ల కడ దామెనత్రాడునఁ గాలుగట్టినన్. 41

తే. ఎక్కు పోట్లాడి కొమ్ముల నెత్తివ్రేయ, గేద లాకడిక్కు నెలఁగఁగఁ గ్రేపుఁదల్లు
లాఖ్లఁ దన్నంగి నమ్మహోవక్షచేత, గోడిగై పుట్టియును గోడు వడుపవలసె. 32

సీ. పిల్లపీచర నక్కపీ కెల్కచవి గొట్టె పాలలంబును మేఁకపా లలంబు
బుడ్డకాసరెయట్ల బొందిదొంతరలంబు మాడుపుగురుగును మదనకట్టె
నూనెముంతలమును నానఁబ్రాలలమును గుండగురుగుపాల పెండలంబు
పొర్లుగాడియు నల్లవూలల మిసక చెంచలి కందికారము గిలకలంబు
తే కన్నెకొమరెడ్డుమట్టెకు వెన్నవెదురు, లంజెసపరము వెఱ్ఱిపూలలము చిట్ట
బొట్టలము గొల్లగొండియు కట్టలంబు, నల్లతీగాదియలములు సళ్ల విడిచి 13
తే. కనుము లీకలకోరికె కాకివెదురు, దర్భ చిగిరింత గోరిగె దాడయంబు
జంబు నూదరతుంగ పెకజంబు పెప్ప, తుంగ భోజపతీ నక్కతోఁక విఱిచి 44
సీ. కాచిగోగడ నెఱ్ఱకార బూడిదతోల కాచి పండెడగొల్లగడ్డయూల
ముల్లూపుచంగాయ మల్లియకరివెల యెఱగొయ్యి వేణుతు మెఱు గుగడ్డ
గంపదొ ల్లూకకొమ్మ కారెపోఁతరముల్లు ఎఱ్ఱింత కదురు కార్పాకు చిత్ర
కందురుబూత రాకాసి పిచ్చుకబియ్య మశ్మరి వెర్రి చేమర్లగునుక
తే. చీమచిప్పర చిప్పర చేఁతిబోద, పుట్లగడ్డుట్లచిప్పర పూడుకసవు
పొలికె పెనుకెడ కుందేటిపొరుజు గరక, పరికి సాళ్వము సొంటెకుందురుగరమిడి.
వ. మఱియును. 46
తే వేరుతొణ్ణంగి తొండుదు మారువెళ్లి, లోపరిట్రింత యెద్దుకొమ్ముప్పి గడ్డి
పుల్ల పూరూచయును బూద పూలగడ్డ, కదురు తుంగాకు తుంగలు గలయ నిడిచి.
ఉ చిక్కులమారి యాబలిజసెట్టి పయాళులగట్టి బర్వులన్
స్రుక్కెడలంగఁ గొట్టి తనసుందరిచేతికి గడ్డకోసమై
చెక్కుడుపార యీయఁబడి నేటది చక్కనికోడెకాండ్రపైఁ
ద్రిక్కలవ్రాలి సోలి నగుబాటున కళ్కక సంజచీఁకటిన్ 48
తే. దానకపువాండ్రు లద్దిలోఁ దలకదీసి
దిబ్బలను ద్రేయఁ జెడుగత్తుగబ్బుగడ్డి
గంపలో వేసికొనివచ్చి చంపఁజాలు
పూనికను గ్రమ్ముకొని నామొగాన వైచు. 49
క. విను మాపెచర్య కినుమడిఁ, గొనకొని కాపించుదానికోడలినదతల్
కని కని వేసారితి హా, చ్చెను బాలపుఁగాల మనుచుఁ జెప్పెడువేళన్. 50
సీ. చండివేగోత్థఘూమండలధ్యూళా త్రిపంకీకృతాభ్రకూలంకషాంభ
మభ్రోత్పతద్వృషద్వ్యాఘాతభగ్నధాత్రండరక్షరద్బాహ్యకాండకాండ
మద్రిభిత్కేల్యాటవ్యగ్రభాగద్రాక్కృతప్రోద్ధుతక్షమాస్థతేమాజ
ముగ్రత్రిపురధిక్కృదుగ్రక్వరోద్ధుతద్యోవీథ్యటద్ధగిత్యుల్విన్నతపుర

తే. ముద్ధతాబ్ధిప్రదప్రోదినీద్ధవార్ష్మ, హుర్షుహుర్ష్మతినిపతద్బహూరుచక్ర
వాళమద్ర్యశ్మపూరితవార్ధివీచె, భయదగతి నొక్కఁజంఝాప్రభంజనంబు. 51

మ. వరుణాశాగతమారుతోద్ధతశిలావ్రాతాహతిద్రాఘళ
త్తరళద్యోపతనాతిభీతిభరితాంతబ్రహ్మదత్తార్జునో
త్కరముత్ప్రిస్తరముఖ్యవస్తుఘటితస్తంభభ్రమాపాదిభీ
కరవాతోత్థధరాపరాగవలయోగంబుల్గనర్చెన్మహిన్ 52

వ. మఱియు నవ్వాయువు శోషితసింధురాజంబును గర్ణవిస్ఫాటనంబును గావున ధనంజయపరాక్రమంబును నష్టకబంధనంబును బలాశవిజయంబును గావున దాశరథిప్రలాపంబును ఖగరాజమానభంగంబును శైలబలఘాతియుఁ గావున మహేంద్రవిక్రమంబు ననుకరించె నంత. 53

ఉ. భేకశుభప్రదం బనలభీమ మనేకపఘోణికాసరా
నీకశరీరతాపహ మనీలతటాకనదీనదాదినీ
రాకరహర్ష కారణ మహఃపతిదీప్తినిరోధి కంధరా
లోకనహృష్టభీతశిఖిలోకమరాళము సోన దోఁచినన్. 54

చ. జలదము నీలిచల్లడము శక్రశరాసన మొప్పు కాశధా
రలు తెలిజిల్లువేగు బకరాజి వహించిన బూదిపూఁత ల
గ్గలపు మెఱుంగు లాయుధపు కాంతులు గర్జితగర్జ లొప్పఁగాఁ
దొలుకరివీరముష్టి కడఁ ద్రొక్కె నభశ్చలపణ్యవీథికన్

సీ. ఆకాశకంధరంబై యొప్పు మొకమాలు కాలకువిందోత్థనీలపటము
మిహిరాంగనాభంగమేచకోల్లాసంబు కకుబాంగనానీలకంబళంబు
కమలజాండభ్రాంతిగతమషీవ్రాతంబు ద్యుమణిదీపోత్థితధూమచయము
నడిమిలోకము కేనినల్లపట్టుగుడారు ప్రకృతికస్తూరికాపంకచర్చ
తే. అనుచు జగముల జనములు వినుతిసేయ, నీలకాకోలకలకంఠనీలకంఠ
కజ్జలప్రజ్వలన్నీలకంఠకంఠ, ఖంజరీటాభఘనఘనాఘనము నెఱసె. 56

మ. తగఁ దేజం బనుబల్విరంగిజలధృత్సంఘుంబు మం దుంచి పొం
దుగ శంఖం బనుగుండు వేసి పటువిద్యుద్వహ్నిచే భ్రాంతిమం
టఁగఁ గాలం బనుయంత్రకారకుఁడు చూడన్ మ్రోయు నామ్రోఁతలై
జగము ల్గంపము నొంద మ్రోసె ఘనము ల్సంభీషణాహంకృతిన్. 57

సీ. వనద జనగ్రామమునఁ గనచ్ఛోణాంశుశీతలితత్కళసుధాప్రతతు లనఁగ
జలదపూర్ణాజాండజలరాశితటమరుచ్చలితవిద్రుమలతాచయ మనంగ
నమరులకడవినోదము చూపు సమయమాంత్రికు నోర వెడ లగ్నిదీప్త లనఁగ
ధారాధరాహ్వంబువారుణేంద్రమదారుణేక్షణాంచలకాంతు లెగసె ననఁగ
తే. ఘనఘనాఘనగహనసంఘాతములను, గర్జితధ్వానములు మ్రోయఁ గా రహించు
దావపావకకీల లందంద పర్వె, ననఁగఁ దళుకొత్తెఁ జంచల లభ్రసరణి. 58
సీ. బిబిబిబిదరగరుద్భేకభీమధ్వని వివిధజంతుశ్రేణిఁ జెవుడు పఱుప
ధిగధిగద్ఘృణిగణదేదీప్యవిద్యుచ్ఛటల నిశ ల్పవల్లై వెలుఁగుచుండఁ
బెటపెటార్భటిరటచ్చటులాభ్రనిర్ఘోష ములముజ్జగము వార లులికిపడఁగ
ఘుమఘుమారావసంకులకులాకులకుభృత్కుహరానిలముల దిక్కోటు లురుల
తే. భిటభిట యటంచు కరక లుత్కటలు రాల
నిగనిగద్ద్యుతి మేఘము ల్నింగి నెరయ
ఫళఫళపయఃపృషత్పరంపరలు గవియ
ఝూరుఝూరున దారుణాసార మడరె. 59
క. పటుధాటీరటదుత్కట, పటహాలటహాకోటరములు పాటిలినటులన్
నెటనెట పటపట వెటవెట, పిటపిట చటులార్భటులను బిడుగులుపడియెన్. 60
వ అప్పుడు. 61
సీ. గగనమండలభద్రకాయమానంబున ఘనపంక్తులను మేలుకట్లు కట్టి
ధరణివేదికమీఁద గరకానికాయమౌక్తికముల రంగవల్లికలు దీర్చి
ఘనఘోషభేరికాధ్వనులు బర్హిణగళధ్వానకాహళినినాదములు మ్రోయఁ
దగనిమెఱుంగుల దివ్వటీలు చెలంగ ద్విజరాజమంత్రము ల్విస్తరిల్ల
తే. వృష్టిగజరాజగామినీవిభుఁడు సనుయ, పురుషుఁ డయ్యెడ నిమ్నగాపుత్రికలను
గాంచి పెంచి ప్రమోదంబు గడలుకొనఁగఁ, బరిణయమొనర్చె శరధికి భవశరధికి.
తే. అప్పు డవ్వానకొట్టున నళికి యుంళికి, పడినగోడలు నొరుగుకంబములపట్లు
వదలి కూలినగోపురావళులు గల్గు, పాడుగుడిలోని కెనుపోఁతు పఱచి నిలిచె. 63
క. అంతట వర్షము నిలిచె ది, నాంతము జనియించెఁ గజ్జలాభ్రతమాలా
క్రాంతరుచి పర్వె నెల్లడ, సంతమసము చుక్క లమరె సత్పథవీథిన్. 64
క. ఎనుబోఁతు నపుడు ఖమ్మరి, తనయింటికి రాకయున్నఁ దత్పురమందున్
వనముల వంకల డొంకలఁ, గనుగొనుచున్ వచ్చి వచ్చి కని యచ్చోటన్. 65

ఉ. లంపులమారిదాన నిను లాచుక మాదిగవాఁడు గోయ వే
కొంపకుఁ బొమ్మటంచు మిణుగుర్లు జనింపఁగఁ బండ్లు దీటి పై
కంపము పుట్టఁ జేగుదియకట్టెను దిట్టుచుఁ గొట్టఁ బోఁతు బ
ల్గుం బెన నింటికై చనినఁ గుమ్మరి గాడిని గట్టెఁ గట్టినన్. 66

తే. కట్టు విడువకు మని చెప్పి కాంతతోడ, రేయి యొకరీతిఁ గడపి యారేపకడను
గుమ్మరయ్యార్యపల్లెలఁ గుండలమ్మ, వెడలఁ దద్భార్య జారుల వెదకుచుండె. 67

ఉ. సారణనామధేయుఁ డొక సాగియవాఁడు మనోజ్ఞమూర్తి కా
శ్మీరధరిత్రినుండి యలసింధువసుంధరఁ జేరఁ బోవఁగా
దారిని రాఁగ రాగమునఁ దప్పక యాతనిదిక్కు చూచి యే
యూరెట కేఁగె దేమిపని యున్న తెలం గెఱుఁగింపుమా యనన్. 68

తే. అతఁడు దానినెగాదిగ నరసి చూచి, దుద్దెగట్టిది పనిలేక తొల్తఁ దాని
పిలిచె నిది పాల్లమాగి గావలె నటంచుఁ, జేరి తనపేరు పురిపేరు చెప్పినిలిచి. 69

సీ. దప్పి కిమ్మన మది దప్పినదా యనుఁ జెంబుదె మ్మనినఁ గుచంబె యనును
గూరఁబెట్టు మనఁ జేకూరెనాహిత మను నన్న మడిగిన సుజహాన్న మనును
సున్న మిమ్మనఁ గుసున్నమె యనుఁ బోఁక వక్కలే వన్న గుర్వీక్కె యనును
నిప్పని పలుకఁగా నిప్పని కనియను నాకిమ్మనిన మసియాకె యనును
తే దేహ మలసె నటన్న సందేహమా య, టంచు నిల్లెపురేగి యమ్మించుబోడి
యతని మాటల కలమాట లాడుకొనుచుఁ, గేరి నవ్వినఁ జూచి యాసారణుండు. 70

క. నెరమాటలఁ గోడిగముల, నరమాటల జాణతనము లతిచతురతలన్
బరిహాసంబుల నీసరి, బెరకాయపుసతులు లేరు బిసరుహగంధీ. 71

వ. అని పలికి యంత. 72

ఉ. క్రొమ్మెరొ ప్రొద్దుగ్రుంకె నెటకుం జనలేను బరుండ నింత చో
టిమ్మని పల్కరించఁ దరళేక్షణ మంచి దటంచు నవ్వుచున్
రమ్మని చేరఁ బిల్చి యరరమ్మొగి మూసి గదెన్ గదించి మో
దమ్మున రెట్టఁబట్టికొని దర్పకకేళికి సంభ్రమించినన్ 73

తే అతఁడు సురతాభిలాషసంగతుఁడు గాన, మంచి దని సమ్మతించిన మమతతోడఁ
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చుక కుచము లొత్తి, యొనసి మదనరణక్రీడఁ బెనఁగులాడ.

ఉ. అంతట దానిభర్త నిలయాంగణసీమకు వచ్చి నిల్చి, య
య్యింతిని దల్పుఁ దీయు మని యెంతయు ఘూర్ణముతోడఁ బిల్చినం
జింత యొకింతలేక యల చేడియ యేగతి బొంకఁ జెప్ప మో
కాంత యటంచు నంచ యడుగన్ వినియాబిడ యూర్చు సంధిలన్ 75

తే. తెలియ దెట్టువలె బోంకునో జలజగర్భ, పీతిరత్నమ చిక్కులు పెట్టఁజేల
చెప్పినను జెప్పు మిక్కథ చిత్త మలర, వినియెద నటన్న రాయంచవిభుఁడు పలికె

చ. అటువలె భర్తపిల్చినభయంబునఁ జారుఁడు కంప మొంద నా
కుటిలసుకుంత లయ్యెడను గొబ్బున వానిభయంబు వాపి యు
త్కటధృతి సైరిభంబు మెడఁగట్టినత్రాడు వదల్చి దైవమా
కటకట యెట్లు సంగతము గానెనుబోఁతును గల్గఁ జేసితే. 77

తే. గాడిపట్టున నిల్వదు కట్టివేయఁ, దరముగా దంచు వాకిఁలి చెదగి పోఁతు
వెడలి పొయ్యెని వాఁకిలి వేయుమనుచు, మగనితోఁ జెప్పి యాదిట్టమమతపుట్ట.

తే. ఈదయానిధి వీథిలో నేగుచుండ, బిలిచి తోడ్తెచ్చితిని మెడతగులు పెట్ట
వింతమానిసిఁ గనఁ గట్టివేయనీక, సురుకగాఁ దల్పు వ్రేసితి నోఁయి రమణ. 79

క. అని చెప్పి మగనిచే జా, రుని నుతిసేయించి వారిరుహాముఖియు విభుం
డును దొంటిరీతి నుండిరి, యని యంచ వచించునెడ నిశాంతం బయ్యెన్. 80

చ. పొనపొన నిద్రమబ్బునఁ బ్రఫుల్లసరోజదళాయతాక్షి మె
ల్లన నృపమోహతాపమున లంపటతోఁ జనె నంచ దెల్పఁ దా
వినినకథాచమత్కృతికి వేమరు నౌదల యూఁచికొంచు హా
యనుచు నిడూర్పుపుచ్చుచు నయారె యటంచును బోయె నింటికిన్ 81

తే. పోయి యభ్రంకషం బైనచాయ లొలుకు
కలువరాజాలకళుకులోపలరహించు
తళుకుమగరాలగోడలు గలసుపాణి
మేటిక్రొమ్ముత్తియపుజాలిమేడలోన 82

చ. పరపుపరంగిపోషుగల బంగరుమంచముపై వసించి భా
స్కరుఁ డుదయింప సూడిగపుఁ గామిని లేపఁగ నిద్రలేచి త
త్తరకరుఁ డస్తమించుదనుకా నొకరీతి మెలంగి చీఁకటుల్
నెరసినపిమ్మటన్ నలిననేత్ర మహీపతిమీఁదికోరికన్. 83

ఉ. రాలు మెరాలు వాలుపవరాలు మెఱుంగులనూపురాలు వ
జ్రాలసరాలు మేలుబవరాలు పరాలజిరాలు తూలుహా
రాలు తురాలు ముంగపుమురాలు తరాలసిరాలు సందిలో
రాలుదుటుంగరాలు బిగిరాలఁగ బాజవరాలు దాల్చగిన్. 83

సీ. చీరకుచ్చులు నేలఁ జీరకుండఁగఁ బట్టు కొని పార్శ్వముల సఖీజనము నడువఁ
బాదుకల్మెట్టిరాఁ బదిలమం చుడిగంపు టింతులు కైదండ లిచ్చి కొలువ

మనవుల కని చెలు ల్గుసుసుఖ్యాన వచ్చి మొగతెఱకట్టుతో ముచ్చటాడఁ
బ్రొద్దునవే పను ల్వాని చేయుద మంచు బోనకత్తెలు వేగిరాన రాఁగఁ
తే. ద్వరితగతి నిండ్లకుఁ జనంగఁ దమకుఁ దమకు
సెలవొసఁగు మంచుఁ బాటలు సెప్ప విప్ర
యోష లేతేర నొయ్యార ముట్టిపడఁగ
వచ్చినిల్చిన రాయంచ మెచ్చి యపుడు 85

సీ. సొగసుమిటారంబు సొంపునొయ్యారంబు నీటు జిగ్గుతనంబు నెరతనంబు
సొబగు నాగరికంబు చొక్కాటమునుఁ డెక్కు గరకరికతనంబు ఘనత నడత
హోయలు చక్కదనంబు నొసపరి నెరకీవి సవరణచెలువంబు సరసరీతి
హసాసుచమత్కార మారజంబును నేర్పు గహ్వారంబును నాయకంబు వన్నె
తే. సిస్తుబిగిబిగివగబాగు చిన్నె యొప్పు
పేరునాణెంబు మురిపెంబు పెద్దతనము
తులుకుప్రాఢత్వ మభినుతి గొనబు నెలవు
నడత యిట్లుండ వలదె హా యనుచుఁ బలికె. 86

వ. ఇవ్విధంబునఁ దనుమెచ్చి పలికినరాయంచం జూచి హేమావతియి ట్లనియె. 87

క. తురగము వృషభములోఁ దన, తెఱఁ గెన్నుచుఁదనకుఁ గనవుదేనిచెలిని ద
ద్వరసుతుసతి నెంచెఁ గదా, యెఱిఁగింపుము దానిచర్య లెట్టివొ యనినన్. 88

ఆ. ఆంచ మించుబోడియాననం బీక్షించి, యడుగవలదుం నిట్టు లడిగినపుడు
చెప్పకున్నఁ దనదు శేముషి యది యేల, యనుచు నిట్టు లనియె నాదరమున. 89

పదునెనిమిదవరాత్రికథ.

శా. శ్రీధామం బనునొక్కపట్టణము ధాత్రిన్ మించుఁ బంచన్మణీ
సౌధస్తోమవధూముఖేందుఘృణిసంస్పర్శప్రవత్స్వచ్ఛతా
రాధీశాశ్మపయఃపృషచ్చయవిధూతాకాశకూలంకషా
సాధూత్తుంగతటీమునీశ్వరతపస్సంజాతసంతాపమై. 90

తే. సాల మున్నతిఖర్వితస్వర్గ హర్జ, నసుతపస్సత్యములు ఖేయనైమ్న మతల
వితల సుతల తలాతల తతి రసాతల, లము మహాతల బలిసదనము లెఱుంగు. 91

చ. కనఁ బురిచుట్టుతోఁటల సుగంధఫలంబులు రాల వానిపైఁ
బనసలు పండి త్రెళ్లిపడుపాటున రొంపులు గట్ట వానిమీఁ
దనె రసదాళి ప్రీలి రసధారలు నించఁగ నైనయుబ్బలిన్
జనువడిఁ దాంథులందుఁ బడసారె హసింతురు శాలిపాలికల్. 92

క. ఆపురమున నొకఁడుండును, గాపురముగ బలిజె సెట్టి గణదాసుఁ డనన్
దీపురముగాఁగ నయ్యుల, కాపురమున ధనదుఁ డుండుగతిఁ గడువేడ్కన్. 93

వ. వెండియు నతండు. 94

చ. సరిపెనతోడిసజ్జ బలుసందిటితాయెతు లంగవస్త్రముల్
సరిగెచెఱంగుపాగ విలసన్మణిముద్రిక లంచుకమ్ములున్
మెఱుఁగులు గుల్కుదోవతియు మిన్నగునీలపుపోఁగుజోడు చి
త్తరపువిభూతిరేఖ లొఱుతన్ రుదురక్కలు గల్గి భాసిలున్. 95

ఉ. మోరకసీదుపట్టెముగ ముల్లతలాటముజల్లు వేరుచిం
బోరయుఁ గంచుకుప్పెలును బూదెలగొల్సును బెద్దగంట సిం
గారపుదృష్టిదండ మెడగజ్జెల పేరులు నందె లొప్పలా
వేరినదొక్కపస్సె యొకిరింత మహోక్షము పొల్చు వానికిన్. 96

చ తణగము లానుకంట్లములు తండిగము ల్సలకల్ దడెల్కతూ
గణములు చెక్కుగుంపు లడిగంబులు ఖంబులు త్రాడుగట్లు మం
కెనములు గోతము ల్నగలు గెంటెపుబోరెము లాతనింటిలో
గణన కశక్యమై వెలయుఁ గంజసమానవిశాలలోచనా. 97

సీ. గూటపుఁదిరుగుళ్లు కొలికిదామెనత్రాళ్లు కందళికొమ్ముకలి కదురుకోల
మఱగజామును మోడిమెఱుఁగుగాఁ దీసిన పిల్లచుట్టలు నల్లబిళ్లవల్లె
త్రాళ్లును ఖురికొన ల్దబ్బనములును సిగంతలు నట్టైన కట్టెలసిమ
బలుపొన్ను లలలారు బగినగూటంబులు పెలుజోగిపట్టెల్ల పిల్లపట్టె
తే. డలును బూవులకోరగిన్నెలు విభూతి,పండ్లు గంగాళమును గుసిగెండ్లిపాల
మర్దభరణియు రుద్రాక్షమాలికాస, మూహములు గల్గియుండుఁ దద్గేహమునను. 98

ఉ. కాముని మేనుగాలెఁ బలుఁగాకి జయంతుని రూపు గూలె నా
సోముని సత్కళాగరిమ చూడఁగఁ బాడఁ గృశింపఁ జాలె నా
ఖూమి జనించి యాక్షణమె పొల్చు వసంతునియాకు రాలె నో
హో మఱి వీనిరీతిఁ జెలువొందిరె వారని యెంతు రంగనల్. 99

చ. అతనికి నొక్కయాలు గల దన్నిటమేటి మిటారి రూపునన్
రతి నిరసించు మీఱె మరురాయనిదిగ్జయభేరి వింతలా
చతురతలందుఁ గేరి ఘనసాహసచర్యల బల్తుటారివా
క్తతిచెలువంపుకీల యభిధానముచేత విహారి యారయన్. 100

చ. కమలభవాలయారిగజగర్వ మడంచుముఖంబు యానము
ల్గమలభవాలయారికళలన్నగుఁ గంఠము క్రొణిబింబముం

కమలభవాలయారిగతిఁ గైకొనుఁ గన్నులు గబ్బిగుబ్బలున్
కమలభవాలయారిఘృణిఁ గాంచుఁ గరంబులు వేణి యింతికిన్. 101

చ. ఘనము కచంబు చెంబు లన గబ్బిచనుంగవ మించుమించులన్
దనరుచి రూపు మాపు నెలతళ్కుల గెల్చు మొగంబు గంబురా
నలఁ దగుఁ బల్కు పల్కుదు రయారె సుపాణులు పాణు లబ్జముల్
మనసిజునారి నాభియసమానపుటా రలరారుఁ దీరుగన్. 102

క. ఆలపనము శశిబింబం, బాలపనము తేనెధార లంబుదవర్ణ
శ్రీ లపనయించుఁ గబరీ, శ్రీ లపనముఁ బొగడ దరమె శేషునకైనన్ 103

ఆ. కాంతకరము గళముకలముద్గరూపంబు, దరము దరము దరము తరము వరము
వాలుమీలఁ బోలు వనజాక్షికన్నులు, సారెసారెసారె సారసములు. 104

సీ. మొన దైనసఖరాన మినుకీనునిటలాన జోకగుల్కు విభూతిరేకమర్చి
నయ్యార జిగిదేఱ నొయ్యార మలరారఁ బసపుతో సన్నంపుఁ బట్టెదీర్చి
నలదండ కలతండముల నిండుతనమొండ సరసకుంకుమరేఖ సంఘటించి
నాచెంత కాసంత యాసంత జిగిజంత సొగసుగా నిడు చాదుచుక్కఁ బెట్టి
తే. మెడను జందనచర్చ ధమ్మిల్లసీమ, విచికిలంబులు గంబూర కుచములందుఁ
గప్పువిడెంబు పుక్కిటఘుమ్ము మనఁగ, విటుల వలపించుమరుసైన వెస భ్రమించు.

తే. మీఱిగడిదేరి భోగము కేరిచేరఁ, జీరి చిన్నారి వగఁ గేరి వారి దారి
కోరి విటుఁ జీరి రానిచో మారుబారి, సారెవేసారి పోరలు నాహారి నారి. 106

వ. ఇత్తెఱంగున. 107

క. పరపురుషచింత నచ్చెలి, నిరతము చరియింపఁ జూలు నిలిచెను వృద్ధిం
బరఁగుచు నవమాసంబులు, బరగినతదనంతరమునఁ జంద్రవదనకున్. 108

సీ. గుడిమీఁదఁ బడురావికడిలోనిచెడు గీఁగె పుణ్యనదీతీర్థమునకు మొసలి
కంటిలోఁ గొరవెండ్రుకయు రచ్చమఱ్ఱిని బ్రహ్మరాక్షసి కాఁపురమ్ము సేయు
భవనసీమను ద్రాఁచుపాము కల్పకుజంబు కడ గచ్చపొదపాలకడలివిషము
వనమునఁ జిచ్చు దివ్యౌషధికిని బుప్పి బ్రతుకు బాలెకు నింటఁ బరశురాము
తే. హస్త మందకాన గ్రుడ్డు సస్యమున మల్లె
జీవితలికి రోగంబు చెఱకు వెన్ను
మణికి దోషంబు నృపునందు మార్దవంబు
పుట్టుచందానఁ బుట్టెను బుత్త్రుఁ డొకఁడు 109

తే. వాఁడు నానాఁటి కభివృద్ధి వఱలఁ జెఱఁగి
కాఁకలను జేజి గడిమీఱి గట్టిహారి
రాలుఁగాయతనాన దేరజపుదారి
నాజితేజియుఁ బలుగుంటమారి యయ్యె. 110

మ. గుణమా స్సైబ్ర వివేకమా నహి మనోగూఢత్వమా లేదు భా
షణమా కల్ల విచారమా రవళి వింశాచారమా నాస్తి మా
ర్గణముఖ్యావనశీలమా శశకశృంగప్రాయ మాస్తాదితో
షణమా దబ్బర సత్యమా హుళి గణించన్ వాని కద్రిస్తనీ 111

ఐ వెండియు నతండు. 112

సీసమాలిక. ఆకతాయబికారి యడిబండగుండఁడు మొండికట్టె గులాము మొప్పెగొప్పు
పోలెవాఁ డగుచాట్లపోఁతు దుర్మార్గుండు పడిసేటు నుగరానుపంద లండి
కొయ్యద్రిష్ట ఖరాబు కూళ బందెలమారి ముందటిపాపాలముద్ద ధగిడి
నోగు దూబరదిండి నోచవాఁ డవలక్షణములాడు గోల వ్రాత్యుఁడు బజారి
పలువిత్తు పలుగాకి ప్రాడ్వాకుఁ డుచ్ఛిష్ట మొందుసుద్దులమారి యులిపికట్టె
పాపిష్ఠి బజగేడి పంచమహాపాత కియు వ్యతీపాత పోకిళ్లమారి
దదిబేసి చెడుగొట్టు బెరికి దగాకోరు విషపాలవిత్తు చిల్విషము దగులు
బాజి హరాంకోరు వ్రాజప్రక్కలముచ్చు చీవాట్లమారి ప్రాచీనవిత్తు
మూసినముడికి నిర్మోహి స్వామిద్రోహి దుష్టు రోఁతలమారి దోసకారి
ఖసిమినూళ్లకుమిత్తి పడిసె యెంగిలికాయ బడుపుగూడెసగొట్టు పాడెగట్టు
గుండెకుల్లిడము తాకట్లమారి యభాసి కడుప్రేత నడపీన్గు గలపడింపు
దూబదర్శనమూఁడు తోకగుక్కన గుల్ల గుణ్ణాల గోవోడె కొరుకుబల్లి

తే. కొంటె కసుమాళమును దూబ కొంపచెఱుపు
వేడిగేరియ చెరపనచేట రోసు
బడియ దుర్బీజమును భ్రష్టు మడియచేట
పెయ్యకల్లుచ్చు చెడుగుసాపెనలమారి 113

క. అనుచుఁ బోరుగిరుగువారుం, చనవారుం గానివారు తక్కినవారున్
దనుఁ దిట్టఁ జేయు దుడుకులు, మనమున లజ్జింప కతఁడు మఱియు న్మఱియున్

తే. వానికొనిమిదియేండ్లది మేనమామ, కూఁతుఁ బెండిలిచేసినఁ గోడెవయసు
పాక ముజ్జూతలూఁగెడు భార్యమీద, మనసు చాలించి దుర్మార్గమతి వహించి.

క. బోగాలవారియిండ్లకు, బోగాలకు మించి యరుచిబోఁ గామించున్
బోగాలవలపు విడియపు, బొగా లివకుసుమదీక్షితలె మూఁ పెనయన్. 116

వ. ఇట్లు నిజవధూవైముఖ్యంబును వారవనితాభిముఖ్యంబును సహియించివల్లవుండను
వాఁడు వర్తింపుచుండ నొక్కనాఁడు. 117

సీ. రంభ ఘృతాచి యూర్వశి మణిప్రభ చిత్ర రేఖ మేనక శశిరేఖ హరిణి
హేమ స్వయంప్రభ హితమోహ మోహిని పుంజకస్థల రత్నపుంజ సరస
ధాన్యమాలిని తిలోత్తమ వరూధిని మంజు ఘోష సౌగంధి నికుంద తార
మణి మాలిక సుమంబు మంజరి మణిభద్ర మణిక విద్యుజ్జ్వాలి మదమయూర

తే. దివ్యమూర్తిసువర్ణదేదీప్యమాన, రుచిరమకరందసుమదామవిచికిలాంగి
యనఁదనరు నప్సరస్త్రీలకన్న మిన్న, చెన్నలరు వారసఖులహెచ్చెన్నఁ గలఁడు.

క. ఆవారసతులలోఁ బొగ, సై వారణలేనికలిమి నంజయును సుశో
భావారమరునిపసిఁడిజ, రావారణ మననొకర్తు రతిసేనాఖ్యన్ 119

సీ. కలధనమెల్లఁ బోకడఁబెట్టి సన్యాసి యై బిచ్చమెత్తనియగ్రజుండు
చేతిక్రైదువును నాశింపక తెగఁ గట్టి కులశేఖరులఁ గూడుకొననిరాజు
సంచిమూల్యమునిచ్చి సడి కోర్చి త్రైవర్ణి కులజంటఁ దిరుగనికోమటీఁడు
కారుకలపమొదల్ గానమ్మి సీమపై జోగులఁ గలియనిశూద్రబిడ్డ

తే. లేఁడు ధరలోన రతిసేనఁ గూడిమాడి, యున్నవిటులందు రతియందుచున్న వేళ
సందు గనిపెట్టుకొనిపెట్టుమందుగుళిగె, మహిమ యెటువంటిదోకాని మధురవాణి.

వ. ఆది మఱియును. 121

సీ. భారుడంబును శుద్ధపద్ధతి బహురూపలక్షణంబులు దండలాస్యములును
బెక్కణపద్ధతి పేరణాపద్ధతి కుండలీనృత్తంబు భాండికంబు
రాసకాఖ్యము నాటరాసకంబును జిత్ర పద్ధతియును దేశ్యపద్ధతియును
జర్చరీకందులచానరికోలాట ములు నాఁగఁ దగుపేళ్లఁ గలుగునట్టి

తే. షోడశం బగునృత్తంబు చొరవ లెఱిఁగి, సరవిఁ జంచుపుటంబును జాంపుటమును
ధృవము మధ్యము రూపక త్రిపుట జంపె, యేకతా ళాటతాళ దులెల్ల నెఱిఁగి.

సీ. భైరవి మాళవి బంగాళ హిందోళ రాజమంజరియు శ్రీరాగ గౌళ
భూపాళ లెన్మిది పురుషరాగంబులు దేశాక్షి ఘూర్జరి దేశిలోడి
దేవక్రి యాందోళి దేవగాంధారియు గౌళ గుండక్రియాహరి సలలి
త బిలహారి కురంజి ధన్యాసి పూర్వగౌళ వరాళి నాట భల్లాతకి మల

తే. హరులు సారంగ రామక్రియలఁ ననంగఁ
గన్నడ యనంగ మంగళకౌశికి యన
వెలయు నారాయణియుఁ జతుర్వింశతివివి
ధములఁ దనరారు స్త్రీరాగములను మఱియు. 123

సీ. కాంభోజ కేదార గౌళ శోకవరాళి పున్నాగ గుమ్మకాంభోజి శంక
రాభరణము మేఘరంజి తోడి వరాళి నాదరామక్రియ నాట రీతి
గౌళ రామక్రియ మేళరామక్రియ గౌళ నారాయణగౌళ మధ్య
మావతియు ముఖారి మలహరి సామంత పంతవరాళియుబౌళిరాగ
తే. చెంచు మలహరి దేవాక్రి శ్రీవరాళి, మాళవియుఁబౌండి సింధురామక్రి యయువ
సంత సామంత శుద్ధవసంత గుజ్జ, రియును హేజ్జిజ్వి నీలాంబరియు ననంగ 124
తే. పౌసఁగు ముప్పదిరెండు నపుంసకములు, మాళవశ్రీ యనంగను మలహరి యన
దేవమలహరి రేగుప్తి దిరముకుంద, మలహ రన నైదుమిత్ర లీమర్మ మరసి. 125
తే. షడ్జ గాంధార మధ్య మర్షభ నిషాద
పంచమ స్వైవతాఖ్య సప్తస్వరములు
మంద్ర మధ్యమ తారకమహిమ లెఱిఁగి
యాడఁ బాడగ నేర్చె నయ్యబలఁ జూచి. 126
క. పలచి యతఁడు కడుమోహము, తలమునుకలుగాఁగ మరునితామరవిరితూ
పులకకబికలకు లోఁబడి, మలయుచుఁ దావెంటజాలిమాలం దిరుగున్. 127
వ ఇట్లు దిరుగుచుఁ దాఁజేయుయత్నంబులఁ దన కభిమతంబు ఘటియింపం దలంపని
యారతిసేనను మరులుకొల్ప నూహించి యాపల్లపుందు వైద్యసహవాసం బొనర్చి
యంత. 128
తే ఇంద్రగోపంబు రోచన మెత్తిలు వెలి, గారము జలభ్రమణములు నీరుగొబ్బి
విత్తనాల్పుట్టపండు రసోత్తరముగ, నూరి మడుపునఁ బెట్టిన నారి వలచు. 129
సీ. నల్లేరు కణిక గందలు తేనె పగనూరి లేపించి కూడిన లేమ వలచు
కరక తాండ్ర యుసిరికలు కోష్టు పాలచే నూరి పట్టించిన నారి చేరు
వెలిగారమును నెట్టవిసెప్రాలు నిజతనూ జలముల నూరిడ్డ చెలియ కలియుఁ
గలుగొట్టునీ రావుకాల్మడిచేనూరి, విడెములోఁ దగిలింప వెలఁది చిక్కుఁ
తే గూర్మి జిల్లేడుదూదిని గోశఫలర, సములను మెదించి వత్తిగాఁ జక్కఁజేసి
కుసుమనూనెను దీపంబు పౌసఁగఁ బెట్టి, చూప లోనౌదు రెటువంటిసుదతులైన
తే జాజికాయలు జాపత్రి చారపప్పు, సెనగ లనుములు గసగసల్ మునగపువ్వు
మదనవిత్తులు కొబ్బెర మందపాల, నూరి త్రాగిన మద ముబ్బఁ జేరువేళ. 131
క. అనుచు నిజరచితవితరణ, జనితామోదమున వైద్యజనములు దెలుపన్
వనితావశ్యౌషధములు, విని యట్లొనరించి యింతి వెస వలపింతున్. 132

క. అని నిశ్చయించి యాబోటి, గనుపమమణిహేమఘటితమై సిరు లొలయన్
దనరు రతిసేనమందిర, మును గాపెట్టుకొని యుండు మోహము కల్మిన్. 133

సీ. పంచాంగమయ్యకుఁ బాగ సమర్పించు నట్టువకానికిఁ బెట్టు మురువు
భరతంపుటొజ్జకుఁ బచ్చడం బొగిఁ గప్పు బొగడుబట్టుకుఁ జేర్చు బోఁగుజోడు
కథఁ జెప్పు భూసురాగ్రణికి దోవతొసంగు నసువుకానికి బత్తె మొసయ నడుపుఁ
బూల్గట్టు సాతానిబోడి కుంగర మిచ్చు గందొడివానికి విందుసేయుఁ

తే. జతురికకుఁ జీర దూతికి సందిబొందె, కడెము పరిచారకకు సారికకును రవిక
తాపికకు సొమ్ము వైశ్యమాతకును గాన్క, లిచ్చి చెప్పించు రతిసేన కెచ్చుతమిని.

వ మఱియును 135

ఉ. గుండనికిం బసిండిపని గోరడిబండకు వెండితాయతుల్
లండికిఁ జేకడెంబు పదిలంబుగ గుమ్మెతకాని కందెలుం
బెండెము బాడుగోలునకు భృత్యునకు న్మెడనూలు చాటుకో
దండున కుంగరాలు మొలత్రాడులు గుంటెనకాని కియ్యఁగన్. 136

క వారంపఱు తమచాతురి, మీఱి మహాసంపదాప్తి మించినవాఁడీ
జారాగ్రణి యని చెప్పిన, నారతిసే నపుడు మంచి దని యియ్యకొనెన్. 137

క. పడఁతుక నతఁ డీగతిలోఁ, బడఁజేసుక మురిపె ముట్టిపడఁ గడుదమి దుం
దుడు కొనరింపఁగఁ గోరిక, లడరఁగ రతిసేన రతుల కాయత్తంబై. 138

క. పన్నీట జలక మొనరిచి, కన్నరి రానున్న మిన్న గన్నన్నకు మున్
మున్నొసఁగి సన్నబియ్యపు, టన్నము మితభుక్తి చేసి యమితోత్సుకుఁడై. 139

తే. చాదు శ్రీగంధ మరువ కేసరి కదంబ
మత్తరు పునుంగు జవ్వాది హరిణమదము
బుక్క యత్తరు గోవగంబూర బోలు
చట్ట కలపంబు పన్నీటఁ జాది పూసి 140

క. సిగ నరవిరిసరములు పొం, దుగ వేసి రుమాలు గట్టి దుప్పటి వలెవా
టుగ వైచి విడెముసేయుచు, సొగ సుట్టిపడంగ నతఁడు సొంపు జనింపన్. 141

సీ. పకినెలపట్టెమంచము పాన్పు తలగడఁ బిల్లలు చందువ మల్లెవిరులు
కరడ సురటిగిండి గద్దె సున్నపుఁగాయ గాజుద్ద మడపము కలశము చిటి
చాప తబుకుసాన జాలవల్లిక దీపములు గందపడిదట్ట పునుఁగుబరణి
యాకుసంబెళతంబు రగురుధూపము పాదుకలు తమ్మపడిగము కప్పురంబు

తే. కొ్రివికస్తూరిపీణె కుంకుమసుమంబు, పొట్లములు రుద్రవీణె మేల్కట్లుభాగ
ములకరండంబు రతిబంధకలితచిత్ర, ములు గలుగుకేళినిలయ మిం పలరఁ జేరి.

తే. బలసి కోకిలు నొడ్డీలు పల్లటీలు, పావురాయులు బకదార్లు బట్టిగాండ్రు
నంచలు నెమళ్ళు కేర్జము ల్పంచవన్నె, చిలుకలు పికాదిశకునము ల్గలసి పలుక. 143

తే. చంద్రకావి ఖురాళంబు సరిగెచెఱఁగు, జిలుగుకెందమ్మి దోదమ్మి చీనికమ్మి
పైరిణీకమ్మి తెఱచాటుపాన్పుమీఁదఁ, బదటుకమి నుండునంత నప్పణ్యకాంత 144

వ. మజ్జనభోజనాదివిధుల సంతుష్టహృదయ యై భావసూచకబిబ్బోకహావభావలలిత కుతూహలకిలికించితవిహృతవిచ్ఛిత్తి విభ్రమ ధైర్య లీలాహాసమాధుర్య హేలావిలాస చకితాది శృంగారచేష్టల కనువైన యాలింగనంబు సరసాలింగనంబు దృఢాలింగనంబు సర్వాలింగనంబు స్పృష్టక పృధక యనురూపగూహన జఘనోపరిగూహన కుచాలింగన లలాటిక నిరూపణ లతావేష్టిత వృక్షాధిరూఢ తండులక క్షీరకంబులను చతుర్దశాలింగనంబులు గావించి యుబ్బొంగుతమకంబున నతండు

తే. చుంబనంబును బిలతనంబుఁ గబళి, తంబు తూషణ మను పేళ్లఁ దనరు నాల్గు
గతుల ముఖరతిభేదము ల్గలయఁజేసి, ద్రవముఁ బుట్టించు తాన కాల్తడవి చూచి.

తే. నఖియ యంగుష్ఠపదగుల్ఫజానుజఘన, నాభ్యురస్త్సనకక్షకంఠసుకపోల
దంతగల్లాక్షిఫాలమస్తకశిరోజ, ములు ప్రతిపదాదిగలకళాస్థలము లంటి. 147

సీ. చెవులనిమిత్తంబు చెక్కులస్ఫుటితంబు నధరోష్ఠమున భ్రాంత మడరఁ గన్నుఁ
గవదిర్యగంబును గక్షదేశంబులఁ బ్రథితంబు చనుదోయి నధరకంబు
చిత్తజుగృహమున నుత్తరస్ఫుటితంబు పొక్కిట సంపుటంబును శిరోధి
నసుపదం బూరుల నన్వితం బన నొప్పు దశచుంబనములు దత్తత్స్థలములఁ

తే. బొదలు ముదమునఁ బర్యాయమున ఘటించి, కలయశశకప్రతమయూరఫలకరంజి
సుచ్ఛురికమండలికగండసుత్రిభాగ, ముఖముఖనఖక్షతంబులు మొనయఁజేసి. 148

తే. క్షతరదోచ్ఛూనఖండాభ్రకప్రవాళ, మణికమూఢకరుచిబిందుగుణకబిందు
మాళికాగోళచర్చితాఖ్యాళివెలయు, పది రదక్షతములవేడ్కఁ గదియ నొక్క. 149

క. స్థితమును దిర్యగముక్తా, న్వితమును నాభిసిత మనఁగ నిపుణజనులు ప్ర
స్తుతిగొనఁ దనరు చతుర్విధ, రతుల గతుల నతుల నబ్బురము గావించెన్. 150

వ. వెండియు నఖండసురతపాండిత్యంబున విటుండును నయ్యండజయానయు మదవేదండంబులరీతి జృంభక కూర్మక రణాస్కంధయుగ గర్భపీడిత సాధుక దృఢలావుక కర్కటక సముద్గక వేణుదారిత సంయమకృత కోపరతి ధృతోరుపకనాగర ప్రేమాభిరామ చక్రభ్రమణ ప్రసాదిత శూలాంచిత పాదవేష్టిత బాణరంజన మదనరంజన పార్శ్వఘట్టన భావితోల్బణ మండూకకరణ గ్రామ్యకరణసర్వతోభద్ర మండలప్రభ మధురకంపితాంగ సంపుటార్ధసంపుట పద్మక అర్ధపద్మక అంబురుహాభారచరణ

పాదపదక పాదబంధ పాదాశ్లేషణ మదనడోలన చంద్రార్ధ మండలార్ధ యూరు
చరణ కషపాద విష్టిక హారిక కరణ నాగపాశాంగ చక్రగుహ్యాక ద్విరదావలం
బన చిత్రలాఘవ మదనకుంచిత గగనకరణ ర్ధ్వబాహూద్ధ్యూత మర్కట విమర్దన
వేణుకోద్వేగ పదావృత్త గజాంగ దృఢాంగ సింహావలోకన పాదారోహణ
ప్రియాంగ బాడబబాణ కృత్తమన రాజహస్త లాఘవ బాహుచరణ చక్రపాద
మదన సంఘట్టన పాదమేళన గోముఖాంగ సంవేద్యకరణ సమితాంగకరణంబులను
చౌశీతిబంధంబులను జమత్కారంబులఁ బెనఁగుచుండి రయ్యవసరంబున 151

సీ. గంబూరమును జాజికాయ లుమ్మెత్తవిత్తులు మర్లు మాతంగి కలువగడ్డ
ఒచ్చయెన్నులు కోష్టు పచ్చిక మంచేనుఁ గమదము గుల్లసున్నమును రుద్ర
జడవేరు వస ఖురాసానివామము పుదుకలపోలుగాడు మైగారుచెమట
నీ రావుగజ్జల చేరినమష్టును గాల్మడి తాతంటుగాను నూరి

తే. కలయ గురిగింజలంతేసి గుళిక లమరఁ, జేసి నీడనె యూరించి తీసి దాచి
యంన్నమం దింతమడుపుతో నొసఁగె నతని,కధికతర మోహనూన సాహంసయాన.

క ఈబాళిమందు మనగొని, యాబిడ తనకంగ్లు గట్టినట్లుండ నతం
డేబుద్ధిలేక నచ్చెలి, సోబెల కెదఁ జిక్కి చిక్కి చొక్కుచుఁ దిరుగున్. 153

తే వాఁ డటుల మీఱి భోగమువారిఁ గేరి
చేరి రతిసేన రతికానఁ జెలఁగు మదిని
దానిసొమ్మైన యమ్మైన దట్టమైన
వయసు మరుబారిఁ బడఁజేయుం వానిజాయ. 154

సీ॥ బొమ్మలపెండ్లిండ్లు బువ్వంపుబంతులు పుణికిళ్ళు నిట్టుక్కి బొమ్మరిండ్లు
గుజగుజరేకులు గొబ్బిళ్ళునీగిగే బుడిగిన్ను జాబిల్లి పుక్కటిల్లు
గుజ్జెనగూడులు కోలుకోలన్నలు గీరనగింజలు పారుపట్లు
పిప్పిళ్ళ తొక్కుళ్ళ బేడిసెలిరుగుల్ల నచ్చనగండ్లు దాయాలు పాళ్ళ

తే. లదరు వామనగుంట లాదైనదట్టి, యాటపాటలఁ బ్రొద్దువో నమఁగుఁ జెలులఁ
బాయకచరించు బాలకీప్రాయి మేల, పచ్చె విరహాగ్ని యిటులేల హెచ్చె ననుచు.

క. కెరవయసు పిక్కటిల్లఁగ, సురతం బొక వేళనైనఁ జొప్పడమి మదిగ్
బరపురుషవాంఛ వొడమిన, విరహంబున రేయిపవలు వేగుచు నుండున్. 156

చ. ఉడు టగువానిఁ బ్రాయమున నుండెడువాని మనోజ్ఞ లీలనం
పద గడిదేరువాని గుణపాటవ మొందెడువాని నేపుచే
బొదలెడువాని గీతములపొల్పు లెఱింగినవాని సంగమో
న్మదమున మించువానిఁ గనినం మరుబారికి నగ్గమై పడున్. 157

తే. ఇరుగుపొరుగులదంపతు లేపురేగి, సంగమక్రీడ నోలాడి సరసమాడు
సొవసొవలు విన్నమాత్ర నుస్సురు మటంచు, మన్మథునిబారిఁగొల్లయైమగువ దలఁకు.

వ. అంత నక్కాంత వేఱొక్కవాసరంబున.

చ. అటువలె వేగుచుండి మగఁ డత్తయు మామయు నింటలేమి వె
ల్పటికి హుసారునం జని గుబాడెబవీధులవెంట జంటలై
చిటిలినపూఁతగంధముల సిస్తగుపాగల నిండుచల్వదు
ప్పటుల విభూషణావళుల బాగుగ నేగెడు దుండెకాండ్రలోన్. 160

సీ. పసిఁడికుప్పెలరీవి పారుకుచ్చులు నింద్రగోపంపుజగజంపుగుంపువారి
కుచ్చుటుక్క సిగ్గెము ల్గొల్పెల్లు ముసనాభు చెక్కడపుంబచ్చచిలుకచెంప్లు
పట్టుపట్టంచుతాప్తాలేపు జీవదంతపుగోడియలు పట్టుత్రాళ్ళ దిండ్లు
నేనుంగుకొమ్ము కాటేరికిఁ దేటాకు విరికెలమ్ములు సెల్లు వెండపీటి

తే. కేను లీవంగి సోఁక పొక్కిలులపోలు, పుప్పిచిమతిండియును లేఁతముందునిడుద
గణపునదులాపునీలరక్తములపన్ని, కొమ్ముపున్నాగ మమరం దలమ్ములందు. 161

క. పగ లుట్టిపడఁగఁ దమతమ, సొగసులతో విఱ్ఱవీఁగు సొంపుల మీసాల్
పగలున పడిప్రేయుచుఁ జిఱు, నగవులఁ బద మనుచు జారనాయకు లలరన్. 162

సీ. పైచరమోరడిబలిమికం బొద్దిక ముల్లడితాకుడు జల్లికట్టు
మైసళ్ళ మెడగుడు మారువెంబడిబిట్టు జతుకు సమాధానజతన మడుగు
లోదాటు నడ్డకాలువపాదబెళకునిబ్బరము సీరడికందు బలిమిదిరుగు
నుమ్మలి సెలవు పాదొత్తుకలు ధుతాళి తోడిగట్టయుఁ గాలజదుపులాపు

తే. హాయలు బూరుగ పన్నాగహాయలు బిగువు, బొట్టు దేగురురేకప్పుబెట్టడిసుము
పటమ తాకుడు మొగవాయల్పదిలమదిగొ, హెచ్చరికటంచు ఏడిబోయ లేగుచుండ.

ఉ. నంచపురేకు దుప్పటులు జారుసిగ ల్బిగిచల్లడాలు వా
సించెడిగంధపట్టెయలు బిల్లరుమాలలు సందితాయెతు
ల్మించుగ సానచిమ్ముడుమీసలు దీటుచు మీఱి కేరి ధి
క్కించు పటంచు గుంపుగొని కేకలు వేయుచు వచ్చువారిలోన్. 164

తే. మంతుఁ డన నొప్పు సెరవింత హొంతకారి, సొగసుభయకారిఁ జానయుఁ జూచిదగ్గ
కేకరించిన జాతఁడు సెరలి కాంచి, యిదియు పగలాడిరా యని కదియఁ జనఁగ.

ఉ. గేదఁగిరేకుట త్తమునఁ గీల్కొనుచూతదళంబు వాళ మిం
పూఁదినజాజిమొగ్గ గజ ముత్యాలపుర్కా జఁకట్టు సంకఁగిం

బాదురుగా నొనర్చినతుపాకిని బుష్పొడి మందు కప్రపుం
బూదియగుండు నుంచి మరుబోయఁడ మీాయన నేసె నిర్వ్వరన్. 166

వ అప్పు డామంతుఁ డయ్యింతిచెంతకు సంతసంబున వచ్చుచు నిజాంతర్గంబున. 167

ఉ. ఆరయ నేరకేటియసలందులవెన్నెలతేటలించి తో
ల్కారు మెఱుంగురంగు లిడి కమ్మసుధ న్పద నిచ్చి మేటిశృం
గారరసంబుతోడఁ బొసఁగంగ ననంగవిధాత చేసెఁ గా
కీరమణి న్విధాత సృజియించుచు నంటినఁ గంద కుందునే. 168

సీ. దీర్ఘమై విలసిల్లుఁ దేటవాల్గనుదోయి గుడుసైన నాభియుఁ గుల్కుచుండుఁ
గ్రొమ్మించుగతిహెచ్చుఁ గొమెరచేతులరీతు, లుత్వంబుచందాన నొప్పు జఘన
మాత్వంబుభాతిని నమరుఁ గర్ణద్వయం బేత్వమై జడపొంక మెసఁగుచుండు
నైత్వంబువిధమున నలయూరు లలరారుఁ దలకట్టువలెమించుఁ దళుకునొసలు

తే. సన్న నడుము విసర్గలు చన్ను లారు, పొసఁగు పలపలిగిలక యాభుజము లనఁగ
నలరు గుణితంబువైఖరిఁ జెలఁగు నంగ, సౌష్ఠవముతోడ నున్నది సకియ యనుచు.

వ కదియం జేరి యప్పుడు 170

చ. చెలియరొ యేపురం బెటకుఁ జేరఁగ వచ్చిట నిల్చినావు వీ
కొలరవ మొప్ప దగ్గితివి నెమ్మదిలోఁ గలపూని కిదెల్పు మా
యలు పచరింపఁ బో కనిన నమ్మకచెల్లరొ యీతఁ డెందు కెం
దులకురు లొగ్గె నేచి కడుదొమ్మికి రాఁ దలఁచెక్ సెబాసుపో 171

తే అనుచుఁ జిఱునవ్వు మోముపై నంకురింప, భయము సిగ్గును దనుముంపఁ బలుకు నెడల
గద్గదరవంబు జనియింపఁ గన్నెదాన, మేలు పడినాను జాణ నన్నేలుకొనర. 172

క అనినవిని మంచి దని యొ, క్కనివాసస్థలముఁ జేరఁగా రమ్మని వ
చ్చినఁ జేరి ముద్దులిడి మె, ల్లనఁ జేష్టల నుఱుసుపుచ్చి లాలిత్యమునన్. 173

క. కళలంటి ముద్దు వెట్టుక, వెలసినతమి మోవి నొక్కి వీపునఁ జనుమ
కుల్కులువెళ్ళఁ గౌఁగిలింపుచుఁ, బలురీతుల రతులఁ గలసి భ్రమ నొందించెన్. 174

క ఈచక్కి నీవు నిచ్చలు, రాచిలుకసిపాయిరౌతురణమున వలపుల్
పీచణుదు మనిన హో యని, యాచిగురుంబోడి కాతఁ డభయం బిచ్చెన్ 175

తే. ఇచ్చి సందైనయపుడెల్ల వచ్చి సైగ, చేసి విటుఁ డేగఁ దానేగి చెలియ యింట
సురతకేళుల నలరింప సుఖము మరిగి, తిరిగెఁ దనయత్తకన్నఁ గావరముపట్టి. 176

ఆ. అత్తకన్నకోడ లయ్యత్త కోడల, కన్న నేపు రేఁగి యాత్తజార
జనులఁగూడి పాడి చరియింప సాఁగిరి, కొంటిపాటు దొరకి యున్నయెడల. 177

తే. అత్త యేమఱి యుండెడు నంతలోనఁ, గోడలు చరించి వచ్చును గొంతదడవు
కలయఁగ గుణాలు వచ్చునాఢ్ణమె బుద్ధి,కోడలికిఁ జెప్పి యత్త రంకాడఁబోవ.
క. ఈమాడ్కిని నన్యోన్యం, బేమాత్రము తెలియకుండనిచ్ఛావృత్తిన్
గామించుచు నొకదినమున, లేమాపునఁ గోడ లింట లేకుండునెడన్ 179
క. ఎలపనిసతిపురుషులకును, వలపులు పుట్టించు మందు వగ నెఱిఁగి రతిన్
వలపులు మరుపం జాలిన, బలియుం డగు హాంతకాగి పథమున రాఁగన్. 180
ఉ. అత్తయు హాంతకారిని రయంబునఁ దోడ్కొని మూలయింటిలో
హత్తుకకేళి సల్పునెడ నంతటఁ గోడలు వచ్చి యింట మా
మత్త విభుండు లే రనుచు మంతునిఁ దోడ్కొని యిల్లుచేరినన్
దత్తర మారఁ గోడలిని దద్విటునిం గని యత్త కిన్కతోన్. 181
తే. అపుడు గృహమధ్యముననుండు నత్త నంత,విటునిఁ గోడలు గాంచె నవ్వేళయందు
నేర మొక్కింత రాకుండ నేర్పు మెఱసి, వారలిరువురుబొంకఁగావలయుఁ జెపుమ.
క. అనవిని హేమావతియే, యను పమరఁగ నితరశంక లందక యుండన్
ఘనకచలు బొంకి తమవిట, జనములనిల్వెడల నంపఁ జాలిరొ యెఱుఁగన్. 183
క. నీ వెఱిఁగించిన వినియెద, నా విని హేమావతీ వినం గడువేడ్కన్
భావమున నున్న విను మని, ధీవిభవము హంసవంశతిలకం బనియెన్. 184
తే. అటుల విటయుక్తయై యింటి కరుగుదెంచు, కోడలినిజూచి యత్తసక్రోధయగుచు
నీఁ డెవఁడు నీవిఁ దోడ్కొని వేశ్మమునకు, సంజకడ రాఁ బనేమని జడియ నడుగ.
క. దిటచెడక దిగులుగొని పట, పొట లోవక వెనుకముందుఁ జూడక బొంకే
దటు లని చింతింపక యా, ఘటకుచ తడఁబడక యత్తఁ గన్గొని పల్కెన్. 186
తే. తల్లిదండ్రులు మీరు బాంధవులు మఱియుఁ, జిక్కి తక్కినవారలు చెప్పినపుడు
వినక నాపతి నన్నిట్లు విడిచిపెట్టి, తిరుగుచున్నది మీకెల్లఁ దేటగాదె 187
క. వనితాపురుషుల కీయన, యనువున నన్యోన్యమోహ మందఁగఁ జేయున్
ఘనుఁ డని కొందఱు చెప్పఁగ, విని తోడ్కొని తెచ్చినాను విభు ననుఁ గూర్పన్.
క. ఇది యేక్రియ నీయనచే, ముదమునఁ జేయింపవలెనొ ముగ్ధను బ్రాయం
బొదవినదానను మోహము, మది సైఁపఁగఁ జాల ననుచు మమతఘటిల్లన్. 189
ఉ. కోడలుపల్కుపల్కు విని కొంకక నిక్కముగాఁ దలంచి యా
చేడియ నాదుజారుఁ గని చిత్తములో నెటులం దలంచునో
దూడెల నమ్మరా దని విధుంతుదవేణి తనందు సత్యముం
జూడఁ గనంబడన్ స్వతనుజాతలతాంగిని జూచి యిట్లనున్. 190

క. నీవింత యడుగ నేటికి, నీవిభుఁడు పరేచ్ఛఁ బూని నిను విడిచి చరిం
చేవిధము తెలిసికాదే, యీవైద్యుని దోడితెచ్చి తింటికిఁ దరుణీ 191

వ. అని యజ్జగజంత నిశాంతంబున నున్న తనయుపకాంతునిఁ జూపి వెండియుఁ గోడలి
కిట్లనియె 192

క. నీపతి నిన్నువరింపఁగ, బ్రాపగు యత్నంబు నితఁడు భవ్యస్థలిలో
నేపున నొనర్చినాఁ డిఁక, రేపట మర్నాట నీదుప్రేమ ఘటిల్లున్. 193

తే. అనుచుఁ దనయందుఁ జెలియ సందియముఁ జెంద
కుండ నెఱిఁగించి యత్త యో యుత్పలాక్షి
యతని నంపించు మిప్పటి కితనిచేతఁ
గాకయుండినఁ జాతము గాక యనిన. 194

క. విని కోడలు నాయందలి, నెనరున నీయత్త యతని నిక్కము తోడ్తె
చ్చినయది పతి ననుఁ గూర్చుట, కని తలఁ చటు సందుగామి ననిచెన్ విటునిన్.

ఆ. అంత దానియత్త యాత్మోపపతిఁ జూచి
సైగసేయఁ దెలిసి జారుఁ డపుడు
తత్ప్రియత్న మపుడె తగఁ జేసి తని వార
లిరవు లెఱుఁగఁ బఱికి యింటి కరిగె 196

చ. అని కలహంసవంశమణిసాంగముగా వినిపించె వీనదో
యినిఁ గడుసమ్మదమ్ము జనియింపఁగఁ దత్కథ యాలకించి కాం
చనసుమగంధి యాసతులచాతురికాత్మ నెబా సటంచు మే
లనుచు గణించికొంచు నిలయంబున కేగె నిమందు దోఁచినన్. 197

క. ఈరీతిఁ బడకయింటికిఁ, జేరంజని మఱుసనాఁడు చీఁకటి జేజే
రారాకళ రా రాఁగల, యారజనీవేళవిరహ మగ్గల మైనన్. 198

సీ. విరిదండనెత్తావి నెఱిఁగుంపు గండుతుమ్మెదపిండునకు మోద మొదవఁజేయఁ
గాశ్మీరతిలకంబు కాంతులు వదనేందుబింబంబునకు సంజడంబు గూర్పఁ
గస్తూరిపత్త్రభంగములనిగ్గు కపోలశశిఖండములకు లాంఛనములీన
వాసించు నెఱిగంధవడిపూఁత చనుగుబ్బ పువ్వుగుత్తులకుఁ బుప్పొడులఁ గురియ

తే. నీలమణికాంచి ఘృణులు విశాలజఘన, ధరణి కంబుధిమేఖలాత్వము ఘటింప
నృపతిమణిఁ జేరకోర్కె నన్నీరజాక్షి, వచ్చి రాయంచకడనిల్చె మెచ్చులొల్క.

వ. అప్పుడు హేమవతికి హంసం బిట్లనియె. 200

పందొమ్మిదవరాత్రికథ.

క. శ్రీకర మను నొకపురము సు, ధాకరబింబభ్రమప్రదస్వర్ణమణి
ప్రాకారగోపురవర, ప్రాకారసువజ్రకలశమై సిరు లొందున్. 201

శా. సాలాగ్రస్థలకేళితత్పరమహీస్వామ్యర్భకవ్యూహదోః
పాళిక్రీడితరత్నకందుకమహాబాధప్రణావాప్తిచే
నాళీక ప్రియ ధీరసారధికి ము న్నాబట్టిల్లి యీనాఁటికిన్
బోలేదయ్యె ననూరునామమదివో మూలంబు తత్సంజ్ఞకున్ 202

మ. పరిఘాంభఃపరిదృశ్యమానవిలసత్ప్రాతాళసంచారబం
ధురదర్పోత్కరభోగరత్నఘృణిసందోహంబు కెందమ్మిమొ
గ్గరహిన్ గుల్కు హరింపఁబూని యది రాకన్ దక్కినన్ బల్మియున్
గరముల్ సాఁచఁగ బోండ్లు నవ్వుదురు వీఁకన్ వారికేళిన్ సతుల్. 203

తే. ఆపురంబున ఫణిహారుఁ డనెడుపేరఁ, గాఁపురము చేయుఁ నొకతిలఘాతకుండు
సంభ్రమంబున నాకారసౌష్ఠవమున, వాఁడు కందర్పునకుఁ జీటి వ్రాయఁగలఁడు

తే. గానిగెకడెంబు మోకులుగడ్డపార, కాడిసిద్దెలు గూటంబు కడవ జల్లి
గంప కనుగంత తక్కెడి గట్టియెద్దు, చుట్టుచవికెయు సర్వవస్తువులు దనరు. 205

తే. వెల్లగిసెనూనె కుసుమనూనె వెట్టినూనె, నల్లనూ విప్పనూనెయుఁ దెల్లనూనె
కుసుమగానుగ దుండుగ కొబ్బెరయును, నూనె పొగనూనెతగిరెసనూనెమఱియు

క. పరిపాటికల్మి చేతను, గరగరిక వహించి మించి కమనాగరిక
స్ఫురణం దమవంశంబున, కరయంగాఁ బిన్నపెద్దయై యతఁ డుండున్. 207

చ. అతనికి నొక్కయింటిగల దంగజుపట్టపుదంతి జారిణీ
సతులకు మేలుబంతి విటజాలము లాడెడుపూలబంతి యా
యతమతి జారచిత్తజమహావిరహాగ్నికి శాంతిదేహని
ర్జితచపలాసుకాంతి మణిచిత్రిణి నాఁ దనరారుఁ జేరునన్. 208

నిరోష్ఠ్యకందము. దరగళఘనరసధరకచ, ధరసదృశస్తన సురదన తరళనయన సుం
దరకంఠరకకరయుగ, సరసనయన యనఁగఁదరుణి సరసతఁ దనరున్. 209

సీ. నీలధారాధరనిర్మలకాంతుల గడియలో మాయించుఁ గలికివేణి
సంపూర్ణపూర్ణిమాచంద్రబింబస్ఫూర్తి దినము కుందఁగఁ జేయుఁ జెలువ ముఖము
నిద్దంపురుచు లొల్కు నద్దమ్ము లీక్షించి గవిసెనల్ పెట్టించు కాంతచెక్కు
లలరారు జిగిదేఱునలచకోరంబులఁ బుట్టుగ్రుడ్డనిపల్కుఁ బొలఁతికనులు

తే. చుట్టుకొని గట్టు వగపట్టుపుట్ట చెండ్లఁ, బట్టి కొట్టించు వీఁపునఁ గొట్టుఁ బాఱఁ
గామిరెసిబ్బెంపుగబ్బిచన్నుబ్బదోయి, వినుమదారంభగంభీరవేదిగమన. 210

క. తనుకాంతి మెఱుఁగుమినుకా, మినుకావర మణఁచుఁ గాను మేలిమి గనకా
కనకాద్రితోడ సరి చనుఁ, జనుకాంతిన్యమ్ము పొగడ సన్మణిరుచకా 211

తే. నీరజేక్షణసిబ్బెంపునిబ్బరంపు, గబ్బిగుబ్బల నెఱరూపు గాంచి తొడరు
కాంతిఁ బొంగారు బంగారుకలశములకుఁ, గనలు బిబ్బోక నీరాక గలుగఁజేసి.

మ. ఎనజాతాక్షిపయోధరంబు లలకవ్రాతంబు కంఠంబు మో
హనలీలం దగు ఫాలభాగము నూగారున్ నవల్లీలచే
ఘననీలాబ్జకళాకలాపజయకాంతుల్ మించుచే యభ్రముల్
ఘననీలాబ్జకళాకలాపజయకాంతుల్ వేణి రాణించఁగన్. 213

ఆ. దానిజవ్వనంబు దనువు నిరీక్షింప, మానికైన నెనయు మనసు పుట్టు
నితరజనులు చూచి యేణాక్షిరతిఁ జెంద, నిచ్ఛయింతు రనుట కేమి యరుదు. 214

తే త్రుప్పుడుల్లిన నొప్పారుతోయజాస్త్రు, చికిలినిద్దంపుఁగైదువు చెలువు తోఁప
నూనె మెఱుఁగున నునుచాయ మేను దనర, నది విటాళుల కన్నాన యై మెలంగు.

చ. నడవడిగల్గువాఁడు కడునాణెముచేఁ గలవాఁడు రూపునన్
బెడఁ గగువాఁడు బల్లతుల బేరజమై తగువాఁడు నిద్ధరన్
జెడుఁ గల బ్రహ్మ దీనిని నిసీ మగనాలుగఁ జేసె నంచు లో
మిడుకుచు దానియింటికడ మీసలు దీటుచు నుండు నెప్పుడున్. 216

సీ పనిలేనిపని పూనుకొని వచ్చి ముంగిటి నెళవుగఁ దిరుగనినీటుకాఁడు
వేఱొక్కకడ కేగువేళల నటుతొంగి చూచి పోఁదలఁపని సొగసుకాఁడు
సంగడికాఁ డిందుఁ జనుదెంచెనా యని వాకిలిద్రొక్కనివన్నెకాఁడు
గానుక యీప్రొద్దు కట్టలేదా యంచుఁ గూర్చి యింటికి రాని కోడెకాఁడు

తే. మందునకు నైనఁ బ్రాయంపుమనుజులందు, వెదకి చూచిన నొకఁడైన వీటిలోనఁ
గలుగఁ డటువంటిమహిమ గల్గంగ దాని, కేమి జనవశ్యమున్నదో యెఱుఁగ రాదు.

ఉ. ఆమణిచిత్రిణీసుదతి యన్యజనోత్కరసంగమంబుపైఁ
బ్రేమ జనింప నాత్మపిరుబీకులు పెట్టఁగ వీటిలో విట
స్వాముల గారవించుఁ గృకవాకభుజంగమధేనుకేభము
ఖ్యామితబంధకేళులఁ గళాదు లెఱింగి కరంగఁ జేయుచున్ 218

తే. ప్రేమఁ గన్పట్టి వీథిలో బెళుకువగల, నరసి కనుసైగ చేసెడి యంద మంత
లోనె లోఁబడఁ జేయంగఁ జాననేర్పు, దానికే కాక కలుగ దేచానకైన. 219

తే. ఇరుగుపొరు గింత వినకుండ నింటిమగఁడు, తెలియకుండఁగ జరరతిఁ దేలి నంగ
నాచివలె నుండుఁగాని యానాతిగుట్టు, బ్రహ్మదేవున కైనను బయలుపడదు. 220

వ. వెండియు నయ్యండజయాన విటకాండంబులఁగూడి యఖండమోహంబునఁ బలు
దెఱంగులఁ జరింపుచుండె నివ్విధంబున. 221

ఉ. అంత వసంతవేళఁ జెలు వంతట నెంతయు సంతసిల్లె న
త్యంతలతాంతకుంతదళపత్త్రనితాంతదురంతతాంతతా
శాంతికరంబు కంతుశరసంతతసంతతికాంతతాసమా
క్రాంతవనాంతరంబు కలికాతతిదంతురితద్రుమాంతమై 222

తే. కలయఁ గొమ్మలతోఁ గూడి కాననమున, నుండు విటపుల ననిలచోరుండు పట్టు
కొని దళాంబరముల దోఁచుకొనియె ననఁగఁ, బండుటాకులు గాడ్పులు పర్వరాలె.

క. వనలక్ష్మీమాధవశోభన మగు నత్తఱిని బాదపలతాపురుషాం
గన లన్యోన్యముఁ గ్రీడిం, చిన నెఱయ వసంత మనఁగఁ జివురులు మొలిచెన్.

చ. వసకమలారుణాంబర మవారితకుంజపికౌఘశోణలో
చనఘృణిమండలంబు తరుసంఘదిగంబరపంక్తిమస్తకో
కనదభసజ్జపావృతము కానన మేఘుతటిల్లతోత్కరం
బనఁగ నవీనపల్లవచయంబు రహించె నరణ్యభూములన్ 225

చ ఆళితతి దక్కయెల్ల కుసుమావళి చుక్కలనాము ముల్లప
త్కళికలు పూనపేరు నన దట్టము పట్టుగఁ బూని మావిజా
జులకు శుభాశుభాలు పికసూక్తులఁ దెల్పుచుఁ జైత్రకుండనే
యల బుడబుక్కివాఁడు కలయం జరియించె వనాలయంబునన్. 226

చ. అళికుల గానవైభవము హర్ష మొనర్పఁ బరాగపూగము
ల్చలువపుతావిగందవడి సమ్మద మానఁగఁ గల్కిచిల్కప
ల్కులు నలరింపఁ గ్రొత్తవిరిగుత్తిచనుంగవ లింపు నింపఁ బో
ల్పలరు లతాలతాంగులను బాయుట లెట్లగుఁ బల్లవాళికిన్. 227

ఉ. చారుతరాతపత్త్రములు చామరము ల్సురటీలు పావడ
ల్సారసరోత్తరీయములు చల్వపువల్పెపుదుప్పటంబు లిం
పారు సుగంధలేపనము లందముఁ జెందువితానఁ బంక్తులై
మీఱ వసీరమాసలికి మెల్లనిగాడ్పుల రేఁగుపుప్పొడుల్. 228

వ. ఇత్తెఱంగున జగన్మోహనం బైనవసంతసమయంబున నవనీసురు లగ్నిష్టోమంబును షోడ
శాప్తోర్యామంబు ద్వాదశాహంబు వాజపేయంబు పౌండరీకం బతిరాత్రంబు ఛయ

నంబు గరుడచయనంబు శ్యేనచయనం బశ్వమేధంబు గవాలంభనంబు ప్రతిపస్తో
మంబు మహావ్రతంబు విశ్వజిత్తు రాజసూయంబు సర్వతోముఖ విశ్వతోముఖ సత్ర
యాగంబు బృహస్పతిసవనంబు ప్రాతస్సవనంబు మాధ్యందినంబు సౌత్రామియు నాగ్నే
యం బుపస్యం బశ్వినంబు హేమంత ప్రచ్యవరోహణంబు వృషభయజ్ఞంబును మొద
లగు సకలక్రతువు లొనరింపం దొడంగి రట్టిసమయంబున. 229

క హరిశర్మ యనెడుపేరునఁ, బరఁగిన యొకసోమయాజి పనిచిన నొకభూ
సురసుతుఁ డొకదిక్కున న, ధ్వరపశువును బట్టుకొని ముదంబున రాఁగన్. 230

క కంతువసంతజయంతులఁ, బంతంబునఁ గెల్చు నతని భవ్యాకృతి న
త్యంతముదంబునఁ గన్గొని, కంతుశరాహతుల కళికి గాఁగుచు నాత్మన్. 231

చ. కలికిచొకాటపుఁ సొగసుకాయము కాయజుఁ గేరి మీఱు నీ
కలికివయోవిలాసుబిగికౌఁగిట సొక్కుచు నుండలేని యా
కులుకుటొయారగబ్బినసగూటిమిటారుల యింపు మేల యి
మ్మెలపసయేల యం చతనిమీఁదను గాంత దృఢానురాగయై. 232

ఉ. చెంతకుఁ జేర నేగి ముఖసీమ దరస్మితమొప్ప వారసీ
మంతిని కీయనో వెలకు మార్చనో యేటికిఁ గొంచుఁ బోయె ద
త్యంతరయాన ఛాగము నటంచును మాటలు దీసి పల్కు న
త్యాంతముదంబుఁ గైకొని ధరాసురసూనుఁడు విచ్చుఁగన్నులన్ 233

మ అనవద్యాకృతి యౌవనంబు దగు నయ్యబ్జాక్షి వీక్షించి హా
వనజాతాసనుసృష్టికౌశలము రేపక్ దీని నిర్మించినం
తనె కానంబడె నేర్ప రౌ ననుచుఁ దద్వాణీశుఁ గీర్తించి మె
ల్లనె చేరం జని దానిచెంగటను మేలం బాడుచుక్ నిల్చినన్. 234

తే. అలరుకన్నులఁ దేలించి హర్ష మొదవ, సరస మాడుచుఁ గనుసైగ సెఱపి వేగ
నింటి కేగిన నచ్చేలి వెంట నేగి, క్రతుపశువు నాతఁ డొకచోటఁ గట్టివైచి. 235

వ. అప్పుడు. 236

క. మోహంబుమీఱఁ గంద, ర్పాహవమున వార లిరువు రతులప్రౌఢిక్
బాహాబాహి కచాకచి, దేహాదేహిని బెనంగి ధృతి నున్నంతన్. 237

ఆ. దానివిభుఁడు వచ్చి తలుపుఁదీయుము మటంచుఁ, దనదుసతిని బిల్వ విని విటుండు
కడుభయంబు నొడమఁ గంపితదేహుఁడై, యింక సెట్టు లనుచు నింతి కనియె.

ఉ. అత్తఱి సెట్లు బొంకి వసుధామరశేఖరుఁ డైన యాభుజం
గోత్తము వెళ్ల నంపవలె నుత్పలగంధగుగంధి లెస్సఁగా.

చిత్తములోన యోజనలు చేసుక తెల్పు మటన్న హంసతో
బిత్తరి నే నెఱుంగ నిది పెంపుగ నీవు వచింపు నావుడున్. 239

క. మంచి దిది విను మటంచున్, గాంచనగర్భాశ్వ మబలఁ గనుఁగొని పలికెన్
బ్రాంచన్మధురసుధారస, చంచన్మకరందబృందసదృశమృదూక్తిన్ 240

ఆ. లలన నటుల భర్త పిలిచినఁ దా విని, ఎసుమతీసురుండు వడఁకుచుండ
వెఱవవల దటంచు వీఁపు దట్టి లతాంగి, వేగ మేకపోఁతు విడిచిపెట్టె. 241

తే. పొదువు పోనీకపట్టుము భూమిదేవ, పర్వ యనుకొంచు వచ్చి కవాటము గడె
యొడపినంతనె తద్భర్త యింతితోడ, నెవ్వఁ డీతండు గడబిడి యేమి యనుచు.

చ. గడిమిన నావధూటి కలగన్ బడ కాత్మభయంబు లేక భూ
మిదివిజుఁ డీతఁ డీసవనమేషము బట్టుకపోవఁ ద్రాడు వే
వదలిన వేగ వచ్చి మనవాసముఁ జొచ్చుక చిక్కకుండినన్
బదపడి తల్పు మూసికొనఁ బల్మరు మేషము గ్రిప్పులాడెడిన్. 243

క. చూడు మని చూపి పాపినఁ, బోడు కడు స్నిగ్ధమేకపోఁతునుఁ బట్టి
మ్మేడకుఁ బోవలెనో యని, చేడియ చెప్పిన నతండు చిఱున వ్వొలయన్ 244

తే. తరిమి మేషంబు పట్టిచ్చి తరలు మయ్య
బ్రాహ్మణోత్తమ యని పంపి భార్యమీఁద
సందియము లేక యెప్పటిచందమునను
వేడ్క లిగురొత్తఁగా నుండె వెలఁదిమగఁడు. 245

క. ఈమర్యాదఁ జరింపం, గా మహిమ యొకింత నీకుఁ గల్గిన భూమి
స్వామినిఁ జేరఁగఁ బొమ్మని, హేమావతితో మరాళ మిట్లను వేళన్ 246

సీ. కృకవాకుకంఠకీచకనివృత్తకదంబకములకుఁ బడమటికడమరుత్తు
బహుళనిద్రాముద్రపద్మకాననపద్మభవనను మేల్కొల్పు పాతకుండు
చక్రవాకద్వంద్వసంబంధసంధానశేముషీభూషణచేటకుండు
సురమార్గదీర్ఘికాంతరలీరబిసఖండభక్షణాయాతవలక్షపక్షి

తే. భూరికైరవవనరమాముఖవివర్ణ, భాజనంపత్కరం బైన పగలువత్తి
కులటలెదస్రుక్కఁ జోరులు గుట్టలెక్క, వేగ జనియించె జిగినిక్క వేఁగుచుక్క.

చ. అపుడు కథాచమత్కృతికి నద్భుతయై తలఁద్రిప్పి యద్దిరా
నిపుణత దద్ద మెచ్చఁగల నేర్పరి వౌదని పల్కి యంత న
చ్చపలమృగాక్షి దివ్యమణిసౌధములో విరిదమ్మిపాన్పుపై
విపులన్నపాలమోహాతురివేదనచే శయనించెఁ బొక్కుచున్ 248

వ. ఇట్లు శయనించి కొంతదడవు నిద్రించి హేమావతి రాజదూతి యగుహేలతో
ముదంబున నిట్లనియె. 249

చ. కలయొక చేను గంటిఁ గలకంఠసుకంఠిశుకాశ్వకేళికా
కలితకళాకలాపపతిగాఢభుజాపరిరంభణక్రియా
సలలితపారవశ్యసుఖసంభ్రమగుంభనజృంభమాణపుం
గల నల మేలుకొంటి రవిఁగంటి నకుంఠతరోదయోపధిన్. 250

వ. అనిన హేమావతిం గాంచి నీయిష్టంబు శీఘ్రంబునన యీడేరు నని దూతి చెప్పిన
విని సంతోషించి యమ్మగువ ప్రస్మర దినాంతంబున. 251

తే. నీల కాకోలకాకోల నీలనీల, కంఠ శ్రీకంఠ శ్రీకంఠ ఘనఘనాఘ
ఘనఘనాఘ ఘటాఘట ఘటనరుచుల, పెంపు గనిపించుచీఁకటి పేర్చువేళ 252

క. నలుగిడి కుంకుమపిండిని, దల సంపెఁగనూనె నంటి తావులగంధా
మలక మొసఁగి పన్నీటన్, జలకం బొనరించి చల్వఁ దడి యొత్తి వెసన్. 253

సీ. చీనికలంకారి చీటికుచ్చులమీఁద సిరిమించుసరిగంచుచీరఁగట్టి
కొదమరాచిల్కలఁ గూర్చి తీర్చినసీమ సవుతుమేల్పనిచల్వరవికెఁ దొడిగి
తళుకుమానికపునిద్దాచెక్కడపుఁబైఁడిసొమ్ములు నెమ్మేన నెమ్మిఁదాల్చి
కమ్మనెత్తావి చొకాటంపుఁగలపంబు నెఱనీటుగా మెదనిండఁ బూసి

తే. తుఱుములోపల నరవిరిసరులు దురిమి, వేడ్కఁ గపురపుబాగాలు వేసికొనుచుఁ
గులుకుజిగిబిగివగ వింతగొలుపవచ్చె, బోఁటి లావణ్యమదనవధూటిఁ బోలి. 254

క. వచ్చి తనమ్రోల నిలిచిన, యచ్చపలమృగాక్షిఁ జూచి హంసము భళి ని
న్మెచ్చితి నీసొగసునకున్, మెచ్చుము కథ విని యటంచు మెలఁతకు ననియెన్.

ఇరువదవరాత్రికథ.

క. ఉజ్జయిని యనఁగ నొకపుర, మిజ్జగతిఁ బ్రసిద్ధికెక్కు నిద్ధవిభాసం
పజ్జలజరాగహర్మ్యరుచ, రజ్జారాలింగితాప్సరః స్త్రీగణ మై. 256

మ. నెలతాలోపలుచిల్కపల్కుపనివన్నె ల్వన్నుముత్తెంపుఁదా
పలకప్రంపుటనంటిమొగ్గమగటాబలోచ్చిదిదంతంపుసి
స్తులు గుల్కం బవడంపుఁజాపులు ఒహించున్ గెంపుటాయోడుబి
ళ్లల నిద్దం బగు నిల్వుటద్దములమేడ ల్వేనవే లప్పురిన్. 257

చ. పురవనభూజపుష్పఫలముల్ గొను వేడుకఁ బూని తద్రమో
త్కరములమీఁది కెక్కి సతతంబును దండల నుండు నందన

స్ఫురదురువృక్షపంక్తిసుమము ల్వొసఁగ న్గైకొని కొప్పులం దలం
కరణ మొనర్తు రాపురిని గట్టినభిల్లసుపల్లవాధరల్. 258

వ. ఇట్టిపురంబున. 259

మ. చతురోపాయసమర్థుఁ డప్రతికళాచాతుర్యధుర్యుండు వి
శ్రుతకార్యజ్ఞుఁడు రాజనీతిపథదక్షుం డింగితజ్ఞాని య
ద్భుతశక్తిత్రయపారగుండు గుణసంపూర్ణప్రభావుండు సం
తతభూపాదరణీయుఁ డొక్కరుఁ డమాత్యశ్రేష్ఠుఁ డుండుం బురిన్. 260

తే. అతనినామంబు బహుమానుఁ డండ్రు జనులు, మానినీరత్నమ పరాకుమాని వినుము
భర్తృహరిచెంగటను గీర్తిఁ బరఁగునట్టి, మంత్రిజనులందు మేటి యామంత్రికోటి

సీ. నిర్ణయం బాబ్రహ్మనిర్ణయంబు స్వమాయ విష్ణుమాయయుఁ జర్య కృష్ణచర్య
వాక్యంబు శ్రీరామవాక్యంబు దృష్టి యీశ్వరదృష్టి దీప్తి భాస్వంతుదీప్తి
బల్మి భీముబల్మి పద మింద్రపదవి సత్యము హరిశ్చంద్రుసత్యము ప్రతిజ్ఞ
రాముప్రతిజ్ఞ ధైర్యము మేరునగధైర్య మాజ్ఞ సుగ్రీవాజ్ఞ ప్రజ్ఞ గురుని

తే. ప్రజ్ఞ బలము సుయోధనుబలము కట్ట, డన భరతుకట్టడి కలిమి ధనదుకలిమి
గాఁగఁ బతి మెచ్చ నఘటనఘటనపటిమ, నమ్మహామంత్రి రాజ్యభారమ్ము దీర్చు.

వ. మఱియు గురుమహాప్రధాన సామంత సేనాపతి ద్వారపాల కావసరిక ఘటికాని
ర్ధారక గణక లేఖక పౌరాణిక పురోహిత జ్యౌతిష్క కార్యజ్ఞ విద్వాంసక దేవ
తార్చక మాలాకారక పరిమళకారక చేష్టాధికార గజాధికా రాశ్వాధికార భాం
డాగారాధికార ధాన్యాధికా రాంగరక్షక సూత సూద భేతాళ మత తాం
బూలిక తాళవృంతక నరవాహక చ్ఛాత్రిక దామరిక కళాంచిక శరశారిక కీర
మాలిక పాదుకాధార నర్తక గాయక వైణిక శాకునిక మాగధ వైతాళిక స్తుతి
పాఠక పరిహాసక క్షౌరక రజక సౌచిక చర్మకారక ముద్రాధికార పురపాలక వన
పాలక గజవైద్య అశ్వవైద్య పశువైద్య భేరివాదక మురజవాదక కారక కుంభ
కారక చిత్రకారక వ్యవహారిక మృగయారి పక్షివాహిక పణిహారి కోగోత్రాధి
కార వైశ్యజనంబు లాదిగాఁగల డెబ్బదిరెండు వినియోగంబులవారు సేవింప నతండు
వెలయుచుండు. 263

ఉ. వారికిఁ గొన్నినాళ్ళ కిల వార్తకు నెక్కినవాఁడు రూపరే
ఖానవపంచబాణుఁ డనఁగాఁ దగుచక్కనివాఁ డొకండు స
న్మానవిభూషణుండు సుకుమారుఁడు దైవకటాక్షవీక్షణా
నూనకృపాప్తిచేఁ గలుగ నుత్సవ మొప్పఁగఁ బెంచి రంతయున్. 264

తే. పెంచియెలప్రాయ మొదవఁ గాఁ గాంచియతని, పెండ్లి సేయుదమనుచునం ప్రీతినొందు
తల్లిదండ్రులతో బంధుతతులతోడఁ, బరిణయము నొల్ల నే నని పలుకుచుండు.

ఉ. వారలు పెండ్లి యేమిటికి వల్లనటంచి పటంచుఁ బల్కినన్
వారల కాతఁ డిట్లనియె వారిజనేత్రల నమ్మరాదు మా
మాయావచనాప్రవీణలు పరానగ లేచ్చ లోకింత యే మనన్
వారక నాఁడురూపములు వ్రాసినయింటను నిల్తురే బుధుల్. 266

క కుల మెంచ రాడికోళ్ళకుఁ, దలకరు నడి వావివరుసఁ దలఁపరు నీతిన్
దలకొనరు సత్యమాడరు, కలకంఠులు వారి నమ్మఁగా నెటు వచ్చున్ 267

ఉ చన్నులకన్న మున్నొడమ సాహసము ల్పెళికించు దృష్టికిన్
మున్నుఁగఁ బుట్టుఁ బెద్దలను మోసము పుచ్చు మనీష యౌవనా
సన్నతకన్న మున్నె యగు సత్య మసత్య మసత్య మెన్నఁగాఁ
దిన్నఁగ సత్య మంచు ధృతి డీకొను ధీరత పువ్వుబోండ్లకున్. 268

ఉ. టెక్కులు నెమ్మెలున్ సొగసు రీవియు నాగరికంబు నిద్దపుం
జక్కఁదనంబు జవ్వనముసంపదసొంపు వినోదపున్వగల్
చొక్కపువై ఖరు ల్సతుల సూడిదె చాతురి గల్గువారికిన్
దక్కినయట్లు భ ర్తలకుఁ దక్కరు నిక్కువ మింతు లెంతయున్. 269

తే గరగరిక నుండు మోహనాకారవిభవ, శుభవయః పాకపురుషులఁ జూచినపుడె
దృష్టి వారలపై నిప్పి తెవులు లేని, దశలఁ గృశియింతు రింతులఁ దరమె తెలియ.

క. అని పల్కెడు తత్పుత్రునిఁ, గనుఁగొని తల్దండ్రు లా ప్తగణములు బంధుల్
వనితాభిముఖునిఁ గాఁ దమ, యనుపమచాతురి నొనర్చి రతిసంప్రీతిన్. 271

క. కులగుణరూపప్రజ్ఞా, దులు గల కన్యకల మానపూర్వహసంజ్ఞన్
తెలిఁగిన యతనికిఁ బరిణయ, మలరఁగఁ గావించి రంత నతఁడు నిజాత్మన్. 272

తే నెలఁతలను నమ్మరా దని నిశ్చయించి, పోఁతుటీఁగకు నైనను బోవరాని
యొంటికంబపుమేడలం దునిచెఁ దత్స, తీద్వయంబును హితసఖు ల్దైలిసి ప్రోవ.

వ. ఇత్తెఱంగున నమ్మలఁ బొంద శక్యంబు గానిసౌధంబుల నిజభార్యాద్వయంబును వే ర్వేఱఁ గాఁపురం బుంచి తత్పరిపాలనార్థంబు పెద్ద లగుహితవయస్యల నియమిం చిన నచ్చెలిక త్తెల తీరున నన్నపానాద్యుపచారంబులఁ బోషించుచుండునెడ భువన మోహనాకారం బైన యౌవనోదయంబు సంభవించిన 274

సీ. కంధర కమలారి కార్ముక సంజాత కాంచనకంబుల గర్వ మణఁచి
పద్మరాగ పటీర పద్మారి ఖండపల్లవ పద్మముల సముల్లాస మెంచి

వజ్రవల్లీద్వయవసుమతీధర వారణారి వారణ వసుధాళిఁ గేరి
కదళికా కాహళ కచ్ఛప కలకంఠ కనక కర్పూరసంఘముల మీఱి
తే. కచముఖభ్రూనయననాసికాగళోష్ఠ, పరిమళ కపోల కోమలపాణిదంత
బాహుకుచమధ్యగతినితంబాంకజాను, పదపచోంగస్మితము లొప్పు భామినులకు.

చ. తరుణులగాను లాకృతులు తళ్కుమొగంబులు చన్నవ ల్సువా
క్సరణులు పాణులున్ మెడలు సారనితంబము లారు రేఖలున్
దరళవిలోచనంబులు పదంబులు మేలు మణుంగు లారయన్
హరికమలాబ్దచక్రనివహంబు నయంబు రయంబున న్నగున్. 276

సీ. ధరజయోన్నతి మించెఁ దనరుచన్నులు కృష్ణ వర్ణఘనాకృతి వఱలె నెఱులు
కనుబొమల్ ధర్మవిఖ్యాతిఁ గైకొనె ముఖంబులు నిశాకరకళాకలనఁ గనియె
జలవరసంభ్రమంబులఁ గేరె నాభులు కటులు మహాబలోత్కటతఁ దనరె
నీలకంఠప్రియశ్రీ లందె నారులు గజరాజగతిఁ దాల్చె గమనగరిమ
తే. యమరకాంతల లీలల నవయవములె, పరిహసింపఁగ మెఱయు నప్పద్మపత్ర
సదృశనేత్రల కిఁక ధరాస్థలిఁ జెలంగు, చెలువ లన నెంత హాసనిర్జితలతాంత. 277

సీ. మెఱుఁగుమోములు ప్రభాకరబలంబు వహించె లపనము ల్చంద్రబలంబు గాంచె
జఘనము ల్వసుమతీజాతబలం బందెఁ గలితబుద్ధులు సౌమ్యబలముఁ జెందె
గురుబలంబు భరించె గుబ్బచన్గవలు నఖంబులు శుక్రబలంబుఁ బూనె
మందబలంబు సమ్యగ్యానములు దాల్చె స్వర్భానుబలము కచంబు లొందె
తే. నతను కేతుబలం బూనె నలరు కన్ను, లిట్లు సకలగ్రహబలాప్తి నెనసియు సుమ
నోజబలవేధఁ దత్సతుల్ నైజనాథ, బలము చాలక కోరి పరబలంబు. 278

వ. ఇవ్విధంబున నివ్వటిల్లి యౌవనగర్వాతిరేకంబున నిర్మానుష్యంబు లగుసౌధాంతరం
బుల నుండుటం జేసి పంజరబద్ధకీరంబులదారిని నపారజారవిహారవిచారపూరితమా
నసలైన యామానవకాసారగభీరనాభులు స్వాత్మగతంబున. 279

క. పతిరతి తీరదు తమి పర, పతిరతి యేరీతి నొరకు భావంబునఁ జం
గత్రమగుస్నేహమైతఁ దీర్చెడి, హితవరు లెవ రని తలంచి రెంతయుఁ బంతన్. 280

సీ. అమరఁ దీర్ఘ్యగాత్రులండైన ప్రేయక నరజన్మమేల యందఁగ నొనర్చె
[illegible]రింప్ర గాక [illegible] జేయక మమ్మేల స్త్రీలఁ జేసెఁ
[illegible] విర్మోహి కేల కూర్చెఁ
[illegible] గూర్చుఁ గాక య[illegible] [illegible] వేలారుంచెఁ
తే. గటకటా[illegible]
యున్న నిట్లేల చేర్చె[illegible] [illegible]దవ.

వ. ఇట్లు తమకు వలయుసెడఁ బకేతుల గొడవ తడవనితమయొడయఁడు తమ్ముమిగులఁ గూడి యాడి యుండమికి దుర్గమస్థలసంస్థితలగుట జారక్రీడకుఁబొసఁగమికిఁగంతుశరసంతతసంతాపంబునకు సంతపించుచుఁ జిన్నఁనాటనుండియును దమ్ము నెత్తి పెంచినదాదులకున్సైతము నెఱుంగ నీయకయొండొక తెలుంగునయ్యంగనలు మెలంగుచుండి రయ్యెడ సువర్ణయనుతదగ్రభార్య మోహంబున మదనాదుల నుద్దేశించి తన మనంబున. 282

సీ. నీసుమశరముల నీసుమసమహాస నీసుమతిని నేయ నేల మదన
నీరాక కులుకునన్నీరాక విడకపో నీరాక శాకల నీరజారి
ఘనమార్గ ముడిగించి ఘనమావధూవధ ఘనమావిషాపాది వనుచు నిన్నుఁ
బవమానకరుణ నిం పవమానగతిఁజరిం పవమానమున కల్కు పడవు నీవు

తే. మధురధర్ముఁడు సర్వజ్ఞమాళి సురప, ధానువర్తి మహాబలుండనెడు నిజమహాత్మ్యములుమాని యిట్లు స్త్రీహత్యఁ జేయుచు, చున్నమీరీతి నెవరైన విన్న నగరె

క తారాధిప రజనీకర, కైరవభేదనవిచక్ష గౌరీశశిరో
దూర కమలానురంజన, కారణ వారాశిభంగకారాభ్యుదయా. 284

చ పరిధిమిషంబు మూలికలబంతి కలంకపుగావుబొట్టు భీ
కరకిరణంబులన్ జడలు కాముఁవిభూతియుఁ దాల్చి మంత్రివై
విరహులఁ జంప సాగితివి వే యన నేమిటి కూరుమొక్కచేఁ
బరఁగిన తోఁపుబోఁతులరపం బనుమాట నిజంబె పో శశీ 285

క. కీరమణీ నీకోడక, కీరమణీ రత్న మిదియ కిల్బిషమతివే
కీరమణియపుఁజమవు శు, కీరమణాకాని వారె కీరాలాపల్. 286

తే. మాటిమాటికి వేఁడు నీమాటియొడలఁ, బాటి దప్పినవార లేపాటివారు
గావున దయార్ద్రబుద్ధి న న్గావు నీకుఁ, దేఁటి నామీఁదఁ గోప మింతేటి కరయ.

క. పికమా ఘోరాకృతి మా,పిక మాదృశవిరహిణుల రతీశమహోద్ది
పకమార్గము చూపఁగ నో,పికమానస మూని యేఁచ బింకమె నీకున్. 288

వ. అని వెండియు నయ్యండజయాన పెక్కు తెఱంగుల నయ్యనంగుని సైన్యసమేతంబుగఁ బలుకుచున్న సమయంబున దైవయోగంబున. 289

ఆ ఆసువర్ణమందిరాంగణమున నొక్క, వాదుకాద్వయంబుపడియె నంత
దానివెంబడిన మిహీనిద్దరుండొకఁ, డతిరయమునఁ బడియె నంగ మద్రవ. 290

వ ఇట్లు పడిన యప్పుడమి తెఱగంటికొమరు నత్యనుపమమోహనాకారు నిరీక్షించి భయవిస్మయహర్షాదులు ముప్పిరిగొనుచిత్తంబున డాయం జని యొంటిపాటగుట విని

ధోపచారంబుల సేద దీర్చి నీ వెవ్వండ వి ట్లిందుఁ బడుటకు నిమిత్తం బేమి యనిన
నాసువర్ణకు నతండిట్లనియె 291

మ. హిమవత్పర్వతమందు మంత్రసి ద్ధనుమానీంద్రుం డొకం డుండు సం
యమిచంద్రుండు తపఃప్రభావుఁ డల సన్న్యాసిన్ వెసన్ మోసపు
చ్చి మహౌషధిస్థలివాయువేగమున వేంచేయంగ్ సమర్థంబులై
యమరం బావలు తాను బూని చనుచో నాకాశమార్గంబునన్. 292

ఉ. మున్నలవాటులేమిఁ బదముక్తములై పడె నిందు పావలే
సున్నిలు పోవలేక దివినుం డిట వ్రాలితి నట్టిపావలెం
దున్నవొ చూపు మం చనిన నుగ్మలి యం దొకచోటఁ గాంచె మేల్
సొన్నపుసన్నపుం బనుల సొంపు ఘటింపఁగఁ జాలుపాదుకల్ 293

వ. వాని గ్రహించి యచ్చంచలాక్షి యాహారాదివిధుల సంతుష్టుం జేసి యాబ్రాహ్మణ
కుమారు నెత్తుకొని తత్పాదుకాసామర్థ్యంబున నిలయనికటనిజపతికేళికారామంబు
చేరి తదనంతరంబ 294

ఆ. తగినప్రహరిగోడ దక్షిణోత్తరముల, నలరు వెడఁద కూట మంద మొందు
మందిరంబుగాంచి యందొక్కయెడఁ దన, పడకటిల్లు చేరెఁ బద్మనయన. 295

ఉ. అందొకకొంతసేపు వసుధామరపుత్రునితోడ వేడుకన్
గెందలిరాకువిల్తురణకేళులఁ దేలి యజస్ర మిట్లు పొ
ల్పొందిన యిప్పురంబున శుభోన్నతిచే వసియించినన్ రతిన్
జెంది సుఖించు నీవితరచింతలు మానుము భూసురాగ్రణీ. 296

క. నీ కితరభయంబులు రా,నీక మెలంగుదు నటంచు హితవు గఱపి బి
బ్బోకిని యతనకి వ్యయమున, కైకొంతపదార్థ మిచ్చి యనిచెం బురికిన్. 297

వ. ఇట్లతనిఁ బ్రియపూర్వకంబుగా నాదరించి సెలవొసంగి క్రమ్మరఁదనయిల్లుచేరనివ్వి
ధంబునఁ దత్పాదుకాసామర్థ్యంబున. 298

క. కేళీవనమున సముచిత, కాలంబున నతనితోడఁ గంతురణక్రీ
డాలలితసౌఖ్యవారిధి, నాలోలమృగాక్షి యోల లాడుచు నుండెన్. 299

వ. ఇవ్విధంబునఁ బ్రథమభార్య సుఖించె నంత ద్వితీయభార్య యగుసుప్రభయుం సప
త్నిరీతినుండియుఁ బరపురుషవాంఛ వొడమి కడుమిడుకుటం జేసి యేచందంబునం
బ్రొద్దువోక యొక్కనాఁడు సౌధాగ్రంబున. 300

క. అసుప్రభ సంగీతక, ళాసరసత గలది యాట లలితముగ సమ
ల్లాసమున వీణమీటుచుఁ, జేసెన్ గానంబు సౌధ శిలలు ద్రవింపన్. 301

క. సురపథమున నపు డొకముని, యరుగుచు నిజగాననిస్వనాకర్ణనవి
స్ఫురితానందంబున నట, కరుదెంచిన లేచి చూచి యతనికి మ్రొక్కెన్ 302

తే. మ్రొక్కి నిలిచి వనిత మునితో స్వవృత్తాంత, మంత మనము గరఁగునటులఁ దెలిపి
దేవ నీవు రతులఁ దేలించి ననుఁ బ్రోవు, మనుచు వేఁడుకొనిన నబలఁ జూచి 303

తే. నేను విజితేంద్రియుండనుగాన సతులఁ, జెందఁ గారాదు నాకుఁ బూర్ణేందువదన
వైన నీయిష్ట మీడేరు నట్టినేర్పు, తెలియఁ జెప్పెద విను మని తెరవ కపుడు

వ. కారుణికాగ్రేసరుండైయొక్కసిద్ధమంత్రంబుచెప్పి యీమంత్రస్మరణంబునవలయు
నెడకుం బోయి రావచ్చుఁ గావున నీవాంఛితంబు దీనఁ దీర్చుకొమ్మని మూనతిచ్చి
మౌని విచ్చేయుడు నంత నాకాంత యత్యంతసంతోషంబున నొంటిపాటైనసమ
యంబున 305

క. ఆరాజన్మంత్రస్మృతి, నారామము చేరి యున్నయపు డచ్చటికై
చేరినఁ దద్వనపాలుని. మారసమాకారుఁ జూచి మది ముద మొదవన్ 306

తే ఓరచూపులఁ జిన్నెల బేరజముల, మనసు గరఁగించి తనమీఁద మరులు కొలిపి
వానిఁ దోడ్కొనిపోయి యావాలుగంటి, కడమయరలోన రతికేళిఁ గలసి చనియె.

క. అదిమొదలు వానిఁ గవగొని, మదవతి యారామమధ్యమందిరమున నిం
పొదవఁగ రమింపఁ దొడఁగెను, మదనుఁడు విల్లెక్కడించి మరలి చనంగన్. 308

ఉ. అంతట నొక్కనాఁటినిశియందు శశిగ్రహణంబు గానఁ ద
చ్ఛాంతికి స్నానదానములు సల్పను వేఁకువజాము వచ్చుప
ర్యంతము పట్టునం దనుక రాఁ డిపు డింటికి నాథుఁ డంచు దా
దెంతయు వచ్చి చెప్పిన మృగేక్షణ బాత్మల వేడ్క లూనుచున్ 309

వ. ఒంటిపాటై యున్నసమయంబున. 310

తే. జలక మొనరించి జిలుగుపల్వలు ధరించి, కమ్మనెత్తావి కలపంబు కలయ నలఁది
యఆవిరులగొప్పు లమరించి యారగించి, తమసమర్థతఁ దద్వనాంతరముఁ జేరి

క. ఒకరి నొక రెఱుఁగనీయక, సకియలు పడకిండ్లు చేరి చౌశీతిసుబం
ధకళానైపుణి నుపనా, యకులతో రతికేళిఁ బెనఁగు లాడెడివేళన్ 312

సీ. ఫణిరాజతల్పంబుపై పద్మనాభుండు తిన్నఁగా శయనించు వన్నెఁ దెగడి
తనరు శ్వేతద్వీపమున గాఢతమి నొక్క దెసనుండి పర్వెడు పస హసించి
క్రమమునఁ బుష్పగుచ్ఛముమీఁద మగతేఁటి మొత్తంబు వ్రాలెడు దత్తుమీఱి
హిమశైలతుంగశృంగమున నీలాభ్రంబు పర్యాయమున గప్పుభాతి మెఱసి

తే. సార కర్పూర డిండీర హారహీర, తారకోదార ధవళాంశువారకలిత
నీరజారాతిబింబ మున్నిద్రరౌద్ర, గతిఁ గ్రసించెను రాహు వక్త్రాలమునను.

సీ. మంత్రికుమారుఁ డామానధూర్వహుఁడు దివ్యౌషధం బవ్వనం బందుఁ గలుగు
టెఱిఁగి యుండుటఁ జేసి హితమిత్రపరిజనాన్వితముగ దివ్వటీ ల్వెలుఁగ నేగి
బదరిక గలపాదపముఁ జూచి యది తీసికొని రండు పొం డని కొందఱ హిత
వరుల నంపించి వా రరుదెంచునందాఁకఁ దా విశ్రమింపఁగాఁ దలఁచి తనదు

తే. సతులకెప్పుడు సంకేతసదనమైన, తద్వనీమధ్యసద్మంబు దండ కరుగఁ
బ్రస్ఫురత్కరదీపికాప్రభలు సూచి, పరు లెవరొ వచ్చిరని యుపపతులు వడఁక.

తే. వెఱవకుఁ డటంచు వెరవుచే వెన్నుఁ జఱచి, యుపపతుల నిండ్లలోన నెయుండఁ జేసి
నిలయములనుండి వెలువడి నెలఁతలు తన, కెదురుగారాఁగ మదిఁ గోప మొదవఁ జూచి.

తే. పరుల కటు తొంగిచూడను బాటుగాని, దుర్గమస్థలి నుండెడితోయజాక్షు
లివ్వనంబున కేరీతి నెమ్మె మెఱసి, వచ్చినా రనుసందియం బిచ్చఁ బూని. 316

తే. ఇమ్మహానిశి నిచ్చోటి కేమిపనికి, వచ్చితి రటంచు గద్దించి హెచ్చరించు
తోడవల్లభుని నవ్వేళ వనిత లెట్లు, బొంకి పోవలె నెఱిఁగింపు పంకజాక్షి. 317

క. అని యడిగిన హేమావతి, తనతలఁ గదిలించి తెలిసి తా నిది వివరిం
పను జాల నీవె తెల్పుము, వినియెద నన హంస మపుడు వెలఁదికి ననియెన్. 318

తే. మానధూర్వహుఁ డప్పు డామానవతులఁ, గాంచి వీరలు మత్కులకాంత లనుచు
నిశ్చయించుక రౌద్రనిర్ణిద్రబుద్ధి, మీర లివ్వేళ నిట కేల చేరినారు 319

ఉ. చెప్పుఁడు చెప్పకున్న మిముఁ జిత్రముగా వధియింతు నంచు కేఁ
డప్పుఁడు తమ్ము రొప్పిన భయంబు వహింపక యాసువర్ణసొం
పొప్పఁగ భర్త కిట్లను సుఖోన్నతలీలల నివ్వనంబునన్
దప్పక సంచరించు వనదైవతకాంతల మమ్ముఁ జుల్కఁగన్. 320

క. నీమనమున మద్భామిను, లీమగువ లటంచు మమ్ము నెంచితి వాదిన్
మేము భవదీయసతులము, గా మస్మత్కళలు నీదు కామిను లనఘా. 321

వ. అదియునుంగాక 322

క. ఈయెడ మేము చరింపను, మాయంశమ్ముల జనించు మదిరేక్షణలన్
నాయిల్లాం డ్రని పల్కితి, వేయేమి నిమిత్తమనిన నెఱిఁగింతు మొగిన్. 323

తే. చైత్రరథమున మును మేము సరసగతుల, సంచరింపఁగ నవ్వేళఁ జైత్రుఁ డచటి
కరుగుదెంచినఁ గాంచి యసాదరమున, లేవకుండిన సక్రోధలీలఁ జూచి. 324

తే. సాపరాధుల మమ్మావసంతుఁ దరసి, మర్త్యసేవను నూఱేండ్లు మహిని మెలఁగుఁ
డని శపించినఁ బ్రత్యక్షమటుల నుండఁ, జాలమని మేముప్రార్థింప సదయుఁడగుచు
సీ. ఆరీతిమీరు ప్రత్యక్షంబున మెలంగ కున్న నేరం బేమి యువిదలార
మాయాంశములఁ బుట్టి మెలఁతల మానధూర్వహుఁడను బహుమానవరకుమారుఁ
డగువిప్రునకు భార్యలైయుండ నియమింపుఁ డని తెల్పి యావేల్పు చనిన నచటఁ
గూర్మితోనిను మేల్గోరుచు నున్నవారము సువర్ణ యన సుప్రభ యనంగ
తే. మామకాంశముల జనించు మనుజసతులు, నీకుఁ గులకాంత లైనారు నిక్కమిదియ
రూపయౌవనసంపదారూఢి నీదు, చానలకు మాకు భేద మింతైనలేదు. 326
తే ఇట్టిచుట్టరికం బుండు టెఱిగి కాదె, నిను సహించితి మితరభూజనులు మేము
మెలఁగుచోటికి నిర్వేళఁ బోలసినపుడె, చెడ శపింతుము నీవింక సుడియరాకు.
క చుట్టరిక మెంతగలిగిన, రట్టున రారానియెడకు రా వాగలపై
నెట్టిసుబుద్ధులకైననుఁ, బుట్టును రోషంబు దానఁ బుట్టుం జెట్టల్. 328
క. కావున నీవిచటికి నిఁక, రావలదు ఏసంతశాపరహితలమై మా
దేవపని కేగినం గట, నీవిట నెమ్మదిఁ జరింపు నీయాప్తులతోన్ 329
క. అని సంతోషమ భీతియు, జనియింప సువర్ణపలుకు జాడనెపలికెన్
వనితామణి సుప్రభయును, విని తద్వాక్యములు మాని విభుఁ డపుడాత్మన్. 330
ఆ ఏపు జవ్వనంబు రూపొక్కలై యుండు, టాత్మ సతులు వీర లనుచు నుంటి
నేము నీసతులము గా మస్మదంశజ, లీలతాంగు లని రిదేమొ సతులు. 331
క. ఇంటికిఁ జని కనఁదగు వా, ల్గంటుల నీపలుకు లాత్మకామిను లింటం
దొంటిగతి నున్న సత్యం, బింటను లేకున్నఁ గలయ యిది దృఢ మరయన్ 332
ఆ. అనుచు నిశ్చయించి యతఁ డింటి కేగెను, వానికన్న మున్నె వనజముఖులు
నిజసమర్థతాప్తనిలయంబులకుఁ బోయి, పవ్వళించి యుండి రవ్విభుండు. 333
చ. వెసఁ జనుదెంచి యింట నలివేణులఁ గన్గొని తద్వధూచచో
విసరము సత్యమా ననుచు వేడుకఁ గైకొని తప్పనిద్రలుం
బసగల హంసతూలికలపాన్పులపై శయనించి యున్న యా
త్మసతుల లేపి తొంటివనితావిముఖత్వము మానె మానినీ
తే. అరమరలు లేనికూటమి నధిపుఁ డఘుడు, కులవధూటుల నెంతయుఁ గుస్తరించి
పచ్చి వగదేరు రతులతోనిచ్చ నిచ్చ, లిచ్చకము పుట్టఁ జేయుచు నెనసి యుండె.
క. ఈమహిమ నీకుఁ గల్గిన, భూమివిభుఁడ్ రతులఁ గలయఁ బొమ్మని హంస
గ్రామణి వినిపించిన విని, హేమావతి మెచ్చుకొని ఖగేంద్రుని కనియెన్ 336

తే. జనపతిని జేరఁ బోనీక దినము దినము, కతలు చెప్పఁగ సాగితో కత్తలకారి
చిన్నిరాయంచ యిఁకమైనసెల వొసంగు, పోయివచ్చెద ననహంసపాలఁతికనియె.

క. ఇఱువదిదినముల కింటికిఁ, బఱతెంతు నటంచు నీదుపతి చనుచో నా
కాఱఁగించె శపవశ్యముఁ, బఱతెంచును గాన నీకుఁ బఱవం దగునే. 338

చ. నరపతిఁ జేర దర్పకరణక్రియలన్ దగఁ బ్రోద్గువుచ్చెని
ద్దరగొని యైనరాజు నినుఁ దోడనె పాయఁగ లేనికూర్మిమం
దిరమున కేగు మన్ దనుక నిప్పన నిల్చుటనైన నింటిలోఁ
జరవరో నీవు లేమి నరు దెంచిన నీపతి కేమి దోఁచునో 339

క. కావున భూవిభుఁ జేరం, బోవుట కార్యంబు గాదు పొమ్మింటి కటం
చావనజాక్షికి హంసప్ప, రావరమణి దెల్పు నపుడు రవి యుదయించెన్ 340

తే. అంత హేమావతియుహృదయాంతరమున, భూమివిభుమీఁది మోహంబు పొంగిపొరల
బడకయిలు సేరి వేఱొక్కపగిది నుండె, నపుడు తత్పతిసహచరుం డరుగుదెంచె.

క. అదిగో నీపతి వచ్చెన్, ముదమున నగరోపకంఠభూమిని విడిసెన్
సుదతి ననుఁజూచిరమ్మని, పదఁక ముందుగను నన్నుఁ బనిచెన్ వేడ్కన్. 342

క. అని చెప్పినఁ దద్వాక్యం, బనలశిఖాకీలతప్తమై చెవి నాటన్
ఘనభయవిస్మయలజ్జా, తనుహర్షభరాదు లాత్మఁ దగిలినవగలోన్. 343

ఉ. దిగ్గున లేచి నిల్చి సుదతీమణి భూవిభుమీఁది బుద్ధితోఁ
దగ్గుచు మ్రగ్గ నిగ్గు సిరితగ్గని తామరమొగ్గదోయి బల్
జగ్గుల కెగ్గు నింపెసఁగుచిక్కనిచక్కని గబ్బిగుబ్బలన్
నుగ్గడితంబు పయ్యెదయు నొప్పగుఁ గ్రొమ్ముడి చక్క దిద్దుచున్. 344

ఆ. ఓడచేరమాడ వేడుక సేసేగి, నదియు మొదలు శుభమె యందఱకును
ననుచు బాంధవాదిజనుల యోగక్షేమ, మడుగ భద్ర మఖిల మనియె నతఁడు.

క. వెండియు నిట్లను మదవే, దండలసద్గమనతో సుధారసధారా
పాండిత్యమండితోక్తులఁ, బండితమండలికిఁ జెవులపండువుగాఁగన్ 346

క. జనపదములు పురగిరులన్, గనులు వను ల్నదులు నిధులు కట్టెప్పటల్
కనుమలు పేటలు లోఁటలు, మునుకొని కనుగొనుచుఁ బోయి మ్రోలన్ లీలన్

సీ. ముజ్జగంబును బూతముగఁ జేయ నగుధాత, వనభంగ గంగ యెవ్వనికిభార్య
దేవావనోత్సాహదృఢకళాసందోహ, మున మించు చంద్రుఁ డెవ్వనికి సుతుఁడు
కడలేని సిరులీనఁ గలరమాగజయాన, యలరారు నెవ్వాని యనుఁగుకన్య
బహుళపద్మభవాండపరిపాలనాఖండ, వాత్సల్యశౌరి యెవ్వనికి నల్లుఁ

తే. దట్టినక్రమ్ములీకుళీరాళివాళ్ళ, రావనీయాన కేళీమహాబహూర్మి
మాలికాడోలికాపాళికోల్లసన్మ, రాళికోల్లాసికలశవారాశి డాసి. 348

వ. సభయభక్తివమస్కారంబు గావించి తదుత్కటతటంబున. 349

సీ. జాతిలీలాయతిసకలాతిమేల్కట్లు కాబలపసకిముఖాఖులోనఁ
బైరిణీజరబాబుపసలగోడసరాలు మేలరబ్బీమొకమాలు దిండ్లు
గోవబూర్నీసునిగ్గులబిల్లసంతన బలుచీనిహాంబట్టుప్రగ్గములును
దగుటురుమ్మీతాపుతానవారు కనీదు నేస్తు బందరుచీటి లస్తరీలు
తే. ఖాతువా జంబుఖాన మఖాతివాసు, లరల సుకదాసులబనాతు లమర దిండ్లు
కాంచన స్తంభములు రత్నకలశతతులు, వాళ్లులును గుజాగుండాగుత్రాళ్లు మఱియు.

క హితవరులతోడ యున్న, త్పతివేసుక విడిసి సకలపరిమళవస్తు
ప్రతతులు మౌక్తికవిద్రుమ, వితతులు మొదలైన రస్తు వెలఁదీ కొనిరొయెన్. 351

సీ తళుక్కటద్దంపునిద్దపునిల్వుటద్దము ల్దంతపుదువ్వెన ల్తావులొల్క
నత్తరుఁ బునుఁగుచు నంబరు గౌళక చ్చూరము ల్నఖము గంబూరచోవ
జల్లిసవరములు జిల్లరసము కదంబము గోవ జవ్వాజి పచ్చి పునుఁగు
కురువేరు పచ్చకప్పురము పన్నీరుబే డెము మలాకెలు కుంకుమమును మంచి
తే. బుక్కకస్తూరివీణెలు చొక్కటంపు, టగరు సంపెంగనూనెలు నాదియైన
మెచ్చుగలదీవులందుండి తెచ్చినట్టి, వివిధపరిమళవస్తువు ల్వేలకుఁ దీసి. 352

సీ. ఖుర్జరకలును నింగాండ్లు తా బాణాలు గిన్నెలు తబుకులు గిండ్లు స్నపన
పాత్రలు చట్లును బానపాత్రలు మేలు చట్టువంబులు మంచిమట్టుగిండ్లు
సంపుటంబులు గొప్పస్థాలీలు తఁబుకులు కంచము ల్లట్లు గంగాళములును
చెంబులు పడిగముల్ చిప్పలు హస్తావళులు కంకణములు ఘంటలును గజ్జె
తే లాదిగాఁగల్గు దీవులయందు వెలకుం, కంచరపుజాలివగవగ ల్మించఁ జేసి
నట్టిసామగ్రి బహువెల ల్వెట్టికొనియెఁ,గాంతభూకాంతమణులకుఁ గానుకఁ జేయ.

తే. వేఁడికోదమలవింతయా నేటిపునుఁగు, పిల్లుల జవాజిపిల్లుల బెట్టురురుల
ముంగిస సివంగి జోణంగి యింగిలీషు, కుక్కగుంపులఁ గోఁతులఁ గొన్ని గొనియె.

సంపంగికావులుఁ జందురుకావులు వెలిపట్టుపుట్టముల్ వేటచాళ్లు
జిలుగుబొమ్మంచులచీరలు నాచులు నుదయరాగంబులు నురుతవన్నె
లొప్పుముయ్యంచులపుప్పొళ్లు హొన్నంచు వలువలుఁ గరకంచువస్త్రతతులు
ముత్యాలపందిళ్ళు నుత్తరగోగ్రహ ణములు నిగమగోచరములుఁ బద్మ

తే. పుతిలకలు నిండువన్నెలు బొడలు బచ్చు, లును హరిపచ్చ హంసపలులునురంగ
వల్లు బొదలును సామంతపములు ననఁగఁ, దనరెడుపసందుపటములు గొనియెవెలఁది.

రగడ చౌకట్లు నొంట్లు చేసరులునుఁ మొలకట్లు
రాకట్టుచుట్టుంగరములు బల్చేకట్లు
మురువు లొప్పు కిరీటములు మేటితాళీలు
సరిపణాలు మించులును సాటలేనితురాలు
రంగుగల ముంగామురాలు నాభరణములు
నంగదంబులు మంచిహంవీరతాయెతులు
కంఠమాలికలు జిగిగల్గు చేకడియములు
కంఠసరములు బిరుదు గండపెండేరములు
సద్దంపుటుత్తిరిగె లలరు చిఱుగజ్జియలు
ఘంటసప్పుఁజెక్కడము గుల్కుమణిఘంటలను
మితిలేనివెల గడిన మేఖలా లందియలు
చకచక ల్గలజాతి సకలమణినికరములు
నకలంకవర్ణపట్టాంబరప్రకరములు
పీతాంబరంబులును జేర్వడిన బురుసాలు
జాతినీలాదులును సాలువ్రలు చీనీలు
పచ్చపట్టులు తగటుపాగలును నంగీలు
నచ్చపు మెఱుంగు గల యవురంగజేబీలు
బడుత కాసీలు మహముదులు నిరాసీలు
సరి సేయరాని హంసావళులు లాకీలు
మావళంబులు వెన్న మబుగులు ముసజ్జీలు
చావరలు పైడిణిలు చక్కనికబాయీలు
సదరు చిల్లానితేం ట్లమరు బుర్నీసులును
నడికట్లు మేఘవర్ణంబులును గ్రోపులును
మొకమాలులును సూర్యపుటములు బనాతులును
సకళాతులం దెలుపు చలికప్పడంబులును
హొంబట్టు లోడీలు హొనకాదుకూలాలు
కమ్బాయితలుడాలు గల్గుజిరబాలీలు
వింతవింతలుగాఁగ నెలసినభవంతీలు

కాంతిశతి వెదచల్లఁ గల్గినసరంతీలు
దుద్దుకంబళ్ళు చందువలు తివాచీలు
పద్దులకుఁ గైకొన్న బలుజంబుఖానాలు
ప్రతిలేనిపట్టంచుపలురత్నకంబళ్ళు
నతులితము లైన చతురంగములబల్బలము
తళుకుపగడపుకోళ్లఁ దగుపట్టెమంచములు
కులుకునెత్తావికుంకుమపువ్వుతల్పములు
ఏకరంగితలాట లిడుగోర లేజీలు
హాకచూపట్టు సురతాణి సింగాణీలు
కళలుదేరు పిరంగి కత్తులును [illegible]ారీలు
పాలుపొందు నందలపు బొంగుబుసు గేశీలు
ఏరి కైకొనిన హారబ్బికెలును పన్నియలు
పేరైన సూరత్తు పింగాణిగిన్నియలు
రాయంచ లైదువర్ణము లైనకీరములు
మాయురే యని యెంచ మరుపట్టు జీనీలు
చీర్ణంపుపనులమించినపిరగిపీరములు
నిర్ణయింపఁగరానినిజలసద్వస్తువులు 356

[illegible]. స్వరమండలములు కిన్నెర, లుపబాములు దండవీణ లురుజాఱుతరా
ల్వరరావణహస్తంబులు, మరితంత్రులు తంబురలు సమస్తము గొనియెన్ 357

[illegible]. అయ్యవసరంబున 358

సమాలిక. రాయదుర్గముగుత్తి రాయవేలూ రానెగొంది మాహూరి కాశి గోలకొండ
ముంగిపైరిశి డిల్లి ముళువాయజాబురా బాదుమబ్బా మహామూరు మచిలి
బందరు సూరతు చెందరు గోవేరు శ్రీరంగపట్టంబు చెంజి కాంచి
బాదయు నారంగబాగు దౌల్తాబాదు కప్పుర గాగర గదుగు బిదిలి
కోట కల్యాణము గొందాన మహాముదానగరంబు బంగాళ నరస గోన
కన్నాళ చదరంగపట్నంబు గలగల గజరాజధాని బంగాపురంబు
కాంబాగర ప్రయాగ ద్వారకాయోధ్య లక్ష్మీశ్వరంబు సోలాపురంబు
మధుర కొల్లాపురి మగధ మాయావంతి కాపురాణపురముల్ కాబలగయం
నాదవేని కళింగ మాసు [illegible]ొండ [illegible]ండవీడును నేలకొండపల్లి
పొదిలె తంజాపురం బుదయగిరి కైసూరు మైసూరు పెనుగొండ మంగళగిరి
బసువపట్నము సీప్పి భద్రాచలము పాలవంచనిజాంపురి వందవాసి

కుందిర్పి బెల్లముకొండ దేవరకొండ రాచర్ల మునిమడుగు రాయపురము
సైదాపురము గోవ సాళ్వాక దూపాడు రాపత్తి మాచెర్ల రాచవీడు
బనగానిపల్లె కంభము పోరు మామిళ్ల ధారాపురము చీరి తాడిపత్రి
నంద్యాల చిరువళ్లి నందవరము కందుకూరు రామయపట్న మారుబండ
హంపి విరూపాక్ష మారణి వెంపలి కాంపిల్యనగరంబు కందనూరు
కడప సిద్ధవటంబు గండికోట కసూరు సింహాద్రి పుల్లూరు చింతగుంట
గయ చెన్నపట్నంబు గండవరం బోరుగల్లు దామెనచెర్వు వెల్లటూరు
కల్లూరు కలువాయి నెల్లూరు వేలూరు రామూరు చదుమూరు రాచకొండ
కదిరి కూటాగుళ్ళ గంగేరు శృంగేరు రామళ్ళకోట వజ్రగిరి నుసుము
సూగూరు చోబాడ బాగూరు కోళ్యాల గుడిబండ బళ్ళారి కొత్తకోట
గుమిలేనిపాళెంబు గొబ్బూరు బళ్ళాపురము పుంగనూరాను రామాటెంకి
మాసవ కౌతాళ మానుకోం డైనూరు జలపూరు పెదవలి జల్లికోట
కుంభకోణము కోటకొండ తంజావూరు పెరవలి దవ్వూరు బెంగుళూరు
వొత్తూరు చిత్తూరు హుణి చిత్రనాపల్లి రాజవో ల్గద్వాలు రాచనగరు
చిరుతని కాళహస్తి సినూరు మధ్యార్జునము తిరునామల నాముకొండ
పాకల కావేరిపాక మోహనగిరి చదుకూరు మల్లూరు చాదుకొండ
పాగొండ వావిలి నాగోలు తొళ్యూరు మైలాపురము జెద్దమంగళంబు
రామసముద్రంబు రామాపురము జటపోలూరు వెల్లాల భువనగిరియు
హరిపనల్లి బేదనరవారి గొండాపురము గౌరి మాయూర మమఃవీపు
నడిగల్లు కొక్కల్లు కడవకోలను రత్నగిరి వెరిగోడు తంగెళ్ళ దగ్గి
కంగొంది తరుగొండ గడప నెత్తము దూస్తి సిపనగాళ్ళపళంది సింగళంబు
మన్నారుకోవెల సొన్నగలు చిదంబరము వాగెనగరి పురాణపురము
ఎడియూరుపాళెంబు నుడిపి సుబ్రహ్మణ్య ముజ్జంగి మందువా మోసవగలు
రామనాథపురంబు మాముగోళ్ళ బెడంద ధర్మవరంబును దాడిగోళ్ళ
మవణికె మందము మారకపురి కుంభి హారంగ ముజ్జాని హాళికె హళ్లి
రెట్టిహాళి కురండీ రేవణి సన్నకి బాగూరు గుజ్జరి పాలువాయి
రామచంద్రాపుర మామూరు బెజవాడ కొండేరు కాండూరు కోటకొండ

తే. మొదలుగా గల్గు జనపదమ్ములను దుర్గ,ములను బేటల బాళేలఁ బురులవెలయు
వర్తకులు వచ్చి రచ్చటివస్తుతతులు, బేరసారంబు లాడెదు పేర్మి మెఱసి.

క. ఆరీతి వచ్చువారల, కారయఁ దాఁ జిన్న పెద్ద లై నీవిభుఁ డిం
పారఁగ వస్తువు లన్నియుఁ, బేరము పొసఁగించి చేసి వెల కిప్పించెన్.

ఉ. అంచితబుద్ధి వర్తకజనావళి కిట్లు సమస్తవస్తు లి
ప్పించి తదీయభూములకు వేడ్కఁ జనుండని వారినెల్ల నం
పించి వృషోష్ట్రవాజిరథబృందముపైఁ దనకొన్న రస్తు బొం
దించి సమిత్రుఁడై యరుగుదెంచెను నీవిభుఁ డూరు చేరఁగన్. 361

వ. అనిన విని హేమావతీకాంత సంతోషంబున భోజనాదుల సంతుష్టుం జేసి తనయోగ
క్షేమంబులఁ బలికి కెలిఁగింపు మని యతని నంపి తదనంతరంబ. 362

తే. కథలు రేత్తెల్పుటయె కాదు కరుణఁ బ్రోద్దు, పోనియపుడెల్ల రాయంచపూనిచెప్పె
నట్టినయవాక్యములచే నైన సన్మనీష హేమవతీమంజుభాష యపుడు. 363

క. పరపురుషసంగమం బిహ, పరసుఖదూరంబుగానఁ బాతివ్రత్య
స్ఫురణ గలసతులు మదిఁగో, రరటంచును నిశ్చయించి ప్రమదం బెసఁగన్. 364

తే చిత్రభోగునిపైఁ బ్రేమ చిందఁ జేసి, నిజవిభునిరాక కలరి యన్నీరజాక్షి
తనదు గృహకృత్యములు దీర్చుకొనుచునుండె, నంతఁ దత్పతియింటికి నరుగుదేర. 365

క కుందనపుబిందియల హరి, చందనతరుఖండవహ్నిసంతప్తంబై
క్రొందావు లొలుకఁ బన్నీ, టం దగ జలకం బొనర్చి తడయక యంతన్. 366

ఉ ఆజవరాలు కీలుజడ నంబురుహోత్పలకేసరాలు వ
క్షోజభరాలఁ గస్తురిను క్రొమ్మగరాలసరాలు నంగుళీ
రాజవినూత్నరత్నముల రంగు చెలంగెడియుంగరాలు వి
భ్రాజితనూపురాలు పదపద్మములన్ సవరించి వెండియున్ 367

సీ. వనచరంబులు గాన వచ్చె మైత్రికినన వేణికాళిశ్రేణి విరుల దురిమి
నీటు పుట్టినచోట నెమ్మి డాసె ననంగ గళశంఖమున హారములు ధరించి
జలజంబు లోటనె చెలిమిఁ జెందె ననంగఁ గరవారిజములఁ గంకణము లుంచి
సారంగజము లోట సఖ్యత నొందె నన వక్షోరుహంబులఁ గస్తూరిఁ బూసి

తే కనకరుచు లోట మిత్రత ననఁగ వెనఁగె, నన గఁదను హేమలతనుమిన్నగుపదాఘ
వన్నె బంగారుపువ్వులవలువఁ దాల్చి, పతికి నెదురుగ నేగె నప్పద్మగంధి. 368

వ ఆసమయంబున 369

సీ. మిసమిసచూపులు మిరుమిట్లు గొలుపంగ గిలకిలనవ్వులు చెలు వొనర్ప
ఘులుఘుల్లు మని చిఱుగజ్జెలు రొదసేయ ధళధళద్వ్యుతుల కమ్మలు చలింప
ఝణఝణంకృతులఁ గంకణములు మెఱయంగ ఘనఘనధ్వనుల మేఖల నటింప
దగధగద్దీప్తి రత్నపుసొమ్ము లలరార నిగనిగబంగలీ లీనిటు చూప

తే. ఘుగఘుగలుగుల్కు మైపూఁతసొగసుగుల్క, గమగమలఁ గప్రపువిడెంబుగంధ మొలయ
మిసమిస ల్కుంకుమపురేఖ మించు లొల్క, ఘణిఘణిల్లని నెట్టియ ల్కడురహింప

క. తన కెదురుగ వచ్చిన తన, వనితామణి నపుడు చూచి వదనాంభోజం
బునఁ జిఱునవ్వొలయఁగ నెమ్మనమున నానంద మొందె మానిని యంతన్. 371

తే. విభునిపదములు పన్నీట వేడ్కఁ గడిగి, నెచ్చెలులతోడ వెస నివాళిచ్చి వైచి
యింటిలోనికిఁ దోడ్తెచ్చి యింతు లెంచ, భర్తతోఁగూడ నతిసుఖప్రాప్తి నుండె .

వ. అంత హేమవతీకాంతవృత్తాంత మంతయు నాత్మీయదూతి వలన వినినవినికంపితశిరస్కుండై కొంతదడవు చింతించి మహారాజచంద్రుండును నతిజ్ఞుండును నకళంకుండును వివేకధురంధరుండును గావునఁ జిత్రభోగనృపాలుండు దనమనంబున. 373

ఉ. మున్నల రావణాదులు సముద్ధతిసాధ్వులఁ గోరి యేమి సౌ
ఖ్యోన్నతిఁ జెంది రిట్లగుట నుర్విజనావళు లన్యకాంతలం
బన్నుగఁ గోరరాదు కడుఁ బాతక మంచుఁ దలంచి యింతిపై
నున్నమనంబు ద్రెక్కొని యథోచితపద్ధతి నుండె భూవరా. 374

క. అనుచుఁ బురోహితుఁ డెఱిఁగిం, చిన నలరాజన్యమౌళి చిత్తాంభోజం
బున నద్భుతప్రమోదము, లెనయఁగ మెచ్చుకొని రాజ్య మేలుచు నుండెన్ 375

మ. నతసంజీవనజీవనేశభయకృన్నారాచనారాచర
వ్రతబృందారక దారకత్యనపదారక్షోభిరక్షోభట
శ్రితసంధారణ ధారణార్హ్వమణిభాసుగ్రీవసుగ్రీవము
ద్ధతలాలాపనలాపనద్యుతిచితాతారాపతారాపహా 376

క అక్షద్విడ్లక్షక్షే, త్రక్షేమకటాక్షదక్షదక్షతనూజా
ధ్యక్షనుతపక్షపక్షీ, ప్రత్యుణ్ణోర్ద్రక్ష్యమవిపక్షరక్షాశిక్షా. 377

స్రగ్విణి. పద్మపత్రేక్షణా భక్తసంరక్షణా
పద్మగర్భస్తుతా భానుబింబస్థితా
పద్మ[illegible]ణాకృతీ భవ్యశౌర్యోన్నతీ
పద్మసర్వేశ్వరా పాలితోర్వీశ్వరా 378

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యసగోత్రపవిత్రాయ్యలరాజాన్వయసుధావార్ధిపూర్ణిమాచంద్రనిస్సహాయకవిత్వనిర్మాణచాతుర్య నిస్తంద్ర శ్రీరామనామపారాయణనారాయణామాత్యప్రణీతం బైన హంసవింశతి యనుమహాప్రబంధంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

'వావిళ్ల' ప్రెస్, తండయార్పేట, చెన్నపురి.—1925.